ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, ఆగస్టు 29, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VII నంబరు --3

శక సంవత్సరము - 1928, భాద్రపదం - 7

## TUESDAY, THE 29th AUGUST, 2006

**12 L.A. VII S. VOL-- VII No. - 3**

**7 - Bhadra, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ  డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఏడవ సమావేశము : తొమ్మిదవ రోజు )
మంగళవారము, ఆగస్టు **29, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)
5. సభా కార్యక్రమము
6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
7. ప్రభుత్వ బిల్లు
1. 2006,ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి (సవరణ) బిల్లు (ప్రతిపాదించడమైనది)
8. చట్టబద్ధ తీర్మానము
1. 2006, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు ఆర్డినెన్సు (2006/ఆర్డినెన్సు నెం.7 ) (నిరాకరించడమైనది)
9. ప్రభుత్వ బిల్లు
2. 2006, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.23) (ఆమోదించబడినది)
10. చట్టబద్ధ తీర్మానము
2. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ) (సవరణ)ఆర్డినెన్సు (2006/ఆర్డినెన్సు నెం.4 ) (నిరాకరించడమైనది)
11. ప్రభుత్వ బిల్లు
3. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ, క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.24) (ఆమోదించడమైనది)
4. 2006, ఆంధ్రప్రదేశ్ పబ్లికు ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధముచేయు) (సవరణ) బిల్లు (ఆమోదించడమైనది)
5. 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.22 ) (ఆమోదించడమైనది)
12. చట్టబద్ధ తీర్మానము
3. 2006, ఆంధ్రప్రదేశ్ మెటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) ఆర్డినెన్సు (2006/ఆర్డినెన్సు నెం.6) (నిరాకరించడమైనది)
13. ప్రభుత్వ బిల్లు
6. 2006, ఆంధ్రప్రదేశ్ మెటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ. బిల్లు నెం.15) (ఆమోదించడమైనది)
7. 2006, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి)(సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.21 ) (ఆమోదించడమైనది)

14. చట్టబద్ధ తీర్మానము

4. 2006, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయ ఆర్డినెన్సు
(2006/ఆర్డినెన్సు నెం.8) (నిరాకరించడమైనది)

15. ప్రభుత్వ బిల్లు

8. 2006, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయ బిల్లు
(2006/ఎల్.ఎ. బిల్లు నెం.20) (ఆమోదించడమైనది)

**&&&&&&&&**

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Today, I have received adjournment motions. The adjournment motion notice given by Dr. N. Janardhan Reddy Garu and others regarding the failure of the Government to protect the interests of the State before the Krishna Water Tribunal inspite of illegal construction of projects in Karnataka has been disallowed.

The adjournment motion notice given by Dr. G. Vijayarama Rao Garu and others regarding the need to adopt a resolution for separate Telangana State has been disallowed.

The adjournment motion notice given by Sri Nomula Narasimhaiah Garu and others regarding the negligence of the Government in providing adequate medical facilities to cater to the requirements of patients suffering from Chickun Gunya has been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy Garu and others regarding inadequate medical facilities to meet the increasing incidence of Chickun Gunya and Viral Fevers has been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy Garu regarding the issue of Government Order reducing the area of T.T.D., and other issues affecting the sentiments of Hindus has been disallowed.

The adjournment motion notice given by Sri Komireddi Ramulu Garu regarding minimum wages to beedi workers and agriculture labour has been disallowed.

The adjournment motion notice given by Sri L. Raja Rao Garu regarding illegal detention of two dalith students by the police in Mahaboobnagar District has also been disallowed.

As you all are aware that today's agenda is very well listed. All these issues can be taken up in due course. Now, I will not allow anything other than question hour.

(INTERRUPTIONS)

I am cautioning the Members that if you over-do it, it will not be tolerated. This House is very serious and we cannot afford to lose the time like this. రోజు ఈవిధంగా సమయం కోల్పోయే పరిస్థితులు ఉండకూడదు.

(At this juncture, the Hon'ble Members belonging to T.R.S. Party rushed to podium and started shouting slogans. "జై తెలంగాణా, జైజై తెలంగాణా; తెలంగాణా అంశంపై తీర్మానం చేయాలి; సాధిద్దాం, సాధిద్దాం, తెలంగాణా సాధిద్దాం; ప్రాణాలైన అర్పిద్దాం, తెలంగాణా సాధిద్దాం" అంటూ ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. గౌరవసభ్యులు నినాదాలు చేశారు.)

I am telling you, please go back. మూడు రోజులుగా మీకు విజ్ఞప్తిచేస్తున్నాను. Vijayarama Rao Garu, today I have been very clear. చర్చలద్వారా పరిష్కరించుకోవాలిగాని మీరు ఈవిధంగా అల్లరిచేస్తే కుదరదు. I cannot remain as a silent spectator. It is not proper. I am appealing to all of you ఎజెండాలోని అంశాలన్నీ చర్చించండి. ఈ అంశాలన్నింటినీ I will take it up. This is not proper. రోజూ ఈవిధంగా ఉండటం సరి కాదు. దయచేసి వినండి. మూడు రోజులపాటు మీ నిరసనను తెలిపారు. మీరు ప్రొటెస్ట్ చేశారు. Yesterday, I have made it very clear. You have got what you wanted. Today, the House has the listed agenda. You cannot have this everyday. In spite of my appeals, you cannot do this way. ఏ రోజు హౌస్ బిజినెస్ ఆరోజు పూర్తిచేయవలసిన బాధ్యత మనందరిమీద ఉన్నది. చర్చించటానికి అవకాశం ఉన్నదనే మాట చెబుతున్నప్పటికీ మీరు ఈవిధంగా చేయటం బాగుండదు. It cannot be tolerated. Kindly cooperate, let us finish the agenda. మీరు లేవనెత్తిన అంశాలన్నీ ఏవిధంగా చర్చించాలో పరిశీలిద్దాము. But you cannot go on like this.

(Interruptions from Dr. G. Vijayarama Rao)

చర్చించటానికి అవకాశం ఉంటుంది, అప్పుడు మాట్లాడండి. All the Members, who are disrrupting the House at the podium will be named. We cannot go on like this. This is not good for the House.

("జై తెలంగాణా, జై జై తెలంగాణా; ప్రాణాలైన అర్పిద్దాం, తెలంగాణా సాధిద్దాం; చేయాలి, చేయాలి, తీర్మానం చేయాలని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. గౌరవసభ్యులు నినదించారు.")

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

" That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members to be named by the Hon'ble Speaker be suspended from the service of the House for today ":

Sri S. Bapu Rao, Dr. A. Chandrasekhar, Sri K. Eashwar, Sri A. Govind Naik, Sri K. Laxma Reddy, Captain V. Lakshmikanth Rao, Sri K. Lingaiah, Dr. K. Nagesh, Sri N. Narasimha Reddy, Smt. M. Padma Devender Reddy, Sri K. Pratap Reddy, Sri E. Rajender, Sri S. Ramlinga Reddy, Dr. G. Vijayarama Rao and Sri T. Harish Rao.

MR. SPEAKER: Motion moved. The question is:

" That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members to be named by the Hon'ble Speaker be suspended from the service of the House for today ":

Sri S. Bapu Rao, Dr. A. Chandrasekhar, Sri K. Eashwar, Sri A. Govind Naik, Sri K. Laxma Reddy, Captain V. Lakshmikanth Rao, Sri K. Lingaiah, Dr. K. Nagesh, Sri N. Narasimha Reddy, Smt. M. Padma Devender Reddy, Sri K. Pratap Reddy, Sri E. Rajender, Sri S. Ramlinga Reddy, Dr. G. Vijayarama Rao and Sri T. Harish Rao.

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

MR. SPEAKER: I request the Members, who are suspended from the service of the House to please leave the House. The business of the House has to continue. Everyday, it cannot go on like this.

(At this stage, with the permission of the Hon'ble Speaker, Marshalls entered the House and started removing the suspended Members from the House)

DR. G. VIJAYARAMA RAO: Speaker sir, I am on a point of order. I did not come to the podium at all. How can the Minister mention my name?

MR. SPEAKER: That has been clarified. Now, you please leave the House.

SRI PONNALA LAKSHMAIAH: Speaker sir, (addressing Dr. G. Vijayarama Rao) he is leading the group that is not in order.

MR. SPEAKER: The Minister has made it clear. You are leading the group and with due respects, I request you to leave the House.

(Dr. G. Vijayarama Rao left the House)

ఉ.8.40

(INTERRUPTIONS)

MR. SPEAKER: I will speak to all of you during the tea break and fix up your issues in the agenda.

SRI NOMULA NARASIMHAIAH (Nakrekal): Speaker sir, you kindly direct the government to make a statement in the House.

MR. SPEAKER: I will speak to all of you during tea break. మీరు లేవనెత్తిన అదర్ ఇస్యూస్ గురించి చర్చ కావాలా, స్టేట్‌మెంట్ కావాలా ఏ విధంగా కావాలన్నది టీబ్రేక్‌లో నా ఛేంబర్స్‌లో కూర్చొని డిసైడ్ చేద్దాం.

(Interruptions from Dr. N. Janardhan Reddy)

జనార్ధన్ రెడ్డి గారూ, మీరి చ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు చదివి వినిపిస్తూ దానిని డిసలౌ చేశానని చెప్పాను. The adjournment motion given by you has been disallowed. మీరు లేవనెత్తిన మిగతా ఇస్యూస్ గురించి టీబ్రేక్ సమయంలో ఫ్లోర్ లీడర్స్ అందరితో నా ఛేంబర్స్‌లో సమావేశమైనప్పుడు We will finalise it. You leave it to me, I will speak to you . దీనిలో ఏలాంటి యాంబిగ్విటీ లేదు. దయచేసి కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

What is this? Do you want me to remove that? జనార్ధన రెడ్డి గారూ, మీరు ల్యాండ్ ఇస్యూస్ పైన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది ఈ రోజున చర్చ కోసం లిస్టప్ అయ్యింది. ఇప్పుడు దానిని పక్కన పెట్టి వేరే అంశాన్ని టేకప్ చేద్దామంటారా? You are all senior floor leaders. ఇంత అనుభవమున్న మీరు అట్లా మాట్లాడతారా? Is it the way? What did I tell you? I have told you very clearly. మీరు కోరిన ప్రకారమే ల్యాండ్ ఇస్యూస్ పైన చర్చ ఈ రోజు టేకప్ చేస్తున్నాము.Kindly cooperate.

(At this stage, the Hon'ble Members belonging to C.P.I. & C.P.I. (M) resumed their seats)

(Interruptions from Dr. N. Janardhan Reddy)

This is not proper. Now Question No. 6136......

శ్రీ జి.సూర్యారావుః అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం..... ......

(తెలుగుదేశం సభ్యుల నుంచి మళ్లీ అంతరాయం )

MR. SPEAKER: There are other issues. I will speak to everybody and finalise the agenda. If you are serious for the House to continue, just behave properly.

(INTERRUPTIONS)

What is that you are getting agitated? When I told you very clearly ..... మీ ఆవేదనకు కారణమేమిటండీ? మీరు లేవనెత్తిన ల్యాండ్స్ ఇస్యూ ఆల్‌రెడీ ఈ రోజు అజెండాలో వుంది. ఇక ఈ అంశాన్ని ఏ పద్ధతిలో టేకప్ చేద్దామనేది మీతో మాట్లాడిన తరువాత డిసైడ్ చేద్దామన్నాను కదా?

There is no confusion. One after the other if you waste the time of the House then you are the losers. While disallowing your adjournment motions, I have made it abundantly clear that in consultation with you I will fix up the time. ఏ పద్ధతిలో టేకప్ చేద్దామనేది మీతో మాట్లాడతానన్నాను. ఇంకేం కావాలి? I do not know what to do and what to tell you.

(INTERRUPTIONS)

What is this? I am sorry, this is not the way. I do not understand as to what is happening in this House.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, మామూలుగా తమరు బి ఎ సి సమావేశంలో కాని, ఫ్లోర్ లీడర్స్‌తో జరిపే సమావేశంలో కాని అందరి అభిప్రాయాన్ని తీసుకొన్న అనంతరం ఏయే విషయాలు చర్చించాలన్న దాని గురించి మనందరంఒక నిర్ణయానికి వస్తున్నాము. ఇమ్మీడియట్‌గా ఔటర్ రింగ్‌రోడ్‌కి సంబంధించిన చర్చ కావాలన్నారు. నిన్న కరువు మీద చర్చ పూర్తి చేశాం. ఈ రోజున ఔటర్ రింగ్ రోడ్‌పై చర్చ జరపబోతున్నాం.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

నేను పూర్తిగా చెప్పేంత వరకు కూడా ఈ మాత్రం ఓపిక లేకపోతే ఎలాగండీ దయాకర్ రావు గారూ...... ఇది ఏంపద్ధతండీ? ఎక్కడ నేర్చుకొచ్చారు? మీరు మాట్లాడుతున్నప్పుడు మేం సైలెంట్‌గా కూర్చున్నాం. నేను స్పీకర్ గారి దృష్టిని ఆకర్షించి మీరు అడుగుతున్న వాటికి జవాబులు చెప్పే ప్రయత్నం చేస్తుంటే అది కూడా వినరా? ఇది గౌరవప్రదమైన పద్ధతి కాదండీ..... ఇది ఏమాత్రం మంచి బిహేవియర్ కాదు.....

సార్, నిన్న ఫైనల్‌గా తమ దగ్గర సమావేశమైనప్పుడు కరువు మీద చర్చను పూర్తి చేసిన అనంతరం ఔటర్ రింగ్ రోడ్ వ్యవహారం చర్చకు తీసుకుందామని, దాని తరువాత చికున్ గున్యా మీద చర్చ తీసుకుందామనిఅనుకున్నాం. ఇప్పుడు దానిని ఆల్టర్ చేయవలసివస్తే మేం కూడా దానికి అభ్యంతరం

పెట్టటంలా....... తమరి ఛేంబర్‌లో మరల కూర్చొని సమావేశమై నలుగురి అభిప్రాయాలు తీసుకొని నిన్న అనుకున్న పద్ధతిలో కాకుండా వేరే పద్ధతి మారుద్దాం.... ఈ వేరే సమస్యలకు గతంలో నిర్ణయించిన సమస్యల కంటే ప్రాధాన్యత ఎక్కువ వుంది. కనుక ఆ వరుస మార్చి ఈ రకంగా చేద్దామంటే కూడా ప్రభుత్వం సంసిద్ధంగా వుంది. ఏ అంశమైనా తమ అధ్యక్షతన నలుగురు కూర్చొని మీ అనుమతితో ఏకగ్రీవంగా ఒక అభిప్రాయానికవ స్తే ఆ అభిప్రాయం ప్రకారంగా పోవటానికి అభ్యతరం లేదు . చికున్‌గున్యా గురించి వారు స్టేట్‌మెంట్ కావాలన్నారు. మీరు ఆదేశిస్తే స్టేట్‌మెంటా, చర్చా ఏమిటనేది మీరు నిర్ణయించిన తరువాత ఔటర్ రింగ్ రోడ్ చర్చ తరువాత అది కావాలన్నారు. కనుక దానికి కూడా రెడీగా వున్నాము. మీరు ఏం నిర్ణయిస్తే ఆ నిర్ణయాన్ని ఔదలదాల్చటానికి తయారుగా వున్నాం. దయచేసి నేను మిమ్మల్ని కోరేది ఏమిటంటే..... సార్ ప్రతి రోజూ సభా సమయం వృధా అయిపోతున్నది. సమస్యలు వెనక్కు పడిపోతున్నాయి. ఇది చాలా ప్రధానమైన సమస్య అనే భావన మీకు వుంటే దానిపై నాకు ఏమీ వివాదం లేదు. కాని అంగీకరించిన క్రమ పద్ధతిన కాకుండా మార్చాలని అంటే దానికి కూడా ఒక పద్ధతి వుంది. కనుక తమరి ఛేంబర్స్‌లో నలుగురూ కలిసి కూర్చొని మాట్లాడి అంతకు ముందు నిర్ణయించినవి మార్చాలని, మార్చి వేరే అంశాలను పెట్టుకుందామని నలుగురూ అనుకుంటే గవర్నమెంటుకు ఏలాంటి అభ్యంతరం లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER: The issue is very clear. జనార్ధన్ రెడ్డి గారూ మీ అందరినీ నా ఛేంబర్స్‌కి పిలిచి మాట్లాడి మీరు ఏవైతే అడిగారో మీ అభిప్రాయం మేరకు I will fix up the agenda. The Government has also left it to the Speaker. మీరు ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి మేం ఒప్పుకుంటామని వారు చెప్పారు. మీ అందరూ ఐదు పార్టీల వారున్నారు. మీ అందరి అభిప్రాయం తెలుసుకొని ఆ ప్రకారం నిర్ణయం చేద్దాం. ప్లీజ్ గోటు యువర్ సీట్స్ నౌ...........

ఉ.8.50

వాయిదా తీర్మానాలను తిరస్కరించిన తర్వాత ఈవిధంగా ఎలా కంటిన్యూ చేస్తారండీ? It is not to be allowed Janardhan Reddy garu. I cannot allow discussion on this issue. Floor Leaders తో మాట్లాడిన తర్వాత ఏమి చేయాలో ఆలోచిద్దాం . It is not proper. Kindly understand. మీకు కావలసిందల్లా మీ సబ్జెక్టును చర్చకు చేపట్టాలనే కదా ! You have to co-operate. మీరు ఈవిధంగా పట్టింపులకు వెళ్లకండి . మీకు ఈ ఇష్యూ ముఖ్యం కాబట్టి ఏవిధంగా చర్చించాలో మాట్లాడుదాం . దయచేసి కూర్చోండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## అమలాపురం ఫిష్ మార్కెట్‌లో సదుపాయాలు

ప్రశ్న నెం .71(6136)

శ్రీ కె. చిట్టబ్బాయి (అమలాపురం) – గౌరవనీయులైన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అమలాపురం చేపల మార్కెటులో మత్స్యకారులకు వ్యాపారం చేసుకునేందుకు సరైన సౌకర్యాలు లేనందున ప్రజలకు అసౌకర్యం కలుగుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, చేపల మార్కెటును అన్ని సౌకర్యాలతో తిరిగి నిర్మించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మత్స్యశాఖా మంత్రి ( శ్రీ జి. సూర్యారావు):**

అ) అవునండీ

ఆ) అమలాపురంలోని ప్రస్తుత చేపల మార్కెటును 2005-06 లో రూ. 11.00 లక్షల వ్యయంతో ఆధునీకరించే పనిని చేపట్టడమయింది. అది పూర్తి కావస్తున్నది.

## సభా కార్యక్రమము

(ఈ దశలో కూడా తెలుగుదేశం పార్టీ సభ్యులు – కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులు కాపాడాలి– అంటూ నినాదాలు చేశారు. )

మిస్టర్ స్పీకర్ : ఈ అంశంపై మాట్లాడదామని చెప్పాను కదా . ఫ్లోర్ లీడర్స్ అందరితో మాట్లాడి ఫైనలైజ్ చేద్దాం . మీకు ఈ అంశం ప్రధానమైనది కాబట్టి అందరితో మాట్లాడి చర్చిద్దాం . Kindly meet me in my Chambers. I will speak not only to you but to all Floor Leaders and fix up. ఇష్యూస్‌ను రీప్రయారిటైజ్ చేయాలనుకుంటే మీ అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత ఫైనలైజ్ చేద్దాం . ఇష్యూస్‌ను రీప్రయారిటైజ్ చేయాలంటే నా ఛేంబర్‌లో కలవండి, నేను ఫైనలైజ్ చేస్తాను.

جناب احمد پاشاہ قادری ۔ مسلمانوں کے تحفظات پر اور اقلیتی و بہبود پر مباحث ہونا ہے اس کیلئے وقت دیا جائیگا۔

جناب اسپیکر ۔ضرور مسلمانوں کے تحفظات اور اقلیتی و بہبود پر مباحث ہونا باقی ہے۔ اگر ایوان میں گڑبڑی ہوں کس طرح یہ چیزیں مباحث کیلئے آئینگی۔

جناب محمد مقتدا خاں۔ اقلیتی و بہبود پر بحث کرنے کیلئے وقت دیں۔

جناب اسپیکر ۔ آپ لوگوں کو تحفظات اور اقلیتی و بہبود پر مباحث کو ترجیح دی جائیگی ۔اس کا فیصلہ کیا جائیگا۔

-

(గౌరవ సభాపతి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యులు తమతమ సీట్లకు వెళ్లి ఆశీనులయ్యారు. )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

శ్రీ కె. చిట్టబ్బాయి : అధ్యక్షా, అమలాపురం మున్సిపాలిటీలోని చేపల మార్కెట్‌కు సంబంధించి రూ. 11 లక్షలతో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని మంత్రివర్యులు చెప్పారు, చాలా సంతోషం . అమలాపురం మున్సిపాలిటీలో నిధుల లేమి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగారు ఫిషరీస్ డిపార్టుమెంటు ద్వారా అమలాపురం ఫిష్ మార్కెటుకు రూ. 11 లక్షలు శాంక్షన్ చేసినందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అమలాపురం మున్సిపాలిటీ అన్నది కోనసీమలో పెద్ద కేంద్ర ప్రాంతం . అక్కడ మూడు వందల మంది మత్స్యకారులు చేపలు అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్నారు. వారికి అక్కడున్న చేపల మార్కెటులో సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కావున మీరిచ్చిన రూ. 11 లక్షలే గాకుండా అదనంగా మరొక రూ. 14 లక్షలు ఇచ్చి ఆ మార్కెటును ఆధునీకరించవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను. అంతేగాకుండా రాజమండ్రిలోని జాంపేట ఫిష్ మార్కెట్‌కు సంబంధించి కూడా రూ. 10 లక్షలు ఇచ్చి వున్నారు. ఆ పనులు జరగక సదరు మొత్తాన్ని సరెండర్ చేసినట్లు తెలిసింది. కావున ఆ రూ. 10 లక్షలు వెంటనే మంజూరు చేసి అక్కడ పనులు ప్రారంభించవలసిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. మాదగ్గర తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు మత్స్యకారులు వేటకు వెళ్లకపోవడం వల్ల వారికి ఏవిధమైన జీవనోపాధి ఉండడం లేదు. ఆ టైములో కూడా ప్రభుత్వం తరపున వారికి సహాయం అందజేయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

అలాగే మహిళా మత్స్యకారుల సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ రూ. 15 నుంచి రూ. 20 వేలు ఇస్తున్నారు. అది సరిపోవడం లేదు కాబట్టి ఆ మొత్తాన్ని రూ. 50 వేలకు పెంచవలసిందిగా కోరుతున్నాను. గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని సహకార సంఘంలో ఉన్న సభ్యులెవరైనా మరణిస్తే వారికి మాత్రమే వర్తింపజేసి రూ. 50 వేలు ఇస్తున్నారు. అలాగాకుండా సంఘంలో సభ్యులు కాని వేటకు వెళ్లే వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. మా ఏరియాలో మత్స్యకారుల సహకార సంఘాలకు చెరువులుంటాయి . తుపానులు వచ్చినపుడు, వరదలు వచ్చినపుడు వారు పెంచుకుంటున్న చేపలు ఆ చెరువుల గట్ల మీద నుంచి కొట్టుకపోవడం జరుగుతోంది. వారికి ప్రభుత్వపరంగా ఏవిధమైన సహాయం అందడం లేదు. చేపలకు తెగులు వచ్చి చనిపోయినపుడు కూడా ఆ మత్స్యకారులకు ప్రభుత్వం తరపున ఏదైనా సహాయం లేదా సబ్సిడీ ఇచ్చే ఏర్పాటు చేయించమని కోరుతున్నాను. రైతులకు ఏవిధంగానైతే విత్తనాలకు మనం సబ్సిడీ ఏర్పాటు చేస్తున్నామో అలాగే మత్స్యకారుల సంఘాలకు కూడా చేపపిల్లల మీద సబ్సిడీ ఇప్పించవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. కొంత కాలం ఫిషింగ్ బ్యాన్ ఉంటుంది. సముద్రం వైపు ఫస్ట్ ఏప్రిల్ నుంచి 15 మే వరకు బ్యాన్ ఉంటుంది. అలాగే నదుల్లో ఫస్ట్ జూన్ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఫిషింగ్ బ్యాన్ ఉంటుంది. ఆ టైములో వేటకు వెళ్లకుండా పట్టణాలలో చేపల వ్యాపారం చేసుకునే వారిని కూడా ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న చేపల మార్కెట్ అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉంది. ఆ చేపల మార్కెట్ ద్వారా గాని, లేకపోతే అక్కడ చేస్తున్నటువంటి ఇతరత్రా మహిళా మత్స్యకారుల

ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేపల అమ్మకాలు, కొనుగోలు విషయంలో మున్సిపాలిటీకి పన్నుల రూపంలో వీరు చెల్లిస్తున్న మాట వాస్తవమే. ఈ మార్కెట్ సరిగా లేని పరిస్థితులను ప్రభుత్వం గమనించి గౌరవ సభ్యులు కోరిన వెంటనే ముఖ్యమంత్రిగారు సుమారు రూ. 11 లక్షల శాంక్షన్ చేయడంతో ఈ చేపల మార్కెటును చాలా అధునాతనమైన వసతులతో నిర్మించడం జరుగుతోంది . చేపలు అమ్మడానికి, వ్యక్తిగతమైన అరుగులను కడప రాళ్లు, సిరామిక్ టైల్స్‌తో చాలా అధునాతమైన వసతులతో ఈ చేపల బజారును మనం నిర్మిస్తున్నాం .

అలాగే రాజమండ్రి పట్టణంలోని జాంపేట ప్రాంతంలో వున్న చేపల మార్కెట్‌కు కూడా నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ మార్కెట్ సెస్ నుంచి రావలసిన నిధులు ఇంకా రాని మూలంగా పనిని ప్రారంభించడం జరగలేదు. ఆ నిధులు వచ్చిన వెంటనే ఆ పనులు ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకొంటాం . ప్రకృతి వైపరీత్యాలైన తుఫానులు, వరదలు వచ్చినపుడు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లలేని పరిస్థితుల్లో, ఖాళీగా వున్న సమయాలలో కూడా వారికి బతకడానికి కావలసిన జీవనాధారం చూపించాలనే మాట గౌరవ సభ్యులు అడిగారు. ఇప్పటికే అనేక సందర్భాలలో, ప్రకృతి వైపరీత్యాలైన తుఫానులు, వరదలు వచ్చినపుడు మత్స్యకారులు వేటకు వెళ్లలేని పరిస్థితుల్లో ప్రభుత్వం వారందరినీ ఆదుకున్న దాఖలాలు వున్నాయి. ఇక ముందు రోజుల్లో కూడా విపరీతమైన పరిస్థితుల్లో ఎవరు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా, మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఈ ప్రభుత్వం వెనక్కు పోదనే మాటను మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
ఉ.9.00

శ్రీ కె.సుబ్బారాయుడు (నర్సాపురం) : అధ్యక్షా, ఇది తీర ప్రాంతంలోని పట్టణాలకు ఈ ప్రాబ్లమ్ ఉంటుంది. మంత్రిగారు సమాధానంలో ఏదైనా బల్లలు, కడప రాళ్లతో చేయడానికి అమలాపురం వరకు ప్రయత్నం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో కొన్ని మార్కెట్సుకు ఫెసిలిటీస్ కలుగచేశాము. ఈ ఫిషర్‌మాన్ కమ్యూనిటీలో మహిళలే చేపలను అమ్ముతారు. మగవారు చేపలను వేటాడడానికి వెళతారు. మహిళలు మార్కెట్ చేయడానికి అనువుగా, వారికి టాయిలెట్సు ఉండే విధంగా , సాయంత్రానికి కొంత సరుకు మిగిలితే పెట్టుకోవడానికి కోల్డ్ స్టోరేజ్‌లు కాని చిన్న చిన్న బాక్సెస్ మరునాడు ఫ్రెష్‌గా అమ్ముకోవడానికి అవకాశాలు కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల గురించి కూడా చెప్పారు. సునామీలో కొన్ని హౌసెస్, నెట్సు ఇచ్చాము. ఆ ఏరియాలో రోడ్సు డెవలప్‌మెంట్ కార్యక్రమాలు జరగలేదు. మంత్రిగారు రోడ్సు విషయంలో వారికి న్యాయం చేయాలని కోరుతున్నాము.

శ్రీ జి. సూర్యారావు: చేపల బజారులో స్త్రీలే ఉండి వ్యాపారం చేస్తూ ఉంటారు. వారు రాత్రి సమయంలో ఉండడానికి , వారి అవసరాలు తీర్చుకోవడానికి కావలసిన రీతిలో గదుల నిర్మాణం జరుగుతుంది. ఐస్‌బాక్సులు పెట్టడానికి ప్రొవిజన్సు ఏర్పాటు చేస్తున్నాము. చేపలు కొనడానికి ఎంత ఆసక్తి చూపిస్తామో అక్కడ ఉన్నంతసేపు చాలా అసహనంగా ఉంటాము. చేపలు అమ్మినా, నిలువ ఉన్నా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడానికి కావలసిన అన్ని పరికరాలు ఏర్పాటు చేస్తున్నాము. ఆంధ్ర రాష్ట్రం మొత్తంలో 65 ప్రాంతాలలో చేపల బజార్లను ఈ విధంగా ఆధునీకరించడం జరుగుతుంది. సునామీ వచ్చిన సందర్భంలో ప్రత్యేకంగా ఈ మత్స్యకారులకు ఎండు చేపలు, పచ్చి చేపలు నిలువ ఉంచడానికి, ఎండు చేపలను శుభ్రం చేయడానికి ప్లాట్‌ఫార్మ్సను ఆయా ప్రాంతాలలో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కట్టడం జరిగింది. రోడ్ల నిర్మాణం మొదలైన పనులు కొన్ని చోట్ల

జరుగుతున్నాయి, కొన్ని చోట్ల పూర్తి అయ్యాయి. సభ్యులు ఇచ్చిన సలహాల మేరకు వారి ఆర్థికాభివృద్ధికి సహాయ సహకారాలు ప్రభుత్వం చేసి చూపిస్తుంది.

శ్రీ పి.సత్యనారాయణ (పెనుగొండ) : అధ్యక్షా, మోడ్రన్ ఫిష్ కాంప్లెక్సులన్నీ గత ప్రభుత్వం దిగిపోయే ముందు కొన్ని మార్కెటు యార్డ్సును అవసరం ఉన్నా లేకపోయినా కొంతమంది స్వార్థం కోసం, కొంతమందికి లాభం చేకూర్చాలని కోట్లాది రూపాయలతో మార్కెటుయార్డ్సును, షాపింగ్ కాంప్లెక్సులను నిర్మించడం జరిగింది. ఆ మార్కెట్ తయారికి ఒక్క రూపాయి ట్రాన్సాక్షన్ లేకుండా సుబ్బారాయుడుగారు ఫిషింగ్ మార్కెట్సును చాలా శ్రద్ధ తీసుకొని అవసరం లేనిచోట్ల కట్టించి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారు. లక్షలాది రూపాయలు చేతులు కూడా మారాయి. ఆ మార్కెట్లను ఏమి చేయబోతున్నారు.

శ్రీ జి. సూర్యారావు: మార్కెటింగ్ నిధులు దుర్వినియోగం అయ్యాయనే విషయం మా నోటీసులోకి రాలేదు. వెస్ట్‌గోదావరి జిల్లాలోని గాజులవారి చెరువు రు.10 లక్షలతో ఆధునీకరించడం జరిగింది. తాడేపల్లిగూడెంలోకూడా రు.10 లక్షలతో ఫిష్‌మార్కెట్‌ను ఆధునీకరించాము. పాలకొల్లులో, భీమవరం, నర్సాపురం ఈ విధంగా రాష్ట్రంలో మొత్తం 65 ప్రదేశాలలో నిర్మించడం జరిగింది. సరైన నిర్మాణం జరగలేదని , దుర్వినియోగం జరిగినట్టుగా ఉంటే వాటిని మాకు తెలియచేస్తే ఎంక్వైరీ చేస్తాము.

## రాష్ట్రానికి క్రిసిల్ రేటింగు

ప్రశ్న నెం.72(5853-ఎస్)

Sri S. Udayabhanu (Jaggyyapet) - Will the Minister for Information and Public Relations & Energy and Coal be pleased to state

a) whether it is a fact that Andhra Pradesh Power Sector has topped in CRISIL rating this year too; and
b) if so, the details thereon?

**MINISTER FOR I & PR, ENERGY AND COAL (SRI MOHD. ALI SHABBER):**

a) Yes Sir.
b) Ministry of Power (MoP), Government of India entrusted the work of power utilities rating to M/s. Power Finance Corporation Limited (PFC) by fixing certain parameters. PFC got this work done through M/s. CRISIL & ICRA. Ministry of Power, Government of India announced the ratings of the power utilities based on CRISIL & ICRA reports.

AP ranked first with a top score of 55.81 marks for the year 2004-05, announced by Ministry of Power, Government of India in May, 2006.

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, దేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్న విద్యుత్ రంగ సంస్థల పనితీరును దాని గురించి ప్రత్యేకంగా విశ్లేషించే బాధ్యతను దేశంలోనే ఒక స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ సంస్థ పైన క్రిసెల్ అనే స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ సంస్థ వరుసగా మూడవసారి అగ్రగామిగా ఉంది. స్వతంత్ర సంస్థ క్రిసెల్ ఇచ్చిన అవార్డును ఆధారంగా చేసుకొని ఆయా రాష్ట్రాలలో విద్యుత్ సంస్థలు చేపట్టే విధంగా కొత్త పథకాల విస్తరణ కార్యక్రమాలకు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ఇచ్చే మద్దతు లభించాలంటే క్రిసెల్ ఇచ్చే ర్యాంకింగ్ ప్రధానమైన ప్రాతిపదికగా ఉంది. రాష్ట్రంలో

ఉచిత విద్యుత్ ఇస్తే విద్యుత్ సంస్థలు కుప్పకూలిపోతాయన్న రోజులలో ముఖ్యమంత్రిగారు ఛాలెంజ్‌గా తీసుకొని రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను అగ్రగామిగా ఉంచడం చాలా సంతోషం . 23లక్షల 50 వేల రైతాంగానికి, 90 శాతం వ్యవసాయం చేసే పేద రైతులకు విద్యుత్ ఇచ్చినప్పటికీ , ఈ రోజు విద్యుత్ సంస్థలు లాభాలలో ఉండడం చాలా గర్వకారణం . విద్యుత్ సంస్థలో ఉన్న మూడు కంపెనీలు సథరన్, నార్తరన్, ఈస్ట్రన్ డిస్ట్రిబ్యూషన్‌లు లాభాలలో ఉండడం ఆంధ్ర ప్రదేశ్‌కు చాలా గర్వకారణం . కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత కూడా విద్యుత్ రేటు పెంచకపోవడం, పరిశ్రమలకు ఇచ్చే టారిఫ్ రేటును తగ్గించడం చాలా సంతోషం . తమిళనాడు, కర్నాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, హర్యానాలలో ఉన్న పరిశ్రమల టారిఫ్ రేటు కంటే మన ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ఉంది. 2005-6 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ భారం రు.116 కోట్లు తగ్గింది. రాబోయే 2006-7లో సబ్సిడీ భారం రు.240 కోట్లు తగ్గబోతుంది. రాష్ట్రంలో డిస్ట్రిబ్యూషన్ లాసెస్ బాగా తగ్గాయి. ఈ విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుత్ సంస్థ గణనీయంగా పేరు తెచ్చుకోవడం చాలా సంతోషకరం .

ఉ. 9.10

అయితే దీని ద్వారా మనం మరిన్ని సదుపాయాలు మన రాష్ట్రానికి, ప్రజలకు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందిరమ్మ గ్రామాలలో ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారో మంత్రి గారు చెప్పాలి. రాజీవ్‌గాంధి గ్రామీణ విద్యుదీకరణ యోజన క్రింద రాబోయే మీటర్లను ఉచితంగా ఇవ్వడానికి మన ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ సంస్థ బాగా గణనీయంగా అభివృద్ధి చెందాలి. క్రిసిల్ రేటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండడంవల్ల రాబోయే రోజులలో దీనిని మరింత మెరుగుపరచడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా పేద వర్గాల వారికి ఇంకా కొన్ని సదుపాయాలు చెయ్యాలి. ఉచిత విద్యుత్, క్రిసిల్ రేటింగ్ మార్క్స్ ద్వారా మైనెస్ అవుతున్న దృష్ట్యా ఏమైనా మార్పులు చేసే ఆలోచన ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. క్రిసిల్ రేటింగ్ వల్ల రాష్ట్ర విద్యుత్ రంగానికి ఏ విధమైన ప్రయోజనం చేకూరింది, క్రిసిల్ రేటింగ్ వల్ల కేంద్రప్రభుత్వం అధనంగా రాష్ట్ర విద్యుత్ సంస్థకి ఏమైనా రాయితీలు, ఇతరత్రా సౌకర్యాలు ఇస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, 2004-05 క్రిసిల్ రేటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ నెం.1 లో నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌కు 56.75 మార్క్స్ వచ్చాయి. మన రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చినందుకు క్రిసిల్ రేటిగ్‌లో 6 మార్క్స్ తగ్గించారు. అసలు 61.88 మార్క్స్ వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ తరువాత గుజరాత్‌కు 53.66 మార్క్స్‌తో రెండవ స్థానం దక్కింది. మూడవ స్థానంలో డిల్లీ ఉంది. తరువాత కర్నాటక, వెస్ట్ బెంగాల్, హిమాచాల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు ఇలా వరుసగా పది రాష్ట్రాలను గుర్తించారు. ఇందిరమ్మ గ్రామాలలో ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని అడిగారు. 2005-06 లో ఈ సంవత్సరం పదిహేడు లక్షల ఇళ్లను ఇందిరమ్మ గ్రామాలలో కట్టడం జరుగుతుంది. రాజీవ్ గాంధి గ్రామీణ విద్యుదీకరణ యోజన ప్రకారంగా మూడు సంవత్సరాలకు కేంద్రప్రభుత్వం 809 కోట్ల రూపాయలు మనకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతోంది . దానివల్ల కేవలం ఒక ఇంటి యజమానికి ఒక డొమెస్టిక్ కనెక్షన్ కావాలంటే, 125 రూపాయలు కడితే, మీటర్, పోల్స్, వైర్, కండక్టర్‌తోసహా ఇవ్వడం జరుగుతుంది. భారతదేశంలోనే ఇది గొప్ప విధానంగా మొదలుపెట్టాము. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి ఒక ప్రయత్నం వల్ల అదనపు కోటా మన రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాలలో నలభై మూడు వేల రూపాయలు ఇచ్చారు. మేము ఏమన్నామంటే, పదిహేడు లక్షలు, ఇరవై అయిదు లక్షల వరకూ తీసుకుంటున్నాము, మాకు యాభై లక్షలు కావాలని అడిగాము.

దానిని కన్సిడర్ చేస్తామని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చింది. క్రిసిల్ రేటింగ్‌కు ఇంకా మంచి రేట్ రావాలని చూస్తున్నాము. డి.టి.ఆర్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి అదనంగా 33/11 కాని 220 132/33, 220 & 400 కె.వి స్టేషన్స్ పెట్టి లో ఓల్టేజ్ ప్రాబ్లం రాకుండా చేస్తున్నాము. ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే , రైతులకు 24 లక్షల పంప్ సెట్ కనెక్షన్స్ ఇస్తున్నాము. సక్రమంగా రైతులకు ఏడు గంటలు ఎలక్ట్రిసిటీ ఇస్తూ గ్రామాలలో, టౌన్‌లో ఎక్కడా ఇబ్బంది లేకుండా అందరికీ ఇస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## గోల్కొండ మండలం, దర్గా హుస్సేన్ షావలీ ప్రాంతంలోని భూమిని అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం. 73(6085)

సర్వశ్రీ/శ్రీమతి జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), బి.సి. గోవిందప్ప (కళ్యాణదుర్గం), సిహెచ్. వెంకటరావు (పాయకరావుపేట), పి. సుజాత (ఆచంట), ఎ.శ్రీదేవి (ఆసిఫాబాద్), ఎల్. లలిత కుమారి (పలమనేరు) – గౌరవనీయులైన పర్యాటక, చెక్కర, భారీ పరిశ్రమలు, వాణిజ్య ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. గోల్కొండ మండలంలోని దర్గా హుస్సేన్ షావాలి ప్రాంతంలో లిడ్ క్యాప్‌కు 37 ఎకరాల భూమి ఉన్న విషయం వాస్తవమేనా,

ఆ. సదరు భూమిని అభివృద్ధి పరచడానికి ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ బిల్డింగు అండ్ కన్స్‌ట్రక్షన్ అథారిటీతో లిడ్‌క్యాప్ ఒక అవగాహన పత్రాన్ని (ఎం.ఒ.యు) కుదుర్చుకున్న విషయం వాస్తవమేనా,

ఇ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**పర్యాటక, చెక్కర, భారీ పరిశ్రమలు, వాణిజ్య ఎగుమతుల అభివృద్ధి శాఖ (డా.జె.గీతారెడ్డి)**

అ. అవునండీ.

ఆ. లేదండీ, రిపబ్లిక్ అఫ్ సింగపూర్‌కు చెందిన బిల్డింగు, కన్స్‌ట్రక్షన్ అథారిటీతో లిడ్‌క్యాప్ ఒక ఒప్పందాన్ని (ఎం.ఒ.యు) కుదుర్చుకుంది.

ఇ. రిపబ్లిక్ అఫ్ సింగపూర్‌కు చెందిన బిల్డింగు, కన్స్‌ట్రక్షన్ అథారిటీ (బిసిఎ) తో లిడ్‌క్యాప్ ఎం.ఒ.ఏ (అవగాహన పత్రం) ను కుదుర్చుకుంది. హైదరాబాదులోని దర్గా హుస్సేన్ షావాలి వద్ద 37 ఎకరాల లిడ్‌క్యాప్ భూమిలో మల్టిపర్పస్‌మాలగ్ సైబరాబాద్ సివిక్ సెంటర్‌ను అభివృద్ధి చేయడానికి వీలుగా ప్రభుత్వానికి బిసిఎ ఒక ప్రతిపాదనను సమర్పించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను మదింపు చేసేందుకు స్విస్ ఛాలెంజ్ పద్ధతిని అనుసరిస్తున్నది.

శ్రీ జి. సాయన్న : అధ్యక్షా, లిడ్‌క్యాప్ అనేది షెడ్యూల్డ్ కులాలకు చెందినటువంటి వారి గురించి ప్రత్యేకంగా పెట్టారు. 2003లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారు గచ్చిబౌలి సమీపంలో గోల్కొండ ప్రాంతంలో లిడ్‌క్యాప్ గురించి ముప్పై ఏడు ఎకరాలు కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో చిన్న చిన్న లెదర్ పరిశ్రమలు, మెగా పార్క్స్ ,మధ్యంతర పార్క్స్ ఏర్పాటు చెయ్యడం వంటివి అరవై కోట్ల రూపాయల అంచనాతో అప్పటి ముఖ్యమంత్రి గారు చేశారు. కోకాపేట భూములు లాగ కాదు.

కేవలం ఎస్.సిలకు చెందిన భూములు అవి. ఇలాంటి భూమిని, సరాసరి కేంద్ర సంస్థ అయినటువంటి కన్స్ట్రక్షన్ సంస్థ వస్తే వారికి ఇవ్వకుండా, మన దేశానికి సంబంధం లేనటువంటి సింగపూర్ వారికి ఇవ్వడంలో అర్థం ఏమిటని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఆరోజు 27వ పేజీ మ్యానిఫెస్టోలో 'లిడ్ క్యాప్ గురించి ప్రస్తావిస్తూ లిడ్క్యాప్ను గణనీయమైన రీతిలో మాదిగల సంక్షేమ కార్పొరేషన్గా పునర్వ్యవస్థీకరించి, అధనపు నిధులు సమకూర్చి ఆ సంస్థ కార్యకలాపాల పరిధిని విస్తరిస్తుంది కాంగ్రెస్ 'అని ఇచ్చారు. ఉన్న భూమిని కూడా సింగపూర్ సంస్థకి ఇచ్చి టవర్స్ కట్టాలని ప్రయత్నిస్తూ, మళ్లీ అక్కడ లిడ్క్యాప్ పేరు తగిలించి అక్కడ బిజినెస్ చేసిన తరువాత ఇప్పుడు దళితులని ఎట్లా రానిస్తారు? ఇంటర్నేషనల్ లెవల్లో బిల్డింగ్స్ అయిన తరువాత వీళ్లకు ఎలాంటి సహాయం లభిస్తుంది. నాలుగు వందల కోట్ల రూపాయల విలువ చేసే భూమిని దళితులకు ఇచ్చారు. వేలాది ఎకరాల భూమిని వేలం వేస్తున్నప్పుడు, దళితుల భూమి మీద ఎందుకు కన్ను పడింది. ఇది చాలా అన్యాయం. 25 లక్షల మంది దీని మీద ఆధారపడి ఉన్నారు. వారికి చాలా అన్యాయం జరుగుతుంది. ఆ బిల్డింగ్స్ అక్కడ వచ్చినతరువాత, ఎస్.సి పారిశ్రామిక వేత్తలు ఎవరైతే ఉన్నారో వారికి ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు లేవు. ప్రభుత్వం ఆ ల్యాండ్ని అమ్మడం చాలా అన్యాయం. ఎవ్వరూ క్షమించరు. మీ మ్యానిఫెస్టోలో క్లియర్గా ఉంది. మాదిగ కులస్తులకు కార్పొరేషన్ స్విస్ ఛాలెంజ్ విధానంలో డెవలప్ చేస్తామని చెప్పడం జరిగింది. దీంట్లో ఎన్ని ముడుపులు వచ్చాయి, ఎందుకు సింగపూర్ వాళ్లకి ఇవ్వవలసి వచ్చిందని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9-20

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడ (కుప్పం): అధ్యక్షా, మినిస్టర్కు ఐడియా ఉందో, లేదో నాకు తెలియదు. మీద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలను తీసుకరావాలనుకుంటున్నాను. ఈ భూమి లిడ్క్యాప్ భూమి. ఇప్పుడు ఈ భూమి విలువ బాగా పెరిగింది. మన రాష్ట్రంలో చర్మకారులు ఎవరైతే ఉన్నారో వారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో – ఎందుకంటే దేశంలో తయారయ్యే లెదర్ సంబంధ ఉత్పత్తుల్లో మన రాష్ట్రంనుంచి 10 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్నాము. అదే మాదిరిగా 25, 30 లక్షల మంది చర్మకారులు చెప్పులు కుట్టడంలాంటి వాటి మీద ఆధారపడుతున్నారు. ఫినిష్డ్ ప్రొడక్ట్స్ మన దగ్గర తయారు కావడంలేదు. వేరే రాష్ట్రానికి వెళ్లిపోతున్నాయి. అదే విధంగా వేరే దేశాలకు కూడా వెళ్లిపోతున్నాయి. ఇక్కడ అనగా మన రాష్ట్రంలో ఉన్న చర్మకారులందరికీ ఉపాధి కల్పిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో మన రాష్ట్రంలో ఒక ప్రపోజల్ పెట్టి 72 చిన్న లెదర్ పార్క్స్, 16 మధ్యంతర లెదర్ పార్క్స్, 6 మెగా లెదర్ పార్క్స్ క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో క్రియేట్ చేశాం . అదే మాదిరిగా వారికి శిక్షణ ఇచ్చి, ట్యానింగ్స్ అనీ ఇక్కడ ఉపయోగించుకొని ఫినిష్డ్ గూడ్స్ పోతే మరో 25, 30 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిలో అయితే 7 లక్షల మందికి ఉపాధి అవకాశాలు క్రియేట్ చేయాలని స్పష్టంగా ఆ రోజు నిర్ణయం తీసుకోవడం జరిగింది నేను మంత్రిగారిని అడుగుతున్నను. ఈ ల్యాండ్ను నేను 20.02.2003న నాయుడ మ్మ ఇంటర్నేషనల్ ఎక్స్పోర్ట్స్ లెదర్ పార్క్ కామన్ ఫెసిలిటీ సెంటర్ కింద ఫౌండేషన్ వేశాం . ఆ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను పూర్తిగా ట్రైనింగ్ ప్రోగ్రాంకు, అదే మాదిరిగా ప్రపంచంలో ఉన్న లేటెస్ట్ టెక్నాలజీ తీసుకొచ్చి, అవన్నీ కూడా వీరికి నేర్పించి ఆ విధంగా ఫినిష్డ్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్ చేయాలనుకున్నాం . అయితే ఈ రోజు మీరు చేసినది చూస్తే నాకు అనిపిస్తుంది. ఈ రోజు వేరు వేరు చోట్ల చాలా భూములున్నాయి. మనకందరికీ తెలుసు, చర్మకారుల ఆదాయం చాలా తక్కువ ఉంది. అలాంటివారికి ఉపాధి కల్పించేందుకు కేటాయించిన భూమి ఇది. ఇందులో వారికి ఉపాధి మాత్రమే కాకుండా, ట్రైనింగ్ ఫెసిలిటీ కూడా ఇక్కడ పెట్టడం జరిగింది. ఆ విధంగా పెట్టినప్పుడు, ఇప్పుడు ఈ పార్కులు ఏవిధంగా ఉన్నాయో నాకు తెలియదు, మీరు చెప్పాలి. నెల్లూరులో మేజర్ లెదర్ పార్క్ వస్తుందని

నిన్న పేపర్లలో చూశాను. నేను ముఖ్యమంత్రి, మంత్రిగారిని అడుగుతున్నాను ఈ ల్యాండ్‌ను ఎవరికైతే పెట్టామో ఆ పర్పస్‌కే ఉంటే బాగుంటుంది. దీనివల్ల 7 లక్షల మంది చర్మకారులకు అందులో ముఖ్యంగా మాదిగలకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయి. 1600 కోట్ల రూపాయల విలువ చేసే వస్తువులను తయారుచేసే అవకాశం ఉంటుంది. వీటిని ఎగుమతి చేస్తే మనకు విదేశీ మారక ద్రవ్యం వస్తుంది. ఇలా అనేక లాభాలున్నాయి కాబట్టి ప్రభుత్వం ఇప్పుడు రీకన్సిడర్ చేయాలి. దయచేసి ఈ ల్యాండ్‌ను మీరు చెప్పినట్లు ఇవ్వడం కరెక్టు కాదు. ఆ విధంగా మీరు ఆలోచించి మీరు ఈ ల్యాండ్‌ను ఈ పర్పస్‌కే పెడతారా, దానికి ఏమైనా ప్రణాళిక తయారుచేశారా అనేది చెప్పాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి జె.గీతారెడ్డిః సర్, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారు చర్మకారుల వృత్తి గురించి, వారికి ట్రైనింగ్ గురించి వారి ఆవేదను వ్యక్తంచేశారు. అలాగే సాయన్నగారు కూడా చెప్పడం జరిగింది. మాటలు చెప్పడం చాలా సులభం . చేతల్లో చూపిస్తే బాగుంటుంది. వారు మాటలకే పరిమితమయ్యారని నేను రుజువులతో మీద్వారా తెలియజేస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు ఏమన్నారంటే నాయుడమ్మ ఇంటర్నేషనల్ లెదర్ ఎక్స్‌పోర్ట్స్ కాంప్లెక్స్‌కు మేము ఫౌండేషన్ వేశామని చెప్పారు. లేటెస్ట్ టెక్నాలజీ, ఎక్విప్‌మెంట్ తెచ్చారని చెప్పారు. బాగానే ఉంది. We appreciate. వారు మాదిగ కమ్యూనిటీకి ఎంత చేయాలనుకున్నారో, అందుకు వారికి అప్రిషియేట్ చేయవచ్చు. దాని తర్వాత ఏమి చేశారు. ఏమి నిధులు కేటాయించారు. ఏ బడ్జెట్‌లో అలకేషన్ చేశారు. అలాగే ఇన్ని మినీ పార్క్స్, మెగా పార్క్స్ అన్నారు. That is also appreciated. ఎక్కడ సార్, మీరు కేటాయించిన బడ్జెటరీ అలకేషన్. బడ్జెట్ అలకేషన్ ఏమీ లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మీరు వినండి. ఈ రోజు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు లిడ్‌క్యాప్‌కు ఇస్తుంది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః Please sit down. నరేంద్రకుమార్‌గారూ, మీకు సమాధానం కావాలంటే, ముందు సమాధానం ఇవ్వనివ్వండి. మీరు తర్వాత మాట్లాడండి. వారి సమాధానం పూర్తి అయిన తరువాత అడగండి. మీకు సమాధానం కావాలా, వద్దా?

శ్రీమతి జె.గీతారెడ్డిః ముందు మహిళలను గౌరంచడం నేర్చుకోండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీకు రిప్లై కావాలా, వద్దా? This is a bad practice. మీరడిగారు, వారు సమాధానం చెప్తారు. సమాధానం చెప్పిన తర్వాత మీరు అడగండి. After that you will be allowed. వారు చేసిన ఆరోపణలు ఏమైనా ఉంటే మీరు మీ సమాధానాలు మీరు చెప్పండి. వారు సమాధానం చెప్పిన తరువాత మీరు అడగండి.

శ్రీమతి జె.గీతారెడ్డిః అధ్యక్షా, ఒక మహిళా మంత్రిగా మీరే నా రక్షణకు రావాలి. ఈ సభలో వారు చెప్పింది నేను విన్నాను. నేను చెప్పేది కూడా వారు వినాలి. తరువాత క్లారిఫికేషన్స్ చెప్పుకోవచ్చు. బడ్జెటరీ సపోర్టింగ్ ఇయర్‌వైజ్ చూస్తే 1998-99లో బడ్జెట్ లేదు. 1999-2000లో, 2001-2002లో, 2003 లో

బడ్జెట్ లేదు. 2003 – 04 ఎన్నికల సంవత్సరం కాబట్టి బడ్జెట్‌లో రెండు కోట్లు ఇచ్చారు. ఈ రోజు లిడ్‌క్యాప్‌కు ముఖ్యమంత్రిగారు రెండు కోట్ల రూపాయలు ఇస్తుంటే ఒకటిన్నర కోటి రూపాయలు ఉద్యోగుల జీతాలకే పోతుంది. యాభై లక్షల రూపాయలతో ఇన్ని లెదర్ పార్క్స్ నడిపించాలంటే సాధ్యమవుతుందా? మొసలి కన్నీరు ఎందుకండీ? 1995లో జి.ఓ.నంబరు 193లో ఇచ్చారు. మీరు డిజ్ ఇన్వెస్ట్‌మెంట్ నూరు శాతం అన్నారు. మీరు ఏమి చేశారు? నేను అధ్యక్షుల ద్వారా చంద్రబాబు నాయుడుగారికి సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు చూసుకోమని చెబుతున్నాను. నూటికి నూరు శాతం డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ లిస్టులో ఉంది. LIDCAP is number one.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

In G.O.Ms.No.193, dt.12.5.1995 Subrahmanyam Committee has recommened for 100% disinvestment. of LIDCAP. మనకందరకు బాగా తెలుసు వారికి లిడ్‌క్యాప్ అంటే ఎంత ప్రేమో, మాదిగలంటే ఎంత ప్రేమో నేను చెబుతున్నాను. తరువాత ఏమి చేశారు. 2000వ సంవత్సరంలో నేషనల్ గేమ్స్ గురించి మన దగ్గర పెద్ద గేమ్స్ విలేజ్ కట్టాలి. అప్పుడున్నటువంటి ఆఫీసర్ ఇచ్చిన జీవోతో సహా నా దగ్గర ఉంది. Youth Advancement, Tourism & Cultureలో అదే భూమిని అమ్మివేయమని ఇష్యూ చేశారు. ఆగస్టు 28వ తేదీన జీవో నంబరు 151లో ఏమి ఉందండీ. "Since there is likely to be 100% disinvestment in the implementation of the project and the vacant Government lands located in the following places will be transferred to HUDA for disposal and raising of resources to fund the disinvestment in the project cost. The HUDA is requested to take necessary steps to sell away 37 acres of land in Durgam Cheruvu.

ఉ. 930

That is what this Government has decided.

(INTERRUPTIONS)

జీవోలు ఇంగ్లీషులో యిచ్చి తెలుగులో చెప్పమంటే ఎలా? ఆగస్టు 26, 2000 సంవత్సరంలో గేమ్స్ విలేజ్ కట్టాలని, అందుకు భూమి కావాలని , నిధులు కావాలని చెప్పి జీవోయంయస్ నం . 151 తీసుకువచ్చినప్పుడు వీళ్లు చెప్పింది ఏమిటంటే ' మాకు రు. 100 కోట్లు నిధుల డెఫిసిట్ వుంది కాబట్టి కొన్ని భూములను అమ్మాలి . అందులో భాగంగా 37 ఎకరాల లిడ్‌క్యాప్ భూములు అమ్మాలి' అన్నారు. ఆ మాట అన్నది వారా , మేమా? వారు భూములు అమ్మాలి అన్నారే తప్ప భూములను డెవలప్ చేయాలి అని అనలేదు. స్పోర్ట్స్ విలేజ్ ఎలా కడతారు? దీనివల్ల మాదిగలకు ఏమీ న్యాయం జరగదు. చర్మకారులకు ఏమీ న్యాయం జరగదు. ఇప్పుడు మమ్ములను అడుగుతున్నారు. అప్పుడు వారు ఏమి ఆలోచించారు? సెప్టెంబర్ 30వ తేదీ నాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం చేసిన విషయం శాయన్న గారు మరచిపోయారు. మాదిగ పోరాట సమితి పోరాడితే గాని దాన్ని డిలీట్ చేయండి అని మరొక జీవో యివ్వలేదు. జీవో ఎప్పుడు యిచ్చారు? మాదిగ పోరాట సమితి పోరాడిన తరువాత యిచ్చారు. అప్పుడున్న స్పోర్ట్స్ మినిష్టర్ ఒక మాట అన్నారు.

( ఇప్పుడు కూడా మాదిగ పోరాట సమితి వారు పోరాటం చేస్తున్నారు. డిలీట్ చేయండమ్మా' అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

స్పోర్ట్స్ మినిష్టర్‌గా వున్న తమ్మినేని సీతారాం గారిని the decision to sell away LIDCAP lands seems to have kicked up a controversy, అని ప్రశ్న వేస్తే , he replied that the Government is

entitled to acquire land from any one for any purpose like in the case of flyovers. The basic aim of the Government in asking LIDCAP to hand over Ac.37 to HUDA was to enable the latter to sell it and raise funds to set up an infrastructure for the National Games. Essentially, the Government is trying to lessen the repayment burden to HUDCO for mobilising the funds Rs.400 crores required for the Government. This is their Minister of the time going on record. 'మేము చేసేది మంచి పని. లిడ్‌క్యాప్ భూములు అమ్మాలి' అని ఆరోజు చెప్పారు. దానితో సరిపోలేదు. రిలయన్స్ కంపెనీకి యివ్వవలసిందిగా కూడా మరొక జీవో వుంది. రిలియన్స్ కంపెనీ రిటెయిల్ ఔట్‌లెట్ కోసం జీవోయంయస్ నం . 340, తేదీ 08.07.03 లో రిలియన్స్ యిండస్ట్రీస్‌కు ఎన్నెన్నో భూములను కేటాయిస్తూ , లిడ్‌క్యాప్ భూమిని కూడా కేటాయించవలసిందిగా చెప్పారు. వారు చేసేదంతా చేసి మమ్ములను వేలెత్తి చూపుతున్నారు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి (నాగర్ కర్నూలు): ఇప్పుడేమి చేస్తారో చెప్పమ్మా. మేము కథలు వినడానికి యిక్కడికి రాలేదు.

డాక్టర్ జె. గీతారెడ్డి: ఈ భూమి అమ్మాలనే ఆలోచన మాకు లేదు. సింగపూర్ కన్‌స్ట్రక్షన్ అథారిటీ వారు వచ్చి ' మేము చక్కటి ప్రాజెక్టు చేస్తున్నాము. అందులో వచ్చే 30 లక్షల యస్‌యఫ్‌టిలో 8 లక్షల యస్‌యఫ్‌టి మీకు యిస్తాము' అన్నారు. యస్‌యఫ్‌టి కాస్ట్ రు. 40 చొప్పున వేసుకున్నా సాలీనా రు. 40 కోట్ల దాకా ఆదాయం వస్తుంది. డబ్బులేక ఆర్థికంగా నిర్వీర్యమైన లిడ్‌క్యాప్‌కు సాలీనా రు. 40 కోట్లు వస్తాయంటే కాదంటామా? వద్దంటామా సర్?

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఆనాడు మినీ పార్క్స్ పెట్టారు. ఏ మినీ పార్క్ నడుస్తోంది? ఒక్క మిషనరీ అయినా వుందా? మిషనరీ లేకుండా కట్టడాలు కడితే అయిపోతుందా సర్?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మేము ఏమి చేశామంటే ఈ వచ్చే డబ్బుతో 101 మినీ పార్క్స్ పెట్టి రాష్ట్రం అంతటా మేము లిడ్‌క్యాప్‌ను ఆదుకోబోతున్నాము. ఈ సంస్థ ద్వారా మాదిగలకు న్యాయం చేయాలని రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం నిర్ణయించింది. మాదిగలను మేము ఆదుకుంటాము అని మ్యానిఫెస్టోలో చెప్పిన దాన్ని నిజం చేస్తున్నారు రాజశేఖర రెడ్డి గారు. ఈ కట్టడాలలోని 8 లక్షల యస్‌యఫ్‌టి ద్వారా ప్రతి చర్మకారుడు, చెప్పులు కుట్టేవారు, లెదర్ గూడ్స్ తయారు చేసేవారు వీరందరికోసం బిగ్గెస్ట్ ఔట్‌లెట్ ఇన్ ది కంట్రీ క్రియేట్ చేస్తున్నాము. వారు ఏ ప్రాంతంలో ఎంత కుట్టినా, చిన్న ఎత్తున కుట్టినా, భారీ ఎత్తున కుట్టినా వారు కుట్టిన ప్రొడక్ట్స్‌ను తీసుకువచ్చి షోకేస్ చేసి , ఔట్‌లెట్ పెట్టి అమ్మకాన్ని ప్రోత్సహించడం తప్పా? వారిని ఆదుకోవడం తప్పా? డబ్బు లేని వారి కోసం డబ్బు తేవడం తప్పా అని సభాముఖంగా అడుగుతున్నాను. దీనికి మమ్మల్ని హర్షించాలండీ. మాదిగలు మమ్ములను హర్షిస్తున్నారు. మాదిగ పోరాట సమితి మా పైకి రావడం లేదు.

MR. SPEAKER: You want to continue with the Project ?

DR. (MRS.) J. GEETA REDDY : Yes Sir. This is a beautiful project which is going to help the weaker sections. ఇలాంటి ప్రాజెక్టు వారు ఏమి చేశారు? ఆదిదాస్ మేము వుండగా వచ్చింది. రు. 500 కోట్లు పెట్టి తడలో అపాచీ వారు తెచ్చిన ప్రాజెక్టు యిది. లక్ష జతల చెప్పులు, లెదర్

గూడ్స్ తయారు చేయడం ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం చేయడం జరుగుతోంది. ఆదిదాస్ మేము తెచ్చాము. మా టైమ్‌లో యింటర్‌నేషనల్ లెదర్ పార్క్ వస్తోంది. దానికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ మేము క్రియేట్ చేయవలసి వుంది. దానికోసం మాకు డబ్బు కావాలంటే ఈ డబ్బు వినియోగిస్తాము. మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం రాజశేఖర రెడ్డి గారిది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారు తప్పు చేసినా చాలా అఫెన్సివ్‌గా సమర్థించుకోవాలని అనుకుంటున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. మీరు వేరే వారికి ఆ ల్యాండ్ యిచ్చి అందులో వచ్చే డబ్బుతో వ్యాపారం లేదా లాభం చేస్తామంటున్నారు. ఈరోజు లెదర్ పార్క్ పెట్టిన విషయం వారు ఒప్పుకున్నారు. యాక్షన్ ప్లాన్ తయారుచేశామని అన్నారు. 74 మినీ లెదర్ పార్క్స్, 16 మీడియం లెదర్ పార్క్స్, , 6 మేజర్ లెదర్‌పార్క్స్ వున్నాయి. ఇప్పుడేదో చెప్పుల కంపెనీ తెచ్చి మాదిగ కమ్యూనిటీకి సహాయం చేస్తామని మాట్లాడే పరిస్థితి వుంది. దీనివల్ల ఆ కమ్యూనిటీకి ఏమి హెల్ప్ వస్తుందో నాకు అర్థం కావడం లేదు. మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున లెదర్, చర్మం వుంది. అదంతా వేరే రాష్ట్రాలకు పోతున్నది. ట్యానరీస్, మినీ, మీడియం, మేజర్ లెదర్ పార్క్స్ పెడితే షూ ఫ్యాక్టరీలకు పనికివస్తుంది. ఇవి గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ' మేము ఒక్క రూపాయి యివ్వలేము. రు. 40 కోట్లు వస్తుంది కాబట్టి ఆ డబ్బు పెట్టి మాదిగలను అభివృద్ధి చేస్తాము' అని వారు చెబుతున్నారు. వేల కోట్ల రూపాయల బడ్జెట్ పెడుతూ వీరికి రు. 20 కోట్లో, రు. 40 కోట్లో కేటాయించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వుందంటే దాన్ని అర్థం చేసుకోవలసి వుంది. అందుకు మీరు సిగ్గుపడాలి. అందుకు మీరు బాధపడాలి. ఆ విధంగా బాధపడకుండా ఎందుకు యిలా చేస్తున్నారో అర్థం కావడం లేదు. పాత విషయాలు అన్నీ చెప్పారు. నా దృష్టికి వస్తూనే క్యాన్సిల్ చేసి చాలా స్పష్టంగా నాయుడమ్మ ఇంటర్‌నేషనల్ ఎక్స్‌పోర్ట్ లె దర్ పార్క్‌కామన్ ఫెసిలిటీస్ సెంటర్‌ను ట్రైనింగ్ కోసం పెట్టాము. అటువంటివి డెవలప్ చేయండని అంటే డెవలప్ చేయకుండా ' అమ్మితే ఆదాయం వస్తుంది కాబట్టి వేరే వారికి అమ్ముతాము' అంటున్నారు. ఇది కరెక్ట్ కాదు. వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి ఇటువంటివి వున్నప్పుడు, వారి అభివృద్ధి కోసం డెవలప్ చేయాలి. మీ బడ్జెట్‌లో యిప్పటికే షెడ్యూల్డ్ కూలాల బడ్జెట్ కేటాయింపు తగ్గింది. చివరికి మీ పరిస్థితి చూస్తూ వుంటే ఏ ఆస్తులుంటే అవి అమ్మి అభివృద్ధి చేస్తాము అనే పరిస్థితికి రావడం దారుణం . ప్రజలు క్షమించరు అనే విషయం గుర్తు పెట్టుకోవాలి.

ఉ.9.40

మీరు ఎన్ని మాటలు మాట్లాడినా లాభం లేదు. ఈ రోజు మేము అందుకనే డిమాండ్ చేస్తున్నాము. వీకర్ సెక్షన్స్ అయిన మాదిగలతో, ఎస్సీలతో ఆడుకునే పరిస్థితి వద్దు. వారితో కూడా వ్యాపారం చేసే విధానం వద్దు. దయచేసి ఆలోచించండి. మీరు బేషజాలకు, ప్రెస్టీజ్‌కు పోవద్దు. కాబట్టి వెంటనే దీనిని క్యాన్సిల్ చేయండి. రాంగ్ సిగ్నల్స్ పోతాయి. ఎందుకంటే ఇప్పుడు మీరు ఈ విధంగా మాటలు మాట్లాడితే, రేపొద్దున ప్రతి డిపార్టుమెంట్ కూడా ఇలాగే ఆస్థులు అమ్మేసి, డెవలప్ చేస్తామని చెప్పే ప్రమాదం ఉంది. ఇది మంచిది కాదు. గత చరిత్ర గురించి చెప్పారు. ఆ రోజున నా దృష్టికి వచ్చిన వెంటనే నేను క్యాన్సిల్ చేశాను. ఈ రోజు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని రాబడింది. కాబట్టి దయచేసి క్యాన్సిల్ చేయండి. ఏ పర్పస్ కోసం అయితే ఆ ల్యాండ్‌ను ఉపయోగించుకోవాలనుకున్నామో, ఆ పర్పస్ కోసం పెట్టండి. మీరు డబ్బులు తీసుకుని రండి. ఆ రోజున గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి డబ్బులు తేవాలనుకున్నాము. ఇప్పుడు వెలుగు ప్రాజెక్టు కింద మీ దగ్గర డబ్బులు ఉన్నాయి. మీకు తెలియకపోతే తెలుసుకోండని చెపుతున్నాను. రెండు వేల కోట్ల రూ.లు

వెలుగు ప్రాజెక్టు కింద ఆ రోజున వచ్చింది. కాబట్టి వెలుగు ప్రాజక్టులో భాగంగా ఎస్సీల కోసం ఈ పార్కుల కొరకు పెట్టవచ్చు. ఆ విధంగా పెట్టమని మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు ) : సార్, ఒక్క నిమిషం ..

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారి తర్వాత. ఎస్....చీఫ్ మినిస్టర్

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, పాపం అదేం ఖర్మో గాని చంద్రబాబునాయుడుగారికి అన్నీ చేయాలనే ఆలోచనలు బాగానే ఉంటాయి. విజన్ –2020. మేము అన్ని చేయాలనుకున్నాము, 74 లెదర్ పార్కులు పెట్టాలనుకున్నాము, 7 ఎక్స్‌పర్ట్స్ పార్కులు ఏర్పాటు చేయాలనుకున్నాము, అన్నింటికి ప్రణాళికలు తయారుచేశాము, ఇరిగేషన్ ప్రాజక్టులు చేయాలనుకున్నాము, పునాది రాళ్లు వేశా, ఆ పునాది రాళ్లు సమాధి రాళ్లుగానే ఉండిపోయాయి, రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వాలనుకున్నా, ఎందుకో ఇవ్వలేకపోయా అని ప్రతిపక్షనాయకులు చెపుతున్నారు. అన్నీ అనుకుంటారు. పాపం, ఏ ఒక్కటి చేయలా ! ఇక్కడ మనం ఒక్కటి అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, ఈయనగారికి ఆలోచనలు లేక కాదు. అన్నింటికి ఆలోచనలు ఉన్నాయి...

(ఈ దశలో డా.ఎన్. జనార్ధన రెడ్డి తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తాంశాన్ని సభలో ప్రదర్శించసాగారు)

MR. SPEAKER : What is this Janardhana Reddy Garu ? Please take your seat. Please sit down.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఆలోచనలు లేక కాదు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న తొమ్మిది సంవత్సరాల్లో తెలివి లేక కాదు. తెలివి కావలసినంత ఉండే. ఆలోచనలు కావలసినవి ఉన్నాయి. కాని ప్రజలకు మేలు చేయాలనే చిత్తశుద్ధి లేదు.....

(అధికార పక్షం నుండి హర్షధ్వనాలు )

చిత్తశుద్ధి ఉంటే, ఉచిత కరెంట్ ఇవ్వడానికి అవకాశం ఉందనే విషయం తనకు తెలిసినా ఉచిత కరెంట్ ఇవ్వలేకపోయాడు.....

(తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఎందుకు ఇవ్వలేదు? ఈవేళ మేము ఉచిత కరెంట్ ఇస్తుంటే, ఈవేళ అంటాడు --నేను కూడా అప్పుడు ఇద్దామనుకున్నానని. అనుకోవడమే గాని ఇవ్వడు. ప్రజలకు మేలు చేయాలని, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్ని ఆదుకోవాలి, వారికి ఉన్న ఇబ్బందుల నుండి బయట పడేయలన్నా ఆలోచన చేయలేదు ఆయన. అట్లాగే నిన్న కూడా అన్నాడు ......

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు )

మేము ఈ సంవత్సరం ఖరీఫ్‌లో ఏడున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనుకుంటున్నాము అంటే ...

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం చుట్టుముట్టారు)

మిస్టర్ స్పీకర్ : ప్రధాన ప్రశ్నకు సంబంధించి పరిమితమై ఉప ప్రశ్నలు అడిగితే ఇవన్నీ ఉండవు. లేకపోతే ఈ విధంగానే డీవియేషన్ అవుతుంది. ఇక్కడ డీవియేషన్, అక్కడ డీవిషయేన్. ప్రధాన ప్రశ్నకు సంబంధించి సూటిగా అడిగితే ప్రాబ్లమ్ ఉండదు. What is this ? Challenges and counter challenges. This is not good. Please go back. Please go back to your seats.

(అంతరాయం కొనసాగింపు )

ప్రధాన ప్రశ్నకు రిలవెంట్‌గా అడగాలి. అప్పుడు డీవియేషన్ ఉండదు. కాని ఈ విధంగా మాట్లాడితే డీవియేషన్ అవుతుంది. మేము మాట్లాడుతాము, మీరు మాట్లాడవద్దు అని అంటే ఎట్లా అవుతుంది? మీరు ఉప ప్రశ్నలు అడిగేటప్పుడు restraint అయి, ప్రధాన ప్రశ్నకు సంబంధించి అడిగితే ఇవన్నీ ఉండవు. ఇక్కడ ఛాలెంజ్, అక్కడ ఛాలెంజ్. This is question hour. Please go back to your seats. I am appealing to all the Members to please go back your seats. దయచేసి మీ సీట్ల దగ్గరకు వెళ్లి మాట్లాడండి. Everything is on record. We will have a look at the records. Please go back. I am appealing to al the Hon'ble Members to please go back and take their seats. These pressures will not work. అందుకే చెపుతున్నాను. Yes, this is what happens. ఏ వైపు అయినా సరే, మీరు అడిగే ఉప ప్రశ్నలు మేయిన్ క్వశ్చన్‌కు లిమిట్ అయి ఉంటే ఇన్ని అల్లర్లు జరగవు.

(అంతరాయం )

. Kindly go back. What do you want ? మీకేమి కావాలి? మీకు సమాధానం కావాలి కదా ! మీరు వెళ్లి మీ సీట్లోల్లో కూర్చొండి. You want a reply.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TDP CONTINUED)

Please go back. What is that you want ? You want a reply or you don't want a reply ? What is that you want? మీకేమి కావాలి? మీకు సమాధానం వద్దా? మీ ప్రశ్న ఏమిటి? You should only limit to LIDCAP. ఆ విధంగా చేస్తే ఈ అల్లర్లు జరగవు.

(రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడలేని ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు )

Please go back. If you are serious about the question, please go back to your seats. మీ సీట్ల దగ్గరకు వెళ్లి అడగండి. You go back to the seats and take mike and ask. You do not want reply. If you are serious about your question, you please go back. I am sorry. You cannot hold like this. Please get back to your seats. What is that you want?
ఉ.9.50

మిస్టర్ స్పీకర్ : Please go back to your seats. మీకు ఏం కావాలి? మీరు అడగదలచుకుంది అక్కడకు వెళ్లి అడగండి. మీకు ఏమీ వద్దా? Please go back to your seats. You are losing your

question hour. You will be losing your question hour. అవునండీ. మీరు మైకులో అడగండి. మీకు అవకాశం ఇస్తాను. You make your demands through the mike. You don't want it? The House is adjourned for half an hour.

( Then the House adjourned at 9.51 a.m. for half an hour )

( సభ తిరిగి ఉ.10.42 గం.లకు ప్రారంభమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: We will take up the Zero Hour now.

( తెలుగుదేశం, సిపిఐఎం పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు లేచి నిలబడి, అందరూ మాట్లాడటానికి ప్రయత్నించారు. )

క్వశ్చనవర్‌కి లాజికల్‌గా ఎండ్ కార్యక్రమం అని చెప్పాను. ఈవైపు ఆ వైపు మాట్లాడి, if you want you can register your protest. కన్‌క్లూజన్ ఎలా ఉంటుంది గఫూర్ సాబ్? When the whole House was not in order how can we take up the conclusion? చాలా స్పష్టంగా చెప్పాను. మీరు చెప్పదలచుకున్నది ఉంటే మైకులో చెప్పమని అన్నాను. How can it be? Before adjourning Ithe House I was very clear. It is the end. The question hour has got its limitation.

( ' మీ అవినీతిని ఆపండి, దళితులకు మేలు చేయండి, దళితుల భూమి అమ్మకం నిలపాలి, లిడ్‌క్యాప్ కొనసాగించాలి, దళితుల భూమి కాంగీయుల భోజ్యం ' అనే నినాదాలు రాసిన ప్లకార్డులను తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు ప్రదర్శిస్తూ తమ తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి నిలబడ్డారు)

MR. SPEAKER: The question hour is over. If you want to register your protest you can register your protest. నర్సింహయ్య గారూ, ఇంత అల్లరి అయినాక, the question hour is over now. మళ్లీ ఆ ప్రశ్నపై చర్చ ప్రారంభించడానికి వీలు కాదు. All this is over now. The only way is protest. If you want to register your protest I will allow. మీరు నిరశన తెలపాలని అనుకుంటే, I will allow. Beyond that I will not allow discussion. Iif you want to protest you can protest. If there is nothing we will continue.

( 'దళితుల భూములకు సంబంధించిన జీవోను రద్దు చేయాలి' అంటూ తెలుగు దేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు నినాదాలివ్వసాగేరు)

దయచేసి వినండి. I am making it very clear. This is only on protest. సబ్జెక్టు డీవియేట్ కాకుండా చూడండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**(కొనసాగింపు)**

శ్రీ నోముల నర్సింహయ్య : సబ్జెక్టు డీవియేట్ కాను అధ్యక్షా. ప్రొటెస్టు చేస్తాను. మాకున్న గ్రీవెన్సు ఏమిటంటే, క్వశ్చన్సు అన్నీ deemed to have been answered అంటే ఎట్లా? ఇప్పటి వరకూ క్వశ్చన్సు

రాలేదు. వచ్చినా వాటికి ప్రాపర్ ఆన్సర్ ఉండదు. ఇది అన్యాయం కదా. దయచేసి, మీరు మా రెస్క్యూకి రావాలి. వాస్తవ విషయాలు పరిశీలన చేసి, గవర్నమెంటుకి డైరెక్షను ఇవ్వాలి. 37 ఎకరాలకు సంబంధించి మినిస్టరు గారు సమాధానం చెబుతూ రూ.40 కోట్లు దళితులకు వస్తాయని, దానితో అభివృద్ధి చేస్తామని అంటారు. ఆ రూ.40 కోట్లుతో దళితులు అభివృద్ధి కావడం లేదు. అది ఎవరివ్వాలి? దానికి ఏజెన్సీ ఏమయినా ఉందా? ఫలానా ఏజెన్సీ ఉందని చెప్పండి ఈ రూ.40 కోట్లు విషయంలో. వాళ్ల స్థలం అంతా ఇచ్చేసి రూ.40 కోట్లు ఇవ్వడం ఏమిటి? నెత్తి గొరిగేసి, సున్నం పెట్టే కార్యక్రమం తప్పు. వాళ్లు తప్పు చేశారని వీరు, వీరు తప్పు చేశారని వాళ్లు అంటున్నారు. వాస్తవంగా ఈ విషయానికి సంబంధించి రూ.40 కోట్లు సాలీనా వస్తే ఈ చర్మకారులకు ఖర్చు చేసే ఏజెన్సీ ఉందా? లేదు. ఎవరిష్టం వచ్చినట్లు వారు ఖర్చు పెడుతున్నారు. ఈ రోజు వీరుంటారు, రేపు ఇంకొకరొస్తారు. అందుకని, ఆ రూ.40 కోట్లు ఇంతమంది చర్మకారులు, చేతి వృత్తులు చేసుకునే దళితుల కోసం బడ్జెటు ఎలొకేషను చేస్తే పోతుంది కదా. ఆ పర్టిక్యులర్ ఎగ్రిమెంటును క్యాన్సిల్ చేసుకోవడం వల్ల దళితుల ఆత్మాభిమానం దెబ్బ తీయకుండా ఉంటుంది. వారికి కేటాయించిన ఆస్తి అమ్మడం న్యాయమా? నేను అనేది, ప్రభుత్వం ఒక మాట చెప్పమనండి. బడ్జెట్ ఎలొకేషను ఇస్తామని చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా గవర్నమెంటును రిక్వెస్టు చేసేది, ఈ భూమి అమ్మి దీనిపైన మళ్లీ వాళ్లకు ఖర్చు చేస్తామని అనడం కరెక్టు కాదు. అప్పుడైతే రూ.20 కోట్లు ఉంటుంది. ఆ విధంగా రూ.600 నుంచి 700 కోట్ల ఆస్తి ఇది. వడ్డీకి తీసుకున్నా ఆ లెక్క ప్రకారం రూ.60 కోట్లు వస్తుంది. నేను అనేది, దళితుల ఆస్తి అమ్మడం కరెక్టు కాదు. గవర్నమెంటు ఉంది. మీరు బడ్జెటులో పెట్టండి. ట్రైనింగ్ సెంటరు పెట్టారు. కామన్ ఫెసిలిటీ సెంటరు పెట్టారు. మీరు చెబుతున్నారు. లెదర్ పార్కు డెవలప్ చేయండి. ఆ విధంగా డెవలప్ చేసి బడ్జెటు ఇచ్చి, దానిని అమ్మకుండా ట్రైనింగ్ కింద క్రియేట్ చేస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారికి చెప్పమని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, లిడ్‌క్యాప్‌కు సంబంధించిన 37 ఎకరాల భూమి. దీనిని ఇంటర్నేషనల్ ఆపరేషన్ బిల్డింగ్ కనస్ట్రక్షన్ అథారిటీకి ఇవ్వడానికి లిడ్‌క్యాప్ ఒప్పందం చేసుకున్నది. వాస్తవంగా ఈ భూమి దళితులకు ఇచ్చి అభివృద్ధి పేరుతో ధారాదత్తం చేస్తున్నారనే అభిప్రాయం రాష్ట్ర ప్రజలలో ఉంది. మనమే అభివృద్ధి చేయడం ద్వారా కాన్ఫిడెన్సు క్రియేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రభుత్వమే అభివృద్ధి చేయడానికి రూ.40 కోట్లు ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుందని భావించడం లేదు. కాబట్టి ప్రభుత్వమే చేపడితే బాగుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ చర్మశుద్ధి కర్మాగారం నెల్లూరులో ఏర్పాటు చేస్తామంటున్నారు. ఇది మూసి వేసి, కొత్తది ఎందుకు ఏర్పాటు చేయాలి? దేశానికి సంబంధించి 95 శాతం ముడి చర్మం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. అక్కడ అది శుద్ధి అవుతోంది. నేను కోరేది, దళితుల సెంటిమెంటుతో కూడుకున్న భూమి ఇది. దళితుల భూమితో వ్యాపారం చేయకూడదు. 500 ఎకరాలలో నెల్లూరులో ఏదైతే ఏర్పాటు చేయాలనుకుంటున్నారో ఇది కూడా ఒక యూనిట్ ఏర్పాటు చేయండి. తెలంగాణా జిల్లాలకు చెందిన ఈ భూమిని అమ్మకూడదు. దయచేసి, 159 జీవోను, 102 జీవోను వెంటనే రద్దు చేయాలి. ఇందులో రాశారు, ఎంటర్‌టైన్‌మెంట్, కల్చరల్ ఫెసిలిటీ, ఫుడ్ కోర్ట్సు, హోటల్ సర్వీసు, ఎపార్టుమెంట్సు పెడతారని. దళితుల భూమిలో ఇటువంటి ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తామని, స్విస్ కంపెనీతో అగ్రిమెంటు చేయడం అనేది ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే మాదిగలు ఎబిసిడి వర్గీకరణ జరగడం లేదని

అసంతృప్తితో ఉన్నారు. ఈ చర్యల ద్వారా మాదిగలు, దళితులకు సంబంధించిన సెంటిమెంట్ హర్ట్ చేయకుండా మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చూడాలి. రూ.40 కోట్లుతో ఖర్చు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.40 కోట్ల కోసం భూమి అమ్మకం చేస్తామని అనడం సరైనది కాదు. కాబట్టి దీనిని ఆపి, చర్మశుద్ధికి సంబంధించినది హైదరాబాదులో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

SRI KOMIREDDI RAMULU (Metpalli): Sir, the Hon'ble Minister has given a straight answer. He said that they have not .....

ఉ . 10 . 50

గీతారెడ్డిగారు ఏమిచెప్పారంటే పోయిన ప్రభుత్వం రు . 2 కోట్లు బడ్జెట్ ఇచ్చింది, మేము కూడా రు . 2 కోట్లు ఇచ్చాము . ఇప్పుడు రు . 40 కోట్లు అద్దెల రూపేణా జనరేట్ చేస్తున్నామని చెప్పారు . దీనివలన దళితులకు మేలు చేసినట్లు అవుతుంది ? మీరు రెండు కోట్లు ఇచ్చారు . వారు రెండు కోట్లు ఇచ్చారని చెప్పారు . రెండు విషయాలు చెప్పారు . తమ్మినేని సీతారాం గారు రిప్లయి ఇచ్చింది చెప్పారు . రిలయన్స్ కంపెనీకి అవసరం ఉంది . దాని వలన రెంట్ రూపేణా సంవత్సరానికి రు . 40 కోట్లు వస్తుంది . రు . 2 కోట్లు బడ్జెట్ కంటే రు . 40 కోట్లు జనరేట్ చేస్తే దళితులకు, ముఖ్యంగా మాదిగలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేసినందుకు మంత్రిగారిని అభినందిస్తూ, ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యను బలపరుస్తున్నాను .

డా వై . ఎస్ . రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకుముందు ప్రతిపక్ష నాయకుడు గారిని అన్నీ చేయాలని అనుకున్నాను . ఏదో కారణం వలన చేయలేకపోయామని అంటే విపరీతంగా .........

( అంతరాయం )

ఎందుకమ్మా ? ఉన్నమాట అంటే అంత ఉలుకు ఎందుకు ? గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం ఎందుకు ? ఏమయింది ? ఉచితంగా కరంటు ఇవ్వడానికి అవకాశం ఉందని నాకు తెలుసు , నేను ఇద్దామని అనుకున్నాను అని మీరే అనలేదా ?

( అంతరాయం )

వాళ్ల అధికారం పోయి, ప్రతిపక్షంలో ఉన్న తరువాత, ఫ్రీపవర్ ఇవ్వగలమని తెలుసు, మేమే ఇద్దామని అనుకున్నాము, కానీ ఇవ్వలేదు . అధికారంలో ఉన్నప్పుడు ఉచితంగా కరంటు ఇస్తే బట్టలు ఆరవేసుకోడానికి తప్ప మరొకదానికి కరంటుతీగలు పనికిరావని అన్నారు . ఇది ద్వంద ప్రమాణాలు కావా ? డబల్ టాక్ కాదా ? ఇది ఎక్కడి న్యాయం ? నిన్నటికి నిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఏడున్నర లక్షల ఎకరాలకు మేము నీళ్ల ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము .......

( అంతరాయం )

MR.SPEAKER: Please get back to your seats. Let the Government reply. గవర్నమెంట్ రిప్లయి వినండి . తరువాత you can speak. మీరు దయచేసి మీ సీట్లో కూర్చోండి . గవర్నమెంట్ రిప్లయి విన్న తరువాత.............. ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు దయచేసి వినండి . మీరు వెళ్లి కూర్చోండి . యువాంట్ రిప్లయి . మీకు సమాధానం కావాలి . మీకు రిప్లయి వస్తుంది . Let

the Government reply. మీ అభిప్రాయాలు తెలిపారు . ప్లీజ్ మీరంతా మాట్లాడారు . గవర్నమెంట్ రిప్లయి రానివ్వండి . You have put forward your views. Let the Government reply. చెప్పనివ్వండి . Wait for the reply. You cannot go on like this. మీ ఒపీనియన్ మీ డిమాండ్స్ మీరు పెట్టారు . What is this? రిప్లయి వద్దా ? You will be given an opportunity to speak. Let the Government reply. Please get back to your seats. This is not proper.. మీరు మాట్లాడినప్పుడు చెప్పారు . మీరు ప్రశ్నలు అడిగారు, వారి సమాధానం రానివ్వండి . After that you have a liberty to express. సమాధానం అనేది వారి ఒపీనియన్, ప్రశ్నలు అడిగి సమాధానం వినకపోతే ఎట్లా ? మీరు ప్రభుత్వం సమాధానం విన్న తరువాత you are at liberty, but not before. This is not proper. I am appealing to all of you. Please wait for the Government reply. If you don't want reply, then I am closing it here. Don't you want a reply? ప్రశ్నలు అడుగుతారు, సమాధానం రావద్దంటే ఎట్లా ? సమాధానం వచ్చిన తరువాత మీరు చెప్పేది చెప్పండి .

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి ' దళితుల భూముల అమ్మకం జివో రద్దు చేయాలి ' అని నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER: What is this? It is not proper. Kindly wait for the reply. I am appealing to the members. This is not a right thing to do. మీరు ప్రశ్నలు అడిగారు . 5 పార్టీల వారు ప్రశ్నలు అడిగారు . సమాధానం వినాలి . ప్రశ్నలు అడిగిన తరువాత Government is entitled to give a reply. Let the reply come. ముఖ్యమంత్రిగారిని కంప్లీట్ చేయనివ్వండి . Well, I am sorry. I am closing the issue if this is the attitude.

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులకు చేసే మనవి ఒకటే అటుగానీ, ఇటుగానీ ఎవరున్నా కూడా చెప్పేది, అటువైపు నుండి కొన్ని ప్రసంగాలు వచ్చిన తరువాత, అంటే ప్రశ్నోత్తరాల సమయం అయినా కొంత ఎలాబరేట్ చేసి మాట్లాడడం జరిగిన తరువాత ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని కొంత మాట్లాడడం జరిగింది . ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకులుగా అలాగే ...........

( అంతరాయం )

MR.SPEAKER: Let the Minister complete.

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు గారు అసెంబ్లీ మరల రీ అసెంబుల్ అయిన తరుహత ఒక మాట మాట్లాడారు . వెంకట రెడ్డిగారు ఒక మాట చెప్పారు, వారు క్లుప్తంగా తలా రెండు మాటలు మాట్లాడారు . ముఖ్యమంత్రిగారు కూడా నేను మాట్లాడింది ఇది అని ప్రారంభించి కన్క్లూడ చేసేదాక ఓపికపట్టి కన్క్లూడ్ అయిన తరువాత ........ దయచేసి అదే వినమని చెబుతున్నాను, అదే నేర్చుకోమని చెబుతున్నాను . వారు కన్క్లూడ్ చేసిన తరువాత మీలో ఏ ఒక్కరూ కూడా ఒకవేళ మీకు అది ఇష్టం లేకపోతే, అభ్యంతరం చెప్పదలచుకుంటే చెప్పే సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంది, శక్తి లేని వాళ్లు ఎవరూ లేరు . చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత లేచి అది కాదండీ, ఇది అని చెప్పే సమర్థత లేదని మేము ఎవరం చౌకబారుగా అనుకోవడంలేదు . మీలో ప్రతి ఒక్కరికీ శక్తి ఉంది . అందరం అలవాటు చేసుకోవలసింది, మనకున్న సమయాన్ని ఇలా వృధా చేసుకుని టైం

చాలడంలేదు అనుకోవడం మంచిది కాదు . ముఖ్యమంత్రిగారి సమాధానం విన్న తరువాత you will have every right to speak. మీ అనుమతి తీసుకుని వారు కానీ మరొకరు కానీ ఇది బాగాలేదని, సరైనది కాదని చెప్పే అవకాశం ఉంటుంది .

ఉ.11.00

సభ అంతా కూడా తెలుసుకొంటుంది, రాష్ట్రం మొత్తం తెలుసుకుంటుంది. అంతే కాని సభా కార్యక్రమాలు జరుపుకోలేని పరిస్థితులు, అటువంటి వాతావరణం సభలో వస్తే, ప్రభుత్వానికి మాత్రమే నామోషీ కాదు, రాష్ట్ర ప్రజలు మొత్తం చూస్తున్నారు, మన గురించి, మన సభ గురించి ఏమనుకుంటారో చూడండి. ప్రతి విషయానికీ పోడియం దగ్గరకు రావడం అలవాటై పోయింది. అట్లా అంటే మీరు రాలేదా అంటారు. ఏదో రేర్‌గా అత్యవసరమై వస్తే పరవాలేదు. ఆ రావడం కూడా చాలా యాగ్రెసివ్‌గా రావడం మనకెవరికీ గౌరవప్రదం కాదు.

దయచేసి నేను ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను, మీవారిని సర్దుబాటు చేసి కూర్చోబెట్టండి.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీరు ముందర ముఖ్యమంత్రి గారు చెప్పదలచుకున్నది వినండి. విన్న తరువాత ఫర్దర్‌గా మాట్లాడవలసి వస్తే, స్పీకర్‌గారి అనుమతితో మీరు మాట్లాడవ చ్చు. అంతవరకూ ఓపిక పట్టకుండా ముఖ్యమంత్రి గారి ప్రసంగానికి అడ్డు తగులుతూ వుంటే, దాని వల్ల మన సమస్య పరిష్కారం కాదు కదా, మనందరి గౌరవమూ కూడా భంగపడుతుంది. దయచేసి ఈ విధంగా ప్రతి ఒక్కరం మన బాధ్యతలను గుర్తించి సభా కార్యక్రమాలు సవ్యంగా జరిగేలా సహకరిస్తే బాగుంటుందని, ఆ విధంగా సహకరించమని కోరుతున్నాను.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Let him complete. I will come back to you. Please get back to your seats.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని) : సర్, వన్ క్లారిఫికేషన్. సర్, మనం క్వశ్చన్ అవర్‌లో వున్నపుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుండదు కాబట్టి నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పలేదు. కాని మీరు క్లారిఫై చేయవలసిన విషయం ఒకటుంది. లెజిస్లేటివ్ అఫైర్ మినిస్టర్ గారు ఒక మాట అన్నారు. '' ముఖ్యమంత్రి గారు ప్రసంగం చేస్తారు, అది పూర్తి చేసిన తరువాత మీరు చెప్పవచ్చు '' ని అన్నారు. క్వశ్చన్ అవర్‌లో అసలు ప్రసంగం వుంటుందా ?

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

నేను చెప్పిన తరువాత మీరు చెప్పండి. మీరు చెప్పినపుడు మేము సైలెంట్‌గా విన్నాము. రెండో విషయం ఏమిటంటే, హౌజ్ ఎడ్జర్న్ అయి మళ్లీ మీట్ అయిన తరువాత మొత్తం అందరు ఫ్లోర్ లీడర్స్ సింపుల్‌గా ఒకే ఒక క్వశ్చన్ అడిగారు. మీరు దానికి క్లారిఫై చేయాల్సింది పోయి ఏదేదో చెబితే ఎట్లా ? అడిగిన క్వశ్చన్‌కూ, ఫ్రీ పవర్‌కూ సంబంధం ఏమిటి ? ఇరిగేషన్‌కూ దీనికీ సంబంధం ఏమిటి ? అసలు చాలా సింపుల్‌గా క్వశ్చన్ అడిగితే దానికి సమాధానం చెప్పలేదు. బయట ప్రజలు – ముఖ్యంగా ఆ క్యాస్ట్‌కు సంబంధించిన వారందరూ కూడా ఎదురు చూస్తున్నారు, ముఖ్యమంత్రి గారు దీనిని విత్‌డ్రా చేస్తారా లేదా అని. దానికి

సమాధానం లేకుండా సంబంధం లేని మాటలు ఏవో చెబితే మీరు దానికి కన్విన్స్ అయ్యారా ? డీవియేషన్స్‌తో ముఖ్యమంత్రిగారు ప్రసంగం చేసుకుంటూ పోతే, మమ్మల్ని ఖాళీగా కూర్చుని వినమంటారా ?

అట్లాగే కూర్చున్నా, ఈ లోపల హౌజ్ టైమ్ అయిపోతుంది, మీరు ఎడ్జర్న్ చేసుకుని వెళ్లిపోతారు. ఇది మంచి పద్ధతి కాదు సర్. అట్లా కాకుండా మేము స్పెసిఫిక్‌గా ఒక క్వశ్చన్‌ను అడిగాము, సూటిగా దానికి సమాధానం చెప్పమనండి. అట్లా కాకుండా సంబంధం లేని విషయాలను మాట్లాడతాము అంటే ఇంకొక 4 రోజులు సమావేశాలను పొడిగించమనండి.

శ్రీ కె.రోశయ్య : సర్, నేను ముఖ్యమంత్రి గారు ప్రసంగం చేస్తున్నారని అనలేదు.

శ్రీ వై.రామకృష్ణుడు : మీరు కావాలంటే రికార్డులు చూడండి.

శ్రీ కె.రోశయ్య : రికార్డులు చూడనక్కర లేదు. మీరు మంచి జ్ఞాపక శక్తి కలిగిన వారు, మీ పట్ల నాకు గౌరవం వుంది, మీరు స్పీకర్‌గా పని చేసినవారు, మీరు చెప్పింది కాదని అనడం లేదు. క్లుప్తంగా మన ప్రతిపక్షాల నాయకులు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారి సమాధానాన్ని ప్రసంగం అని చెప్పి వుంటే, దానిని సవరించుకుంటాను. వారు సమాధానం చెబుతున్నారు. మీరు ఏది అడిగారో, దానికి ' ఎస్ ' అని కాని లేక ' నో ' అని కాని ఒక డిక్టేషన్‌ను గవర్నమెంట్‌కు ఇస్తున్నారు. గవర్నమెంట్ దగ్గర వున్న సమాచారాన్ని బట్టి ఇక్కడ లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పే అవకాశం లేదా ? గౌరవనీయులైన రామకృష్ణుడు గారు ఇన్ని రూల్స్ చెబుతున్నారు కదా, లోపల మనం ఏమి మాట్లాడుకున్నాం, వారు ఇక్కడ ఏమి మాట్లాడుతున్నారు ? నేను ఈ మాటంటే, నిన్నటి విషయం ఈవాళ ఎందుకు అంటే నేనేమీ చెప్పలేను.

శ్రీ వై.రామకృష్ణుడు : సర్, లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారు అన్నారు, మనం లోపల అనుకున్నదేమిటి, ఇక్కడ జరుగుతున్నది ఏమిటి అని. లోపల అనుకున్న దానికి దిక్కులేదు. మీరు ఎప్పుడూ అంటూ వుంటారు, రూల్స్ ప్రకారం పోదామని. రోశయ్య గారు కూడా అప్పుడప్పుడు రూల్స్ గురించి చెబుతారు. మనకున్న రూల్స్ ప్రకారంగా ఒక సబ్జెక్ట్ నుంచి మరొక సబ్జెక్ట్‌కు డీవియేట్ కావచ్చా ? ఒకవేళ ఆ విధంగా మనం డీవియేట్ కావచ్చు అని అంటే, మీరు దాని మీద ఒక రూలింగ్‌ను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : హౌజ్ టైమ్ వేస్ట్ అయిపోతోంది, క్వశ్చన్ అవర్‌లో డీవియేషన్స్ వుండకూడదని అన్నారు. డీవియేషన్స్ వుండకూడదని,repeatedly Chair is telling all the sides. I am telling this side and that side. ఈ రోజు మనం లిడ్‌క్యాప్ ఇష్యూ గురించి మాట్లాడుతున్నాము. మీరు దానికి లిమిట్ అయి మాట్లాడితే, it would have ended there.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఫర్దర్‌గా టైమ్ వేస్ట్ చేయకండి. What I will do is-- ఈ క్వశ్చన్‌కు సంబంధించిన పూర్తి రికార్డ్‌ను తెప్పించుకుని, నేనూ, రామకృష్ణుడు గారూ కూర్చుంటాము. He will inform your party members. So, we will end it there.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో 7.5 లక్షల ఎకరాలకు ...

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ప్రతిదానికీ ఒక ప్రియాంబుల్ అవసరం వుంటుంది. కొంచం ఓపిక వుండాలి.

( తిరిగి అంతరాయం )

అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, మీకు బాగా గుర్తు వుండే వుంటుంది, మనమందరం అటువైపు ప్రతిపక్షంలో కూర్చున్నాము.

( తిరిగి అంతరాయం )

నేను చరిత్ర చెబుతున్నాను. మనమందరమూ అక్కడ కూర్చున్నపుడు, ఆ రోజున వున్న ముఖ్యమంత్రి గారు మాట్లాడిన మాటలు మనం విన్నాము. ఏ సబ్జక్ట్ వచ్చినా కూడా గంటలకు గంటలు ఉపన్యాసాలు ఇచ్చిన ఆనవాయితీలు వున్నాయా లేవా ? క్వశ్చన్ అవర్‌లో కూడా వున్నాయి. కోకొల్లలుగా వున్నాయి. వారు చేసిన ఉపన్యాసాలకు తీసుకున్న సమయంలో 1/4వ వంతు, 1/5వ వంతు, 1/10వ వంతు తీసుకున్నా, అది కూడా వినేందుకు వారికి ఓపిక లేకపోతే ఎట్లా ? ప్రతిదానికీ " ప్రజలు చూస్తున్నారు, ప్రజలు చూస్తున్నారు " అని చెప్పి, అంత తొందరగా మరచిపోతే ఎట్లా ? నిన్నటికి నిన్నగా .....

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

( ఆంధ్ర జ్యోతి దినపత్రికలో ప్రచురితమైన ' సర్కార్ మౌనం, తోడల్లుడికి వరం ' అనే క్యాప్షన్ వున్న వార్తను తెలుగుదేశం సభ్యుడు, డా. నాగం జనార్ధన రెడ్డి అధ్యక్ష స్థానంవైపు, ట్రెజరీ బెంచెస్ వైపు ప్రదర్శించారు )

MR.SPEAKER: When the Leader of House is speaking you should not get up. You have to realise it. Ramakrishnudu Garu, I am only pointing out the action taken by your neighbour. You are a senior member. When I mentioned that your member is behaving in a manner which is not right, he should also realise it.

(Continued interruptions)

When the Chief Minister speaks and when the Leader of Opposition speaks you have to give due respect. When the Leader of House speaks definitely he will come to the subject. There are issues related to that. In the larger interest of the subject, he will quote certain incidents. It cannot be in an objective way, in the sense that it cannot be said yes or no. The gist of it should be explained so that it is for the proper understanding of the House. Certain issues are raised. Yes, they are explained in a more elaborate way. Kindly take your seats now.

**ఉ.11.10**

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిన్న కూడా...

( అంతరాయం )

ప్రతిపక్ష నాయకులు, వారు చెప్పింది మాట్లాడడానికి నేను మాట్లాడడానికి సిద్ధంగా లేను. నేను చెప్పింది వినాలి. తప్పకుండా వినాలి. వారు చెప్పిందల్లా మాట్లాడడానికి మేము ఉన్నామా? వారు చెప్పినట్లు హౌజ్ నడవాలా? మేము ఇంత చెబితే ఇంతే మాట్లాడాలి, ఇంత కన్నా ఎక్కువ మాట్లాడకూడదు మీరు అంటే? మేము ఎప్పుడు ఏది కావాలంటే అది ఎత్తుకుంటాం? Are you commending? Are you taking the House to ransom.

వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చు. మాకు జవాబు చెప్పడానికి అవకాశం ఉండదాండి?

( తెలుగుదేశం పార్టీ సభ్యులు నిలబడి మాట్లాడసాగారు )

మిస్టర్ స్పీకర్: What is this ? This type of pressurizing is not good. Let the Chief Minister complete his answer. నేను ఏమి చెబుతున్నాను. వారు చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. This kind of pressures will not work. It is not proper. Please sit down. When the Leader of the House speaks...మీరు వినాలి. వారు మాట్లాడిన తరువాత మీకు మాట్లాడడానికి అవకాశం ఉంటుందని అన్నాను. If you are not serious about the subject, I can not help you. What is this? You are making repeated interruptions. It is not proper. వారు పూర్తి చేసిన తరువాత మీరు మాట్లాడాలనుకుంటే మాట్లాడండి. But these repeated interruptions are not good.

( అంతరాయం )

వారు మాట్లాడిన తరువాత ఏదైనా అబ్జక్షనబుల్ ఉంటే మీకు ఛాన్స్ వస్తుంది, అప్పుడు మాట్లాడండి. Let all the Members take their seats. These types of pressures will not work. It is not proper to interrupt the Chief Minister all the time. If the Leader of the House speaks, you have to hear it. If you feel anything objectionable in that, then you have a chance. At that time, you can express your opinion.

( తెలుగు దేశం పార్టీ నుండి "సభలో కూడా భయపెడితే ఎలాఅని" అనసాగారు )

Ramakrishnudu Garu, kindly advice your party Members to take their seats. I once again request all the Members to take their seats. First, let the Chief Minister complete his answer.

(Interruptions)

I am once again appealing to all the Members to resume their seats. If anything objectionable is there in Chief Minister's speech, certainly I will provide you an opportunity to speak. మెంబర్ ఒక్కరే మాట్లాడాలి. ఇంకొకరు మాట్లాడకూడదు. మంచి సాంప్రదాయం కాదు. This is not proper. వారు మాట్లాడిన తరువాత ఏదైనా అబ్జక్షనబుల్ ఉంటే, అప్పుడు మీ అభిప్రాయం చెప్పండి. ఈ విధంగా మాట్లాడాలి, ఇంతే మాట్లాడాలిఅని అనడం మంచిది కాదు. మీ మీ సీట్లలో కూర్చోండి.

(Repeated Interruptions by Telugu Desam Party Members)

మీరు మాట్లాడతారు, వారు మాట్లాడకూడదు అంటే ఎలా? ఈ విధంగా మాట్లాడకూడదు అంటే ఎలా? ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు, he is entitled to speak. వారు మాట్లాడిన తరువాత, if anything objectionable is there, certainly I will allow you.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః వారు మమ్ములను భయపెట్టిస్తారా?

మిస్టర్ స్పీకర్ః ఏమిటి భయపెట్టించడం? ముఖ్యమంత్రిగారు లేచి మాట్లాడేటప్పుడు, మీరు పేపర్లో ఉన్నది చూపుతూ మాట్లాడడం మంచిది కాదు. వారు మాట్లాడేటప్పుడు అబ్జక్షనబుల్ ఉంటే, వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. ఈ విధంగా మధ్యలో మాట్లాడడం మంచిది కాదు.

( డా. నాగం జనార్ధనరెడ్డి ఇది పులివెందుల కాదుఅని అనసాగారు )

జనార్ధనరెడ్డిగారు, అనవసరంగా మీరు డీవియేట్ చేస్తున్నారు. This is not a good practice. This is not a good tradition. అటువంటిది ఏమీ జరగలేదు. ఈ విధంగా ప్రొవోక్ చేయడం మంచి పద్ధతి కాదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు, ఆ తరువాత మీరు మాట్లాడేది మాట్లాడండి. If you want to try to stop anybody from speaking, it is not good. ఇటువంటి సాంప్రదాయం బాగుండదు. మీరేమి చెబుతున్నారు. ముందు మీరు ప్రొవొకేట్ చేస్తారు. తరువాత ఈ విధంగా, ఆ విధంగా అనడం కాదని అంటారు. నేను చెప్పాను. నేను ఏమి చెప్పాను. ఈ విధంగా డీవియేట్ చేసేది మంచిది కాదు. I am requesting you. I will definitely ensure that you will be given a chance after the Chief Minister's answer. But when the Leader of the House speaks, you have to allow him to complete his speech.

( డా. నాగం జనార్ధనరెడ్డి మీరు మా రెస్క్యూకి రావాలి, మమ్ములను ప్రొటెక్ట్ చేసే బాధ్యత మీదిఅని అనసాగారు )

What is your behaviour ? You question yourself. What is protection? What is wrong with you? మీరు ప్రొవోక్ చేస్తున్నారు. ప్రొటెక్ట్ చేయడం ఏమిటి? ఏమయ్యింది? హౌజ్‌ని డిస్టబ్ చేయడం మళ్లీ .... asking the Chair to come to your rescue. You throw the House into pandemonium and then expect me to protect you. What is this? నేను ఏమి చెప్పాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండని చెబుతూనే ఉన్నాను. దయచేసి అందరూ మీ మీ సీట్లలో కూర్చోండి. ఇష్యూ పూర్తవుతుంది.

( సభ్యులందరూ తమ తమ సీట్లలో కూర్చున్నారు )

మీ వైపు నుండి సబ్జక్ట్ గురించి రామకృష్ణుడుగారు చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు దీనికి సంబంధించి జవాబు చెబుతారు. దీని తరువాత మీరు మాట్లాడవచ్చు. First, let the Chief Minister complete his speech.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అంతగా ఉలిక్కిపడవలసిన అవసరం లేదు అధ్యక్షా,

( అంతరాయం )

నేను ఎవరినీ భయపెట్టలేదు. ఒకవేళ నేను భయపెట్టినా నాగం జనార్ధనరెడ్డిగారు భయపడడానికి సిద్ధంగా ఉండరని కూడా నాకు తెలుసు.

ఉ. 11.20

మీతోబాటు సమానంగా, నిన్ను చూసుకోడానికి నేను సిద్ధంగా లేను. వదిలేయినన్ను. నిన్ను చూసుకోగల్గుతానా వదిలేయ్. నిన్ను చూసుకోలేనయ్యా వదిలేయ్. అధ్యక్షా, లేనిది విమర్శించే ప్రయత్నం నేను చేయలేదు. నిన్న ప్రతిపక్షనాయకుడు మాట్లాడుతూ, ఖరీఫ్‌లో ఏడున్నర లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామంటే..... ఖరీఫ్ అంటే జూలైలోనో, ఆగస్టు నెలలోనో మొదలౌతుంది. నవంబరు వరకు నీరు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందనే పద్ధతిలో మాట్లాడారు. అధ్యక్షా, జూలై, ఆగస్టు కేవలం రెండు, మూడు మాసాల్లో ఇస్తామని నేను చెప్పాను. వీలు కావడం లేదు, సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఇస్తున్నాము. కొంత నవంబరులో ఇస్తున్నాము. అదేదో మేము పాపం చేసినట్లు చెబుతున్నారు. 60,90 రోజులు ఆలస్యమైతే. వారు మాట్లడుతూ మరోమాట అన్నారు. నిన్న నేను లిస్ట్ ఇచ్చిన ప్రాజెక్టులన్నీ వారు మొదలు పెట్టిన ప్రాజక్టులేనట. నేనేదో ఊరికే ఆఖరులో రెండు పారల మట్టి వేసి పూర్తి చేస్తున్నామట. అటువంటి అర్ధం వచ్చేట్లు ఆయన మాట్లాడుతున్నారు. ఉదాహరణకు తెలుగుగంగ విషయానికి వస్తే, గడచిన 20 సంవత్సరాల్లో రూ.1700 కోట్లు ఖర్చు చేస్తే, సంవత్సరన్నర క్రితం మేము అధికారంలోకి వచ్చిన తరువాత, మిగిలిన పనులన్ని పూర్తి చేయడానికి తొందర చేసే కార్యక్రమం చేస్తే రూ.1700 కోట్లు టెండర్లు పిలిచాము. 20 సంవత్సరాల కాలం నుండి పిలిచిన టెండర్ల విలువ రూ.1700 కోట్లు అవుతే, కేవలం ఒకటిన్నర సంవత్సరాల క్రింతం లో రూ.1700 విలువ గల టెండర్లను పిలిచిన ఘనత మా ప్రభుత్వందే. దీని వల్లే తెలుగుగంగ ద్వారా ఒకటిన్నర లక్షల ఎకరాలకు మేము నీరు ఇస్తున్నాము. వచ్చే సంవత్సరానికి తెలుగు గంగ పూర్తి చేస్తాము. గుత్పా, అలీసాగర్ లు నిజామాబాద్‌కి సంబంధించిన ప్రాజెక్టులు. వీటిలో ఒక ప్రాజెక్టుకి నీరు ఈ సంవత్సరం ఇస్తున్నాము. రెండవది కూడా పూర్తి చేసే వారమే, కాకపోతే గోదావరికి వరద రావడం వల్ల ఇబ్బంది అయింది. దానికి సంబంధించి, వారు ఎన్నికల ముందు రూ. 350కోట్లు ఒక్కో ప్రాజెక్టుకి ఖర్చు చేయాల్సి ఉంటే, కేవలం రెండు, మూడు కోట్ల రూపాయల పనులు చేశారు. ఇది వాస్తవమా? కాదా. చెప్పమనండి. మేమే మొదలుపెట్టామని అంటారు. మీకు చిత్తశుద్ధి లేదు. ఏదైనా పనులు చేస్తే మేమే చేశాము తప్ప మరొకటి కాదు. మేము చేశాము కాబట్టే ఫలితాలు వస్తున్నాయి.

లెదర్‌పార్క్ విషయానికి వస్తే, ఈ లెదర్‌పార్క్‌లు కూడా అన్నీ చేయాలని అనుకొన్నారట. 74 లెదర్‌పార్క్‌లను ఏర్పాటు చేయాలని అనుకొన్నారుట. 7 లెదర్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని అనుకొన్నారుట. కానీ, ఎందుకో మరి పూర్తి చేయలేదు. వారు 8సంవత్సరాల 8 మాసాల 13 రోజులపాటు అధికారంలో ఉన్నారు. మరి వారు ఎందుకు పూర్తి చేయలేదు. It only చిత్తశుద్ధి ఉందో, లేదో అర్థమౌతుంది. ఇప్పుడు ఆయన మాట్లాడుతూ అంటాడు, ఆ 37 ఎకరాల స్థలంలో 7లక్షల మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేసే ఏర్పాటు చేసేవారుట. 37 ఎకరాల స్థలంలో 7లక్షల మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేసే ఏర్పాటు చేయడానికి ఆ 37 ఎకరాలు పెట్టారుట.

(అంతరాయం)

7 లక్షల మందికి ఎంప్లాయిమెంట్ కాదుట, ట్రైనింగ్ అంటున్నారు. సరే ట్రయినింగే అనుకొందాము. అసలు 37 ఎకరాల్లో లెదర్ కి సంబంధించిన పరిశ్రమలు పెట్టాలంటే, ముఖ్యంగా ట్యానింగ్ వంటి పరిశ్రమలు

పెట్టాలంటే There is  సిటీకి ఇంత దగ్గరగా పెట్టవద్దని అన్నారు. ఇది 2000 సంవత్సరంలోనే వచ్చింది. ట్రెయినింగ్ సెంటర్ పెట్టుకోవాల్సి వస్తే ఒక్క హైదరాబాద్‌లోనే పెట్టాలా. దాని వల్ల కావాల్సినంత ఎక్కువ నిధులు వస్తుంటే, ఆ నిధులతో 22 జిల్లాల్లో 22 ట్రెయినింగ్ సెంటర్స్ పెడితే ఎవరికైనా ఇబ్బందా? నొప్పా.

లిడ్‌క్యాప్‌కి బడ్జటరీ సపోర్టు విషయం గురించి మంత్రి గీతారెడ్డి గారు చెప్పారు. ఎన్నికలు జరిగే సంవత్సరంలో వారు దీనికి 'జీరో' సపోర్టు ఇచ్చారు. దానిని అసలు పూర్తిగా మూసివేసే విధంగా డిజ్ ఇన్‌వెస్ట్ చేసే ప్రక్రియ చేయాలని అనుకొన్నారు. నూటికి నూరుపాళ్లు దాన్ని డిజ్‌ఇన్‌వెస్ట్ చేసే ప్రక్రియ చేశారు. లిడ్‌క్యాప్‌కి సంబంధించి మీరు 1998 పి.ఆర్.సి.లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగస్థులందరకు జీతాలు పెంచితే, లిడ్‌క్యాప్ నష్టాల్లో ఉందని వీరికి జీతాలు పెంచకపోవడం అవాస్తవమా అని అడుగుతున్నాను. నష్టాల్లో ఉంది కాబట్టి , నిన్న ఆర్.టిసి వారి మీటింగ్‌లో ఆయన చెపుతున్నారు. ఏదైనా ఒక పబ్లిక్‌సెక్టర్ ఇండస్ట్రీని మూసి వేయాలని అనుకొంటే, దాన్ని నిర్వీర్యం చేసేకార్యక్రమంలో మీరు ప్రావీణ్యం సంపాదించారు. ఇంగ్లీష్‌లో ఒక సామెత ఉంది. నిర్వీర్యం చేయడం, ఇది పనికిరానిదని చెప్పడం, దానిని ప్రైవేటీకరణ చేయడంలో మీది అందెవేసిన చెయ్యి. రాష్ట్రంలో 17 చక్కెర ఫ్యాక్టరీలు ఉంటే మేము అధికారంలోకి వచ్చాం కాబట్టి 11 ఫ్యాక్టరీలైనా మిగిలాయి. వీరు అధికారంలో ఉన్నప్పుడు 7,8 ఫ్యాక్టరీలను పూటకి ఇన్నని అమ్మలేదా. వీరు అధికారంలో ఉన్నప్పుడు స్పిన్నింగ్ మిల్స్ అన్నింటిని అమ్మే కార్యక్రమం చేయలేదా. అధికారంలో ఉండగా చిత్తూరు డెయిరీని నిర్వీర్యం చేసే కార్యక్రమాన్ని చేయలేదా. ఏమిటండి. అధ్యక్షా, అక్కడ లిడ్‌క్యాప్‌కి సంబంధించిన ఒక నిరర్థకమైన 37 ఎకరాల ఆస్థి ఉంది. ఏ విధంగానూ ఏ ఒక్కరికి అది ప్రస్తుతం ఉపయోగపడం లేదు. మేమేదో దాన్ని అమ్మేకార్యక్రమం కాదు, డెవలప్ చేసే కార్యక్రమం చేయాలనుకొంటున్నాము. డెవలప్‌మెంట్ చేసేందుకు ఒక పెద్ద ప్రభుత్వరంగ సంస్థ ముందుకు వచ్చి, చాలా పెద్దఎత్తున డెవలప్ చేస్తామంటే, దానిని కూడా 'స్విస్ ఛాలెంజ్'లో చేసే ప్రక్రియ ముందుకు తెచ్చాము. స్విస్‌ఛాలెంజ్ అంటే, సింగపూర్‌కి సంబంధించిన ఈ పర్టిక్యులర్ ప్రభుత్వ రంగ సంస్థ, మేము దానిని డెవలప్ చేసి 8లక్షల అడుగుల స్థలాన్ని లిడ్‌క్యాప్‌కి ఇస్తామని అన్నారు. స్విస్ ఛాలెంజ్‌కి ఇస్తే , మీకు కావలసిన వారితో 8 లక్షలు కాదు, 9 లక్షలు కోట్ చేయించండి. పది లక్షలు కోట్ చేయించండి ఆ మేరకు లిడ్‌క్యాప్‌కి ఇంకా ఆదాయం వస్తుంది ఆ విధంగా లిడ్‌క్యాప్ మంచి source of income గా తయారౌతుంది ఇప్పుడున్న పరిస్థితుల్లో రూ.40 కోట్లు అనుకొంటున్నాము కానీ, తీరా బిల్డింగ్స్ పూర్తయ్యేసరికి అవి రూ.80 కోట్లు కావచ్చు, లేదా వంద కోట్లు కావచ్చు. ప్రతి సంవత్సరం దాని వల్ల వచ్చే ఆదాయం పెరగవచ్చు. ఈ ఆదాయంలో చిల్లి గవ్వ కూడా రాష్ట్ర ప్రభుత్వం ముట్టుకోదు. I am assuring the House, I am assuring the people of Andhra Pradesh that a single penny out of this amount will be spent on.... లిడ్‌క్యాప్‌పైన ఆధారపడి ఉన్న చర్మ కారుల యొక్క ట్రెయినింగ్ సెంటర్స్ కానీ, వారికి కావాల్సిన రీటేల్ ఔట్‌లెట్స్ కానీ, దానికి సంబంధించిన skill up gradation కానీయండి, టెక్నాలజీ ట్రెయినింగ్ కానీయండి, ఇవన్నీ ప్రతి సంవత్సరం వచ్చే రూ.40కోట్లు కానీ, వంద కోట్లు కానీ పూర్తిగా నూటికి నూరు పాళ్లు దానికే వాడతాము.

ఉ. 11.30

వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదా? వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎంతసేపూ దీనిని అమ్మివేసి స్టేడియములు పెడదాము అనుకోలేదా అది తప్పు కాదా? లేకపోతే రిలయన్సుకు ఇద్దామని అనుకున్నారు అది తప్పు కాదా? ప్రతిపక్ష నాయకులు అంటారు నేను అయితే ఆయన మాట్లాడినపుడు

నాకు స్ఫురించింది నాకు అర్థమైంది నేను చెబుతున్నాను. ఆయన అన్నారు, ' నా దృష్టికి వచ్చాక దానిని క్యాన్సిల్ చేశాను ' అన్నారు.

అధ్యక్షా, నేనడుగుతున్నాను - G.O.Ms. No.151, dated 26th August, 2000. Page No.2 and para No.4 " Secretaries to the Government, Industries, Revenue (Excise), Municipal Administration are requested to ensure that the lands specified above are immediately handed over to Vice Chairman, H.U.D.A. " ఇటువంటి ప్రభుత్వ ఉత్తర్వు గురించి ముఖ్యమంత్రికి సంబంధం లేకుండా, వారికి తెలియకుండా రావడానికి అవకాశం ఉంటుందా చెప్పండి అధ్యక్షా? నా దృష్టికి వచ్చిన తర్వాత జిఓ. ను క్యాన్సిల్ చేశానని వారన్నారు. వారు క్యాన్సిల్ చేసింది ఎప్పుడు? ఎమ్.ఆర్.పి.ఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వారు ఉధృతమైన ఉద్యమం చేస్తే దానికి జడిసి అప్పుడు క్యాన్సిల్ చేశారు. చిత్తశుద్ధి ఉండి క్యాన్సిల్ చేయలేదు అధ్యక్షా .

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెబుతాను. ఆయన చెప్పాడు డబ్బులు కావలసినంత ఉన్నాయి ప్రభుత్వం దగ్గర వెలుగులో డబ్బులు ఉన్నాయి. మీకు తెలియకపోతే నేను చూపిస్తాను. వెలుగులో డబ్బులు ఉన్నాయి అంటున్నారు. వెలుగులో డబ్బులు ఉన్నాయి, ఆ డబ్బుతో మిరు లిడ్ క్యాప్ ద్వారా ఇచ్చే ట్రైయినింగ్ గానీ, దాని ద్వారా చేసే కార్యక్రమాన్ని ఏదైనా చేసుకోవడానికి వెలుగులో డబ్బులు ఉన్నాయి దానితో చేసుకోండి అంటున్నారు. డబ్బులు వెలుగులోనో లేదా ఇంకో చోటో కావలసినంత డబ్బులు, ఎంత కావాలంటే అంత , ఎక్కడి నుంచి అంటే అక్కడ నుంచి డబ్బులు తీసుకు రావడానికి అవకాశం ఉంటే, మరి ఆయనకు అంత తెలివితేటలు ఉంటే మరి వారు అధికారంలో 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు ఉన్నప్పుడు ఎందుకు చేయలేదు అధ్యక్షా? నాకు తెలియకపోతే ఆయన చెబుతారట. ఆయన దగ్గర చెప్పించుకోవడానికా మేం అధికారంలోకి వచ్చింది అధ్యక్షా? అధ్యక్షా, వారు ఇంకోటి అంటారు, మీరు స్థలాన్ని ఏమీ వాడవద్దు. ఎలా ఉన్న స్థలాన్ని అలాగే ఉంచండి. మీరు కావలసినంత డబ్బు బడ్జెటులో పెట్టండి అంటున్నారు. బడ్జెటులో కావలసినంత డబ్బు పెట్టడానికి ఇది ఏమైనా అక్షయ పాత్రా? లేకపోతే మా వద్ద నోట్లు ముద్రించే మిషన్ ఏమైనా ఉందా? అటువంటి నోట్లు ముద్రించే వాళ్లు ఎవరైనా ఉన్నారంటే ' రామకృష్ణుడు ' లాంటి సన్నిహిత స్నేహితులు వారికి ఉన్నారు తప్ప మా వద్ద లేరధ్యక్షా.

మాట ఎత్తేసరికి సాగు నీటి ప్రాజెక్టులకు రూ. 10 వేల కోట్లు ఖర్చు పెట్టారు అంటారు. ఇంకో రూ. 40 కోట్లు ఖర్చు పెట్టలేరా అంటారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఎంత ఖర్చు పెడుతున్నాము? దానివల్ల వచ్చే ప్రయోజనాలు ఏమిటి? సాగు నీటి ప్రాజెక్టులకు ఖర్చు పెడితే దానివల్ల వచ్చే ప్రయోజనాలు శాశ్వతంగా తరతరాలకు ఉండిపోతాయి. గడచిన 20 సంవత్సరాలలో 16 సంవత్సరాలు వర్షాభావ పరిస్థితులు మొత్తం రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలో రైతాంగం అంతా సాగు నీటి ప్రాజెక్టులు కట్టండి, కట్టండి అని అంటే ప్రతి చోటా సేవింగ్ చేసి ఎక్కడెక్కడైతే గేట్లు బిగించే కార్యక్రమం చేయగలుగుతామో అక్కడక్కడ ఆ కార్యక్రమాలు చేసి, సాగు నీటికి అత్యధికమైన నీటిని ఇచ్చే కార్యక్రమం చేస్తూ ఉంటే ఇది ఏదో తప్పు చేస్తున్నట్లు వారు మాట్లాడుతున్నారు.

దీనికి సంబంధించి మాట్లాడుతూ, సాయన్న గారు అంటారు , సింగపూర్ గవర్నమెంట్‌లో ఇంత ట్రాన్స్‌పరెంట్‌గా స్విస్ ఛాలెంజ్ అనే కార్యక్రమాన్ని చేస్తూ ఉంటే ఎన్ని కోట్లు చేతులు మారాయి, ఎన్ని కోట్ల రూపాయలు ముడుపులు అందాయని. మీకు ఎంత సేపూ ఎక్కడ ఎంత డబ్బు, ఎన్ని కోట్లు చేతులు

మారడాలూ, ముడుపులు తీసుకోవడాలే కనపడతాయి తప్ప మరొకటి కనపడవా? ఉదయం నిద్ర లేచింది మొదలూ రాత్రి నిద్రపోయినా కూడా రాత్రి కూడా ఈ కోట్ల రూపాయలు చేతులు మారడాలూ, ముడుపులు ఇవ్వడాలే కలలు వస్తాయా? ఎంత సేపూ, ఏ పని చేసినా, ఏమి చేసినా మీకు ఎంత ఆదాయం వచ్చిందనేదే మీరు చూసుకున్నారు. ఈ రోజు ఈ గవర్నమెంట్‌లో కూడా అదే విధంగా ప్రతి ఒక్కరూ సంపాదించుకుంటున్నారు అనే అనుమానాలతో బ్రతుకుతున్నారు . ఇది తప్పు నాయనా?

ఇదెక్కడి న్యాయమండీ? పన్నులు పెంచ వద్దు. ఎక్కడా పన్నులు వద్దు. భూమి శిస్తులు వద్దు, ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు వద్దు. అసలు వేయ వద్దు. ఉంటే మొత్తం తీసి వేయండి. ప్రజలకు సంబంధించిన ప్రతి మేలుకూ వారు ఎంత అడిగితే అంత ఇవ్వాలి. .....

(ప్రధాన ప్రతిపక్షం తెలుగు దేశం సభ్యులు పోడియంలోకి వచ్చి అంతరాయం కల్పించారు. )

నేను మనవి చేస్తున్నాను. మేము ఖర్చు పెడుతున్నది కేవలం సేద్యపు నీటి ప్రాజెక్టులకు కాదు. ఈ సంవత్సరం రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్న విషయం వాస్తవం . కానీ దానిని పూర్తిగా సంక్షేమానికి రూ. 9,500 కోట్లు ఇందిరమ్మ ద్వారా కేవలం సంక్షేమానికే ఖర్చు పెడుతున్నాము. 18 లక్షల ఇళ్లు కడుతున్నాము. ఒక సంవత్సరంలో మీరు ఎప్పుడైనా కలలో అయినా దీనిని ఊహించారా అని అడుగుతున్నాను. 31 లక్షల మందికి పెన్షన్సు ఇస్తున్నాము. మీరు ఉన్నపుడు రూ. 75 పెన్షను ఉంటే, ఈ రోజు వారికి మేము రూ. 200 పెన్షను ఇస్తున్నాము. ప్రతి పేద వాడికీ, ప్రతి మైనారిటీ వారికి, ప్రతి వెనుకబడ్డ వర్గానికి చెందిన వాడికీ ఈ పెన్షను ఇస్తున్నాము. ఆ విధంగానే రాష్ట్రంలోని నిరర్థకమైన ఆస్తులు ఏవైనా ఉంటే దాని వల్ల కొంత ఆదాయం వచ్చేలా ప్రభుత్వం చేసుకుంటే అదేమైనా తప్పా అధ్యక్షా? ఎక్కడ ప్రభుత్వానికి సంబంధించిన 10 ఎకరాల భూమి ఉంటే దానిని అమ్మడంలో పారదర్శకతతో అందరిలో చేస్తూ ఉంటే , వారు దానిని 'వేలం వెర్రి ' అంటున్నారు. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు అప్పులు తీసుకు రాలేదా? మీరు భూములు అమ్మలేదా?

( అంతరాయం )

అధ్యక్షా, అత్యంత పారదర్శకంగా ప్రభుత్వానికి సంబంధించి ఎక్కడైనా ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేస్తే , సామాన్యుడిపై భారం, బరువూ పడకుండా ఈ విధంగా ఏవైనా ఆస్తుల ద్వారా బాడుగలు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తే, ఆ వచ్చే బాడుగల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే, లేదా ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా ప్రొటెక్టు చేసుకోవాలని, అలా ప్రొటెక్టు చేసుకోలేని ఆస్తులు ఉంటే వాటిని అత్యంత పారదర్శకంగా అమ్మే కార్యక్రమం చేస్తూ ఉంటే అది తప్పన్నట్లు వారు మాట్లాడుతున్నారు.

ఉ.11.40

స్విస్ ఛాలెంజిలో ప్రత్యేకంగా లిడ్‌క్యాప్ డెవలప్‌మెంటు కూడా స్విస్ ఛాలెంజిలో చేస్తున్నాము. ఈ స్విస్ ఛాలెంజి కూడా ఆ సిస్టిమ్‌ని ప్రవేశపెట్టింది చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడే కదా? వీరు అధికారంలో ఉన్నప్పుడు 150 సంవత్సరాల చరిత్ర కల్గిన హెరిటేజిగా వస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆస్థులను అమ్మలేదా? భారతీయ జనతాపార్టీ సభ్యులు కిషన్‌రెడ్డిగారు అంటారు ఈ భూమి సెంటిమెంటుతో కూడుకున్నది అని. ఈ 37 ఎకరాల భూమి, దాంట్లో ఇంతవరకు ఎవడు ఏ విధంగా ఆ పని చేయలేదు. ఆ భూమికి సంబంధించిన సెంటిమెంటు ఏమిటి? అక్కడ ఏమైనా మహాత్మాగాంధీ,లేకపోతే అంబేద్కర్‌గారో లేక

మరోనాయకుడో ఎవరైనా అక్కడ ఏమైనా ఉద్యమం చేసినారా? ఇంకోటి ఏమైనా చేసి ఉన్నారా? లేకపోతే వారికి సంబంధించిన విగ్రహాలు ఏమైనా ఉన్నాయా? అటువంటి సెంటిమెంటు ఏమన్నా ఉండడానికి అవకాశం వుంటే అటువంటి పరిస్థితి వుంటే తప్పకుండా చూడవలసిందే, నాకు తెలిసినంతవరకు ఏమిలేదు. మా రోశయ్యగారు చెబుతున్నారు నిజాంషుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన 16 వేల ఎకరాల భూమిని అమ్మివేశారు. నాకు అయితే డిటేల్సు పూర్తిగా తెలియదు. ఇవాళ ఉన్న పరిస్థితులలో లిడ్‌క్యాప్‌కు ఉన్న డబ్బు 2 కోట్ల రూపాయలు బడ్జెట్ సపోర్టు కేవలం వాళ్ల జీతాలకు మాత్రమే సరిపోతుంది ఏ విధమైన అభివృద్ధి కావడం లేదు. ఈ డబ్బుతో లిడ్‌క్యాప్ సంస్థయొక్క విస్తరణ విపరీతంగా పెరుగుతుంది. దానివల్ల దళితులు బాగా బాగుపడడానికి అవకాశాలు ఉన్నాయి. వాళ్లకి ట్రైనింగ్ కాని ఉద్యోగావకాశాలు కాని పూర్తిగా పెరగడానికి అవకాశాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున వారిని అభివృద్ధి చేసే కార్యక్రమానికి తెద్దామని చెప్పి, దీనికి సంబంధించిన ప్రజాప్రతినిధులతో, ఛైర్మన్‌లతో మాట్లాడడం జరిగింది. బ్లూప్రింటు వారి ముందు ఉంచుతే తప్పకుండా చేయండి అన్నారు. మాదిగ వర్ణానికి సంబంధించిన నాయకులతో కూడా చాలామందితో నేను మాట్లాడడం జరిగింది. తప్పకుండా చేయండి అన్నారు. లిడ్‌క్యాప్‌తో సంబంధించిన ఎంప్లాయిస్‌తో కూడా మాట్లాడడం జరిగింది. ఇవాళ ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం మంచిదైనందుకే ఇవాళ మాకు జీతాలు వస్తున్నాయి. పిఆర్‌సిలో enhancement కూడా రావడం లేదు, ఎందుకంటే లిడ్‌క్యాప్ లాభాలబాటలో లేదు. ఈ విధమైన ఆదాయం తప్పకుండా లాభాలబాటలోకి వస్తుంది దయచేసి చేయండని చెప్పి లిడ్‌క్యాప్‌కు సంబంధించిన ఎంప్లాయిస్ కోరుతున్నారు. నేను తద్వారా ఈ కార్యక్రమం కూడా పూర్తిగా పారదర్శకంగా స్విస్ ఛాలెంజీ ఆయనగారు పెట్టిన పద్ధతే చేస్తున్నాము. Eight lakh square feet built up area ఇస్తామని చెప్పి అన్నారు. స్విస్ ఛాలెంజి అంతేకంటే ఎక్కువ ఇవ్వగల్గితే ఇప్పించేయండి, ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశాలు వుంటే మీరు కూడా చూడండి. It will be thrown open. మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. లిడ్‌క్యాప్ ద్వారా దళితులను అభివృద్ధి చేసే ఒక మంచి కార్యక్రమాన్ని మేము చేస్తావుంటే వాళ్లు మోకాలు అడ్డువద్దు , మీరు మంచి పనులు చేయలేకపోయారు. మేము చేస్తున్న మంచి పనులకు దయచేసి మోకాలు అడ్డువద్దు అండీ, ఏదైనా సామెత చెప్పినట్టు కనీసం ఊరుకోండి, మమ్ములను అభినందించవద్దు, మీరుఆ పని చేయలేరు, ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి. మేము మంచి పనిచేస్తే ఊరుకోండి, కనీసం పని చేయకూడదు అంటూ అటువంటి క్వొశ్చన్సువేసి వాళ్లు చేసిన చరిత్ర అంతా వాళ్లు చేసిన పనులు అన్నీ బయటకు తెచ్చుకొని కడుపుచించుకుంటే కాళ్ల మీద పడుతుంది అనే విధంగా అది ఎందుకు చేసుకుంటున్నారని మటుకు మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముందు మిమ్ములను అపీల్ చేస్తున్నాను. నిన్న కూడా నేను ఇదే మాదిరి కరువు మీద మాట్లాడేటప్పుడు ప్యానల్ స్పీకర్ మేము ప్రొటస్టు చేస్తావుంటే ఒక్క నిమిషం మా డిమాండ్స్ కూడా చెప్పనీయకుండా హౌస్ ఎడ్జెర్న్ చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా మీరు ఒకసారి రికార్డ్సు చూడండి. నేను సబ్జెక్టు ఏమి మాట్లాడాను? గవర్నమెంటు ఏమి మాట్లాడారు మీరు ఒకసారి ఎనలైజ్ చేయండి. చాలా సబ్జెక్టు అంతా కూడా మొత్తం డివియేషన్ చేసి కాకుండా చాలా విషయాలు చెప్పారు.ఒక రాజకీయ పార్టీగా ఒకసారి ఆలోచిస్తే ముఖ్యమంత్రిగారు పాత గవర్నమెంటులో ఏమి చేశారో అంతా కూడా చెప్పారు. అదే మాదిరిగా అనేక విషయాలు మాట్లాడారు కాబట్టి నాకు చెప్పడానికి అవకాశం ఇవ్వమని మిమ్ములను కోరుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు చాలా విషయాలు చెబుతూ లిడ్‌క్యాప్ ల్యాండ్ పనికి రాని ల్యాండ్ అని వారు మాట్లాడారు. ఆల్ పార్టీస్ యునానమస్‌గా అడిగింది ఏదైనా ఒక ఆస్థి ఒక సంస్థకు ఉన్నప్పుడు అది కూడా షెడ్యూల్‌కులాలకు సంబంధించిన లిడ్‌క్యాప్ ఇది వారికి ఉన్నప్పుడు ఆ ఆస్థిని అమ్మి డెవలప్ చేస్తామనడం కరెక్టు కాదు. మీరు చేసే పని చూస్తావుంటే ఈ రోజు బడ్జెటులో డబ్బులు

తగ్గిపోయాయి, సంక్షేమం పూర్తిగా తగ్గిపోయాయి, చాలాసార్లు మేము చెప్పాము. కాని ఆయన అంటున్నారు నా దగ్గర ఏమైన అక్షయపాత్ర వుందా అని అడుగుతున్నారు. పేద వాళ్లకు అయితే డబ్బులు లేవు. మేము ఆ విషయం చెప్పాము. కోటేశ్వర్లను కోటేశ్వర్లుగా చేయడానికి మీ దగ్గర చాలా డబ్బులు ఉన్నాయి. ఉదాహరణకు నేను 2, 3ఇష్యూస్ చెబుతాను ఇదే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీకి ఆ రోజు మీరు చూస్తే 20, 30 ఎకరాలు ఇచ్చి వాళ్ల ఇన్‌స్ట్యూట్స్ అన్ని పెట్టిస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు 250, 500 ఎకరాలు ఇస్తున్నారు, వాళ్లకి మాత్రం వెయ్యి, రెండువేల కోట్ల రూపాయల విలువగల ఆస్థులను ఇస్తున్నారు. లిడ్‌క్యాప్‌కు కూడా 37 ఎకరాలు వుంటే ముఖ్యమంత్రిగారు వాళ్లకి ల్యాండ్ ఎందుకు ఉండాలని, ఈ యొక్క స్విస్ ఛాలెంజి పెట్టి మొత్తం అమ్మే పరిస్థితికి వచ్చారు. నేను ఒకటి చెబుతున్నాను సుబ్రమణ్యం రిపోర్టు చెప్పారు. అదే మాదిరిగా స్పోర్ట్స్ కోసం ఇస్తామన్నారు నేను అడుగుతున్నాను ముఖ్యమంత్రిగారిని. మేము రిఫార్మ్స్ చేశామని మమ్ములను తిట్టిన మీరు ఇటీవల కాలంలో ఇవి అన్నీ చేస్తున్నారు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఆరోజు జరిగినటువంటివి కూడా మేము కాన్సిల్ చేశాము. ఇప్పుడు మీరు క్యాన్సిల్ చేయమని చెబుతున్నాను. ఒక మాట మిమ్ములను అడుగుతున్నాను. మీరు ఏమి అంటున్నారు, మీరు జి.ఒ.నెం .5 ఇచ్చి మీరు మాట్లాడిన మాట మీప్రక్కన ఉన్న ఫైనాన్సు మంత్రిగారు ఆయన ఇది ఉత్తుత్త జీ.ఒ. ఈ జి.ఒ. ఏమాత్రం అమలు కాదు అని చెప్పారు. ఈ జి.ఒ.వల్ల ఏమి కాదు నన్ను నమ్మండి అని మీరు అన్నారు. ఆ విధంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అది విధిలేని పరిస్థితిలో ఇచ్చామని మాట్లాడారు. మళ్లీ అందరు కూడా ఆందోళన చేస్తే జి.ఒ.ను క్యాన్సిల్ చేసుకున్నారు. మీ నాలెడ్జి లేకుండానే క్యాన్సిల్ చేశారా అని అడుగుతున్నాను. భారతదేశంలో సింగరేణి కాలరీస్‌కు 1250 కోట్ల రూపాయలు నష్టం వుంటే ఆ నష్టాలను పూడ్చి ఈ రోజు 500 కోట్ల రూపాయలు లాభాలకు వచ్చే పరిస్థితికి తీసుకొస్తే దానిని కూడా ప్రయివేటైజేషన్ చేయాలనుకుంటే అప్పుడు మీరు ఏమి చెప్పారు. ఉద్యోగస్థులను తగ్గించాలని మీరు అనుకుంటున్నారు. ప్రయివేటైజేషన్ చేయాలని మీరు అనుకుంటున్నారు. ఆ రోజు కూడా ఎపిఎస్ఆర్‌టిసి పబ్లిక్ ట్రాన్సు పోర్టు ఉండాలని మేము ఆలోచిస్తే ఈ రోజు మీరు ఆర్‌టిసిని ప్రయివేటైజేషన్ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే ఉద్యోగస్థులను తగ్గించాలని స్పష్టంగా అంటున్నారు. ఆరోజు ఎపిఎస్ఆర్‌టిసికి ఆస్థులు ఇస్తే, ఆ ఆస్థులను అమ్ముకొని ఈ రోజు అంతా రన్ చేసుకోమని జీతాలు తీసుకోమని పరిస్థితికి వచ్చింది. ఆ విధంగా మీరు తిరిగి ఎదురుదాడి చేస్తున్నారు.

ఉ.11.50

అధ్యక్షా, ఈరోజు నేను అడుగుతున్నాను. నిజాంసాగర్ ల్యాండ్‌గురించి చెప్పారు. నిజాంసాగర్ ల్యాండ్ 8,000 ఎకరాలను ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు ఇచ్చాము. మార్జిన్ మనీ కార్పొరేషన్‌వద్దనుండి ఇప్పించి చాలా చక్కగా వీకర్ సెక్షన్స్‌కు ఇచ్చాము తప్ప మీ మాదిరిగా రైతుల, పేదవారి రైతులు అమ్మాలని ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. కోకాపేట ఎస్.సి.ల భూమిని ఈరోజు మీరు ఆక్షన్‌చేస్తే హైకోర్ట్ స్టే ఆర్డర్‌చేస్తూ డిక్టమ్స్ పాస్ చేసింది. పేదవారి ఆస్తులు మీరు అమ్మారు. మీరు ఇప్పుడు మాట్లాడుతున్నారు. సంక్షేమరంగానికి ముఖ్యమంత్రిగారు నిధులు పెంచామని అంటున్నారు. బి.సి. సంక్షేమానికి కేటాయించే డబ్బంతా తగ్గిపోయింది. వారు పేదవారు కాబట్టి నెత్తురు అమ్ముకుని కాలేజ్ ఫీజులు కడుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో ఆలోచించాలి. షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ బడ్జెట్ కూడా తగ్గిపోయింది. బాగా చేస్తున్నామని మీరు అంటున్నారు. ఒక్కసారి ఏజన్సీ ఏరియాకు వెళదాము. ఎక్కడ చూసినా మలేరియా, చికూన్‌గున్యాలతో ఇబ్బందిపడుతూ తిండి కూడా లేకుండా బాధపడుతుంటే ఈరోజు ముఖ్యమంత్రిగారు సంక్షేమంగురించి మాట్లాడుతున్నారు. ఈనాడు మేము అడిగిన ' వెలుగు' విషయంగురించి మాట్లాడారా? వెలుగు, డి.ఎఫ్.ఐ.డి.లలో డబ్బులు ఉన్నాయి. మీరు ఒక్కసారి ఆలోచించాలి.

ఆ డబ్బు తీసి ఖర్చుపెట్టమంటే దానికి కూడా ఎదురుదాడి చేస్తున్నారు. రూ.2,000 కోట్లు వచ్చిన మాట వాస్తవం. అది కూడా పేదరిక నిర్మూలన కోసం తీసుకువచ్చాము. మీరు వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినది. పేదవారికోసం ఖర్చుచేసే బడ్జెట్ తగ్గించారు. ఒక్క ప్రాజెక్ట్ అయినా ఇప్పటివరకు మీరు పేదవారికొరకు క్రియేట్ చేశారా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మాట్లాడితే అక్షయపాత్రగురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు ల్యాండ్ విషయం మనము చర్చించుకోబోతున్నాము. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో అక్షయపాత్ర ఎంత బాగుందో. మీవారు భూములన్నీ భోంచేస్తున్నారు. మేము ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కు వ్యతిరేకం కాదని పదేపదే చెప్పాము. సంక్షేమంగురించి మేము చెప్పాము. పేదవారికోసం మిమ్మల్ని కార్యక్రమాలు చేపట్టమంటే మీరు ఒక్క కార్యక్రమం కూడా చేపట్టకుండా ఈరోజు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. మేము హజ్ హౌస్ కడితే మీరు ఆ హజ్ హౌస్‌ను కూడా ఫైవ్ స్టార్ హోటల్‌గా మార్చాలని అనుకున్నారంటే మిమ్మల్ని ఏమనాలో అర్థంకావటంలేదు. అది ఒక పవిత్రమైన స్థలం. హజ్ యాత్రికులందరూ అక్కడకు వస్తారు. ఆ స్థలాన్ని వారు పవిత్రంగా చూసుకుంటారు. అటువంటి స్థలాన్ని ఫైవ్‌స్టార్ హోటల్‌గాచేసి అక్కడ బార్‌వంటివి పెట్టాలని ఆలోచించారంటే మీరు ఎటువైపు పోతున్నారు? ఆస్తులన్నీ నిరర్థకంగా ఉన్నాయంటూ వక్ఫ్ ఆస్తులన్నీ అమ్మేస్తున్నారు. దేవాలయ భూములన్నీ ఇష్టంవచ్చినట్లు అమ్మితే హైకోర్ట్ స్టే చేసింది. చర్చ్ భూములు, వక్ఫ్ ప్రాపర్టీస్, దేవాలయ భూములు ఇష్టం వచ్చినట్లు అమ్మేస్తుంటే ఈరోజు అడిగే పరిస్థితి లేదు. భారతదేశంలోనే పేరుతెచ్చుకున్న అప్పా ఉన్నది. అది ఒక మంచి ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్. పోలీసులకోసం ఒక మంచి ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఉండాలని దానిని క్రియేట్‌చేస్తే ఆ ల్యాండ్స్‌పై కూడా మీ కళ్లుపడ్డాయి. అప్పా ల్యాండ్స్‌ను కూడా ప్రైవేటైజ్ చేయాలని, వాటిని అమ్మాలని అనుకుంటున్నామంటే మనం ఎక్కడకుపోతున్నాము? బొటానికల్ గార్డెన్‌ను కూడా అమ్మాలని, లీజుకు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఉండే భూములు, ప్రభుత్వ భూములు, ఎస్.సి. భూములు, పేదవారి భూములు, ఎండోమెంట్ భూములు, ప్రైవేటు వ్యక్తుల భూములు తీసుకుని మీరు వ్యాపారం చేసుకోవంద్వారా దాంట్లో కూడా డబ్బులు సంపాదించుకుంటున్నారంటే ఎంత బాధ వస్తుందో అర్థంచేసుకోవాలి. ఎవరు పేదవారి తరపున ఉన్నారో, ఎవరు కోటీశ్వరుల తరపున ఉన్నారో ఈ హౌస్‌లో తేలాల్సిన అవసరం ఉన్నది. లిడ్‌క్యాప్‌కు 37 ఎకరాలు ఇచ్చారు. మీరు ఆ ల్యాండ్స్ అమ్మి ఇవన్నీ చేస్తామని అంటున్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్.సి., ఎస్.టి.ల కరెంట్ బకాయిలు రూ.200 కోట్లు తిరిగి కట్టించుకోవద్దని చెబితే తిరిగి అవన్నీ మీరు కట్టించారు. పేదవారిపైన మీ ప్రతాపంవద్దు. దయచేసి ఆలోచించండి. షెడ్యూల్డ్ కులాల భూమి అమ్మవద్దు. రూ.40 కోట్లు ఇచ్చే శక్తి ప్రభుత్వానికి ఉన్నది. ఆ జి.ఓ. కేన్సిల్‌చేయటంద్వారా ప్రభుత్వం పేదవారిమీద కనికరం చూపాలి. మనం అధికారంలోకి వస్తాము, పోతాము, కాని ప్రభుత్వ ఆస్తులు శాశ్వతం.

MR. SPEAKER: Please conclude.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు ఒక్కసారి ఆలోచించాలి. రికార్డ్స్ తెప్పించి చూడండి. ముఖ్యమంత్రిగారు ఏమి మాట్లాడారు, నేనేమి మాట్లాడాను, ఆయన ఎంత సమయం మాట్లాడారు, నేను ఎంత సమయం మాట్లాడానో చూడండి. రికార్డ్స్ తెప్పించండి, ఇద్దరిని పిలిపించి ఆ రికార్డ్స్ చూపించండి, మేము చూస్తాము, అప్పుడు న్యాయం చెప్పండి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదవారికి సమస్యలు వస్తున్నాయి. సంక్షేమం పూర్తిగా దెబ్బతిన్నది. పేదవారి భూములకు రక్షణ లేకుండాపోయింది. ఈనాడు పేదవారి ఆస్తులన్నీ అమ్మేస్తున్న ప్రభుత్వం వారిని అభివృద్ధి చేస్తున్నామని అనటం కరెక్ట్ కాదు. మీరు అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినది. రూ.2 కోట్లు మాత్రమే ఇచ్చి మీరేదో షెడ్యూల్డ్

కులాలవారిని ఉద్ధరిస్తున్నామని మాట్లాడుతున్నారు. మినీ లెదర్ పార్క్స్, మీడియం, మేజర్ లెదర్ పార్క్స్ మేము పెట్టాము. వాటికి కావలసిన డబ్బులు మీరు కేటాయించండి. జి.ఓ.102 వారి ట్రైనింగ్ కోసం పెట్టాము. Financial and Legal Service Centre, Professional Education Development Centre, SMA Trade Promotion Centre, Government Access Centre, Mall of Andhra Pradesh comprising of Retail, Leisure, Entertainment, Cultural facilities, Food Courts, Hotel, Service Apartments వీటికి ఇస్తామంటున్నారు. దానికంటే ముందు మీరు చేయాల్సిన పని లిడ్‌క్యాప్‌కు ఒక పెద్ద సముదాయం క్రియేట్ చేయండి. ట్రైనింగ్ ఫెసిలిటి, ట్రైనింగ్ సెంటర్ పెట్టండి. వారి ఉత్పత్తులను అమ్మటానికై ఒక రిటైల్ షాప్ ఏర్పాటుచేయండి. ఎక్స్‌పోర్ట్‌కోసం ఒక సెంటర్ ఏర్పాటుచేయండి. అవి చేయటంద్వారా వారిని ఆదుకోండి. మీరేదో వేరేవారికి ఇచ్చి అందులో వచ్చే డబ్బుద్వారా లిడ్‌క్యాప్‌ను డెవలప్ చేస్తామని అంటున్నారు. సింగపూర్ కంపెనీకి ఇస్తామని అంటున్నారు. ఇది సబబైన చర్య కాదు. ఇది ప్రజా వ్యతిరేక కార్యక్రమం, పేదవారి వ్యతిరేక కార్యక్రమం. షెడ్యూల్డ్ కులాల కడుపుకొట్టే కార్యక్రమం కాబట్టి దయచేసి ఈ జి.ఓ.102ను ఇమ్మీడియెట్‌గా కేన్సిల్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER: The issue is closed. Now the Government's stand is clear. ఈ ఇష్యూ క్లోజ్ అయినది. మరల మరల అవకాశం రాదు.

(INTERRUPTIONS)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రశ్నలో ఉన్న విషయం ప్రక్కకుపోయి వాదోపవాదాలకు వస్తున్నట్లు ఉన్నది. మీరు ఎంత అమ్మారు, మేము ఎంత అమ్మామనే దానికి వచ్చింది. ఇంతకముందు మీరు అవకాశం ఇచ్చినప్పుడే చెప్పాను. "రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్‌కు చెందిన బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ అథారిటి (బి.సి.ఎ.)తో లిడ్‌క్యాప్ ఎమ్.ఓ.ఎ. (అవగాహన పత్రం) కుదుర్చుకుంది. హైదరాబాద్‌లోని దర్గా హుస్సేన్ షావాలివద్ద 37 ఎకరాల లిడ్‌క్యాప్ భూమిలో మల్టిపర్పస్ మాల్‌గా "సైబరాబాద్ సివిక్ సెంటర్"ను అభివృద్ధిచేయటానికి వీలుగా ప్రభుత్వానికి బి.సి.ఎ. ఒక ప్రతిపాదన సమర్పించింది" అని అన్నారు.

మ.12.00

మేం స్పష్టంగా చెప్పాం. మీరు ప్రాజెక్టులు కట్టారా, లేకపోతే మరొకటి కట్టారా, మరొకటి కట్టారా అని అడగడం లేదు. మేమడిగేది ఒకటే. దళితులకు సంబంధించి, పైగా చర్మకార వృత్తి చేసుకునే వారి పిల్లలట్రెయినింగ్ కోసం, వాళ్ల బ్రతుకుదెరువు కోసం ఉద్దేశించబడిన శిక్షణా సంస్థను అక్కడ ఏర్పాటు చేయడం జరగాలి. కాని జరిగింది ఏమిటి? రు. 40 కోట్ల కిరాయి కోసం దానిని వేరే వాళ్లకు అప్పజెప్పుతామంటే ఎట్లా? నేనడగదలచుకుంది ఒక్కటే. వాళ్లు అమ్మలేదు మీరే అమ్ముతున్నారని చెప్పడం లేదు. వాళ్లు అమ్మడం మొదలుపెడితే మీరు దానిని పూర్తి చేస్తున్నారు. వాళ్లు నిజాం షుగర్ ఫ్యాక్టరీతో మొదలుపెడితే మీరు మొత్తం రాష్ట్రాన్ని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. కోకాపేటలో దళితుల భూములను కూడా గుంజుకొని వాళ్లను హర్రాస్ పట్టించారు. పబ్లిక్ పర్పస్ కోసమని వాళ్లు చేస్తే మీరూ అదే చేస్తున్నారు. వాళ్ల లాగా మీరూ చేస్తే న్యాయమౌతుందని మీరు అనుకుంటే ఎట్లా? ఎన్నికల ముందు మీరు చెప్పిందేమిటి? ఎన్నికలలో మీరు ప్రజలకిచ్చిన వాగ్దానాలేమిటి? ప్రపంచబ్యాంకుకు బానిసలు కాకూడదని మీరు చెప్పారు కదా? మరి ప్రపంచబ్యాంకునుండి మీరు కూడా అప్పులు తెస్తున్నారా లేదా? అంతకుముందు ప్రపంచ వ్యవస్థీకృత సర్దుబాటు అప్పు పోయి డెవలప్‌మెంట్ అప్పు వచ్చింది. ఆ డెవలప్‌మెంట్ దెబ్బ ప్రభావ ఫలితంగా గతంలో చంద్రబాబు నాయుడు గారు ఏ బాటలో నడిచారో అదే బాటలో రాజశేఖర రెడ్డి గారు కూడా పోతున్నారు. ఈ

విషయాన్ని తేటగా వారే చెప్పారు. నీవు ఏదైతే చేశా వో నేనూ అదే చేశానని చెప్పారు ముఖ్యమంత్రి గారు. మీరు ఎన్నికల ముందు ప్రజలకు ఏం చెప్పారు? ప్రపంచబ్యాంకు అప్పుల వల్ల ప్రజల మీద భారం వేయబోమన్నారు. ఈ లిడ్‌క్యాప్‌కు సంబంధించి వాళ్లే మొదలు పెట్టారు మేం పూర్తి చేయబోతున్నామంటే ఇదెక్కడి న్యాయం? ఇంతకంటే పూర్తిగా దుర్మార్గమైన పని ఏముంటుంది? మీరు ఏమైనా చేయండి. కాని దళితులకు కేటాయించిన భూమిని ప్రైవేట్ వారికి కన్‌స్ట్రక్షన్ కోసం లీజౌట్ చేస్తామని చెప్పడం కంటే అధ్వాన్నకరమైన పరిస్థితి ఇంకొకటి వుండదు.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ, గవర్నమెంట్ ఇచ్చిన రిప్లై మీద ఫైనల్‌గా మీరు ఏం చెబుతారో చెప్పండి. దీనిని డిబేట్ క్రింద నేను కన్వర్ట్ చేయలేను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అక్కడి వాళ్ల స్టాండ్, ఇక్కడి వాళ్ల స్టాండ్ ఏమిటో తెలుసుకుంటే సరిపోతుందా, మరి మా స్టాండ్ ఏమిటో అవసరం లేదా?

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ, నేను మిమ్మల్నిఆపే ప్రయత్నం చేయటం లేదు. కాని ఈ విషయంపై మీ స్టాండ్ ఏమిటన్నది, ఫైనల్‌గా మీరు ఏమి చెప్పదలచుకున్నారో, మీరు ఏమి రిజిస్టర్ చేయదలచుకున్నారో చెప్పితే ఈ ఇష్యూని క్లోజ్ చేయాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా ఉద్దేశమల్లా అదే సార్..... వాళ్లు అమ్మారని వీళ్లు చెబుతున్నారు. వీళ్లు అమ్ముతున్నారని వాళ్లు చెబుతున్నారు. వాళ్లు అనడమే కాదు. ఈ రోజు హోల్ ఆంధ్ర దేశమంతా అంటున్నారు. మీరూ చంద్రబాబు నాయుడు గారి దారే పట్టారని. ఈ అంశం పై క్లారిటీ రావాలనే స్పష్టంగా చెప్పాను. అటువైపు వాళ్లు చేస్తున్నారు. ఇటువైపు వాళ్లూ చేస్తున్నారు. మరి అడగపోతే ఇక్కడ మేం ఎందుకు సార్? రాజశేఖర రెడ్డి గారు ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారు. ప్రత్యేకంగా అడుగు, బడుగు వర్గాలకు అనేక వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలకు సంబంధించి మాటలు కోటలు దాటుతున్నాయి కాని పనులు మాత్రం ఆవగింజంత అవతలకు పోవడం లేదు. దాని వల్ల దళితులు, పేదలు అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోజున రోగం వస్తే మందు లేదు. చేద్దామంటే పని లేదు. ఉస్మానియా, ఇతర టీచింగ్ ఆసుపత్రులకు పోతే వారి పరిస్థితి దయనీయంగా తయారయ్యింది. ప్రభుత్వం ఏ రకంగానైనా సరే ఈ ఆలోచనను విరమించాలి. రు. 60 వేల కోట్ల బడ్జెట్ అలోకేషన్ ఇచ్చినప్పుడు దళితుల కోసం ఇచ్చిన ఈ భూమిలో వేరే ఇతర, అతర పనులు అంటే రకరకాల హోటల్స్, బార్స్, మల్టీపర్పస్ షాపింగ్ మాల్స్ కోసం సంవత్సరానికి రు. 40 కోట్ల కిరాయికి ఇచ్చామంటే..... ఇది ఎట్లా వుందంటే....... వెనకటికి ఒకామె రెండెడ్లను అమ్మి భర్తను జీతం వుంచి చాలా సుఖంగా వుందని చెప్పిందట. అట్లా వుంది సార్ ఈ ప్రభుత్వ తీరు. రు. 40 కోట్ల కోసం చర్మకార వృత్తి చేసుకునే పేద దళితుల భూమిని ప్రైవేట్ వారికి అప్పగిస్తే ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం వస్తుందా? అమ్ముకుంటే అది మార్వాడి పని అవుతుంది కాని. ఇక్కడే కాదు కోకాపేటలో కూడా దళితుల భూములు నాశనమయ్యాయి. కాబట్టి ఈ భూములకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనైనా ఒప్పంద పత్రాలను రద్దు చేసుకొని యాజిటీజ్‌గా లిడ్‌క్యాప్‌కే వుంచండి. దాని వల్ల మాత్రమే దళితుల, పేద చర్మకార వృత్తి పని వారల పిల్లల పరిస్థితి మెరుగవుతుంది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక దళిత శాసనసభ్యుడు రు. 40 కోట్ల కోసమని ఇస్తేదాని ద్వారా వచ్చే ఆదాయం ఏ ఏజెన్సీకి అయితే ఇచ్చారో వాళ్లకే పోతుంది కాని స్టేట్ ఎక్స్‌చెకర్‌కు పోదని గుండెలు బాదుకుంటున్నారు సార్ ..... ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్

నిర్మించడం కోసం లిడ్‌క్యాప్‌కు ఇచ్చిన ఆ స్థలం కాలుష్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో వుంది. దళితుల పిల్లలు మిడిల్ ఆఫ్ ది సిటీలో వుండకూడదనుకుంటే అంతకంటే దయనీయమైన పరిస్థితి మరొకటి వుండదు సార్ .... ఇది ఎన్నికల ముందు వాళ్లిచ్చిన వాగ్దానాలకు విరుద్ధం . చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు వుంటుంది. ఈ చర్యను మా పార్టీ తరఫున నిరసిస్తున్నాము. కాబట్టి లిడ్‌క్యాప్‌కు సంబంధించి 37 ఎకరాల భూమిని ప్రైవేట్ వారికి లీజ్‌కు ఇచ్చే ఒప్పంద పత్రాన్ని రద్దు చేసుకోవాలని మేం ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ప్రభుత్వం చర్యను మేము నిరసిస్తూ సి పి ఐ ఎం పార్టీ తరఫున మేం వాకౌట్ చేస్తున్నాము.

( సభలో వున్న సి పి ఐ ఎం పార్టీ సభ్యులు సభ నుండి వెలుపలికి వెళ్లిపోయారు.)

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, లిడ్‌క్యాప్‌కి సంబంధించి సబ్జెక్ట్ డీవియేట్ కావడం వలన ఈ అంశం మీద చాలా సుదీర్ఘంగా చర్చ కొనసాగుతున్నది. అధ్యక్షా, మీరు కూడా అటెన్షన్ డ్రా చేయడం లేదు. మీరు ఏదో ఆలోచనలో వున్నట్లు కనపడుతున్నది.

మిస్టర్ స్పీకర్ః నా ఆలోచన అంతా అజెండా పైనే వుంది .....

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, మనం అసలు అంశాలను విడిచిపెట్టి ఇతర అంశాల మీద చర్చించుకుంటున్నాము. అందువల్ల అన్యదొరలు అలుముకున్న అసెంబ్లీగా నేను భావించడం జరుగుతుంది. నేను ఇప్పటివరకూ ఎన్నడూ సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా మాట్లాడడం జరగలేదు. ఇప్పుడు కూడా అలా మాట్లాడదలచుకోలేదు. నేను మీ ద్వారా ప్రభుత్వానికి ఒక విషయాన్ని విన్నవించదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారు చాలా సుదీర్ఘంగా జవాబు చెప్పారు. మేము దళితులకు సంబంధించిన ఆ భూమిని అభివృద్ధి చేస్తామని, తద్వారా దళితుల సంక్షేమం కోసం పాటుపడతామని వారు చెప్పారు. గత ప్రభుత్వ కాలంలోనే ఒప్పందం చేసుకోవడం జరిగిందని, దానిని మేం ఏమాత్రం మార్చడం లేదన్నారు. అయితే నేను అభిప్రాయపడేది ఏమిటంటే, వారు అనుసరించిన పద్ధతి లోనే మీరు ఎందుకు వెళ్లవలసిన అవసరం ఏర్పడింది?

ఈరోజున ఉన్న పరిస్థితిలో ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక లిడ్‌క్యాప్ ద్వారా ఉన్న పార్కులు ఎన్నో శాంక్షన్ అయి ఉన్నాయి.కాని ఏవి కూడా అమలు కావడం లేదు. ఉదాహరణకు కరీంనగర్, రామడుగు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. చాలా చోట్ల పెండింగ్‌లో ఉన్న పరిస్థితులున్నాయి. వీటికి సంబంధించి త్వరలో ఏర్పాటు చేసే ప్రయత్నం చెయ్యవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ప్రధాన విషయం ఏమిటంటే, దళితులకు సంబంధించి వారి సంక్షేమం కొరకు పాటుపడవలసిన అవసరం ఉంది కాబట్టి ఈ లిడ్‌క్యాప్‌కు సంబంధించిన అంశంలో నేను ప్రధానంగా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఈ భూమిని అభివృద్ధి చెయ్యడం ద్వారా అక్కడ మల్టీపర్పస్ మాల్‌గా సైబరాబాద్ సివిక్ సెంటర్‌ను అభివృద్ధి చెయ్యడం ద్వారా దళితులకు బాగా ఉపయోగపడే పద్ధతిలో చేస్తామని చెబుతున్నారు. కాని, దీని వల్ల దళితులలో అనేక అనుమానాలు, సందేహాలు తలయెత్తే పరిస్థితి ఉంది కాబట్టి దీనికి సంబంధించి మీరు మరింత అధ్యయనం చెయ్యండి. ఆలోచించండి, పరిశీలించండి, వాస్తవాలు గుర్తించండి, గమనించండి. పునరాలోచన చెయ్యాలని చెప్పి నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పైన దళితులు ఏదైతే విశ్వాసం, నమ్మకం పెంచుకున్నారో, ఆ నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా ప్రభుత్వం వ్యవహరించవలసిన అవసరం ఉంది. లిడ్‌క్యాప్ ఉద్యోగుల జీతభత్యాల కోసం దీనిని ప్రైవేటు వారికి అప్పగించే ఆలోచన మంచిది కాదు. మీరు ఆ సంస్థ ఉద్యోగుల గురించి ఆలోచించడం కంటే దళితుల సంక్షేమం కొరకు ఆలోచించండి. ఈ నాడు చర్మకార వృత్తి చేసుకునే వారి పరిస్థితి హీనంగా, కడు దీనంగా ఉంది. అలాంటి పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్న పేదవారి బ్రతుకుల గురించి ఆలోచన చెయ్యవలసిన అవసరం ఉంది.

భూమిని మీరు అభివృద్ధి కోసం ఇస్తే, వారు భూములను తీసుకొని రియల్ ఎస్టేట్‌గా మారుస్తున్న పరిస్థితులను మనం గత అనుభవాల నుండిచాలా చూస్తున్నాము. అందువల్ల దళితులకు సంబంధించిన ఈ భూమి విషయంలో పునరాలోచించి సరైన పద్ధతిలో చర్యలు తీసకోమని నేను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా విచారకరమైన అంశం. దళితులకు సంబంధించి, వారి సంక్షేమానికి సంబంధించిన చర్చ వచ్చినప్పుడు అక్షయపాత్ర, దొంగనోట్ల ముద్ర ఈ రకంగా మాట్లాడడం అనేది దళితులను అవమానపరచడమే అవుతుంది. కాబట్టి ఆ వర్డ్స్‌ను విత్‌డ్రా చేసుకోమని నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ రకంగా మాట్లాడడం దళితులను అవమానించడం కాదా అని నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

మ.12.10

ఎందుకంటే ఈరోజు తినడానికి తిండి లేకుంటే మీసాలకు సంపెంగ నూనె అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం వల్ల దళితులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. మ్యూజికల్ ఛైర్స్‌లాగా ఈరోజు మున్సిపల్ ఆఫీసర్, ట్రాఫిక్ పోలీసులు, అనేక రకాల ఆఫీసర్లు వచ్చి లిడ్‌క్యాప్ షాపులను తొలగిస్తున్నారు. వారికి రక్షణ లేకుండా పోయింది. హైదరాబాదు సిటీలో ఈ రకమైన పరిస్థితి వుంటే దళితులకు సంబంధించిన భూముల్లో బార్స్ ఏర్పాటు చేస్తాం, ఫుడ్ కోర్ట్స్ ఏర్పాటు చేస్తాం, సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేస్తాం, స్టార్ హోటల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పడం చాలా విచారకరం . మీరు ఈరోజు చేస్తున్న పొరపాట్లు, తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలను విమర్శిస్తుంటే ఈవిధంగా చంద్రబాబు హయాంలో చేయలేదా, ఇప్పుడు మేము కూడా చేస్తామంటున్నారు. గడచిన రెండున్నర సంవత్సరాలుగా అదే విషయాలను వల్లెవేస్తున్నారు, అది మీ అసమర్థతకు అద్దం పడుతోంది. వాళ్లు చేసిన పొరపాట్లు మేము కూడా చేస్తాం, అప్పుడు జరిగిన పొరపాట్లు మేము కూడా చేస్తామంటే అది మీ తప్పుడు నిర్ణయాలకు అద్దం పడుతోందని మనవి చేస్తున్నాను. కావున లిడ్‌క్యాప్‌కు సంబంధించిన భూములను దళితులకే ఇవ్వాలి, దళితుల సంక్షేమానికే వాటిని ఉపయోగించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ భూములను పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ వాళ్లకు ఇవ్వకండి, విదేశీ కంపెనీలకు ఈ దళితుల భూములను అప్పగించకండి, దళితుల భూములను విదేశాల వాళ్ల చేతిలో పెట్టకండని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Speaker, Sir, for the last two to three hours, we are all debating on LIDCAP. It is so sad that the basic aim and ambition behind the formation of LIDCAP has been forgotten. Now we are all discussing about 37 acres of LIDCAP land at Darga Hussain Shavali, Hyderabad. I was hearing from this side and that side and the Hon'ble Chief Minister was saying that the Government is committed for the protection of the rights of the SCs and Sts and everybody, but the basic question is that it is said which is not being addressed to. Everybody is saying that the land belongs to LIDCAP and in the reply given by the Government it was mentioned that this particular land belongs to LIDCAP at Darga Hussain Shavali. But, as a matter of genuine fact, this land was notified as the Wakf property of Darga Hussain Shavali. Total extent of land at Monikunta Jagir is about 1964 acres and another 1400 acres of land situated at Hussain Sha Village, all this land belongs to Wakf Board. Out of this, a part of land was allotted to M/s. IMG by the then

Telugu Desham Party Government and some part of this land was also given to LIDCAP. Strictly speaking, all this land belongs to minorities and nobody is talking about it.

Again 5000 acres of land in Shamshabad which was allotted for International Air Port and the land that was allotted for FABCITY was also belonged to Wakf Board. Every time, every where and everybody is deviating from it. Is there anybody who protects the rights of the minorities in the State? This House itself is becoming center for deviation always. We are all making a joke about democracy. The people have elected and sent all of us here to raise their issues and grievances and to find a solution to them. In stead of addressing their problems, what are we doing here? We are just digging unnecessary issues against each other. Allegations and counter-allegations against each other have become the order of the day. What is the difference between the present Government and the previous Government? There is no difference as such. All the land that is belonged to the minorities particularly of the Wakf Board has been giving at a very throw away price to the multi-national and private companies by the previous and the present Governments.

Further, Mr. Speaker, Sir, what had happened recently? At Kokapeta in Ranga Reddy District, out of Rs. 3,000 crores generated through disposal of the private and public land, just only Rs. 350 crores was allotted to the Outer Ring Road while the rest of the money was transferred to the exchequer of the State Government for the purpose of Irrigation Projects which are being taken-up by the Government of the day on a very large scale. Telangana precious lands have been giving to the Andhra people at a very throw away prices. My MIM Party is very seriously and strongly objecting to it.

(Interruptions)

Therefore, Mr. Speaker, Sir, I request that the august House to come to the resque of the minorities and that the State Government must give all the rightful protection to the Wakf properties. Further, the HAJ House was never built by anybody, it was built by the disposal of the Wakf properties situated at Visakhapatnam. Now Five Star Hotel is coming over there. If the Government is serious about the welfare of the minorities, let it not give to the Hotel and let Computer Training Centers come over there to give training to the 10th fail and 7th fail minority students and let some other kind of educational institutions come over there. There is a saying in Urdu. ***"Mamu ki dookan par nana ke fateha" our "do mullaon ke beech may murgi murdhar"*** Lastly, I request the Government to kindly protect the Wakf properties in the State.

శ్రీ కొమిరెడ్డి రాములు ః Mr. Speaker, Sir, we have already clarified our position. ఒక విషయాన్ని మీద్వారా సభకు మనవి చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. మేము లిడ్‌క్యాప్‌ను సరిగా నడిపిస్తామని మంత్రిగారు చెబుతుంటే మనం ప్రభుత్వాన్ని అభినందించేదిబోయి ఈవిధంగా విమర్శించడం సరైనది కాదు. ఇంతకు ముందున్న అన్ని జీ.ఓ . లలో అమ్ముతాం అమ్ముతాం ఉంటే ఇప్పుడు దళితులకోసం ఉపయోగిస్తామంటున్నారు. Rs. 40.00 crores is given to them. It is not a small amount. ఇంత పెద్ద మొత్తాన్ని జనరేట్ చేసుకుంటూ దళితులకు సహాయం చేస్తామంటుంటే ఆ భూమి వక్ఫ్ బోర్డుది అని చెప్పడం సమంజసం కాదు.

దళితులకు సహాయం చేస్తామని చెబుతున్న మంత్రిగారిని మనం అభినందించాలి, సభలో ఉన్న మిత్రులందరూ కూడా అభినందించవలసిన అవసరం వుంది. కేవలం రూ. 2 కోట్ల బడ్జెటు ఉన్న లిడ్‌క్యాప్

ఏదైతే వుందో దాని ద్వారా సంవత్సరానికి రూ. 40 కోట్లు జనరేట్ చేస్తామని చెప్పడం గొప్ప విషయం . నేను ఇప్పుడు పెద్దలు రోశయ్యగారిని అడుగుతున్నాను, ఇంతకు ముందు టిడిపి సభ్యులు స్పీకర్ గారి దగ్గరకు అగ్రెసివ్‌గా వచ్చారన్నారు .

మ. 12.20

పొద్దున టిఆర్ ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చినప్పుడు సస్పెండ్ చేశాము. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు టిడిపివారు స్పీకర్‌గారి పోడియం వద్దకు అగ్రెసివ్‌గా వచ్చినప్పుడు ఎందుకు సస్పెండ్ చేయలేదు. వారు అలా వెళ్లడం మంచిది కాదు. టిఆర్‌ఎస్‌ను సస్పెండ్ చేసి, టిడిపిని ఎందుకు సస్పెండ్ చేయలేదు. దీనికి రోశయ్యగారు రిప్లై ఇవ్వాలి.

శ్రీ కె. రోశయ్యః నేను సమాధానం చెప్పవలసిన ఇష్యూస్ తక్కువ. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగా ఉండి పోడియం వద్దకు అగ్రెసివ్‌గా వచ్చిన టిఆర్‌ఎస్‌వారిని సస్పెండ్ చేసి, టిడిపి సభ్యులు ఒకటి, రెండు సార్లు స్పీకర్‌గారు పోడియం దగ్గరకు అగ్రెసివ్‌గా వస్తే , సభా నాయకులు మాట్లాడుతుంటే అడ్డగిస్తే మీరు ఎందుకు సస్పెండ్ చేయలేదని, ఎక్స్‌ప్లనేషన్ చెప్పాలని అన్నారు. నేను వారి వాదనతో ఏకీభవిస్తున్నాను. మీరు సుప్రీంకోర్టు అడ్వకేటు, హైకోర్టులో కూడా కాదు. స్పీకరుగారు పరిస్థితి చూచి మరొక మార్గం లేదని అనిపించినప్పుడు రెజల్యూషన్ మూవ్ చేయమంటే నేను లేచి రెజల్యూషన్ ప్రవేశపెట్టాలి. టిడిపి మీద నాకు సానుభూతి లేదు, కోపం అంతకంటే లేదు.

డా. ఎన్. జనార్థన్ రెడ్డిః కోపం ఉంది.

శ్రీ కె. రోశయ్యః జనార్థన్ రెడ్డిగారి బిహేవియర్ చూసి లేని కోపం తెచ్చుకోవాలి. ఇది మామూలుగా విచక్షణ కాదు. సభను నడిపించేటప్పుడు స్పీకర్‌గారిని మీరు, నేను, అందరము గౌరవంగా చూడాలి. నేను లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గా మాట్లాడుతున్నాను. ప్రశ్నకు సమాధానం తప్ప మరొకటి కాదు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ నిన్న ప్యానల్ ఛైర్మన్‌గా ఉన్న వారు అబ్‌రప్ట్‌గా అసెంబ్లీని అడ్జర్న్ చేశారని అన్నారు. మీరు లేరు కాబట్టి గుర్తు చేస్తున్నాను. చంద్రబాబుగారూ, మీరు సాంప్రదాయలకు కొత్త కాదు. చాలా అనుభవం అధికారం ఉన్నవారు. పరిపాలన చేశారు. వివిధ బాధ్యతలు నిర్వహించిన వారు. మీరు ప్రొటెస్ట్ చేయాలంటే ఒక పద్ధతి ఉంటుంది. మాట్లాడేటప్పుడు మొట్టమొదట మీ డిమాండ్సు చెప్పారు. చివరలో అవన్నీ క్రోడీకరించి డిమాండ్ నెం . 1, 2, 3 అని అన్నీ చెప్పారు. మరల ప్రొటెస్ట్ చేయమంటే ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము బయటకు వెళుతున్నామని కాని ప్రొటెస్ట్ చేస్తున్నామని కాని నిరసన తెలుపుతూ కూర్చుంటే సాంప్రదాయం అవుతుంది. ప్రొటెస్ట్ చేసేటప్పుడు, ఉపన్యాసం మొదలు పెట్టినప్పుడు చెప్పిన తరహారో మొదలు పెడుతుంటే ఎలా? ఆమెగారు కాదు, సభలో ఉన్న వారు కూడా ఎన్నిసార్లు అవకాశం ఇస్తారనే భావం వ్యక్తం చేస్తుంటే ఆమెగారు అడ్జర్న్ చేశారు. అప్పటికే సమయం మ. 2.30 దాటిపోయింది. మ.1.30లకు ఉదయం చర్చను ముగించుకొని వెళ్లాలనుకున్నాము. కనుక వారు అడ్జర్న్ చేస్తే, బయటకు వెళ్లిన తరువాత వారు మాట్లాడిన కామెంట్సు విన్నాము. అది వారి గౌరవాన్ని పెంచేదిగా ఉండదు. ఛైర్మన్‌గా ఛెయిర్‌లో బాబుగారు ఉన్నా, మీరు కూర్చున్నా, జనార్థన్ రెడ్డిగారు కూర్చున్నా , ఎవరు కూర్చున్నా వారిని మనం గౌరవించాలి. వారిని అగౌరవపరచకూడాదు. నిన్న మీరు మాట్లాడింది సరైంది కాదు. వారి ప్రసంగంలో ఈ జి.ఒ. లిడ్‌క్యాప్ ల్యాండ్‌కు వీటికి సంబంధించి ఉంటే మంత్రిగారు అన్నారు. ముఖ్యమంత్రిగారు సమాధానం

చెబుతున్నారు. ఏవేవో అంశాలు వస్తే, వాటికి ఇంకా నాలుగు కలిపి మాట్లాడవలసిన అవసరం ఇక్కడ ఏర్పడుతుంది. నేను ఆ జోలికి వెళ్లక్కరలేదు. జి.ఒ. నెం .5 గురించి ఉత్తుత్తి జి.ఒ. అన్నారు. బాబుగారూ , నేను అనని మాటను, నా నోట్లో పెట్టి రోశయ్యగారు అన్నారని ఎందుకు అంటారు? నేను చెప్పిన మాట ఉత్తుత్తిదని మీలాంటి వారు కాని, మరొకరు కాని, మరొకరుకాని దాని అర్థం తీసివేసి, పెడార్థం తీసి ఉత్తుత్తి జి.ఒ. అన్నారు. నేను మీలాగా పెద్దగా చదువుకోలేదు. కాని నేను ఐదవ తరగతి చదువుకున్నాను. ఉత్తుత్తి జిఒ ఏమిటో, జి.ఒ. ఏమిటో తెలియనివాడిని కాను. నేను చెప్పింది ఒకటే. చాలా జిఒలు ఇస్తున్నాము. మనం ఇచ్చిన అన్ని జిఒలు అమలు అవుతున్నాయా? ఈ జిఒ నెం .5 మీద కొన్ని అపోహలున్నాయి. కాబట్టి ముఖ్యమంత్రిగారు సి.ఎస్.గారిని కలిసి అపోహలకు తావు లేకుండా వాటిని గురించి ఆలోచిద్దామనే మాట కూడా చెప్పాను. దానిని ఎవరో ఒక నాయకులు ఉత్తుత్తి జిఒ అని రోశయ్యగారు అన్నారని చెప్పడం జరిగింది. అందుకని అందరూ ఉత్తుత్తి ఉత్తుత్తి జిఒ అని మొదలు పెట్టారు. అందుకని చంద్రబాబుగారు ఉత్తుత్తి జిఒ అని అన్నారు. మా కాలంలో కాని, వారి కాలంలో కాని ఎవరు పరిపాలన చేసినా మీరిచ్చిన జిఒలన్నిటిని అమలు చేశారా? ఆ మాట చెబుతూ ఇది ఉత్తుత్తి జిఒ అన్నట్టు రోశయ్యగారన్నారని అంటున్నారు. చికూన్ గన్యా గురించి మాట్లాడాలని మనం మొట్టమొదటి నుండి అనుకుంటున్నాము. దాని తీవ్రత గురించి మీకు కూడా మనవి చేశాను. స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఇస్తాను. చర్చ చేద్దామంటే చర్చ చేద్దాము. అసలు చర్చకు రానిస్తే కదా. బాబుగారి 9ఏళ్ల కాలంలో ప్రజలు సౌభాగ్యవంతంగా, అనారోగ్యం లేకుండా , హాస్పిటల్‌కు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇళ్ల దగ్గరే ఉండి ఆరోగ్యవంతంగా ఉన్నట్టు, ఇప్పుడు మలేరియా, చికూన్ గన్యా, ఇంకో జ్వరమో విపరీతంగా బాధపడుతున్నారని అంటున్నారు. ప్రతిపక్ష నాయకులుగా ఒకసారి ఆలోచించండి. మీ తొమ్మిదేళ్ల పదవీ కాలంలో ఈ రాష్ట్రంలో ఎయిడ్సు అనే వ్యాధి ఎంత భయంకరంగా, ప్రాణాంతకమైన వ్యాధిని ఎలా పెంచారో, ఎలా పెరిగిందో చూడండి. ఆ పెరుగుదలకు మీరు కారణం అని నేను అనడం లేదు. నేను అనను. మీరు చర్య తీసుకున్నా కూడా అదుపులోకి రాలేదు. అంతేకాని చికూన్ గన్యా నివారణ కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలు చర్చ తరువాత చెప్పే అవకాశం వస్తుంది. అయినా ఇంకా తీసుకోవలసిన చర్యలుంటే చెప్పండి. సలహాలు అడుగుతున్నాను. మీ కాలంలో వైద్య రంగం గురించి ప్రతిపక్ష నాయకులు సలహాలు ఎన్నిసార్లు తీసుకున్నారో తెలియదు. కాని నేనైతే నలుగురు అనుభవజ్ఞుల సలహాలు కావాలని లాస్ట్ ఇయర్‌లో నాలుగైదుసార్లు ప్రతి విషయం మీద పిలిచి మాట్లాడాను. కాని చికూన్ గన్యా నివారణ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు చాలవు . ఇంకా పెంచాలంటే బాగుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ......

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్యః చికూన్‌గన్యాతో కంపేర్ చేసి ఎయిడ్సు పాజిటివ్ అని ఒకేలా చెప్పడం సబబుకాదు. కాని మీరు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వక ఎలా అయింది? అలాగే కిషన్‌రెడ్డిగారు ల్యాండ్ గురించి చెప్పమని అంటున్నారు. ఏదీ అమ్మవద్దు ఎక్కడా డబ్బు అక్కరలేదు. ట్యాక్సులు వేయవద్దు . ట్యాక్సు రేటు పెంచవద్దు. కొత్త ట్యాక్సులు వేయవద్దని చెబుతున్నారు.

మ. 12.30

దానిపై డబ్బు ఎక్కడ నుండి వస్తుంది? అక్షయ పాత్ర నుండి వస్తుందా అని ముఖ్యమంత్రిగారు అన్నారు. అది జనరల్‌గా చేసినటువంటి రిమార్క్. అక్షయపాత్ర, దొంగనోట్లు అని అన్నారు. రాముడి తోక పివరుండిట్లనియె అని విడగొట్టొద్దని వారికి చెబుతున్నాను. రామునితో కపివరుండిట్లనియె అని చదవడం మర్యాదగా ఉంటుందని చెబుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ సంక్షేమానికి ఈ ప్రభుత్వం సొమ్ములు ఖర్చుపెట్టడం లేదని అన్నారు. అది ఏమాత్రం వాస్తవం కాదు. సంక్షేమానికి డబ్బు బాగా ఖర్చు పెడుతున్నాము. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ సంక్షేమానికి బడ్జెట్ పెంచడమే కాకుండా ఒక ఇందిరమ్మ గ్రామాలకు సంబంధించి 8500 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్థన రెడ్డి గారిచే అంతరాయం)

అధ్యక్షా, 8500 కోట్ల రూపాయలు ఇందిరమ్మ గ్రామాల సంక్షేమానికి ఖర్చు పెడుతున్నాము. అది కనిపెట్టకపోతే నేను ఏమి చెయ్యలేను. ఒక సంవత్సరంలో పద్దెన్నిమిదిన్నర లక్షల ఇళ్లు కట్టగలుగుతామని వారు ఎప్పుడైనా కలలోనైనా అనుకున్నారా అని అడుగుతున్నాను. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలు ఎవరైనా కానివ్వండి, ఇళ్లు లేని వాళ్లకు, ఫార్వాడ్ కులాలకు సంబంధించి యాభై సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ఇళ్లు లేని వారుంటే వాళ్లకు కూడా ఇళ్లు ఇవ్వాలని, ఒక్కో గ్రామంలో ఎంత మందికి అవసరమో, అంత మందికి ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన ఎప్పుడైనా, పొరపాటునైనా, కలలోనైనా ఈ సభలో వచ్చిందా? అది మేము చేస్తున్నాము. ఏ గ్రామానికి వెళ్లినా ముందు కనపడేది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు అయినటువంటి ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: The issue has to end at some point.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇప్పటికే కొమిరెడ్డి రాములు గారు నాపై ఆరోపణ చేశారు. తమరు అనుమతిస్తే ఇష్టం ఉన్నా లేకపోయినా తమ అనుమతి ప్రకారం సభను ఆర్డర్‌లో పెట్టడానికి మార్గం ఆలోచించవలసిన అవసరం ఉంది.

( ''దళితుల భూములకు సంబంధించిన జి.ఒను రద్దు చెయ్యాలి'' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ అందరూ మాట్లాడారు. ఫ్లోర్ లీడర్స్ మాట్లాడే సమయంలో ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీరు దయచేసి వినాలి. స్పీకర్ మాట్లాడే సమయంలో మీరు మాట్లాడుతుంటే, then nobody can help you. This is not proper. All the Floor Leaders వారి వారి అభిప్రాయాలను చెప్పారు. అభిప్రాయాలను చెప్పే సమయంలో అనేక అంశాలను గురించి ప్రస్తావించారు. కొందరు నిరసనలు తెలిపారు, మరికొందరు వాకవుట్ చేశారు, కొందరు కూర్చున్నారు. దానికి Government is reacting. అది రూల్స్‌లో ఉంది, ప్రొసీజర్స్‌లో ఉన్నాయి. మనకు ట్రెడీషన్స్ ఉన్నాయి. మీరు మాట్లాడే సమయంలో నేను చాలా

స్పష్టంగా చెప్పాను. If you want to register your protest, please register your protest అని. I am advising the Hon'ble Members, this is not the way. If you do not want the House to function, then I am sorry. I cannot help you.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

జి.ఒ ఇష్యూలో గవర్నమెంట్ స్టాండ్ క్లియర్‌గా చెప్పింది. మీరు మాట్లాడుతూ మీ అభిప్రాయాలను చెప్పారు. Now, the matter has to end. మీరు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వారి స్టాండ్ చెప్పింది. మీరు డిమాండ్స్ పెట్టారు. Now, it has to end. సి.పి. ఐ. (యం) నిరసన తెలిపి వాకవుట్ చేశారు. సి.పి.ఐ, యం.ఐ.యం వారు కూడా మాట్లాడారు. మీ స్టాండ్ మీరు చెప్పారు. క్లోజ్ చెయ్యండి ఇష్యూని. What more do you want? మీరు నిరసన తెలుపుతామంటే అవకాశం ఇస్తాను.

(INTERRUPTIONS)

Either you register your protest or sit down. But please come to a conclusion as to what you want. The Government stand is very clear. On that, what is that you want ? Ramakrishnudu Garu, see we have been making it very clear. The Government has spelt out its stand. The Leader of the Opposition spoke. While he was speaking, I also advised that the stand of the Government is very clear. What is that you want? You put forward your Demand. మీరు చెప్పదలచుకున్నది చెప్పారు. గవర్నమెంట్ తమ వర్షన్‌ని చెప్పింది. ఆ తరువాత ఇష్యూని క్లోజ్ చెయ్యాలి కదా! ఈ విధంగా అయితే మిగతా ఏ బిజినెస్ నడవదు.

(INTERRUPTIONS)

మీరు చెప్పదలచుకున్నది ఆల్‌రెడీ చెప్పారు. You have already made your stand.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈరోజు అవుటర్ రింగ్ రోడ్ మీద చర్చ చేసుకోవాలని, సాయంత్రం గవర్నమెంట్ బిల్స్ చేసుకోవాలని అనుకున్నాము. ఇప్పుడు మ. 12.35 గంటలు అవుతుంది. అవుటర్ రింగ్ రోడ్ మీద చర్చ లేకుండానే మళ్లీ ముగించడానికి సిద్ధంగా ఉన్నారా వాళ్లు? చర్చ కావాలనుకుంటున్నారా లేక చర్చ అక్కరలేదనుకుంటున్నారా? ఆ చర్చ వస్తే మళ్లీ కొత్త విషయాలు వస్తాయని వారికి సందేహాలున్నాయా? ఎందుకని ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు? శాసనసభలో ప్రొసీడింగ్స్‌కి అడ్డు తగిలినంత మాత్రాన, కేకలు పెట్టి నినాదాలిస్తే జి.ఒ రద్దు చేయడం జరగదు. వాళ్ల వాదనను వినిపించారు. వాళ్ల వాదనను గవర్నమెంట్ మనసులో పెట్టుకొని అవసరమైతే అప్రోప్రియేట్‌గా ఆలోచిస్తుంది. అవుటర్ రింగ్ రోడ్ మీద చర్చ లేకుండా అడ్డుకోవాలనుకుంటే వాళ్ల ఇష్టం.

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER: The Government stand is very clear. గవర్నమెంట్ చెప్పారు. Their stand is very clear. మీరు నిరసన తెలపాలనుకుంటే తెలపండి, మైక్‌లో మాట్లాడండి. If you want to protest, I will give you one more chance. I am telling you, if you want to speak, you speak. మీరు నిరసన తెలిపితే తెలపండి. The Government stand is very clear. వారి అభిప్రాయాన్ని చెప్పారు. దయచేసి వెళ్లి కూర్చోండి. Leaders are sitting in front. Please advise your Members. The Government stand is very clear. Do you want to continue like this ? I am telling you, this is a very unfortunate situation. Please go and sit down. Kindly understand. This situation is not good. I am sorry. I did my best to bring the House into order. If this is the way, we are going to function, then I am very very hurt today. This is not good. మీరు

చెప్పదలచుకున్నది మైక్‌లో చెప్పండి. ఎవరైనా ఒకరు మాట్లాడండి. you please speak. But this is not good.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

In spite of my repeated appeals to make use of the opportunity, you could not avail it. Your intention, if it is only to disturb the House, I cannot allow the House to be in a state of pandemonium for this long.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము -1)

The rest of the questions are deemed to have been answered. SNQs are postponed.

I adjourn the House to meet again at 4.30 p.m. this evening.

(Then the House adjourned at 12.41 p.m. to meet again at 4.30 p.m. in the evening.)

(The House re-assembled at 4.30 PM with the Hon'ble Speaker in the Chair)

## ప్రభుత్వ బిల్లు

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, on behalf of Minister for Home, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2006."

MR. SPEAKERf: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2006."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## చట్టబద్ధ తీర్మానము

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు ఆర్డినెన్సు

(2006/ఆర్డినెన్సు నెం.7 ) (నిరాకరించడమైనది)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move;

"That this House disapproves the Andhra Pradesh Para Medical Board Ordinance, 2006 (A.P. Ordinance No. 7 of 2006) promulgated by the Governor on 9th July, 2006."

MR. SPEAKER: Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

### 2. 2006, ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు బిల్లు

(2006/ఎల్.ఎ.బిల్లు నెం.23 ) (ఆమోదించబడినది)

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, on behalf of Minister for Home, I beg to move:

"That the Andhra Pradesh Para Medical Board Bill, 2006 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now discussion both on the Statutory Resolution as well as on the Bill.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో వున్న పారా మెడికల్ కోర్సెస్‌కి సంబంధించి ఒక ప్రత్యేకమైన చట్టం గాని నిబంధనలు గాని లేకుండా వున్నాయి. ఈ కోర్సులకు సంబంధించి యిటీవలి కాలంలో విద్యార్థినీ , విద్యార్థులకు డిమాండ్ పెరుగుతూ వచ్చింది. రాష్ట్రం మొత్తం మీద హాస్పిటల్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతున్నటువంటి అంశాన్ని మనం దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే ఈ కోర్సులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది. అందువల్ల దీనిలో వున్నటువంటి శాలియెంట్ ఫీచర్స్ ఎక్స్‌ప్లెయిన్ చేసే ముందు నర్సింహయ్య గారిని, గఫూర్ గారిని , వీరభద్రం గారిని, మిగతా స్నేహితులందరినీ ఈయొక్క స్టాట్యుటరీ రిజొల్యూషన్‌ను దయచేసి ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. స్ట్రెయిట్ ఎవే బిల్‌లో అభ్యంతరకరమైన విషయాలు వుంటే వాటి గురించి మనం ఆలోచించాలి అధ్యక్షా. ఒకరకంగా చెప్పాలంటే హైదరాబాద్ సిటీ ఇటీవలి కాలంలో దేశంలోనే ఒక ప్రధానమైన మెడికల్ సిటీగా డెవలప్ అవుతోంది. నంబర్ ఆఫ్ హాస్పిటల్స్, నర్సింగ్‌హోమ్స్ వస్తున్నాయి. 2002 లో వీటికి సంబంధించి అప్పుడున్న ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఆ చట్టానికి అనుబంధంగా నిబంధనలు జారీ కాలేదు. ఆ చట్టం అమలుకావడం లేదు. ఆ అవసరాన్ని గుర్తించి దానికి ఒక ప్రత్యేక చట్టం, కొన్ని సవరణలు చేయవలసిన అవసరం గుర్తించి వాటికి సంబంధించి ప్రతిపక్ష నాయకులతో ఒకటి, రెండు పర్యాయాలు మాట్లాడి దానికి సంబంధించిన చట్టం ఒకటి తీసుకువచ్చాము. ఆర్డినెన్స్ రిప్లేస్‌మెంట్ ఒకటి వుంది. ప్రధానంగా పారా మెడికల్ కోర్సెస్‌కు సంబంధించినంతవరకు రెండు సవత్సరాల డిప్లొమా కోర్స్ ఒకటి వుంది. ఆ డిప్లొమాలో 11 వెరైటీస్ వున్నాయి. వీటికి సంబంధించి గవర్నమెంట్ కాలేజెస్‌లో 345 సీట్లు వున్నాయి. ప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్‌లో 3670 సీట్స్, వెరసి 4015 సీట్స్ వున్నాయి. వన్ యియర్ డ్యురేషన్ వున్న సర్టిఫికేట్ కోర్స్ ఒకటి వుంది. దీనికి ప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్‌లో 1498 సీట్స్, గవర్నమెంట్ కాలేజెస్‌లో 248, వెరసి 1746 సీట్స్ వున్నాయి. వీటికి సంబంధించి స్పెసిఫిక్ కోర్స్ కాని, సరియగు అజమాయిషీ గాని లేకుండా ఇంత కాలం జరుగుతూ వచ్చింది. ఈనాడు వాతావరణం మారుతున్న దృష్ట్యా నంబర్ ఆఫ్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ వస్తున్న దృష్ట్యా వీటిని కూడా రెగ్యులేట్ చేసుకోవలసిన అవసరం వుంది. దీనికి ఆన్ ది పాట్రన్ ఆఫ్ స్టేట్ మెడికల్ కౌన్సిల్, స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ , పారా మెడికల్ కోర్సెస్‌కు సంబంధించి పారా మెడికల్ కౌన్సిల్ ఒకటి ఏర్పాటు చేయాలనేది ప్రధాన వుద్దేశం . బ్రీఫ్‌గా చెప్పాలంటే యిందులో వన్ యియర్ కోర్స్, టు యియర్స్ కోర్స్ వుంది. గవర్నమెంట్ యిన్‌స్టిట్యూట్‌లో చదివే విద్యార్థికి నెలకు రు. 500 ఫీజ్ వుంటుంది. ప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్‌లో చదువుకునే వారికి గవర్నమెంట్ కోటా వుంది. దానికి రు. 1000 నెలకు ఫీజ్ వుంటుంది. అలా కాకుండా మేనేజ్‌మెంట్ కోటా వుంది. దానికి ఫీజు రు. 3000 నెలకు వుంటుంది. పీరియడ్ ఆఫ్ స్టడీ డిప్లొమా కోర్సులకు రెండేళ్లు, సర్టిఫికేట్ కోర్సులకు ఒక్కసంవత్సరం వుంటుంది. టీచింగ్‌కు సంబంధించినంతవరకు థియరీ టీచింగ్ యిన్ క్లాస్ రూమ్స్, లేబరేటరీ ప్రాక్టికల్ ట్రైనింగ్, క్లినికల్ ట్రైనింగ్ యిన్ హాస్పిటల్స్ వుంటుంది. సెలక్షన్ కమిటీ స్పెసిఫిక్‌గా వుంటే మంచిదనే వుద్దేశంతో డియం అండ్ హెచ్‌వో, సంబంధిత యిన్‌స్టిట్యూషన్ ప్రిన్సిపాల్ , డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, వీరు ముగ్గురు సభ్యులుగా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ వుంటుంది. పరీక్షలు కూడా రెగ్యులర్ సిస్టంలో జరగాలని, డిప్లొమా కోర్సు అయిన తరువాత జూన్ చివరలో కాని, జూలైలో కానీ వుండాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు పరీక్షలు జరుగుతున్న విధానం స్పెసిఫిక్‌గా లేదు. సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ డిసెంబర్ నెలలో వుంటాయి. థియరీ ఎగ్జామ్స్‌తో బాటు ప్రాక్టికల్స్ కూడా వుంటాయి. ఎగ్జామినేషన్ ఫీజు రెగ్యులర్ స్టూడెంట్స్‌కు రు. 1500, ఒక సబ్జెక్ట్ సప్లిమెంటరీ అవుతే రు. 400, రెండు అంతకంటే ఎక్కువ సబ్జెక్ట్స్ వుంటే రు. 750 వుంటుంది. సర్టిఫికేట్ కోర్సులకు సంబంధించి రెగ్యులర్ కోర్స్‌కు ఎగ్జామినేషన్ ఫీజ్ రు.700, సప్లిమెంటరీ పరీక్షలకు రు. 400 వుంటుంది. మనకు రాష్ట్రం మొత్తం మీద 405 యిన్‌స్టిట్యూషన్స్ వున్నాయి. గవర్నమెంట్ యిన్‌స్టిట్యూషన్స్ 11 వున్నాయి. ప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్ 394 వున్నాయి. వీటిలో

వారు అందించే కోర్సులు మెడికల్ లేబరేటరీ టెక్నాలజీ (డియంయల్‌టి), ఇసిజి టెక్నీషియన్స్, ఆప్థాలమిక్ అసిస్టెంట్స్, రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్స్, పెర్ఫ్యూజన్ టెక్నీషియన్స్, రెస్పిరేటరీ టెక్నాలజీ, హాస్పిటల్ ఫుడ్ సర్వీస్ మేనేజ్‌మెంట్ , డయాలిసిస్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, క్యాథ్‌ల్యాబ్ టెక్నీషియన్ మొదలైనవి.

సా.4.40

మెడికల్ స్టెరిలైజేషన్ టెక్నాలజీ. వీటికి క్వాలిఫికేషన్ ఎస్.ఎస్.ఎల్.సి. హాస్పిటల్ ఫుడ్ సర్వీస్ మేనేజ్‌మెంట్ కోర్సుకు ఎస్ఎస్ఎల్‌సి సరిపోతుంది. మిగిలిన వాటికి ఇంటర్మీడియేట్. ఒక్క డయాలిసిస్ టెక్నీషియన్‌కు మాత్రం బిఎస్‌సి డిగ్రీ ఉండాలి. అలాగే ఒక సంవత్సరం కోర్సులు కూడా ఉన్నాయి. ఉదాహరణకు కార్డియాలజీ టెక్నీషియన్ కోర్సుకు ఎస్.ఎస్.సి, క్యాథ్‌లాబ్ టెక్నీషియన్ కోర్సుకు ఇంటర్మీడియేట్, ఇ.సి.జి. టెక్నీషియన్ కోర్సుకు ఎస్.ఎస్.సి., బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్‌కు ఇంటర్మీడియేట్, రేడియోగ్రాఫిక్ కోర్సుకు ఇంటర్మీడియేట్ సైన్స్‌తో చదివి ఉండాలి. అదే విధంగా డార్క్ రూమ్ అసిస్టెంట్ కోర్సు కు సైన్స్‌తో ఇంటర్మీడియేట్ చదివి ఉండాలి. అదే విధంగా అనీస్తీషియాకు ఇంటర్మీడియేట్ ఉండాలి. ఇలా రెగ్యులేట్ చేసే దానికి ఉద్దేశించి ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. దీనిని సభ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. మీరందరూ దీనిని ఆహ్వానిస్తారని, స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. ఒక సిస్టమ్‌ను డెవలప్ చేసి, మెరుగైన రీతిలో సేవలు అందించాలని ఆశిస్తున్నాము. డాక్టర్‌తో పాటు వారికి సహకరించే స్టాఫ్ కూడా శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో తీసుకుని వచ్చిన బిల్లు ఇది. దీనిని దయచేసి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

డా.సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) : స్పీకర్ సార్, ఎ.పి. ప్యారా మెడికల్ బోర్డు బిల్లు – 2006 ను మా పార్టీ తరఫున మేము స్వాగతిస్తున్నాము. పెద్దలు మినిస్టర్ రోశయ్యగారు చెప్పినట్లు, ఇప్పటి వరకు దీని మీద ఎటువంటి చర్యలు లేవు. ఎవరు పడితే వారు లేబరేటరీలను స్టార్ట్ చేయడం జరుగుతోంది. కాబట్టి ఇటువంటి దానిని ఖచ్చితంగా ఒక పద్ధతి ప్రకారం చేసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇటువంటి చట్టాన్ని తప్పకుండా చేయవలసిందే. అయితే నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. అవి ఏమిటంటే, కమిటీలో దగ్గర దగ్గరగా పది మంది సభ్యుల్ని తీసుకుంటామని చెప్పారు. అయితే సెక్రటరీగా తీసుకునే విషయంలో తప్పకుండా, డాక్టర్ అర్హత గల్గిన వారినే సెక్రటరీగా తీసుకుంటే బాగుంటుందని మేము అభిప్రాయపడుతున్నాము. డాక్టర్ అయితే ఎప్పుడైనా ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లినపుడు, టెక్నికల్‌గా అన్ని విషయాలు తెలిసి ఉంటాయి. అలాగే ఇందులో రిటైర్డు అయిన ఆఫీసర్స్ ఉండకుండా ఉంటే మంచిది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారైతేనే చాలా బాగుంటుంది. చాలా చోట్ల లేబరేటరీలను ఇక్కడ అయితే పరవాలేదు కాని, చాలా చిన్న చిన్న గ్రామాల్లో కాని, పట్టణాల్లో కాని 50 వేల జనాభా ఉన్న పట్టణాల్లో కూడా రమారమి 20,30 లేబరేటరీలు వస్తున్నాయి, కాని స్టాండర్డ్స్ పరంగా వాటిని సరిగా మేయిన్‌టేయిన్ చేయడం లేదు. కాబట్టి స్టాండర్డ్స్ మేయిన్‌టేయిన్ చేయడానికి, వాటిని చెక్ చేయడానికి ఎటువంటి నియమాలు పెట్టబోతున్నారు? ఎవర్ని పంపిస్తారు? మీరు డిఎస్‌డబ్ల్యూఓను గాని, జాయింట్ కలెక్టరు గాని పంపించినట్లయితే బహుశా వారు చెక్ చేయలేకపోవచ్చు. ఎందుకంటే వారికి టెక్నికల్‌గా అంతగా ఐడియా ఉండదు కాబట్టి చెక్ చేయడానికి టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న వారిని పెట్టినట్లయితే బాగుంటుంది. ప్యారా మెడికల్ కోర్సులు నేర్పించేందుకు టెక్నికల్ ఇనిస్టిట్యూట్స్‌కు పర్మిషన్ ఇస్తున్నారు. దురదృష్టవశాత్తు ఒక్కొక్క దాంట్లో 25,30 సీట్లు ఇవ్వడం జరుగుతోంది. అయితే అక్కడ అసలు ఫెసిలిటీస్ ఏమి ఉండటం లేదు. టీచింగ్ ఫెసిలిటీస్ ఉండటం లేదు. కాబట్టి అన్ని వసతులు ఉన్న మంచి మంచి లేబరేటరీలకు మాత్రమే కోర్సులు నేర్పించేందుకు పర్మిషన్ ఇచ్చినట్లయితే,

నేర్చుకునే అభ్యర్థులకు న్యాయం జరుగుతుంది. Theoritical గా నేర్చుకుని బయటకు వెళ్లిన తరువాత లేబరేటరీ అసిస్టెంట్స్‌గా వారు కరెక్టుగా చేయడం లేదు. దాని వల్ల పేషెంట్లకు చాలా అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఖచ్చితంగా అన్ని వసతులు ఉన్న లేబరేటరీలకే ప్యారా మెడికల్ కోర్సులు నేర్పించే దానికి పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పటి వరకు ట్రయినింగు ఇనిస్టిట్యూట్స్ స్టార్ట్ చేసే సమయంలో వీటిని పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఖచ్చితంగా వీటిని ఒకసారి అయినా చెక్ చేయవలసిన అవసరం ఉంది. లేబరేటరీలు స్టార్ట్ చేసేటప్పుడు పర్మిషన్ తీసుకోవాలి అని ఇప్పుడు బిల్లులో పెట్టారు. ఇది చాలా బాగుంది. అయితే చాలా మంది హాస్పిటల్‌తో పాటు లేబరేటరీ కూడా పెట్టుకుంటారు. అటువంటి వాటికి కూడా పర్మిషన్ కావాలా? లేకపోతే పార్ట్ ఆఫ్ హాస్పిటల్‌గా వస్తుందా? అది కూడా ఒకసారి నిర్ణయించవలసిన అవసరం ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఒక పద్ధతి ప్రకారం చేసినట్లయితే ఇది డెఫినెంట్‌గా సక్సెస్ అవుతుంది. చాలా మందికి డిగ్రీలు ఉంటాయి కాని వారికి సరైన అవగాహన లేక సరిగా టెస్టులు చేయలేకపోతున్నారు. కాబట్టి వీటన్నింటిని మరోసారి రిఫామ్ చేయవలసిన అవసరం ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను డిస్అప్రూవ్ పెట్టింది బిల్లు కోసం కాదు. నేను బిల్లును స్వాగతిస్తాను. కాని నేను డిస్అప్రూవ్ పెట్టింది దేని కోసమంటే, దీనిని ఆర్డినెన్స్ రూపంలో తీసుకుని వచ్చినందుకు . అది రోశయ్యగారికి బాగా తెలుసు. ఎందుకంటే ఆర్డినెన్స్ రూపంలో తీసుకుని వస్తే పోయేది ఏమి లేదు. కాని బిల్లు రూపంలో తీసుకుని వస్తే డెమక్రాటిక్‌గా ఉంటుంది. ఆర్డినెన్స్ రూపంలో చట్టాలను అమలు చేసే విషయంలో గతంలో మనం చాలాసార్లు వ్యతిరేకించాము. దాంతో అన్ని రకాల చీకటి రోజులు వస్తాయి అనేది ఆర్డినెన్స్‌లో ఉన్న సారాంశం. ప్రజాస్వామ్యయుతంగా ఉండదనే అభిప్రాయంతోనే డిస్అప్రూవ్ పెట్టాము.

కాని , బిల్లుకు సంబంధించి రోశయ్యగారు, అదే విధంగా డాక్టర్ సత్యనారాయణ మూర్తిగారు చెప్పినట్లుగా మంచిదే. పారా మెడికల్ టెక్నీషియన్లు సేవలు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కీలకపాత్ర వహిస్తాయి, అవి ఆసుపత్రి సేవలలో కీలకమైన పాత్ర వహిస్తున్నప్పటికీని, వీటి ప్రమాణాలను నిర్ధారించి అమలుపరచుటకు రాష్ట్రంలో ఏ శాసనము గాని, యంత్రాంగం గాని లేదు, రాష్ట్రంలోని ప్రయోగశాలల మరియు వ్యాధి నిర్ధారణ సేవలపై నియంత్రణ కొరకు వృత్తి నిపుణుల సంస్థ ఏదీ లేదు, అందుకే ఇది పెడుతున్నామని అంటున్నారు. నేను ఏమంటున్నాను అంటే, మేము ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాము. కాని దీంట్లో నామినేట్ చేసే వాళ్లకు సంబంధించి వచ్చేటప్పటికి, ప్రయివేటు కాలేజీలకు సంబంధించి ప్రిన్సిపాళ్లను గాని, ప్రయివేటు మెడికల్ కాలేజీలకు సంబంధించిన వారిని కాని నామినేట్ చేయకుండా చూడాలి. ఎందుకంటే అయిదు మంది నామినేటెడ్ మెంబర్లు ఉంటారని అంటున్నారు. కాబట్టి నామినేటెడ్ మెంబర్ రూపంలో ప్రయివేట్ వాళ్లు ఏ రూపంగా గాని, ఏ విషయంలో గాని ఇంటర్‌వీన్ కాకుండా ఉంటే మంచిది అని నాకు ఉన్న అభిప్రాయం. రెండవది, బిల్లుకు సంబంధించి, ప్యారా మెడికల్ బోర్డుకు సంబంధించి ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో లేబరేటరీల్లో ఉండే ఎక్విప్‌మెంట్ అంతా డూప్లికేట్. ఇసిజి గాని, ఇతరత్రా గాని అంతా డూప్లికేట్. కాబట్టి లేబరేటరీల్లో ఉండే డూప్లికేట్ ఎక్విప్‌మెంట్‌ను ఐడెంటిఫై చేయడం కోసం ఖచ్చితమైన పద్ధతిలో ఉండే ట్రెయినీ సెక్షన్ ఏర్పాటు చేసే విధంగా బిల్లులో పొందుపరచాలి. క్వాలిటీ ఎక్విప్‌మెంట్ ఉండటం లేదు కాని, రోగుల నుండి విపరీతంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. క్వాలిటీకి సంబంధించి పర్‌ఫెక్ట్‌గా అర్థం చేసుకుని, ఇటువంటి సెకండరీ ఎక్విప్‌మెంట్‌ను చెక్ చేసి రోగులకు సరైన సేవలు అందే విధంగా రూల్స్ రూపొందించాలి. అదే సందర్భంగా

హర్రాస్‌మెంట్ లేకుండా చూసుకోవాలి. ఆ విధంగా చేసినట్లయితే కొంత ఉపయోగకరంగా ఉంటుంది. ప్యారా మెడికల్‌కు సంబంధించి స్టాఫ్ విషయంలో గాని, ఇతర సిబ్బంది విషయంలో గాని కోకొల్లలుగా వేకన్సీలున్నాయి. ఒక డాక్టర్ ఉన్నప్పుడు, అయిదు పడకల ఆసుపత్రి ఉన్నప్పుడు ప్రైమరీ హాస్పిటల్ చూసుకున్నప్పుడు, ఎంత రేషియోలో ప్యారా మెడికల్‌స్టాఫ్ ఉండాలి అనేది చూడాలి. ఉస్మానియాలో గాని, ఇతర టీచింగు హాస్పిటల్స్‌లో గాని తగినంత మంది ప్యారా మెడికల్ స్టాఫ్ లేరు. అటువైపు నుండి కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. డాక్టర్ కేవలం ట్రీట్‌మెంట్ మాత్రమే ఇస్తాడు. మిగతా అంతా ఈ స్టాఫే చేయాలి. ఆ రకంగా లేకపోవడం వల్ల రోగులకు చాలా అసౌకర్యం కల్గుతున్నది. రోగులకు సేవలు అందడం లేదు. మరో ప్రక్క తగినంత సంఖ్యలో సిబ్బంది లేకపోవడం వల్ల, ఉన్న వారి మీద పని భారం అధికమై, సిబ్బందిలో అసహనం పెరుగుతోంది. రోగులకు సకాలంలో వైద్యం అందక వారిలో అసహనం పెరిగిపోతున్నది. దాంతో గొడవలు జరుగుతున్నాయి. ఆ రకంగా జరగకుండా ప్రభుత్వం అటు వైపు నుండి కూడా ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.
సా.4.50

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, మన ప్రభుత్వం పారా మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడానికి ఈ బిల్లును తీసుకువచ్చినందుకు సిపిఐ పార్టీ తరపున స్వాగతిస్తున్నాము. ప్రధానంగా ఈ వైద్యంలో అధునాతనమైన ఎన్నో మార్పులు వచ్చాయి. వచ్చిన మార్పులు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. టెక్నీషియన్సులో కూడా రకరకాలుగా మార్పులు వచ్చిన పరిస్థితి ఉంది. ఒక టైప్ ఆఫ్ టెక్నీషియన్సు కాదు. ఒకసారి ఈ టెక్నీషియన్సు పరిస్థితులను చూస్తే ఆశ్చర్యం కలిగే పరిస్థితి ఉంది. అందువల్ల ఈ ఇ.సి.జి., ఇ.ఇ.సి., ఇమేజ్ టెక్నాలజీ వంటి రకరకాల వృత్తిపరమైన కోర్సులు ప్రైవేటుగా నేర్చుకుంటున్నారు. అయితే వారి నైపుణ్యం విషయంలో, విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయి, ట్రైనింగ్ ఎలా వుంది, వారికి ఆ సబ్జెక్టులో డెప్త్ ఎలా వుంది, ఏ మేరకు శిక్షణ పొందేరు అన్నది పరిశీలించడానికి, కంట్రోల్ చేయడానికి రాష్ట్ర స్థాయిలో పారా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా మంచి నిర్ణయం. అలాగే జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించారు. నా ఉద్దేశ్యం దీనికి సంబంధించి చదువుకోవడం ఒకటే కాదు, చదువుకున్న దానిని ప్రాక్టికల్‌గా థరోగా అమలు చేయడం కూడా చూడాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులు ఉన్నారు. వారిని ఇంటర్వ్యూ చేసి, పాస్ కాగానే డిఎస్‌సిలో ఎపాయింట్‌మెంట్సు ఇస్తున్నాము. ప్రాక్టికల్‌గా వారు ఏ విధంగా టీచ్ చేస్తున్నారో చూడాలి. పారామెడికల్‌గా ఏ రకంగా శిక్షణ పొందారో, దానిని ఎలా ఇంప్లిమెంట్ చేస్తున్నారో కూడా చూసి ఇవ్వాలి. మన రాష్ట్రంలో పారా మెడికల్ సిబ్బంది చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిరుద్యోగ సమస్య పెనుభూతంగా ఉంది. వివిధ కోర్సులు ఏర్పాటు చేయడం ద్వారా ఈ బోర్డు వివిధ వృతి విద్యా కోర్సులను ప్రోత్సహించడానికి, నిరుద్యోగ యువకుల విషయంలో ఇంటర్మీడియెట్, గ్రాడ్యుయేషన్ పాస్ అయిన వారికి, నిరుద్యోగ యువకులకు అవకాశాలు ఏర్పడతాయి కనుక ఈ బిల్లును సమర్థిస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లుకు స్వాగతం పలుకుతున్నాము. ఇందులో బిల్లు ఇచ్చేక పర్మిషన్సు గాని, రికగ్నిషన్సు గాని, డీ రికగ్నిషన్సు గాని వీటి విషయంలో రేట్లు పెరిగే అవకాశం ఉంది. మధ్య దళారులు రేటు పెంచే అవకాశం ఉంది. ప్రభుత్వం దీని మీద కొంత చర్య తీసుకోవాలి. ఈ బోర్డు తీసుకున్న ఏ చర్యనూ కూడా కోర్టులో సవాలు చేయకూడదనే నియమాన్ని పెట్టుకున్నాము. ఈ నియమం పెట్టుకున్నపుడు కనీసం ఇంటర్నల్‌గా ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జీని ఏర్పాటు చేసుకోడానికి సబ్ క్లాజును పెట్టుకుని, బోర్డుకు సంబంధించి ఏదైనా కాలేజి గాని, విద్యార్థి గాని ఛాలెంజి చేసినపుడు ఈ ప్రావిజన్ ఉండాలి. బోర్డు నియంతృత్వంగా ఏ చర్యనూ కోర్టులో ఛాలెంజ్ చేయకూడదని పొందుపరచారు. ఈ విషయం కూడా ఆలోచించాలి.

గ్రామీణ ప్రాంతాలలో గాని, కొన్ని జిల్లా కేంద్రాలలో గాని, మునిసిపాలిటీలలో గాని ఏ రకమైన శిక్షణా లేకుండా డిప్లమోలు,డిగ్రీలు, లైసెన్సులు ఉన్నట్లు బోర్డులు రాసుకుంటున్నారు. ఇటువంటి వారిపై కఠిన శిక్షకు వెయ్యి రూపాయలు జరిమానా అన్నారు. రెండవ సారి రెండు వేలు అన్నారు. తర్వాత చెప్పలేదు. దానికి కఠినమైన శిక్ష ఉండాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో టెక్నీషియన్సుకు సంబంధించి అనేక ఖాళీలు ఉన్నాయి. వాటి భర్తీ విషయంలో ఆలోచన చేయకుండా మనం ఎంతసేపూ దీనిని నియంత్రిస్తున్నామే తప్ప అనేక వైద్యశాలల్లో సంవత్సరాల తరబడి టెక్నీషియన్సు పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. దాని కారణంగా అనేక రకాల ఎక్విప్‌మెంటు ఉన్నప్పటికీ సరైన పద్ధతులలో వాటిని ఉపయోగించలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఒక దిక్కు ఈ కోర్సులకు సంబంధించి రెగ్యులర్ చేయడంతో బాటు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న ఖాళీలను భర్తీ చేసే విషయం కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్సులో ఎక్విప్‌మెంటు ఉన్నప్పటికీ వాటికి సంబంధించి ఆపరేట్ చేయడానికి ఎక్కడా టెక్నీషియన్సు ప్రభుత్వపరంగా లేరు. అవుట్ సోర్సింగ్ అంటున్నాము. దానికి నియమ నిబంధనలు ఏర్పాటు చేయడం పూర్తి కాలేదు కాబట్టి, ఈ కోర్సులలో ఖాళీలను భర్తీ చేసే విధంగా చట్టం తీసుకువస్తే బాగుంటుంది. ప్రజల ప్రాణాలకు సంబంధించిన విషయం ఇది. ఈ ప్రభుత్వం వైద్యాన్ని ప్రాధాన్యతగా పెట్టుకున్న ప్రభుత్వం. రాజ్యాంగబద్ధంగా కమిట్ అయిన ప్రభుత్వం. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వైద్య సదుపాయం కల్పించలేని పరిస్థితులలో ఆ యొక్క ఉద్యోగాలను భర్తీ చేసే విషయంలో చట్టం చేసే పరిస్థితి ఉండాలని, హైదరాబాదులో గాని, జిల్లా కేంద్రాలలో గాని టెక్నీషియన్సు పోస్టులు 70 శాతం ఖాళీగా ఉన్నాయి. ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని, సబ్ క్లాజ్ గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ (తాడేపల్లిగూడెం) : అధ్యక్షా, పారా మెడికల్ కోర్సులకు సంబంధించి బిల్లును ప్రవేశ పెట్టినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఈ పారామెడికల్ టెక్నీషియన్సు కొరత ప్రతి స్థాయిలో అన్ని ఏరియా స్థాయి హాస్పిటల్సు నుంచి, టౌన్సులో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్సు గాని, నర్సింగ్‌హోమ్సులో గాని ఉంది. డాక్టర్సు ఉంటున్నారు గాని తగిన టెక్నికల్ స్టాఫ్ లేకుండా డాక్టర్సు తీసుకున్న నిర్ణయాలను, సర్వీసులను సరిగ్గా పేషెంట్సుకు అందించలేని పరిస్థితిలో వారు ఆ విధంగా విఫలం అవుతున్న పరిస్థితులున్నాయి. ఇటువంటి పరిస్థితులలో రోగులను కాపాడాలంటే సరైన వైద్యం పూర్తి స్థాయిలో అందించడానికి పారా మెడికల్ టెక్నీషియన్ కోర్సులను ప్రవేశపెట్టి, యువతలో ఆ గ్యాప్‌ను ఫిల్ చేసే విధంగా ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను స్వాగతిస్తున్నాను.

ఈవేళ ఏరియా ఆసుపత్రుల స్థాయిలో, జిల్లా ఆసుపత్రుల స్థాయిలో టెక్నికల్ పోస్టుల ఖాళీలను కేవలం ఏదో కాంట్రాక్టు బేసిస్ మీద భర్తీ చేసే విధంగా నాన్ టెక్నికల్ స్టాఫ్‌ను టెక్నికల్ పోస్టులలో నియమిస్తున్నారు. అందువల్ల పేషెంట్సుకు సరైన వైద్యం అందడం లేదు. దీనిని నివారించడానికి టెక్నికల్ కోర్సులను ప్రవేశ పెట్టడం చాలా అవసరం. ఈ టెక్నికల్ కోర్సులతో బాటు పారామెడికల్ బోర్డును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిని స్వాగతిస్తూ, ఈ టెక్నికల్ కోర్సుల ద్వారా ఎవరైతే ఎలిజిబుల్ క్యాండిడేట్సు ఉన్నారో వారికి ఎంప్లాయిమెంటులో కూడా ప్రాధాన్యత నిచ్చి, కాంట్రాక్టు బేసిస్‌లో కాకుండా సరైన ప్రాతిపదిక మీద హాస్పిటల్సులో ఎంప్లాయిమెంటు ఇస్తే అన్ని రకాలుగా వాళ్లకు ఉపయోగకరంగా

ఉంటుంది. అది ఇటు పేషెంట్సుకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి ఈ బిల్లును సమర్థిస్తూ, మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మాట్లాడిన సభ్యులందరూ కూడా మంచి సలహాలు ఇచ్చారు. మిత్రులు కిషన్ రెడ్డి గారు ఒక ఎమెండుమెంటును కూడా ప్రపోజ్ చేశారు. అది అవసరం లేదని, దయచేసి విత్‌డ్రా చేసుకోమని కోరుతూ, మొట్టమొదటగా సత్యనారాయణ మూర్తి గారు అనుభవజ్ఞులైన డాక్టరు. స్టేట్ లెవెల్‌లో డి.ఎం.ఇ. మెంబర్ కన్వీనరు, వీరు కూడా డాక్టరు. కనుక డాక్టరు లేకుండా సెలక్షను జరగడం లేదు. అలాగే డిస్ట్రిక్ట్ లెవెల్లో డి.ఎం .అండ్ హెచ్.ఓ . సెలక్షన్ కమిటీకి మెంబర్ కన్వీనరు . వీరు కూడా ఒక డాక్టరు. కనుక వీరిద్దరూ ఉంటారు. అలాగే వీటిలో కొత్తగా ఒక ప్రయత్నం చేస్తున్నాము. ఈ ప్రయత్నంలో ఇంకా ఏమైనా అనుభవాలు వస్తే మార్పులు చేసుకోవలసి వస్తే ఎప్పుడూ ప్రభుత్వం ఏ కోణం నుంచి వచ్చినా ఆలోచిద్దాము.
సా . 5 .00

కానీ ఈ రోజు బేసిక్‌గా ఏమీ లేని పరిస్థితి . ల్యాబ్ అని పెడితే టెక్నీషియన్ ఉన్నాడా లేదా, క్వాలిఫికేషన్ ఉందా, ఎట్లా నడుస్తుందనే పరిస్థితి ఉంది . ఈ పరిస్థితి ఉంటే అమాంతంగా భూతల స్వర్గం సృష్టిస్తామని కాదు గానీ గణనీయమైన మార్పు తేవాలని ప్రయత్నం చేస్తున్నాము . నర్సింహయ్యగారు జనరల్‌గా వారితో నేను ఏకీభవిస్తాను . సిద్ధాంత రీత్యా నేను ఒక పార్టీ వారు ఒక పార్టీ అయినా, ఎప్పుడో అవసరం అయినప్పుడు తప్ప ఆర్డినెన్స్ ఇవ్వాలనేది ఈ ప్రభుతం ఉద్దేశ్యం కాదు . దీనివలన ఏదో లబ్ధిపొందడానికి, ఎవరికో ప్రయోజనం చేయడానికి ఇచ్చిన ఆర్డినెన్స్ కాదు . గత 13 మాసాలుగా వారిని ఎన్నిసార్లు ట్రబుల్ చేశానో గుర్తు తెచ్చుకోమనండి . డాక్టరుగారు వచ్చారు, వెంకట రెడ్డిగారు వచ్చారు, కిషన్ రెడ్డిగారు చాలాసార్లు వచ్చారు, నేను మీరందరినీ కలిపి ఎందుకు ఆలోచన చేస్తున్నానో అంటే మాకు తోచే ఆలోచనకు మీరు ఇతోధికంగా మీ సలహా ఇస్తే ప్రభుత్వం ఆలోచన మెరుగుపరచుకోవచ్చు అనే విశ్వాసం కలిగిన వాళ్లం . ఆర్డినెన్స్ తేవడంలో దురుద్దేశ్యం లేదు . ఎంత త్వరగా చేద్దాము అనే ఆలోచన తప్ప వేరే ఉద్దేశ్యం లేదు . నర్సింహయ్యగారు ఆర్డినెన్స్ డిసెప్రూవ్ చేయాలనే స్టాట్యుటరీ రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను . పర్మిషన్ ....ఇప్పుడు ఒక సిస్టం పెట్టాము . జడ్జెస్‌తో కూడిన కమిటీ వద్దకు ప్రైవేటు మెడికల్ కాలేజ్‌లు, డెంటల్ , నర్సింగ్ కాలేజెస్ ఇచ్చే బాధ్యతను ఆ కమిటీ నిర్వహిస్తుంది . రాష్ట్రస్థాయిలో జడ్జిగారి అధ్యక్షతన పెట్టేకంటే కూడా చిన్న చిన్న ఇనిస్టిట్యూషన్స్ కాబట్టి టైం ఎక్కువ తీసుకోకుండా ఉండే ఉద్దేశ్యంతో జాయింట్ కలక్టరు, డిఎం అండ్ హెచ్‌వో, కాలేజ్ ప్రిన్సిపల్ పెట్టి చేశాము . ఎప్పుడయినా ఇనస్పెక్షన్ జరిగేప్పుడు ఆ కాలేజ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధం లేకుండానే ఇనస్పెక్షన్ జరుగుతుంది . ఇవన్నీ కూడా మనం తొలుత చేస్తున్న ప్రయత్నం, దయచేసి ఈ ప్రయత్నాన్ని మీరు ఆమోదించి మాట్లాడుతున్నారు . మంచి సలహాలు ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్‌కు సంబంధించినంతవరకు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఉంటే మంచిది అని చెప్పారు . For practical training purpose, the colleges should be attached to the concerned hospitals only. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్స్ ద్వారా జరుగుతుంది . ప్రైవేటు మేనేజ్‌మెంట్ మేమే పరీక్షలు నడుపుతాము, నడిపినట్లుగా నడిపి మేమే సర్టిఫికెట్ ఇస్తాము అనేదానికి అవకాశం లేకుండా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము, కాబట్టి నర్సింహయ్యగారిని స్టాట్యుటరీ రిజల్యూషన్ విత్‌డ్రా

చేసుకోవాలని , కిషన్ రెడ్డిగారిని ఎమెండ్‌మెంట్ విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను . ఈ బిల్‌ను చట్టం చేద్దాము, తరువాత అనుభవంతో వచ్చే మార్పులకు సంబంధించి తప్పకుండా మీ సలహా తీసుకుంటాను .

డా . పి . సత్యనారాయణ మూర్తి : సర్, ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను . ఇప్పుడు ఒక ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ హాస్పిటల్ ఒక 50 బెడ్స్‌తో ఒక టౌన్‌లో ఉంటుంది . ఆ హాస్పిటల్‌కు థియేటర్ ఎంత ముఖ్యమో, ల్యాబ్ కూడా అంటే అవసరం ఉంటుంది . హాస్పిటల్లో ల్యాబ్ ఉంటే హాస్పిటల్ కూడా పర్మిషన్ తీసుకోవాలా లేక మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లో వస్తుందా ?

శ్రీ కె . రోశయ్య : Sir, lab is different from hospital. పారా మెడికల్ కోర్సుకు సంబంధించినంతవరకు దీనికి ప్రత్యేకమైన పర్మిషన్ కావాలి . హాస్పిటల్‌కు సంబంధించినరతవరకు మనం దీనిని తరువాత టేకప్ చేయబోతున్నాము, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, 2002 లో చేసి దాని తరువాత ఒక ఎమెండ్‌మెంట్ ఆర్డినెన్స్ ద్వారా ఇచ్చి, దానిని రీప్లేస్ చేసి ఇప్పుడు చిన్న ఎమెండ్‌మెంట్ తెస్తున్నాము .

డా . పి . సత్యనారాయణ మూర్తి : సర్, దీంట్లో ల్యాబ్ ఉంటే స్పెషల్ పర్మిషన్ అక్కరలేదా ?

శ్రీ కె . రోశయ్య : హాస్పిటల్, నర్సింగ్ హోం వేరు, అది ఇనస్పెక్షన్ చేసి....

డా . పి . సత్యనారాయణ మూర్తి : సర్, హాస్పిటల్లో ల్యాబ్ ఉంటే ........

శ్రీ కె . రోశయ్య : ల్యాబ్ సెపరేట్‌గా తీసుకోవాలి .

శ్రీ జి . దేముడు (చింతపల్లి) : స్పీకర్ సర్, తమరిద్వారా మంత్రిగారిని అడిగేది టెక్నీషియన్స్ అన్ని ఏరియాలలో లేరు . ఎక్సరే ప్లాంటేషన్స్ లేవు . చిన్న చిన్న టెస్ట్‌లు కూడా చేయడంలేదు . హాస్పిటల్స్‌లో పేషెంట్స్‌ను చూచి మాత్రలు ఇవ్వడం తప్ప క్లియర్‌గా జబ్బు ఏమిటి అన్నది చూడడానికి అవకాశం లేదు కనుక సమస్యను ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

SRI AKBARUDDIN OWAISI: Sir, I would like to seek a clarification from the Hon'ble Minister. First of all, we welcome this Bill. But my question is that whether this certificate would be recognised by the Government of India or any other Central Authority. Why because, in accordance with the rules and regulations of the Medical Council of India, the said certificates are needed to be recognised and unless and until they are recognised, the services of the staff or the candidates who are working in such institutions are not taking into consideration. Further, is there any Central authority to recognise these certificates? Is it necessary or not necessary?

SRI K. ROSAIAH: This Bill is meant only for conducting practical training courses to the eligible candidates and not for setting up the laboratories.

(Interruptions)

శ్రీ కె . రోశయ్య ః ఇది సెంట్రల్ అథారిటీ అంటూ లేదు . వాళ్ల దగ్గరకు వెళ్లాల్సిన పని లేదు . మనం ప్రైమరీగా దీనిని , ఈ బిల్ పారా మెడికల్ కోర్సులకు సంబంధించిన ట్రైనింగ్ ఇనిస్టిట్యూషన్స్ పైన ఉంది . దానికి వేరే యాక్ట్ ఉంది అది తరువాత వస్తుంది . దానికి రికగ్నేషన్ కాదు . ఇప్పుడు పనిచేస్తున్న వాళ్లకు గానీ, ముందు ఈ కోర్సులలో ట్రైన్ అయిన వారికి గానీ వస్తే, ఈ సిస్టం కొంత ఇంప్రూవ్ అవుతుంది అని తెచ్చాము .

MR.SPEAKER: The Statutory Resolution is before the House: The question is:

"That this House disapproves the Andhra Pradesh Para Medical Board Ordinance, 2006 (A.P.Ordinance No. 7 of 2006) promulgated by the Governor on 9th July, 2006"

(Pause)

The motion was negatived and the Resolution was lost.

The question is:

"That the Andhra Pradesh Para Medical Board Bill, 2006 be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 32**

MR.SPEAKER: There are no amendments to Clauses 2 to 32. The question is:

"That Clauses 2 to 32 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 2 to 32 were added to the Bill.

**NON-OFFICIAL AMENDMENT TO SUB CLAUSE (2) OF CLAUSE 33**

SRI G.KISHAN REDDY: Mr. Speaker, Sir, I beg to move:

"That for sub clause (2) of Clause 33 substitute the following:

"Who ever contravenes the provisions of sub-section (i) shall on conviction be punishable in the case of first offence with fine which may be extended to Rs. 10,000/- and in the case of second or subsequent offences the recognition would be withdrawn and the Board will initiated criminal proceedings deeming it as a non-bailable offence".

MR.SPEAKER: Motion moved. The question is"

"That for sub clause (2) of Clause 33 substitute the following:

"Who ever contravenes the provisions of sub-section (i) shall on conviction be punishable in the case of first offence with fine which may be extended to Rs. 10,000/-

and in the case of second or subsequent offences the recognition would be withdrawn and the Board will initiated criminal proceedings deeming it as a non-bailable offence".

(Pause)

Motion was negatived and the amendment was lost. The question is:

"That Clause 33 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 33 was added to the Bill.

**CLAUSES 34 TO 36**

MR.SPEAKER: There are no amendments to Clauses 34 to 36. The question is:

"That the Clauses 34 to 36 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and Clauses 34 to 36 were added to the Bill.

**NON OFFICIAL AMENDMENT TO CLAUSE 37**

SRI G.KISHAN REDDY: Mr. Speaker, Sir, I beg to move:

"Add the following as sub clause (2) of Clause 37":

"However, the Board will constitute an internal Committee headed by retired High-court Judge to examine whether the decision in question has been taken in good faith".

MR.SPEAKER: Motion moved. The question is"

"Add the following as sub clause (2) of Clause 37":

"However, the Board will constitute an internal Committee headed by retired High-court Judge to examine whether the decision in question has been taken in good faith".

(Pause)

The motion was negatived and the amendment was lost.

The question is:

"That Clause 37 do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clause 37 was added to the Bill.

## Clauses 38 to 45

MR.SPEAKER: There are no amendments to Clauses 38 to 45. The question is:

"That Clauses 38 to 45 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 38 to 45 were added to the Bill.

## Clause 1, Enacting Formula and Long Title

MR.SPEAKER: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.ROSAIAH: Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Paramedical Board Bill, 2006 be passed."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Paramedical Board Bill, 2006 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

## 2. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రేకరణ, క్రమబద్ధీకరణ) (సవరణ) ఆర్డినెన్సు (2006/ఆర్డినెన్సు నెం.4)

(నిరాకరించడమైనది)

SRI NOMULA NARSIMHAIAH: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.4 of 2006), promulgated by the Governor on 22nd May, 2006."

MR.SPEAKER: Motion moved.

# ప్రభుత్వ బిల్లులు

## 3. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రేకరణ, క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.24)

(ఆమోదించడమైనది)

SRI K.ROSAIAH: Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2006 be taken into consideration."

MR.SPEAKER Motion moved. Now objects of the Bill.

శ్రీ కె.రోశయ్య: సర్, మొట్టమొదటి మాటగా నర్సింహయ్య గారికి ఈ విషయంలో ఒక్క మాట మనవి చేస్తున్నాను. ఆర్డినెన్స్ జారీ చేసేటపుడు, ఎంత త్వరగా దీనిని రెగ్యులేట్ చేస్తామా అనే ఉద్దేశ్యంతో చేసామే తప్ప మరొకటి కాదు. ఇందులో ఏమైనా దురుద్దేశ్యాలు వుంటే మీరు అపోజ్ చేయవలసిందే కాని ఏదో హడావిడిగా ఆర్డినెన్స్ తీసుకొచ్చేద్దామని చేసింది కాదు.

2002లో యాక్ట్ 13 తీసుకొచ్చారు, యాక్ట్ 14ను, ఇప్పుడు ఆర్డినెన్స్ నెం.4ను రిప్లేస్ చేయడం జరుగుతోంది, చాలా బ్రీఫ్‌గా దీని గురించి నేను సభ దృష్టికి తీసుకువస్తాను.

2002లో ప్రైవేటు మెడికల్ కాలేజ్‌ల ఎస్టాబ్లిష్‌మెంట్ కొంచం ఆర్డర్లీగా లేకుండా ఎక్కడ పడితే అక్కడ వచ్చేవి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని పేరు పెడితే, అక్కడ లోపలకు వెళ్లి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లక్షణాలు ఒక్కటైనా వున్నాయా అనేది చూడాలంటే, నర్సింగ్ హోమ్ అనే దానికి ఒక డెఫినెషన్ అంటూ లేదు. మనం హోటల్స్‌ను తీసుకున్నా, ఫైవ్ స్టార్ హోటల్ అంటే ఈ విధంగా వుండాలి, త్రీ స్టార్ హోటల్ అంటే ఈ విధంగా వుండాలి అనే వాటికి సంబంధించి కొన్ని పద్ధతులు వున్నాయి, రిజిస్ట్రేషన్, ఒక సిస్టమ్, ఇన్‌స్పెక్షన్ వుంటుంది కాని మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు సంబంధించినంత వరకూ అటువంటివి లేకపోవడం అనేది ఒక లోటుగా భావించి 2002 లో ప్రభుత్వం యాక్ట్ నెం.13 ఆఫ్ 2002 ను తీసుకు రావడం జరిగింది.

ఇది ఒరిజినల్ యాక్ట్. వారు ఈ యాక్ట్‌ను తీసుకొచ్చినపుడు రిజిస్ట్రేషన్ అథారిటీ అంటూ ఒకరిని ఏర్పాటు చేసారు. "The Procedure for receiving applications, scrutinizing and granting registration" అది కూడా పెట్టారు. తరువాత క్యాన్సిలేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ క్లాజ్ ఒకటి పెట్టారు. దాని మీద అపీల్ చేసుకోవడానికి ఒక ప్రొవిజన్ పెట్టారు. పెనాల్టీస్, పనిష్‌మెంట్స్ పెట్టారు. ఫస్ట్ అఫెన్స్ అయితే 3 సంవత్సరాలు ఇంప్రిజన్‌మెంట్ కాని లేక రు.10,000 పెనాల్టీ కాని, సెకండ్ అండ్ సబ్‌సీక్వెంట్ అఫెన్స్ అయితే 7 సంవత్సరాల ఇంప్రిజన్‌మెంట్ కాని లేక రు.20,000 పెనాల్టీ కాని పెట్టడం జరిగింది. కాని దీనికి అనుబంధంగా నిబంధనలు జారీ కాలేదు.

కాని ఇది చట్టమైన తరువాత నర్సింగ్ హోమ్‌ల యాజమాన్యాలు కాని, పెద్దలు కాని, డాక్టర్లు కాని, డాక్టర్స్ కమ్యూనిటీని రెస్పెక్టబుల్‌గా చూడాలి, వీరిని క్రిమినల్స్‌ను చూసినట్లుగా ఇంప్రిజన్‌మెంట్ ప్రొవిజన్స్ పెట్టారని అప్పటి నుంచీ ఆందోళన ప్రారంభమైంది. అందువల్ల రూల్స్ జారీ కాలేదు. ఆ కారణంగా చట్టం

అమలులోకి రాలేదు. 2006లో మరొక ప్రయత్నం చేసారు. దీనికి ఈ పనిష్మెంట్స్‌కు సంబంధించినంత వరకూ స్ట్రెయిట్ అవే పనిష్ చేయడం కాకుండా స్టేట్ అండ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీలను కాన్‌స్టిట్యూట్ చేయాలని, చట్టం అమలు చేయడానికి కావలసిన అథారిటీని ఇస్తూ, స్టేట్ అండ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీలను ఏర్పాటు చేయాలని అనుకున్నాము.

అంతే కాకుండా అఫెన్సెస్ జరిగిన చోట్ల, పొరపాట్లు ఏమైనా వుంటే, పనిష్మెంట్ చాలా సీరియస్‌గా వుందని అన్నారు కాబట్టి, ఆ సీరియస్‌నెస్‌ను తగ్గించాలని ప్రభుత్వ పక్షం కాని, ప్రతిపక్షాలు కాని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాని, గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ కాని, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ అయిన ' అప్నా ' కాని కోరడం వల్ల కొంతవరకూ తగ్గిస్తూ ఫస్ట్ అఫెన్స్‌కు 6 నెలల ఇంప్రిజన్‌మెంట్, లేక రు.10,000 పెనాల్టీ కాని, సెకండ్ అఫెన్స్‌కు ఒక సంవత్సరం ఇంప్రిజన్‌మెంట్, లేక రు.40,000 పెనాల్టీ కాని పెట్టాము. దీని మీద కూడా చాలా మంది అభ్యంతరాలు వ్యక్తం చేసారు. పీరియడ్‌ను తగ్గించారే కాని ఇంప్రిజన్‌మెంట్‌ను అట్లానే వుంచారు, డాక్టర్ల కొరత రాకుండా వుండాలంటే, గవర్నమెంట్ ఆసుపత్రులలో అర కొర సదుపాయాలతో రోగులు ఇక్కట్లు పడుతూ వుంటే, సంపన్న వర్గాల వారైనా ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి ఆస్కారం వుండాలంటే నర్సింగ్ హోమ్‌లు ఎక్కువగా రావాలి, అవి రావాలంటే, డాక్టర్లకు ఇంప్రిజన్‌మెంట్ క్లాజ్ వుండకూడదని కోరుతూ సి.పి.ఎం. నాయకులు బి.వి. రాఘవులు గారు ముఖ్యమంత్రి గారికి ఒక లెటర్ వ్రాసారు. ఇంకా చాలా మంది పెద్దలు కూడా కోరడం జరిగింది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

ఆ విషయం మీద ఆల్ పార్టీ మీటింగ్ పెట్టినపుడు ఇంప్రిజన్‌మెంట్ క్లాజ్‌ను తొలగించడం బాగుంటుందనే మాటను సలహాగా చెప్పడం జరిగింది. అవి దృష్టిలో పెట్టుకుని ఆర్డినెన్స్ 4ను 2006లో జారీ చేసాము. అందులో అల్లోపతీ అని పెట్టమన్నారు. నర్సింగ్ హోమ్స్ అంటే, అవి ఆయుర్వేదం కాని, యునాని కాని, హోమియో కాని, ఇవన్నీ రావచ్చు కాబట్టి అట్లా కాకుండా క్లియర్ డెఫినిషన్ వుండాలి అంటే, ' అలోపతి ' అని యాక్ట్‌లో మార్చి పెట్టడానికి నిర్ణయించాము. పనిష్మెంట్ క్రింద ఇంప్రిజన్‌మెంట్‌ను తీసివేసి పెనాల్టీని మాత్రమే వుంచుతూ ఫస్ట్ అఫెన్స్‌కు రు.20,000, సెకండ్ అండ్ సబ్‌సీక్వెంట్ అఫెన్స్‌కు రు.40,000 పెనాల్టీగా పెట్టడం జరిగింది. ఇప్పుడు బిల్ పెట్టింది కూడా ఆర్డినెన్స్ నెం.4 ఆఫ్ 2006ను రిప్లేస్ చేయడానికి మాత్రమే.

దీని మీద కూడా విస్తృతంగా అందరితో మాట్లాడడం జరిగింది. నేను మరొకసారి మనవి చేస్తున్నాను, నర్సింగ్ హోమ్స్ మీద ఎటువంటి రెగ్యులేషన్ లేకపోవడం వల్ల, చిన్న చిన్న ఊళ్లలో ఆసుపత్రులు అంటే ఎటువంటి క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బంది లేకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా వుంటున్నాయి. వాటిని రెగ్యులేట్ చేసేందుకు ఏర్పాటు చేసిన బిల్ కాబట్టి దీనిని వెంటనే ఆమోదించాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు దీనిని ఆమోదించిన వెంటనే కొద్ది రోజులలో రూల్స్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో మెరుగైన వైద్య సదుపాయాలను తీసుకురావడానికి, ప్రభుత్వాసుపత్రులలో వున్న వైద్య సదుపాయాలను కూడా మెరుగు పరచడానికి, ప్రైవేటు రంగంలో వస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లలో అందజేయబడే వైద్య సదుపాయాలను తెలుసుకుని, వాటిని రెగ్యులేట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. The intention of the Government is not to hamper the growth.

రెగ్యులేట్ చేయడానికి, వీటిని ప్రాపర్‌గా మెయిన్‌టెయిన్ చేయడానికి, క్వాలిఫైడ్ పీపుల్ వైద్యం చేయడానికి, క్వాలిఫికేషన్ లేకుండా వున్నటువంటి వారు వైద్యం చేసే పరిస్థితిని నియంత్రించడానికి, పనిష్ చేయడానికి తీసుకొచ్చిన బిల్ కాబట్టి, ప్రభుత్వం యొక్క సదుద్దేశ్యాలను అర్ధం చేసుకుని సహకరిస్తూ ఈ బిల్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

డా. సిహెచ్. సత్యనారాయణ మూర్తి : స్పీకర్ సర్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ను మా పార్టీ తరపున స్వాగతిస్తున్నాను. దీనిని ఆంధ్ర ప్రదేశ్ ఆలోపతీ మెడికల్ కేర్ యాక్ట్ క్రింద మార్చమని అడిగారు కాబట్టి ఆ విధంగా మారుస్తున్నామని అన్నారు, దానిని కూడా స్వాగతిస్తున్నాము. ఇంతకు ముందు అఫెన్స్‌కు కన్‌విక్షన్ వుండేది, ఇప్పుడు ఫస్ట్ అఫెన్స్‌కు రు.20,000, సెకండ్ అండ్ సబ్‌సీక్వెంట్ అఫెన్స్‌కు రు.40,000 పెనాల్టీ వుంటుందని చెప్పారు. తప్పకుండా అట్లా చేస్తేనే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

సా 5.20

ఈ పనిష్‌మెంట్ యిచ్చేటప్పుడు "to omit Sub-Section 4 of Section 11 of the Act which makes all offences under the Act as congnizable offences" అని పెట్టారు. సడన్‌గా ఏ కారణం చేత అయినా పేషెంట్ చనిపోతే చాలా సందర్భాలలో డాక్టర్‌ది తప్పు వుండకపోవచ్చు. పేషెంట్ బంధువులు ఎమోషనల్‌గా ఎక్విప్‌మెంట్ పగలగొట్టడం, ఫర్నిచర్ పాడు చేయడం చాలా చోట్ల జరుగుతోంది. అలా వుంటే డాక్టర్స్ మొరాలిటీ దెబ్బతింటుంది. ఎమోషనల్ రియాక్షన్స్‌ను కంట్రోల్ చేయడం కష్టం . చాలా సార్లు డాక్టర్స్‌ను అరెస్ట్ చేయడం జరిగింది. అది మంచిది కాదు. ఆ విషయంలో స్పెసిఫిక్‌గా రూల్ లేకపోతే స్పెసిఫిక్‌గా పెడితే బాగుంటుందనేది నా వుద్దేశం . డాక్టర్‌పై పేషెంట్‌కు నమ్మకం వుండడం చాలా ముఖ్యం . డాక్టర్‌కు కూడా పేషెంట్ పట్ల ఆప్యాయత శ్రద్ధ వుండాలి. ఇటువంటి పనిష్‌మెంట్స్ ఆ వాతావరణాన్ని పాడుచేస్తాయి. ఏదయినా సీరియస్ కేస్ వుంటే , ఆ పేషెంట్ 200 కిలోమీటర్స్ దూరం వెళ్లాలంటే ఆలోపల ఆ పేషెంట్ చనిపోవచ్చు. ఖచ్చితంగా డాక్టర్స్‌కు రక్షణ కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, ఈయొక్క యాక్ట్ ఎమెండ్‌మెంట్‌కు సంబంధించి నంతవరకు ఆ వుద్దేశాన్ని మేము కాదు అనడం లేదు. మే నెలలో ఆర్డినెన్స్ యిచ్చారు. మనం ఆగస్ట్ నెల చివరలో వున్నాము. బిల్‌ను త్వరగా పాస్ చేయండి అంటున్నారు మంత్రిగారు. ఆర్డినెన్స్ యిచ్చి నాలుగైదు నెలలు అయింది. ఏమయినా పని ప్రారంభమైందా? రూల్స్ వచ్చే వరకు పని ప్రారంభించడానికి వీలు లేదా? వీటిని రెగ్యులేట్ చేయవలసిన అవసరం వుంది. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో ప్రైవేట్ మెడికల్ కాలేజెస్‌కు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండానే అనుమతి యివ్వడం వల్ల అవి ప్రారంభం అయిన తరువాత కేవలం డబ్బు కోసం ఒక వ్యాపార సంస్థలాగా పనిచేసే సంస్కృతి ప్రారంభమైంది. డాక్టర్లు సేవా దృక్పధంతో కాకుండా త్వరగా డబ్బు ఎలా సంపాదించాలనే చెడు సంస్కృతి, ప్రజానీకానికి నష్టం చేసే సంస్కృతి రాష్ట్రంలో ఏర్పడింది. నేడు హౌస్‌సర్జన్ స్థాయి నుండే డబ్బు సంపాదించే కొత్త కల్చర్ వచ్చింది. రూరల్ బ్యాక్ గ్రౌండ్‌లో వచ్చే వారు రావడం లేదు కొంత విష సంస్కృతి , పేషెంట్ బ్రతికినా చచ్చినా డబ్బు సంపాదించాలనే సంస్కృతి వచ్చింది. దీన్ని రెగ్యులేట్ చేయడం కోసం ఆలోచించండి. లేనట్లయితే ప్రజలకు అన్యాయం చేసిన వారము అవుతాము. డాక్టర్స్‌ను పనిష్‌మెంట్‌గా జైళ్లలో పెట్టాలనే కోరిక నాది కాదు. నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఒక పేషెంట్‌కు బ్లడ్ ఎక్కించవలసి వుంది. పేషెంట్ యొక్క బ్లడ్ గ్రూప్‌కు సంబంధించిన బ్లడ్ కాకుండా డాక్టర్ నెగ్లిజెన్స్ వల్ల వేరే

గ్రూప్ బ్లడ్ వస్తే టెస్ట్ చేయకుండా ఎక్కించారు. కనీసం కౌంటర్ చెక్ చేయవలసిన డాక్టర్ కూడా చెక్ చేయకపోవడం వల్ల , అదే బ్లడ్ ఎక్కించడం వల్ల కర్నూల్‌లో ఒక లేడీ పేషెంట్ చనిపోయింది. ఆ డాక్టర్స్‌ను ఏమి చేయాలి? డాక్టర్స్‌కు ఒక భావన , ఒక ఎకౌంటబిలిటీ వుండాలి. ' మా పైన ప్రభుత్వం వుంది. మేము యిలాంటి పొరబాట్లు చేసి ప్రాణాలతో చెలగాటం ఆడుతే తప్పించుకోలేము' అనే ఎకౌంట బిలిటీ వారికి వచ్చే విధంగా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. వారిని జైళ్లలో పెట్టాలనేది నా వుద్దేశం కాదు. జుర్మానా రు. 20 వేలు, రు. 40 వేలు పెడుతున్నారు. డబ్బుతో ఈ పరిస్థితి మారి పోదు. గవర్నమెంట్‌కు డబ్బు రావచ్చు. డాక్టర్స్‌కు భయం వుండే విధంగా మెకానిజం వర్క్ అవుట్ చేయండి. బిల్ వుద్దేశాన్ని నేను అభినందిస్తూ డాక్టర్స్‌కు ఎకౌంటబిలిటీ వచ్చే విధంగా బిల్ తేవలసిందిగా కోరుతున్నాను. మనం విశాఖపట్నం సంఘటన చూశాము. స్ట్రింజెంట్ మెకానిజం పెట్టి డాక్టర్స్‌పై చెక్ వుండే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్( రికగ్నిషన్ అండ్ రెగ్యులేషన్)(ఎమెండ్‌మెంట్) బిల్ 2002 కు సవరింపు చట్టాన్ని తీసుకువచ్చినప్పుడు మేము కొంత ఆలోచించవలసిన అవసరం వుందని మా అభిప్రాయం చెప్పాము. అప్పుడు 14 వ చట్టాన్ని సవరింపు చేశాము. ఆ తరువాత నేను గత బడ్జెట్ సెషన్‌లో స్పెషల్ మెన్షన్ కూడా చేశాను. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో తెలియదు. వారు చెప్పినట్లు ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్‌హోమ్స్ రిప్రజెంట్ చేశాయి. ఆల్ పార్టీ మీటింగ్‌కు పిల్చినప్పుడు నేను కూడా పాల్గొన్నాను. ఏదయినా శిక్ష విధించే కార్యక్రమాన్ని మేము వ్యతిరేకించాము. అది సరియగు పద్ధతి కాదని అన్నాము. ఈరోజు హాస్పిటల్స్ చాలా పెద్ద ఎత్తున స్థాపించబడుతున్నాయి. ఆ హాస్పిటల్స్ పనిచేస్తున్న తీరుతెన్నులు, వాటిపైన అజమాయిషీ, ఏవిధమైన వైద్య సేవలు అందిస్తున్నారనేది, వీటన్నింటిపైన పర్యవేక్షణ అవసరమని అప్పుడు, యిప్పుడు చెబుతున్నాము. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో సలహా కమిటీలు ఏర్పాటు చేయాలని చట్టాలు రూపొందించబడినాయి. ఇప్పటికైనా సలహా కమిటీలను ఏర్పాటు చేశారా? చేయనట్లయితే ఎప్పటివరకు ఏర్పాటు చేస్తారు? జుర్మానా కొంత తగ్గించి , శిక్ష కొంచెం తగ్గించి, మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. వైద్యులకు స్వేచ్ఛ వుండి వారు సరిగా పని చేయాలనే ఆలోచనతో చేస్తున్నారా? జిల్లా స్థాయి సలహా కమిటీల పర్యవేక్షణ, దీనికి ప్రత్యేక విభాగం వుంటే బాగుంటుంది. ప్రైవేట్ హాస్పిటల్స్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేదలకు సరియగు చికిత్స అందే విధంగా ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుకు స్వాగతం పలుకుతున్నాము. ఇందులో ఒక ప్రమాదం వుంది. ఈ రోజు మనం ఆయుర్వేదం వొదిలి వేస్తున్నాము. హోమియో వొదిలి వేస్తున్నాము. అల్లోపతి హాస్పిటల్స్ వున్నాయి. ఈరోజు మనం యిండియన్ మెడిసిన్‌కు సంబంధించి హోమియో, ఆయుర్వేదిక్ వొదిలివేయడం వల్ల , ఈనాడు అనేక చట్టాల కారణంగా, విధానాల కారణంగా , ఆయుర్వేదిక్, హోమియో వైద్యం నాశనం చేస్తున్న వారం అవుతున్నాము. అధ్యక్షా, మంత్రిగారికి తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది మందికి చికెన్ గున్యా వచ్చినప్పుడు అల్లోపతి ఆదుకోలేదు. హోమియో వల్ల బాగయిందో లేదో తరువాతి విషయం కాని, దీనిపట్ల ప్రజలకు నమ్మకం కుదరడం వల్ల మన పరువు ప్రతిష్టలను నిలబెట్టింది. హోమియో మందు వేసుకుంటే చికెన్ గున్యా రాదు అనే కాన్ఫిడెన్స్ ప్రజలలో క్రియేట్ అయింది. టోటల్‌గా ఆయుర్వేదిక్, హోమియో నెగ్లెక్ట్ చేసే ప్రమాదం వుంది. ఇండియన్ మెడిసిన్‌లోని ' ఆయుష్ ' విభాగానికి ఎవరిని వేస్తున్నాము? ఎవరిపైన అయినా కోపం వుంటే పనిష్‌మెంట్‌గా అక్కడికి పంపుతున్నాము. ఆ డిపార్ట్‌మెంట్ ఉలకదు, పలకదు. ఉన్నదో, లేదో తెలియని పరిస్థితిలో డిపార్ట్‌మెంట్ వుంది.

సా.5.30

మన దేశంలో పేద వారు అధికంగా ఉన్నారు. వారికి తక్కువ ఖర్చుతో ట్రీట్‌మెంట్ ఇప్పించాలంటే ఆయుర్వేదిక్ మరియు హోమియోపతి వైద్యం ఎక్కువగా ప్రాచుర్యం కలిగిఉంది. ఈ రెండు విభాగాలను ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉంది. ప్రజలు అలోపతివైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం శ్రద్ధ వహించకపోతే ఈ రెండు శాఖలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను.

పెద్ద ఆసుపత్రులను క్రమబద్ధీకరించేందుకు కనీసం గ్రేడులుగానైనా చేయండి. ఈ రోజు ఆసుపత్రులకు వెళ్లడమే మన బాధ్యతగా ఉంది. ఆ ఆసుపత్రుల్లో ఏ ఏ పరీక్షలు నిర్వహిస్తారో, ఏ ఏ టెస్టులు చేస్తారో, ఎంతెంత ఫీజులు ఉంటాయో కూడా మనకు తెలియదు. నేను ఎమ్.ఆర్.పి.ఎస్. నాయకుడు కలిసి అత్యవసరంగా ఒక పేషంట్‌ని ఒక కార్పోరేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. వారు పేషంట్ పరిస్థితిని గమనించి వెంటనే ఆపరేషన్‌ని నిర్వహించాలని, అందుకుగాను ఒక లక్షా 80 వేల రూపాయల వరకు ఔతుందని, పేషంట్‌ని సరైన సమయంలో ఆసుపత్రికి తెచ్చినందుకు నన్ను అభినందించారు.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు చప్పట్లు చరిచారు)

కాకపోతే ఆ పేషంట్ అంత సొమ్ముని భరించలేనని చెప్పడంతో వెంటనే ఆ రోగిని నిమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అక్కడ డాక్టర్లు పరీక్షించి కేవలం 80వేల రూపాయలతో రోగికి ట్రీట్‌మెంట్ అందించవచ్చని, ఒక నెల రోజుల తర్వాత సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ నుండి సొమ్ము తెప్పించుకొని వచ్చి ఆపరేషన్ చేయించుకొన్నా పేషంట్‌కి ఇబ్బంది లేద ని చెప్పారు. డాక్టర్లు చెప్పే మాటలను బట్టి చూస్తే , ప్రయివేటు ఆసుపత్రుల్లో ఎంత దోపిడీ జరుగుతోందో తెలుస్తోంది. కాబట్టి ఆసుపత్రులను గ్రేడ్స్ క్రింద విభజించి ఫీజులు వసూలు చేసే పద్ధతిని పెట్టాలి. వాటిపై ప్రభుత్వ అజమాయిషీ కొంతవరకైనా ఉండాలి. పేద ప్రజలు ఇళ్లు, ప్లాట్స్ అమ్ముకొని ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి ప్రైవేటు ఆసుపత్రులను క్రమబద్ధీకరించే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్) :- అధ్యక్షా, ఈ బిల్లుని పూర్తిగా సమర్థిస్తున్నాను. డాక్టర్లపైన కొంత నిఘా తప్పకుండా ఉండాలని తెలియజేస్తున్నాను. బిల్‌లో డాక్టర్లు మొదటి పర్యాయం చేసిన తప్పుకు రూ.20వేలు, రెండవ పర్యాయం చేసిన తప్పుకు రూ.40వేల చొప్పున జరిమానా విధిస్తామని మంత్రి గారు చెప్పారు. మూడవ పర్యాయం డాక్టరు తప్పు చేస్తే ఏమి చేస్తారో ఈ బిల్‌లో పొందుపరచలేదు. ఈ విషయంపై చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకువస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేకమైన నిఘా ఉండే విధంగా చేయాలని కోరుతున్నాను. పేదవారికి సరైన వైద్యం చాలా దూరమౌతుంది. ఈ విషయమై ఈ బిల్లులో స్పష్టత వచ్చేట్లు మంత్రి గారు పొందుపరిస్తే బాగుంటుంది. ప్రధానంగా దోష స్థాపన జరిగిన మీదట ఈ జరిమానా విషయంలో ఆలోచన చేయాలని కోరుతున్నాను. మూడవ పర్యాయం డాక్టరు తప్పు చేస్తే ఏమి చేస్తారో బిల్లులో చెప్పలేదు. కాబట్టి మరో పర్యాయం ఈ విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ :- అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్‌ని స్వాగతిస్తున్నాను. Private medical care రాష్ట్రంలో వస్తున్నాయి. అది సిస్టమ్యాటిక్‌గా జరగకపోతే, రాష్ట్రంలోని పేద వారు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లలెని పరిస్థితులో కార్పోరేటు ఆసుపత్రులు, ప్రైవేటు స్పుత్రులకు వెళ్లే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ రోజు ఏదైతే అమెండ్‌మెంట్ చేశామో ఈ ప్రయివేట్ కేర్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యొక్క ఆసుపత్రులపై పర్యవేక్షణ అవసరం ఉందని తెలియజేస్తున్నాను. దీనికి డిస్ట్రిక్ట్‌లెవల్, స్టేట్ లెవల్లో పర్యవేక్షణ, అడ్వైజ్ తీసుకోవాలన్న ఆలోచన ఏదైతే ఉందో అదే కాకుండా ఈ మానీటరింగ్ కమిటిని అమెండ్‌మెంట్ ద్వారా తీసుకురావాలని ఈ ప్రభుత్వానికి చెపుతున్నాను. దాని ద్వారా ఈ గ్రేడ్ వన్ ఆసుపత్రి, గ్రేడ్ 2 ఆసుపత్రి గ్రేడ్ 3 ఆసుపత్రులు ఉన్నాయో ఆ రకమైన level of medical care ఉండాలనేది పెట్టి ఈ అమెండ్‌మెంట్ ద్వారా సూపర్‌విజన్, మానీటరింగ్ జరగాలని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇంతకు ముందు మాట్లాడిన ఏడుగురు సభ్యులు బిల్‌కి స్వాగతం తెలిపారు. వారి ఆలోచన, ప్రభుత్వం యొక్క ఆలోచనా ఒకటేనని విని సంతోషిస్తున్నాను. ఇది మామూలుగా present bill, replacement of ordinance. మేము ఆర్డినెన్స్ ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో వివరించాను. రెండు మూడు మాటలు చెపుతాను. అడ్వయిజరీ కమిటిలనేవి గవర్నమెంట్ హాస్పటల్స్ పి.హెచ్.సి.లకు ఉన్నాయి. అంటే from teaching hospital to PHCలకే ఉన్నాయి తప్ప ప్రయివేటు నర్శింగ్ హోమ్స్‌కి అడ్వయిజరీ కమిటీలు ఉండవు. కానీ మనం ఏర్పాటు చేసుకొన్న రూల్స్‌కి సంబంధించినంత వరకు, అమలు ప్రారంభించి, వీటిని స్టేట్ అవేఅడ్వయిజరీ కమిటి వేస్తాము, నాన్ అఫీషియల్స్‌తో వేస్తామంటే చాలా విచిత్రమైన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. అది కూడా బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది.

గఫూర్ గారు డాక్టర్స్ ఆటిట్యూడ్ మారాలని అన్నారు. వారి సలహాతో నేనూ ఏకీభవిస్తున్నాను. నేను డాక్టర్ల కమ్యునిటీతో మాట్లాడినప్పుడు, ప్రజల్లో ఉన్న అపోహలు, అపప్రది నుండి గవర్నమెంట్ ఆసుపత్రులు, ప్రయివేటు ఆసుపత్రులలో మార్పులు రావాలని, డాక్టర్ల బిహేవియర్‌లో మార్పు రావాలని చెపుతాను. కేవలం డబ్బు కోసం కొందరు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణ ఉంది. వారిలో కుడా సేవా తత్పరత గల వారు వైద్యం చేసిన తరువాత డబ్బు తీసుకొనే వారు ఉన్నారని తెలియజేస్తున్నాను. కానీ డాక్టర్ల ఆటిట్యూడ్‌లో మార్పులు అవసరమన్న విషయంలో రెండవ అభిప్రాయం లేదు. కమిటీలు ఏర్పాటు చేశారా అని వెంకటరెడ్డి గారు అడిగారు. రూల్స్ రాగానే కమిటీలు వస్తాయి. కమిటి పర్పస్ వేరు. కిషన్‌రెడ్డి గారు 'ఆయూష్‌ని కూడా చేర్పిస్తే మంచిదని చెప్పారు. అంటే Indian medicine లో ఉన్న విభాగాలు కుడా నియంత్రణలోకి వస్తే బాగుంటుదని అన్నారు. ముందుగా ఆలోపతికి సంబంధించిన వాటిని తీసుకు వచ్చాము. దీంట్లో ఆపరేషన్స్, అనేక రకాలైన ట్రీట్‌మెంట్స్, స్పెషాలిటీలు, సూపర్ స్పెషాలిటిలు, నర్శింగ్‌హోమ్స్ అన్న వివిధ పేర్లతో వస్తున్నాయి. కాబట్టి వీటి వరకే పెట్టాము.

చికూన్ గున్యా రాకుండా ప్రివెంటీవ్‌గా 3కోట్ల50లక్షల మంది హోమియో పిల్స్‌ని వాడారని తెలిసింది. ఈ హోమియోపతికి కూడా ఇంపార్టెన్స్ పెరుగుతోంది. ఇండియన్ మెడిసిన్‌ని ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని చేయాలి. అలోపతిపై విశ్వాసం ఉన్న వారు వెళతారు. ఆయూష్ క్రింద ఉన్న విభాగాలను సాధ్యమైనంత వరకు ఒక 300 పిహెచ్‌సిలు ఇంటిగ్రేట్ చేద్దాము.
సా.5.40

పి.హెచ్.సి. ల ప్రిమిసెస్‌లో ఉంటే రోగి అక్కడికి వచ్చిన తర్వాత అలోపతి వైద్యం కావాలంటే అది చేయించుకోవచ్చు. లేకపోతే ఆయుర్వేదం మీద నమ్మకం ఉంటే ఆ వైద్యం కూడా అక్కడ అందుబాటులో ఉంటే బాగుంటుందని ఒక ప్రయత్నం మేము మొదలు పెట్టాము. అయితే వీటిలో కొన్ని చోట్ల ఇక్కడ ' ఆయుర్వేద వైద్యశాల మీరు పెడితే ఎలా? మాకు అసౌకర్యంగా ఉంటుంది అనే మాట ' కూడా ఉంది. కాబట్టి ఒక్కసారిగా ఫోర్సు చేసి మనం చేయలేము. కానీ మెల్లెమెల్లగా ఇంటిగ్రేట్ చేయాలన్న ప్రయత్నం మేము చేస్తున్నాము.

అలాగే శశిధర్ రెడ్డి గారు , మరి ఒకరిద్దరు నిఘా ఉండాలని అన్నారు. ప్రైవేట్ డాక్టర్సు పైన నిఘా ఉండాలని వారు అన్నారు. తమకు తెలుసు సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. అది ఏమిటంటే ఏ డాక్టరు అయినా తన నిర్లక్ష్యం వల్ల గానీ, వైద్యంలో తప్పు చేసినట్లుగా గానీ ఉంటే , ఒక స్క్రూటినీ కమిటీ దానిని నిర్ధారణ చేసిన తర్వాత అతని మీద పోలీసు కేసు పెట్టే అవకాశం ఉంది. అలాకాకుండా ప్రైవేటే రోగి గానీ, అతనికి సంబంధించిన బంధువులు గాని, స్నేహితులు గానీ వైద్యంలో అనుభవం లేని వారు ఉద్రేకపడిన సంఘటనలు అక్కడక్కడ కొన్ని మనకు కనిపిస్తున్నాయి. ఇటీవల విశాఖ పట్టణంలో కానీయండి, మరి కొన్ని చోట్ల కానీ అలాంటివి జరిగాయి. అలాగే వైద్యులు కూడా కొన్ని చోట్ల నిర్లక్యంగా ఉన్నారనే మాట కూడా ఉంది. అందువల, సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌లో ఏమి చెప్పిందంటే , అలాంటి సందర్భాలు ఎక్కడైనా ఉంటే వైద్యుల నిర్లక్ష్యం వల్ల గానీ అపసవ్యమైన వైద్యం వల్ల గానీ , వైద్యంలో ఫెయిల్ అయ్యిగానీ, రోగి మరణిస్తే, దానిని స్క్రూటినీ కమిటీ చూసిన తర్వాతనే , ఆ డాక్టర్సుపై పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టవచ్చు. ఇండియన్ పీనల్ కోడ్ నుంచి డాక్టర్సుకు మినహాయింపు లేదు. నిఘా అన్నది వేరే చట్టంలో ఉంది. ఈ చట్టంలో లేదు. ఈ చట్టంలో లేకపోయినా వేరే చట్టంలో ఉందనే మాటను తమకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ చట్టం ప్రైయివేట్ ఇండివిడ్యుయల్స్ నుంచి గానీ, లేకపోతే ఎవరైనా కంప్లైంట్ ఇచ్చినప్పుడు గానీ ట్రీట్ చేసిన విషయాలను డీల్ చేసేందుకు ఒక సిస్టెమే కాని ఇది చట్టం కాదు. ఇది సిస్టం మాత్రమే.

అసలు మన వద్ద ఎన్ని హాస్పిటల్సు ఉన్నాయో తెలియదు. చిన్న దుకాణానికి దుకాణం పెట్టుకోవాలంటే సేల్స్ టాక్స్ చట్టం ఉంది. దానికి రిజిస్ట్రేషన్ ఉండి తీరాలి. రిజిస్ట్రేషన్ ఉన్న తర్వాత వాల్యూయేషన్‌ను బట్టి ఖర్చు పెడతారు. ఎక్కువ వాల్యూషన్ ఉంటే ఎక్కువ టాక్స్ కడతారు. ఎక్కువ ఎగ్జెషన్ ఉంటుంది. తక్కువ వాల్యూషన్ ఉంటే టాక్స్ కట్టాలి. అలాగే ప్రైయివేట్ హాస్పిటల్స్‌కు సంబంధించిన, ప్రాథమిక సమాచారం కూడా ప్రభుత్వం వద్ద లేదు. ఈ వేళ 2002 సంవత్సరంలో ఆ నాటి గవర్నమెంట్ ఈ సమాచారాన్ని మన దగ్గర పెట్టుకోవాలి అంది. ఆ సమాచారం ఉంటే ఏ హాస్పిటల్ ఎక్కడ ఉంది అని మనకు తెలుస్తుంది. అలా తెలిస్తే , కొంత సూపర్‌విజన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్న ఆలోచనతో ఇది చేయడం జరిగింది. అలాగే దీనిలో ప్రైయివేటు హాస్పిటల్సుకు సంబంధించి కొంత వరకూ ఫీజ్ రెగ్యులరేట్ చేయడానికి ఈ చట్టానికి అవకాశం లేదు. కానీ ప్రతి ప్రైయివేటు నర్సింగ్ హోం, హాస్పిటల్సులో కూడా ఎవరు ప్రాధాన్యతగలిగిన రుగ్మతలకు ట్రీట్ చేయడానికి ఎంత చార్జ్ చేయడం జరుగుతుంది అన్న విషయాలను , ఒక నోటీసు బోర్డులో పెట్టాలనే నిబంధన ఉంది. ఇవే కాకుండా ఇంకా ఏమైనా సలహాలు ఉంటే దయచేసి మిత్రులు నాకు రాసి పంపండి. త్వరలో మేము రూల్స్‌ని చెక్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. కనుక ఈ

బిల్లును మీ అందరూ స్వాగతం చెప్పారు. అందరికీ ధన్యవాదాలు. బిల్లును ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

డా. సత్యనారాయణ : గౌరవ నీయులు గఫూర్ గారు , కిషన్ రెడ్డి గారు మాట్లాడిన తర్వాత నాకు ఒక విషయం చెప్పాలని పించింది. వాళ్లిద్దరు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారు చాలా మంచి, ప్లస్ పాయింట్స్ చెప్పారు. డాక్టర్సు ప్రొఫెషన్‌లో క్వాలిటీ మెయిన్టెయిన్ చేయాలని, అలాగే నెగ్లిజన్స్‌ను అదుపులో పెట్టాలని చెప్పారు. తప్పకుండా హ్యూమెన్ వాల్యూస్, ఎథికల్ వాల్యూస్ మనందరికీ, డాక్టర్సుకు తప్పకుండా ఉండివలసిన అవసరం ఉంది. అయితే హ్యూమెన్ వాల్యూస్, ఎథికల్ వాల్యూస్ ...... ఎక్కడో బయట కొని తీసుకు వచ్చి వాళ్లకు ఇచ్చేది కూడా కాదు. నా ఉద్దేశ్యం, so it may not be enforced on the doctors. అలా చేయాలను కుంటే, it is an emotional thing which should come from the depth of the hearts of young doctors. మంత్రి వర్యులు రోశయ్య గారికి చెప్పేది ఇదివరకు కూడా ఒక సారి నేను మాట్లాడటం జరిగింది. డాక్టర్సు పని చేయడంలో ఐదున్నర సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఖచ్చితంగా రెండు సంవత్సరాలలో ఒక సంవత్సరం హెడ్ క్వార్టర్‌లో, మరొక సారి పి.హెచ్.సిలో వర్క్ చేసినట్లయితే డాక్టర్సుకు కొరత ఉండదు. వాళ్లలో హ్యూమన్ వాల్యూస్ చాలా బాగుంటాయని, సో దీని గురించి డాక్టర్సును స్పెసిఫిక్‌గా చెక్ చేయాలని కోరుకుంటున్నాను.

**Statutory Resolution**

CHAIRMAN : There is one Statutory Resolution moved by Sri Nomula Narasimhaiah and others is there and it is before the House.

Now, the question is :

" That this House disapproves the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Ordinance, 2006 (AP Ordinance No.4 of 2006) promulgated by the Governor on $22^{nd}$ May, 2006."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN : Now, the question is :

"That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2006 (L.A. Bill No.24 of 2006) be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

I shall now put the clauses to vote.

There are no amendments to **Clauses 2 and 4** and they are before the House.

Now the question is:

"That Clauses 2 to 4 do stand part of the Bill.'

(PAUSE)

The Motion was adopted and **clauses 2 to 4** were added to the Bill.

**CLAUSE-5**

G.KISHEN REDDY: Sir, I beg to move:

" That 1) **Add** the following as sub clause (1) of clause-5

Organizations or institutions which continue to flout norms will forfeit their license without any notice.

2) For sub-section (3) in sub clause (2) of Clause 5 **Substitute :**

Any person or organization establishes medical care establishment which is not duly registered and licensed under this Act or which is used for immoral purposes shall be guilty of offence and shall be punishable with a fine which may be extended to 1,000 rupees."

CHAIRMAN: Amendments moved. The question is:

" That 1) **Add** the following as sub clause (1) of clause-5

Organizations or institutions which continue to flout norms will forfeit their license without any notice.

2) For sub-section (3) in sub clause (2) of Clause 5 **Substitute :**

Any person or organization establishes medical care establishment which is not duly registered and licensed under this Act or which is used for immoral purposes shall be guilty of offence and shall be punishable with a fine which may be extended to 1,000 rupees."

(Pause)

The motion was negatived and the Non-official Amendments were lost.

CHAIRMAN : Now, the question is :

" Clause 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-5 was added to the Bill.

CHAIRMAN: There are no amendments to Clause-6, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Cluase-6, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-6, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K ROSAIAH : Sir, I beg to move :

" That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2006 ( LA Bill No.24 of 2006) be Passed."

CHAIRMAN : Motion moved.
Now, the question is :

"That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Bill, 2006 ( LA Bill No.24 of 2006) be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 4. 2006, ఆంధ్రప్రదేశ్ పబ్లికు ఉద్యోగ (పదవీ విరమణ వయస్సును క్రమబద్ధముచేయు)(సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

SRI K. ROSAIAH : Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006 be taken into consideration. "

CHAIRMAN: Motion moved. Now, discussion on the Bill. The Minister will explain the salient features of the Bill.

శ్రీ కె. రోశయ్య : సార్, దీని మీద బహుశా నేను అనుకుంటున్నా ఎవరికీ అభ్యంతరాలు ఉండవని, అభ్యంతరాలు ఉండనటువంటి మంచి బిల్లు ఇది. ఇప్పటి వరకూ జ్యుడీషియల్‌లో రిటైర్మెంట్ అప్పుడు కాని, మధ్యలో కానీ, వారి పర్ఫామెన్సు గురించి స్క్రూటినీ చేయడానికి తగినటువంటి అధికారాలు లేవు. అధ్యక్షా, ఫస్ట్ నేషనల్ జ్యుడీషియల్ కమిషన్ వారు సలహా చెప్పారు. గతంలో ఏమి చెప్పారంటే 'the performance of officers at the age of 50 years or 55 years or 58 years or 33 years of qualifying service for weeding out the dead wood." ఇది వారు చేసిన రెకమండేషన్. అలాగే సుప్రీం కోర్టు కూడా తేది. 23-9-2003 సంవత్సరంలో ఆ విధంగా అబ్జర్వేషన్సులో చెప్పారు. For keeping the stream of justice unpolluted, repeated scrutiny of service records of judicial officers after specified age/completion of specified years of service, provided in the rules is a must by each and every High Court, as the lower judiciary is the foundation of the judicial system. ~~ఈ~~ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని మనకి హైకోర్టు నుంచి ఈ రెండు ప్రధానమైన లక్ష్యాలను మనసులో పెట్టుకుని

చట్టాన్ని సవరించ వలసిన అవసరం ఏర్పడింది. ఈ బిల్లును తీసుకు రావలసిన అవసరం ఏర్పడింది. దీని వల్ల జ్యుడీషియల్ స్క్రూటినీ చేయడానికి సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటును దృష్టిలో పెట్టుకుని నేను ఒక మాట చెబుతున్నాను.

సా.5.50

సుప్రీంకోర్టుకు సంబంధించినంతవరకు 23.9.03లో వారు చెప్పినట్టు అబ్జర్వేషన్ ఇవి దృష్టిలో పెట్టుకొని వాళ్ల సర్వీస్ రికార్డ్సుని ఇవి అన్ని స్క్రూటిని చేసి ఒకవేళ అవసరం అనుకుంటే క్రింది స్థాయిలో ఉన్నటువంటి జ్యుడిషియరీ చేసే దానికి అవకాశం కల్పిస్తూ ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, మన ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్‌తోబాటు జ్యుడిషియరీ కూడా ఎంతో ప్రధానమైన వ్యవస్థ. ఎందుకంటే ఎవరికి ఎక్కడైనా అన్యాయం జరిగినా, ఎక్కడ కూడా న్యాయం జరగని పరిస్థితులలో చివరికి ఆశ్రయించేది న్యాయస్థానాలనే. ఎందుకంటే అతి పేదవాడైనా కావచ్చు, ఎవరైనా కావచ్చు, పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్స్ కానీయండి ఇతరత్రా మార్గాల ద్వారా ఎవరైతే మనం ఏర్పరుచుకొన్న రాజ్యాంగ వ్యవస్థ ద్వారా న్యాయం జరగదని అనుకుంటారో, జరగనప్పుడు ప్రతి ఒక్కరు న్యాయస్థానంవైపు వెళ్లడం అనేది మనం చూస్తున్నాము. ఈ బిల్లును అందరం కూడా సమర్ధించవలసిన అవసరం వున్నది. మొదట న్యాయాధికారుల వేతన కమీషన్‌యొక్క రికమెండేషన్సు, భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు యొక్క జడ్జిమెంటులో వచ్చిన అంశాలు కాని మనం తీసుకొన్న వాటి అన్నిటియొక్క ఉద్దేశ్యం ఒకటే. జ్యుడీషియరీ వ్యవస్థ మీద ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలుపుకొనే దిశగా ఈ యొక్క సవరణ రావడం అనేది మనందరం కూడా హర్షించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఇంతవరకు ఎక్కడ కూడా న్యాయాదీశుడుయొక్క వారి యొక్క రికార్డ్సును లేదా వారియొక్క సర్వీసును ఎక్కడ మదింపు చేసే అవకాశం కూడా ఎక్కడా లేదు. ఎక్కడైనా అక్రమైన వీటి వచ్చినప్పుడు ఒకరి, ఇద్దరు మీద చర్యలు తీసుకున్న సందర్భాలు మనం చూసిన పరిస్థితి వుంది. రెగ్యులర్‌గా వీటిని సమీక్షించే అవకాశం కాని వారియొక్క సర్వీస్‌ను మదింపు చేయడం కాని, దానినిబట్టి న్యాయవ్యవస్థని కలుషితం కాకుండాచేసే విధంగా దీనిని తీసుకురావడం అనేది మేము కూడా సమర్ధిస్తున్నాము. ఎందుకంటే అత్యంత ప్రధానమైనది మనం కూడా ఇవాళ ఆలోచించవలసింది ఏమిటంటే దీనిని ఏవిధంగానైనా న్యాయవ్యవస్థలోని వ్యక్తులు, న్యాయాదీశులు, వ్యవస్థ కలుషితం కాకుండా - deadwood అంటే ఎవరైతే సర్వీస్‌లో ఉన్న వారివల్ల ఆయొక్క వ్యవస్థకి నష్టం జరుగుతావున్నది . వారు ఆ స్థానంలో వుండి న్యాయం చేయలేకపోతున్నవారిని తొలగించి వ్యవస్థ మీద నమ్మకం నిలుపుకొనే దిశగా ఈ చట్టం తీసుకొచ్చామని చెబుతున్నారు. నేను మంత్రిగారిని అడిగేది మనం కూడా చూస్తున్నాము ప్రభుత్వ వ్యవస్థలో కూడా పరిస్థితులు మార్పులు వస్తున్నాయి పరిపాలనా పరంగా కూడా ఎన్నో మార్పులు వస్తున్నాయి. కాబట్టి న్యాయవ్యవస్థ కూడా ఈ స్ఫూర్తిని తీసుకోవాలి. ప్రభుత్వ స్థాయిలో గవర్నమెంట్ ఉద్యోగం వస్తే రిటైర్ అయ్యేదాక ఉద్యోగంలో ఉంటాము, మనకు ఇబ్బంది లేదని అనుకునే పరిస్థితులు మనం చూస్తున్నాము. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థలో దీనిని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ వ్యవస్థలో కూడా ఇటువంటి మార్పులు తెచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా అనేది తెలియచేయవలసినదిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. పార్ధసారధి (ఉయ్యూరు): ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే పేదప్రజలకు దీనిపై విశ్వాసాన్ని కలిగించవలసిన అవసరం ఉన్నది. దేశం, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి

చెందుతున్న ఈ పరిస్థితుల్లో పబ్లిక్ లిటిగేషన్స్, అదేవిధంగా పేదవాడికి జరుగుతున్న అన్యాయాలు ఎన్నో ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎక్కడా న్యాయం లభించనప్పుడు పేదవాడికి కేవలం న్యాయస్థానమే దిక్కు అవుతున్న పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లును ఆహ్వానించవలసిన అవసరం ఉన్నది. న్యాయపాలన కలుషితం కాకుండా ఉంచేందుకు న్యాయ పరిపాలనా విధానంలో క్రింది స్థాయిలోని న్యాయవ్యవస్థ పునాది గట్టిగా ఉండవలసిన అవసరం ఉన్నది. కాబట్టి ప్రతి 50, 55 సంవత్సరాలకు ఒకసారి, ఒక జడ్జికానీయండి లేక న్యాయవ్యవస్థలో పనిచేస్తున్న మరెవరి పనితీరునైనా సమీక్షించవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుతం 60 సంవత్సరాలవరకు ఎటువంటి సమీక్ష లేకుండా ఉన్నది. వారి పనితీరుపై సమీక్షలేకపోవటం కూడా తప్పు. కాబట్టి ఇటువంటి పరిస్థితులో సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం ఈ బిల్లును తీసుకురావటం నేను ఆహ్వానిస్తున్నాను. దీనికి నేను సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఈ బిల్లును మేము ఆహ్వానిస్తున్నాము. అప్పుడప్పుడు అనిపిస్తుంది. డెమొక్రటిక్ సెటప్‌లో లెజిస్లేచర్ ప్రజలకు ఎకౌంటబిలిటీతో ఉంది. అట్లాగే బ్యూరోక్రసీ మీద ప్రజలు ఎన్నుకున్నటువంటి ప్రభుత్వానికి కంట్రోల్ ఉంటుంది. కంట్రోల్ లేకుండా ఉండేది జ్యుడిషియరీ మాత్రమే అనేది అన్పిస్తూ ఉంటుంది. ఎందుకంటే జ్యుడిషియరీ కలుషితం కాకుండా ఉండటం కోసం వారంతట వారే ఒక సూచన చేశారని ఈ బిల్లు ప్రవేశపెడుతున్నారు. మేము ఆహ్వానిస్తున్నాము. జ్యుడిషియరీ కలుషితమవుతుందనే మాట ప్రబలంగా బయట వినిపిస్తోంది. జ్యుడిషియరీ కూడా మేల్కొనాలి. ఎందుకంటే బయట నేను ఆ మాట మాట్లాడితే కంటెప్ట్ క్రిందకు వస్తుంది. శాసనసభలో రక్షణ ఉంది కాబట్టి నేను మాట్లాడుతున్నాను. వారికి ఎకౌంటబిలిటి లేకుండాపోతుంది. వారు సీరియస్‌గా ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది. కేసు ఓడిపోయినవాడు కోర్టులో ఏడుస్తాడు. కేసు గెలిచినవాడు బయట ఏడుస్తాడు. అంటే ఈ సివిల్ డిస్ప్యూట్స్ పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నది. కేసులో ఇరుక్కున్నవాడు తిరుగుతూ ఉండటం తప్ప ఎప్పుడు కేసు సెటిల్ అవుతుందో చెప్పలేని పరిస్థితి ఉన్నది. సివిల్ డిస్ప్యూట్స్ మరీ అన్యాయంగా ఉన్నాయి. 20, 30 సంవత్సరాలనుండి డిస్ప్యూట్స్ పెండింగ్‌లో ఉంటున్నాయి. ఒకసారి 'Justice delayed is justice denied" మనం చెప్పుకుంటున్నాము. ఆరకంగా justice delay చేయటం ఈరోజు జరుగుతోంది. ఆవిధంగా జస్టిస్ డిలేకాకుండా జస్టిస్ జరగాలంటే జ్యుడిషియరీయొక్క ఫంక్షనింగ్ కూడా మెరుగుపడాలి. వారికి కూడా ఎకౌంటబిలిటి ఉండాలి. దీంట్లో 50 సంవత్సరాలనుండి 58 సంవత్సరాలు, అనగా 3 సంవత్సరాలలో రెవ్యూ చేస్తామని చెప్పారు. అది కూడా వారే చేస్తారు. క్రింద కోర్టులను పై కోర్టు చేస్తుంది. పై కోర్టును ఇంకా పై కోర్టు చేస్తుంది. మరి టాప్ కోర్టును ఎవరు రెవ్యూ చేస్తారో నాకు తెలియదు. అందుకోసం రెవ్యూను మనం ఆమోదిస్తున్నాము, మంచిదే. అట్లాగే పెండెన్సీ ఆఫ్ ది డిస్ప్యూట్స్‌పైన కూడా మనం రెవ్యూచేయాలి. కోర్టులలో ఎక్కడెక్కడ పెండెన్సీ ఉన్నదో వాటిని త్వరితగతిన పరిశీలించి ఏమి చేయాలనేది ఆత్మపరిశీలనచేసుకుని అటువంటి పద్ధతుల్లో సజెస్ట్ చేస్తే మంచిది. ఆరకంగా లా డిపార్ట్‌మెంట్ యాక్షన్ తీసుకుంటే మంచిది.

సా.6.00

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి నేను ప్రత్యేకంగా చెప్పదలచుకున్నది ఏమంటే సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన జడ్జిమెంట్ మేరకు ఈ బిల్లు వచ్చింది కాబట్టి ఈ బిల్లును స్వాగతిస్తున్నాము. న్యాయవ్యవస్థలపై రోజురోజుకు నమ్మకం, విశ్వాసం తగ్గుతున్న పరిస్థితి నేడు ఉన్నది. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు అభిప్రాయపడిందని మనకు అర్ధమవుతుంది. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి సమీక్షించవలెనని

మొదటి జాతీయ న్యాయాధికారుల వేతన కమీషన్ సిఫారసు చేసింది. ఇప్పుడు ఈ న్యాయాధికారుల వేతన కమీషన్ సిఫారసులను దృష్టియందు ఉంచుకుని జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్ న్యాయవ్యవస్థలోని నిరుపయోగమైన వ్యక్తులను తొలగించుటకు 50 సంవత్సరాలు లేక 55 సంవత్సరాలు లేక 58 సంవత్సరాలకు ఏజ్ లిమిట్ పెట్టాలనేది బిల్లుద్వారా అర్థమవుతున్నది. 33 సంవత్సరాలు అనేది సర్వీస్ పూర్తిచేసినవారికి వర్తించేట్లుగా కనపడుతుంది. అత్యున్నత న్యాయస్థానం దృష్టిలో న్యాయాధికారులు సరైన పద్ధతుల్లో పనిచేయటంలేదనేది వారి దృష్టికి వచ్చిందని అర్థమవుతున్నది. దీనిపైన మరింత పరిశీలన జరగాలి. పెండింగ్‌లో ఉన్నటువంటి ఇస్యూస్‌గురించి గఫూర్‌గారు మాట్లాడారు. సబ్జక్ట్ కాకపోయినా ఇన్ జనరల్‌గా, ఇన్ టోటోగా ఏదైనా సందర్భంలో చర్చకు వచ్చినప్పుడు పెండింగ్‌లో ఉన్నటువంటి సమస్యల సత్వర పరిష్కారంకొరకు సభద్వారా సజెస్ట్‌చేస్తే బాగుంటుంది. ఈ బిల్లు సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన జడ్జిమెంట్ ఆధారంగా వచ్చింది కాబట్టి దీనిని సమర్దిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

CHAIRMAN: That is not in the purview of the state government. Please let us confine to the amendment to the Bill.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులందరూ ఒకవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్, అలాగే నేషనల్ లెవెల్‌లో ఉన్నటువంటి కమీషన్ ఇచ్చిన రిపోర్ట్‌ను దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చిన ఎమెండ్‌మెంట్ సహకరిస్తూ దానికితోడు మరికొన్ని సలహాలు కూడా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (రెగ్యులేషన్ ఆఫ్ ఏజ్ ఆఫ్ సూపరాన్యుయేషన్) Act, 1984ను సవరించే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావటం జరిగింది. ఇది ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించినది. దీంట్లో మనం అట్లా చేసుకునేదానికి వీలుండదు. మిగతా సలహాలైన వారి ఎకౌంటబిలిటి పెరగాలనేటువంటివి దీని పరిధిలో ఆలోచించటానికి అవకాశం లేదు. అవన్నీ వేరే సందర్భాలలో ఆలోచించుకోవాలి. కనుక ఈ స్మాల్ ఎమండ్‌మెంట్‌ను మీరు ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clause 2, Clause 1, Enacting Formula and Long Title:</u>**

CHAIRMAN: The question is:

" That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE )

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH: Sir, I beg to move:

" That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006 be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2006 be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 5. 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు
## (2006/ఎల్.ఎ.బిల్లు నెం.22 ) (ఆమోదించబడినది)

SRI J.C. DIWAKAR REDDY: Sir, I beg to move:

" That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్లు. ఇప్పటివరకు మనం జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు అని పిలుస్తున్నవాటికి 'ప్రజా' అనే పదం ప్రత్యేకంగా చేర్చటంతప్ప వేరేమీ లేదు. వాటిని జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్‌లుగా మార్చటం జరిగింది. ఈమధ్య ప్రధానంగా ఒక చట్టాన్ని తీసుకువచ్చాము. మనకు విధాన మండలి కూడా వస్తోంది. భారత ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదిస్తే అందులో జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ అనే మాట ఉన్నది. ఆ సౌలభ్యం కోసమే మనం ఇక్కడ మార్చుకుంటున్నాము తప్ప ఇంకొకటి కాదు. ఈ పదం 1994లో ఉన్నది. తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఆ ప్రజా అనే పదం కొట్టేశారు. సాధారణంగా వారికి ప్రజలు నచ్చరు కాబట్టి ఆ పని చేశారు. మరలా ఇప్పుడు ఆ 'ప్రజా' అనే మాట పెడుతున్నాము. దీంట్లో విభేదించేది ఏమీ లేదు. చట్టంలో ఎటువంటి మార్పులు రావటంలేదు. ఒక్క పదము మాత్రమే పెడుతున్నాము కాబట్టి దీనిని ఆమోదించాలని కోరుతున్నాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, మంత్రిగారు శెలవిచ్చినట్లు కేవలం పేర్లు మార్పు, జిల్లా పరిషత్‌కు బదులు జిల్లా ప్రజా పరిషత్ అనాలి, అదేవిధంగా మండల పరిషత్‌కు బదులు మండల ప్రజా పరిషత్ అనాలి. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల కొరకు కేంద్రం ఆమోదించిన చట్టంలో అలా ఉంది కాబట్టి, మనం ఇక్కడ ఏమీ చేయలేము కాబట్టి గత్యంతరంలేక, అవసరాన్నిబట్టి సవరణ చేసుకోకుండాపోతే రేపు జరిగే కౌన్సిల్ ఎన్నికలకు చట్టబద్దత ఉండదని మనవిచేశారు. అందులో అభిప్రాయభేదాలకు ఆస్కారం లేదు. ప్రజా పరిషత్ అనేది ఎప్పుడు వచ్చింది, ఈ మధ్య కాలంలో ఆ పదాన్ని ఎవరు తీసేశారు, మరల వీరు ఇప్పుడు పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో చెప్పగలిగితే చెప్పండి. మేము ఇది అడుగుతున్నది వినటానికి మాత్రమేగాని, వ్యతిరేకించటానికి కాదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గతంలో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌లు ఉండేవి. మధ్యలో అవి పోయాయి. ఎవరు తీశారో దాని వివరణ కావాలి. వీటికి లోకల్ గవర్నమెంట్‌గా నామకరణం ఉంటే బాగుంటుంది. మండల ప్రజా ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రభుత్వం అనే పద్ధతుల్లో నామకరణం ఉంటే బాగుంటుంది. వాటికి కూడా లోకల్ గవర్నమెంట్స్‌కు ఉండే గుర్తింపు ఉంటే బాగుంటుందనేది నా అభిప్రాయము. దానిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తే బాగుంటుంది. ఈ 'ప్రజా' అనే పదం చేర్చేందుకు మాకు అభ్యంతరం లేదు. నా అభిప్రాయాన్ని కూడా మంత్రిగారు పరిగణనలోకి తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన ఉద్దేశ్యాలు, కారణాలలో వివరిస్తూ శాసనపరిషత్తు అంటే లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు సంబంధించిన ఎన్నికల నిమిత్తం పురపాలక కార్పొరేషన్లు, పురపాలికలు, నగర పంచాయితీలు, కంటోన్‌మెంట్ బోర్డులు, జిల్లా ప్రజా పరిషత్‌లు, మండల ప్రజా పరిషత్‌లు అని చేర్చటం జరిగింది. గతంలో జరిగిన ఎన్నికల్లో, అనగా మన రాష్ట్రంలో కౌన్సిల్ రద్దుచేయబడనంతవరకు సర్పంచ్‌లకు కూడా ఓటు హక్కు ఉండేది. ఈరోజు సర్పంచ్‌లను ఇందులోనుండి డిలీట్‌చేసి చూపించారు. ఈనాడు కర్ణాటకలోని కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికల్లో గ్రామపంచాయితీలకు స్థానం ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో క్షేత్ర పంచాయితీ పేరుమీద గ్రామపంచాయితీ సర్పంచ్‌కు ఓటు హక్కు ఉన్నది. బీహార్‌లో కూడా గ్రామపంచాయితీ సర్పంచ్‌లు ఓటు హక్కు ఉన్నది. అటువంటిది మన రాష్ట్రంలో ఎందుకు డిలీట్ చేస్తున్నారు? మండల పరిషత్, జిల్లా పరిషత్ మరియు ఆపై ఎన్నికలు పార్టీలకు సంబంధించినవి కాబట్టి విప్ జారీచేసుకోవచ్చు. సర్పంచ్‌లకు విప్ జారీచేయలేము కాబట్టి వారి ఇష్టం వచ్చినట్లు ఓటువేస్తే కౌన్సిల్‌కు వారివారి అభ్యర్థులు గెలవలేరేమోననే అనుమానం ఉన్నది. ఎందుకు ఈ సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్నారు? గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు. గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని చెబుతున్న ఈ పరిస్థితుల్లో గ్రామపంచాయితి సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఉండాలి. ప్రజల మద్దతుతో ఎన్నుకోబడిన గ్రామపంచాయితీ సర్పంచ్‌లకు శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవటం ప్రజాస్వామ్య విరుద్ధం. గతంలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విధానం ప్రకారం గ్రామపంచాయితీ సర్పంచ్‌లకు కూడా ఓటు హక్కు కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, మేము ప్రజలను కోరుకునేవారము కాబట్టి బిల్లును బలపరుస్తున్నాము. 'ప్రజా' అనే పదం చేర్చటానికి అంగీకరిస్తున్నాము. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఈ ఎమండ్‌మెంట్ వచ్చింది. ఈ సభలో ఒకసారి రిజల్యూషన్ పాస్‌చేసి సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించారు. తరువాత మార్పులు వచ్చాయని చెబుతున్నారు. పత్రికల్లో రకరకాలుగా వార్తలు వచ్చాయి. మార్పులు చేర్పులు చేశారు. గ్రామ సర్పంచ్‌లకు ఓటు హక్కు తీసేశారని గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు చెబుతున్నారు.
సా.6.10

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః అధ్యక్షా, ఇప్పుడే గౌ. సభ్యులు కిషన్‌రెడ్డి గారువిధాన మండలి ఎన్నికలలో సర్పంచులకు ఓటు హక్కు తీసేస్తున్నారని చెప్పారు. కాబట్టి మీరు తేసేస్తున్నారా లేక పెడుతున్నారా అనేది చెబితే బిల్లును బలపరచడానికి మాకు అభ్యంతరం లేదు. కాని మీరు శాసన సభ్యులకు కూడా ఇలాంటి విషయాలు ఏ మాత్రం తెలుపకుండా వారిని కూడా చీకట్లో పెట్టి మీరు ఏదేదో చేయడం న్యాయం కాదు. దయచేసి ఈ విషయాలను కనీసం శాసనసభకు అయినా చెప్పాలని కోరుతున్నాను.

CHAIRMAN: We will wait for the Minister's reply. Yes. Sri Komireddy Rulu garu

SRI KOMIREDDY RAMULU: Respected Chairman Sir, I strongly support the Bill introduced by Mr. Diwakar Reddy. But, however, I still make an appeal to the Government through Mr.Diwakar Reddy to see that the Sarpanchas are also given right to vote in the Legislative Council. Because, after all for what reason they were deleted and the reason which has been attributed by my friends may not be the reason.

Mr. Chairman : We will leave that to the Minister to reply.

SRI KOMIREDDY RAMULU: I appeal to you Sir that as far as Sarpanchas are concerned earlier there used to be Sarpanchas voting. After all they are also elected. As far as MPTs are concerned, Speaker Sir, in a village there are only 2 or 3 MPTs and only one Sarpanch will be there and, therefore, the Sarpanchas also represent the peoples opinion. The Electorate College consists of so many members. If Sarpanchas also are included it makes difference to the Government also. It is an appeal from my side and if it is considered it is well and good.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల) : అధ్యక్షా, లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాల కోసం ఈ విధంగా మార్చవలసి వచ్చింది కాబట్టి ప్రధానంగా ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని నేననుకుంటున్నాను. కౌన్సిల్ అవసరం లేదు, ఎందుకు పెట్టాలి అనే వాదనల పై భిన్నదృకృథాలు ఉన్నాయనుకోండి అది వేరే విషయం. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చేసింది కాబట్టి మేము అది అంగీకరించ తప్పదు. అసలు నేను 1981లో పంచాయతి సమితి అధ్యక్షునిగా డైరెక్ట్‌గా ఎన్నిక అయ్యాను. ఆనాడు ఉన్న పవర్స్ ఈనాడు లేవు. ఈనాడు అధ్యక్షులు నామినల్‌గా ఉన్నారు. స్టాండింగ్ కమిటీస్ ఉండవు. డబ్బులు కూడా లేవు. అది వేరేవిషయం అనుకోండి. అయినప్పటికీ కూడా ఈనాడు సర్పంచ్‌లకు ఉన్న పవర్స్ ఎం.పి.టీ.సి మెంబర్స్‌కి కూడా లేవు. ఎం.ఎల్.ఏస్ ఉన్న పవర్స్ జెడ్.పి.టి.సి మెంబర్స్‌కు లేవు. జనరల్‌గా మాకు ఏమీ పవర్స్ లేవని ఎం.పి.టి.సి మెంబర్స్‌కు అలాగే జెడ్.పి.టి.సిమెంబర్స్‌కు అనిపిస్తుంది.వాళ్లకు పవర్స్ లేకుండా ఏమి చేస్తారన్న ఆలోచన జనంలో కూడా ఉంది. అలాంటి సందర్భంలో మణిశంకర్ అయ్యర్ గారు చెప్పారు. ఎం.పి.టి.సి మెంబర్స్‌కు జెడ్.పి.టి.సి మెంబర్స్‌కు పవర్స్ పెట్టాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయం చేసింది. అదే పద్ధతిలో పెట్టారు. బాగానే ఉంది. అది వేరే విషయం. ఇప్పుడు అపోజ్ చెయ్యడానికి అవకాశం లేదు. అయినప్పటికీ నేను మనవి చేసేదేమిటంటే వీటికి సంబంధించి మండలాలకు గాని, జిల్లా పరిషత్‌లకు గాని రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన అధికారాలు ఇవ్వాలని మనం చెబుతున్నాము. అది కూడా ఇవ్వమని ఈ సందర్భంగా చెప్పలేకపోయినప్పటికీ తప్పకుండా ఆ అధికారాలు బదిలీ చెయ్యడానికి కూడా ప్రభుత్వం కృషి చెయ్యాలని మనవిచేస్తున్నాను. మరిలెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలలో ఓటు హక్కును సర్పంచులకు ఎందుకు తీసి వేశారనేదానికి సంబంధించి వారి సంఖ్య ఎక్కువ కాబట్టి వారికి తీసివేసి ఎం.పి.టి.సి మెంబర్లకు, జెడ్.పి.టి.సి మెంబర్లకు ఇచ్చారని అర్థం చేసుకోవలసి ఉంటుంది. వారి సంఖ్యా పరిమితి చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి తీసి వేశారని నేను అనుకుంటున్నాను. ఇంతకుముందు వారు కూడా ఓటింగ్‌లో వాల్గొనే అవకాశముండేది.కావున ఏదైనా పాజిబిలిటీ ఉంటే వారిని కూడా ఇంక్లూడ్ చేసే విషయాన్ని కూడా గవర్నమెంట్ డిసైడ్ చేస్తూ అవసరమైతే ఒక అమెండ్‌మెంట్ తీసుకొస్తే బాగుంటుందనే అభిప్రాయం నాకు ఉంది.

శ్రీ జె.రత్నాకర్ రావు (బుగ్గారం) ః అధ్యక్షా, ఈరోజు సర్పంచ్‌లకు కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొనేందుకు గాను ఓటు హక్కు లేకుండా ఎందుకుమినహాయించారో చెప్పాలని కోరుతున్నాను. వీలైనంతవరకు వారికి కూడా ఓటు హక్కు కల్పిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు అందరూఒక వైపు ఆమోదాన్ని తెలుపుతూ మరొక వైపు క్వశ్చన్స్ వేశారు. ప్రధానంగా అందరూ కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొనకుండా సర్పంచులను ఎందుకు తీసివేశారని అడుగుతున్నారు. గాదె వెంకటరెడ్డి గారు చెప్పినట్లు గతంలో సర్పంచులకు ఓటు హక్కు ఉన్న మాట వాస్తవం. ఆ మధ్యకాలంలోకౌన్సిల్‌ను రద్దు చెయ్యడం జరిగింది. ఆ తరువాత ఈ మధ్య కాలంలో ఎం.పి.టి.సి మెంబర్స్ అనేవారు కొత్తగా పుట్టుకొచ్చారు. సో, వాళ్లకు, వీళ్లకు అందరికీ ఓటు హక్కు కల్పించడం వల్ల ఆ సంఖ్య పెరిగిపోతుంది తప్ప లాభం లేదనేది ఒకటి. ఎందుకంటే, మన రాష్ట్రంలో 21,825 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలాలు ఏమో 1098 ఉన్నాయి. కాబట్టి ఇది సౌలభ్యంగా ఉంటుందని, ఎన్నికలలో నిలబడ్డ వారు కూడా వారిని అప్రోచ్ కావడానికి వీలుగా ఉంటుంది కాబట్టి ఆ ఉద్దేశ్యంతో ఇది పెట్టాము తప్ప మరొకటి కాదు. ఇవ్వాళ ఇద్దరు, ముగ్గురు సర్పంచులకు ఒక ఎం.పి.టి.సి మెంబర్ చొప్పున ఉన్నారు కాబట్టి వారి భావాలను తెలియజేయడానికి, అభిప్రాయాలను వ్యక్త పరచడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతోనూ, వారి సంఖ్య ఎక్కువ అన్న అభిప్రాయంతోనూ ఎన్నికలలో పాల్గొనే వారు అంత పెద్ద సంఖ్యలో వున్న వారిని అప్రోచ్‌కావడర కష్టం అవుతుందన్న ఉద్దేశ్యంతో నూ గతంలో సర్పంచ్‌లకున్న ఓటు హక్కును తీసివేసి ఎం.పి.టి.సి మెంబర్స్‌కు ఇవ్వడం జరిగింది. దయచేసి ఈ, బిల్లును ఆమోదించాలని నేను మరొకసారి ఈ సభ ద్వారా సభ్యులందరినీకోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈరోజు ఎక్కువ మంది సభ్యులవుతారని మంత్రి గారు చెబుతున్నారు. నేను వారి అభిప్రాయంతో ఏకీభవించడం లేదు. బీహార్‌లో తీసుకుంటే ఏడు స్థాయిల వ్యవస్థ ఉంది. ఏడు స్థాయిలలోని వారు ఓటు హక్కులో పాల్గొంటున్నారు. మధ్యప్రదేశ్‌లో ఏడు స్థాయిలలోని వారు ఓటు హక్కులో పాల్గొంటున్నారు. అదే విధంగా కర్నాటకలో ఎనిమిది స్థాయిలలో ఉన్నవారు ఓటుహక్కులో పాల్గొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఆరు స్థాయిలలోని వారు ఎన్నికలో పాల్గొంటున్నారు. కాని, మన రాష్ట్రంలో మీరు ప్రతిపాదించిన ప్రకారం ఆరు స్థాయిలే ఉన్నాయి. మనమున్న ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వైపు రాజీవ్‌గాంధి గారు చెప్పినట్లు 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం వికేంద్రీకరణ కోరుతూన్న ఈ పరిస్థితిలో మనం ఈ బిల్లు ద్వారా కేంద్రీకరణ చేసుకోవడం ఎంతవరకు సమంజసం? ఎక్కువ మంది అవుతారనే పేరుతో సర్పంచులకు ఓటు హక్కు తీసివేయడం, కౌన్సిల్ ఎన్నికలలో వారిని ఓటు హక్కు నుంచి దూరంగా ఉంచడం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో అప్రజాస్వామిక చర్యలకు అద్దం పడుతుంది. కాబట్టి దయచేసి మంత్రి గారు దీనిని పునరాలోచించి సర్పంచులకు కూడా కౌన్సిల్‌ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ఆ మేరకు సవరణలు తీసుకురావాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, మిగతా రాష్ట్రాలలోని పంచాయతీలలో వుండే ప్రజల సంఖ్య మినిమం 5 వేల నుండి స్టార్ట్ అవుతాయి. దురదృష్టవశాత్తు మనకేమో 500 నుండి పంచాయతీలు స్టార్ట్ అవుతాయి. ఇన్ని పంచాయతీలు ఎక్కడా లేవు. నేను ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి సైజ్‌ను వయబుల్ చేద్దామని రిక్వస్ట్ చేశాను. పవర్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారిని పిలిచినప్పుడు దురదృష్టవశాత్తు ఏ ఒక్క పార్టీ కూడా వీటిని మెర్జ్ చేసి వయబుల్ చెయ్యడానికి అంగీకరించని ఫలితంగానే అదేవిధంగా ఎలక్షన్స్ కూడా జరపడం జరిగింది. పవర్స్

ఇవ్వాలని గాదె వెంకటరెడ్డి గారు చెప్పారు, మిగతా వారు కూడా అడుగుతున్నారు. అధ్యక్షా, ఇవ్వాళే టీచర్స్‌తో మీటింగ్ పెట్టాము. ఎడ్యుకేషన్ పవర్స్‌ను మేము జిల్లా పరిషత్‌లకు, మండల పరిషత్‌లకు, పంచాయతీలకు ఇవ్వాలని అనుకున్నాము కాబట్టి టీచర్స్‌తో ఇవ్వాళ మీటింగ్ పెట్టడం జరిగింది. ఆ పవర్స్ అనేవి అందరికీ ఇవ్వడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

CHAIRMAN: Do you want to register a protest?

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రత్యేకించి రాష్ట్రంలో రాబోతున్న శాసన మండలికి సంబంధించి నామెన్‌క్లేచర్ మార్చటానికి పెట్టామన్నారు.దానికి ఏమి అభ్యంతరం లేదు. కాని, అది వచ్చిన సందర్భం శాసనమండలి ఎన్నికలను పురస్కరించుకొని వచ్చింది. కేంద్రప్రభుత్వం చేసిన సవరణల బిల్లు ఆమోదించారు. అందుకొరకు ఆ విధంగానే శాసనమండలి ప్రసక్తి ఇప్పుడు వచ్చింది. చాలా రిలవెంట్‌గా ఉంది. దానిపైన గౌరవసభ్యులు కూడా కొన్ని విషయాలు చెప్పారు. నేను కూడా మాట్లాడినప్పుడు కావాలనే బిల్లుకే పరిమితమై మాట్లాడాను.
సా.6.20

ఇప్పుడు అది కూడా వచ్చింది కాబట్టి మాపార్టీ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పాలి. అసలు శాసన మండలే అనవసరమన్నది మా మౌలిక అభిప్రాయం . ఏదేమైనా శాసన మండలి స్వరూపాన్ని సంతరించుకుంది. దానికి విస్తృతమైన ప్రాతిపదికన ఎన్నికలు పెడుతున్నారు. మంత్రిగారు చెప్పినట్లు ఇతర రాష్ట్రాలలో 5,6,10 గ్రామాలకు ఒక పంచాయతీ ఉంటే మన దగ్గర రెండు, మూడు వందల ఓటర్లకు ఒక పంచాయతీ వుంది. ఆవిధంగా పంచాయతీల పరిధిని విస్తరించారు. చాలా సువిశాలమైన ప్రజాస్వామ్య దృకృథంతో, ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనాలనే లక్ష్యంతో ఆవిధంగా చేశారు. అదే విశాల దృకృథంతో, అదే లక్ష్యంతో ప్రజలు ప్రత్యక్ష పాత్ర పోషించడానికి , గౌరవపూర్వకంగా చూడవలసిన సర్పంచులకు మండలి ఎన్నికలలో ఓటు హక్కు లేకుండా చేయడం పూర్తిగా అప్రజాస్వామికం, మనందరికీ కూడా అది మర్యాదకరమైనది కాదు. అందుకే సర్పంచులకు మండలి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కోరుతున్నాం . ఆరు స్థాయిల నుంచి ఏడు స్థాయిలైనా అభ్యం తరం లేదు. ప్రజాస్వామ్యం ఎంత విస్తృతమైతే అంత సౌభాగ్యం మన దేశానికి . కాబట్టి దయచేసి పరోక్షంగానైనా తిరిగి శాసన మండలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులో దాన్ని చేర్చి మళ్లీ కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపి ఈ తతంగమంతా జరిపించాలని కోరుతూ, ఒకవేళ మీరు ఒప్పుకోకపోతే ప్రజల పక్షాన ఉన్న మేము దీనికి నిరసన తెలుపక తప్పదు.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ః అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా గతంలో ఉన్న మాట వాస్తవం . సర్పంచు ప్రజల ప్రతినిధి, అక్కడ వున్న వాళ్ల ప్రతినిధి కాబట్టి వారికి కూడా ఓటు హక్కు ఇవ్వాలన్నది ఆయనకున్నటువంటి భావన అన్కొనేననుకుంటున్నాను. అలా అనుకుంటే డైరెక్టుగా ప్రజలే ఎన్నుకోవలసి వస్తుంది. ఈరోజు రెండు, మూడు పంచాయతీలకు ఒక ఎంపిటిసి వున్నారు. వారు వారి భావాలను వ్యక్తీకరించడానికి, ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది. This is an indirect election. ఇది డైరెక్ట్ ఎలక్షన్ కాదు. ఇది ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్ . ఇటువంటి పరిస్థితుల్లో అది సాధ్యం కాదని మనవి చేస్తూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారు సమితి ప్రెసిడెంటుగా చేశారో లేదో ఆయన బయోగ్రఫీ నాకు తెలియదు గాని నేను మాత్రం మండల పరిషత్‌లు ఏర్పడిన తర్వాత తొమ్మిది సంవత్సరాలు సమితి ప్రెసిడెంటుగా చేశాను. మండల ప్రజా పరిషత్ , జిల్లా ప్రజాపరిషత్ అని వుండేవి . మనం వచ్చిన తర్వాత 'ప్రజా' ను తీసేశాం, మనం తీసేశామో లేక మంది తీసేశారో తెలియదు గాని మళ్లీ ఇప్పుడు ఆ 'ప్రజా' ను పెడుతున్నారు. ఈవిధంగా తీసేయడానికి అభ్యంతరం గాని, పెట్టడానికి అభ్యంతరం ఉండకూడదు. నేను అనవసరమైన ఇష్యూస్‌లోకి వెళ్లను. మండలి ఎన్నికలకు సంబంధించి సర్పంచులు ఓటర్లుగా ఉండడంలో తప్పులేదు. దానికి సంబంధించిన విషయం చాలా వైడెన్‌గా వుంటుంది కాబట్టి మీరు సర్పంచుల విషయాలు ఏమీ మాట్లాడడం లేదు. అంటే వారిని ప్రక్కకు పెడుతున్నారని ఆల్‌రెడీ పేపర్లలో ఎక్కింది. ఆందోళనలు జరుగుతున్నాయి. జె.సి. దివాకర్ రెడ్డిగారు ఎవరు చెప్పినా వినరు. ఐదు, ఐదు కలిపి ఒకటి చేస్తామని చెప్పి అంతలోనే ఏదో పోనీలేనని తగ్గాడు. మొత్తానికి మొత్తంగా ప్రభుత్వం ఏదో రకంగా కుట్ర పన్నుతోంది సర్పంచులు లేకుండా అన్నది అంతటా ఉన్న మాట . దీనికోసం ప్రజలను చేరుస్తారా చేర్చరా తెలియదు గాని రాష్ట్రంలో రాజీవ్‌గాంధీ పేరు పెట్టనటువంటి ఒక్క సంక్షేమ కార్యక్రమం కూడా లేదు. మీరు నిజంగా రాజీవ్‌గాంధీ వారసులైతే అధికారాలను ఎందుకు బదిలీ చేయరు? ఇప్పుడు మంత్రిగా జె.సి. దివాకర్‌రెడ్డిగారు గతంలో ప్రతిపక్షంలో ఉన్నపు ఏమి మాట్లాడారు? అసలు ఈ ప్రభుత్వం అధికారాలన్నీ తమ గుప్పిట్లో పెట్టుకుని ఇస్తాం, ఇస్తామని చెబుతోంది. ఇప్పటి వరకు ఇస్తామని పేపర్లలో చెబుతున్నారే గాని ఏమి ఇస్తున్నారు? ఈరోజు వెస్ట్ బెంగాల్, కేరళ, కర్ణాటకలను తీసుకోండి. క్రింది స్థాయిలో ఉండే మండల పరిషత్తులను, జిల్లా పరిషత్తులను మీరు ఈనాడు నిర్వీర్యం చేసి ఉత్సవ విగ్రహాలను చేశారు. మీరు అధికారాలను ఇవ్వడానికి సిద్ధపడడం లేదు. మొత్తం ఎంఎల్‌ఏ, ఎంపి లే కింగ్‌లుగా వుండాలి గాని క్రింద వుండే ఎంపిటిసి, జడ్‌పిటిసిలకు ఏరకమైన అధికారాలు ఇవ్వడానికి సిద్ధపడకపోవడం రాజీవ్‌గాంధీ ఆశయ స్ఫూర్తికి అనుకూలమో వ్యతిరేకమో మీరే తెలుసుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అది ఆలోచించండి. అది ఆలోచించి ఆపద్ధతిలో అధికారాలను బదిలీ చేస్తారా లేదా చెప్పవలసిన అవసరం వుంది.

మంత్రిగారు చాలా చెబుతున్నారు, చేతిలోనే ఆయన మసిపూసి మారేడు కాయ చేసేస్తారు . జె.సి. దివాకర్ రెడ్డిగారికి ఆ శక్తి వుంది, కాదనను. కాని మీరు చేస్తున్నది ప్రజలకు ఉపయోగకరంగా వుండాలి . ప్రజాపరిషత్, జిల్లాపరిషత్ అంటే ఏమిటండీ? నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉందో 'ప్రజా' అనే పదం చేర్చడంలో కూడా అంతే గొప్ప విశ్వాసం వుందని నాకున్న అభిప్రాయం, మీరు దాన్ని అర్థం చేసుకోవాలి. అధికారాలు ఇవ్వమని చెబుతున్నాం .

శ్రీ చాడ వెంకటరెడ్డి ః అధ్యక్షా, ప్రజా ప్రభుత్వమని అంటే తప్పేమిటని మీద్వారా మంత్రిగారిని అడిగాం, దానికి వారి నుంచి సమాధానం రాలేదు. ఎంపిటిసి లకు ఓటు హక్కు వచ్చింది కాబట్టి సర్పంచులకు ఇక అవసరం లేదనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఎందుకంటే సర్పంచుల సంఖ్య ఎక్కువగా వుందన్నారు. లోకల్‌బాడీస్‌కు సంబంధించి శాసన మండలిలో 31 స్థానాలున్నాయి. స్థానిక సంస్థలు అన్నపుడు, ప్రజాప్రతినిధులన్నపుడు సర్పంచు ఆ ప్రజాప్రతినిధుల క్రింద వస్తారా రారా అని అడిగాం . వారంతా తీవ్రమైన అసంతృప్తితో వున్నారు. మళ్లీ పార్లమెంటులో అమెండ్ కావలసి వుంటుంది కాబట్టి దానికి సంబంధించి ప్రభుత్వానికి కొంత ఇబ్బందికరమైన పరిస్థితి వుండవచ్చు . ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో సర్పంచులకు మండలి ఎన్నికలలో ఓటు హక్కు ఉంటే మంచిదని మా సిపిఐ పార్టీ తరపున చెబుతున్నాం .

74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు ఇంతవరకూ అధికారాలు ఇవ్వడం లేదు. స్థానిక సంస్థలు నిర్వీర్యమైపోతున్నాయి. వాటికి తక్షణమే అధికారాలు బదిలీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేసిన చట్టంలో జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ అనే మాట వుంది. మన దగ్గర జిల్లాపరిషత్, మండల పరిషత్ అనే మాట వుంది కాబట్టి, వాటిని మండల ప్రజాపరిషత్, జిల్లాపరిషత్‌లుగా చేసి ఆ మెంబర్స్‌కు ఓటింగ్ హక్కును కలుగజేస్తున్నాం . పవర్స్ గురించి అడిగారు, నేను ముందే చెప్పాను, ప్రభుత్వం దానికి కట్టుబడి వుంది. దీంట్లో భాగంగానే విద్యాశాఖాధికారులతో, టీచర్స్ సంఘాల వారితో మాట్లాడడం జరిగింది. వారు కూడా ఒప్పుకున్నారు. ఘర్షణకు ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు, అన్ని డిపార్టుమెంట్లతో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకుని సాఫీగా జరిపించాలని, ఘర్షణకు తావివ్వకూడదనే ఉద్దేశ్యంతో మళ్లీ చెబుతున్నాను. ఒక మాసానికో, రెండు మాసాలకో వారికి ఖచ్చితంగా ప్రభుత్వం పవర్స్ ఇవ్వడం జరుగుతుంది.

MR.CHAIRMAN : The question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 (L.A.Bill No. 22 of 2006) be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSE 2**

The question is:

"That Clause 2 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

**CLAUSE 3**

CHAIRMAN: There is one official amendment to Clause 3.

SRI J.C. DIWAKAR REDDY (MINISTER FOR PANCHAYAT RAJ): Sir, I beg to move:

"That in Clause 3 for the words "Mandal Praja Parishad or Mandal Parishads" substitute "Mandal Praja Parishad or Mandal Praja Parishads"

CHAIRMAN: Motion moved.

The question is:

"That in Clause 3 for the words "Mandal Praja Parishad or Mandal Parishads" substitute "Mandal Praja Parishad or Mandal Praja Parishads"

(PAUSE)

The Motion was carried and the Amendment was added to the Bill.

CHAIRMAN: The question is:

"That Clause 3 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 3 as amended was added to the Bill.

**CLAUSE -1**

CHAIRMAN: There is one official amendment to Clause 1.

SRI J.C. DIWAKAR REDDY (MINISTER FOR PANCHAYAT RAJ): Sir, I beg to move:

"That in sub clause (1) of Clause 1 for the word "(Amendment)" substitute "(Second Amendment)"

CHAIRMAN: Motion moved.

The question is:

"That in sub clause (1) of Clause 1 for the word "(Amendment)" substitute "(Second Amendment)"

(PAUSE)

The Motion was carried and the Amendment was added to the Bill.

CHAIRMAN: The question is:

"That Clause 1 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 1 as amended was added to the Bill.

Enacting Formula, Long Title

The question is:

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

SRI J.C. DIWAKAR REDDY (MINISTER FOR PANCHAYAT RAJ): Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 (L.A.Bill No. 22 of 2006) be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 (L.A.Bill No. 22 of 2006) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

సా.6.30

## చట్టబద్ధ తీర్మానము

### 3. 2006, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) ఆర్డినెన్సు (2006/ఆర్డినెన్సు నెం.6) (నిరాకరించడమైనది)

SRI M.A.GAFOOR: Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.6 of 2006) promulgated by the Governor on 25th May, 2006"

## ప్రభుత్వ బిల్లులు

### 6. 2006, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.15) (ఆమోదించడమైనది)

SRI KANNA LAXMINARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006 be taken into consideration"

CHAIRMAN: Motion moved. Now the salient features of the Bill.

SRI KANNA LAXMINARAYANA: అధ్యక్షా, ఈ బిల్లులో ప్రధానంగా నాలుగు అంశాలు ఉన్నాయి. 25-5-2006వ తేదీన ఆర్డినెన్స్ జారీ చేయడమయింది. చాలా కాస్ట్లీ వెహికల్స్‌ను కూడా ప్రయివేట్ ఓనర్స్ తీసుకుని ట్యాక్సీ కోటా కింద రిజిస్ట్రేషన్ చేసుకుని, మిస్‌యూజ్ చేస్తున్నారని, దానిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఆర్డినెన్స్‌ను తీసుకుని రావడం జరిగింది. రూ.3.50 లక్షల వరకు ఖరీదు ఉన్న వాటికి ట్యాక్స్ కోటా అలా చేస్తే, అంత కంటే ఎక్కువ ఖరీదు ఉన్న వెహికల్స్‌కు అలా చేయకుండా, ట్యాక్స్ కోటా మిస్‌యూజ్‌ను అరికట్టేందుకు చట్టానికి అమెండ్‌మెంట్స్ తీసుకుని వస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. రెండవది, రోడ్ రోలర్స్‌కు కూడా లైఫ్ ట్యాక్స్ ఇంపోజ్ చేయాలని కూడా ఈ బిల్లులో పొందుపరచడమయింది. ఎందుకంటే రోడ్డు రోలర్స్ ఎక్కడెక్కడో పనిచేస్తుంటాయి. పీరియాడికల్‌గా ట్యాక్స్ కట్టాలనే విషయాన్ని

మరచిపోతుంటారు. చాలా సంవత్సరాలుగా ట్యాక్స్ పే చేయడం అవాయిడ్ చేస్తూంటారు. కాబట్టి రోడ్ రోలర్స్‌కు లైఫ్ ట్యాక్స్ ఇంపోజ్ చేయాలని ఈ బిల్లులో నిర్దేశించడమయింది. మూడవది, కంట్రాక్టు క్యారేజ్ కింద వెహికల్స్‌కు పర్మిషన్ తీసుకుని, స్టేజ్ క్యారేజ్‌లుగా నడుపుతూ, మిస్‌యూజ్ చేయడం జరుగుతోంది. ఈ అసెంబ్లీలో ఈ విషయమై చాలాసార్లు చర్చ జరిగింది, దీనిని కంట్రోలు చేయాలని చెప్పి కోరడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకునే ఈ బిల్లును తీసుకుని రావడమయింది. అంతేకాకుండా దీని విషయలో పెనాల్టీ వేసే ప్రొవిజన్ చట్టంలో లేదు. కేవలం జి.ఓ. ద్వారా మనం దానిని ఇంపోజ్ చేస్తున్నాము. చట్టంలో ప్రొవిజన్ లేని కారణంగా సదరు జి.ఓ.ను హైకోర్టు కొట్టి వేసిన విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లును రూపొందించడమయింది.

నాలుగువది, గ్రీన్ ట్యాక్స్ విధింపు. భూరేలాల్ కమిటీ చేసిన రికమండేషన్స్‌ను, సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను దృష్టిలో పెట్టుకుని, కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతో పాత వాహనాలను డిస్‌కరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ట్యాక్స్ ఇంపోజ్ చేయబోతున్నాము. ఈ ట్యాక్స్‌ను తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎప్పుడో 2002 , 2003 సంవత్సరాల్లోనే ఇంటర్‌డ్యూస్ చేశారు. కర్ణాటక రాష్ట్రంలో ఈ ట్యాక్స్ నామినల్‌గా ఉంది. కాబట్టి కర్ణాటక ప్యాట్రన్‌ను మనం ఎంచుకున్నాము.

అంతేకాకుండా మరో చిన్న అమెండ్‌మెంట్ కూడా తీసుకుని వస్తున్నాము ఈ బిల్లు ద్వారా. 2001 సం.లో 8 నుండి 12 మంది వరకు ప్రయాణికుల్ని క్యారీ చేసే మోటార్ క్యాబ్స్‌కు సంబంధించి అమెండ్‌మెంట్ చేసినపుడు, పర్ వెహికల్ పర్‌క్వార్టర్ అని పొరపాటుగా మెన్షన్ చేయడమయింది. ఆ పొరపాటును సరిదిద్దుతూ, పర్ సీట్ పర్ క్వార్టర్‌గా అమెండ్‌మెంట్ తీసుకుని రావడం జరిగింది. ఇల్లిసిట్ ఆపరేషన్స్ జరగకుండా, మిస్‌యూజ్ జరగకుండా రెక్టిఫై చేయడం కోసమే ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. కాబట్టి ఈ సభ బిల్లును ఆమోదించవలసిందిగా నేను మీ ద్వారా గౌ.సభ్యుల్ని కోరుతున్నాను.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ) : స్పీకర్ సార్, మంత్రిగారు సుదీర్ఘంగా వివరణలు ఇచ్చారు. మోటార్ వెహికల్ క్యాటగిరిలో మార్పు వల్ల మిస్‌యూజ్ జరుగుతోందని, ప్రభుత్వ ఆదాయం పడిపోతుందని, దానిని రెక్టిఫై చేయడం కోసమే ఈ బిల్లు పెట్టామని మంత్రిగారు చెపుతున్నారు. ఆ రకంగా చేయడానికి మాకేలాంటి అభ్యంతరం లేదు. అయితే గవర్నమెంట్ కూడా దీంట్లోని కొన్ని అంశాల్ని పునరాలోచించుకోవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను. ఈ రోజు మోటార్ క్యాబ్స్ అని, కంట్రాక్టు క్యారేజ్‌లు స్టేజ్ క్యారేజ్‌లుగా తిరుగుతున్నాయని, కాబట్టి వాటి మీద ట్యాక్స్‌లు, పెనాల్టీలు పెంచి, ఇంపోజ్ చేయాలని ఆలోచిస్తోంది. వారిని కంట్రోలు చేయాలని అనుకోకుండా, చిత్తశుద్ధితో అమలు చేస్తే కంట్రోలు అవుతుంది. ఆ పని గవర్నమెంట్ డిపార్టుమెంట్లు చేయడం లేదని మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ప్రధానంగా మంత్రిగారు మూడు, నాలుగు అంశాలు చెప్పారు. రిజిస్ట్రేషన్ క్యాటగిరికి సంబంధించి మార్పులు తీసుకుని రావడంలో మాకేలాంటి అభ్యంతరం లేదు. అయితే మంత్రిగారు చెపుతున్నంత సింపుల్‌గా ఈ బిల్లు లేదు కాని ఆదాయ వనరులు పెంచుకోవాలనే దృష్టితోనే ఈ బిల్లు తెచ్చినట్లుగా కనపడుతోంది. ప్రజా సౌకర్యాలు పెంచాలనే ఆలోచన బిల్లులో ఎక్కడా కనపడటం లేదు. It is basically to empower the Government to collect more taxes from the passengers అన్నట్లుగా వ్రాసుకువచ్చారు. ప్రధానంగా చూస్తే ఈ రోజున ఈ సవరణల వల్ల ప్రభుత్వానికి దాదాపు 100 కోట్ల రూ.ల ఆదాయం వస్తుంది. ఆల్‌రెడీ ఆర్డినెన్స్ జారీ చేశారు కాబట్టి ఖజానా ఇప్పటికే గలగలలాడుతునన్నది. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ మూలంగా గ్రీన్ ట్యాక్స్ ఇంపోజ్ చేస్తున్నామన్నారు. ఈ ఒక్క

కారణంతోనే 40 కోట్ల రూ.లు ప్రభుత్వ ఖజానాకు వస్తుంది. అంతేమేరకు అదనపు భారం పడుతోంది సాధారణ పర్చేజర్స్ మీద. నాన్-ట్రాన్స్‌పోర్టు వెహికల్స్ మీద 15 సం.ల తర్వాత, ట్రాన్స్‌పోర్టు వెహికల్స్ మీద ఏడు సంవత్సరాల తర్వాత గ్రీన్ ట్యాక్స్ ఇంపోజ్ చేయమన్నారు. ట్రాన్స్‌పోర్టు వెహికల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఏముందో మాకయితే అవగాహన లేదు. అయితే వాటి రీపేమెంట్ ఏడు నుండి ఎనిమిది సంవత్సరాలు ఉంటుంది. రీపేమెంట్ పీరియడ్ పూర్తి కాకుండానే వాళ్ల మీద గ్రీన్‌ట్యాక్స్ వేయడం ఎంతవరకు సమంజసం? ఒక వైపు ట్రాన్స్‌పోర్టు కాస్ట్స్ పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. మల్టీప్లయర్ ఎఫెక్ట్ ఉందని ట్యాక్స్ వస్తే, పొల్యూషన్ కంట్రోల్ అయిపోతుందన్నట్లుగా రు రోజు బిల్లు తీసుకుని వచ్చారు. ఆ రకంగా గ్రీన్‌ట్యాక్స్ వసూలు చేసి, ఏ విధంగా పొల్యూషన్ తగ్గించాలనుకుంటున్నారు, ఏ రకంగా ఆ ట్యాక్స్‌ను ఖర్చు చేయాలనుకుంటున్నారో ఏయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో లేదు.

ఇక ఇప్పుడున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిస్థితి గురించి నేను చెప్పనక్కర్లేదు. గవర్నమెంట్ చాలా రెవ్యూల్లో వారి గురించి ఎస్టాబ్లిష్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మొత్తం పొల్యూషన్‌తో నిండిపోయింది. అక్కడ పొల్యూషన్ తప్ప ఇంకేమి లేదని స్పష్టంగా అర్థమవుతోంది. గవర్నమెంట్‌కు కూడ చిత్తశుద్ధి లేదు. మంత్రులు సహితం పొల్యూషన్ కంట్రోలును అడ్డుకున్నట్లుగా పత్రికల్లో ప్రధానంగా కథనాలు వచ్చాయి. విషం చిముతున్న నేల, గాలి, దుమ్ము గురించి పట్టించుకోకుండా, అక్కడ ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేయకుండా సాధారణ మానవుడి దగ్గర నుండి ఏదో ట్యాక్స్ వసూలు చేసే దిశగా ఆలోచిస్తున్నది ప్రభుత్వం. అదనంగా వసూలు చేసే ఈ గ్రీన్ ట్యాక్స్‌ను మంత్రిగారు ఏ విధంగా సద్వినియోగపరచాలనుకుంటున్నారో, ఏ విధంగా పొల్యూషన్ తగ్గించాలనుకుంటున్నారో దయచేసి స్పష్టంగా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు స్టేజ్ క్యారేజ్‌లకు సంబంధించినంత వరకు అయితే it is well and good. దీని వల్ల ఆర్టీసి బస్సుల్లో ఓ.ఆర్. కూడా పెరగడానికి వీలుంది. కాని, మరో రకంగా చూస్తే, భారం కూడా పడేటట్లుగా ఉంది. మంత్రిగారు దయచేసి ఇంగ్లీష్‌లో ఉన్న బిల్లులోని ఏడవ నంబరు పేజి చూస్తే according to Clause 4 (iv) of the First Schedule any Motor Vehicle permitted to ply as Express Service for every passenger other than the drive and conductor which the vehicle is permitted to carry the maximum quarterly tax is Rs. 1800/-. Now the said maximum rate of tax has been increased to Rs. 4,000/- అంటే ఈ ఎక్స్‌ప్రెస్ సర్వీసెస్ అంటే ప్రయివేట్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులా? ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ సర్వీసులా? 1800 నుండి నాలుగు వేలు చేస్తే అసలు ఇప్పటికే ఆర్టీసి మూలిగే నక్క.. దాని మీద తాటిపండు పడ్డట్లు అవుతుంది కదా ! స్టేజ్ క్యారేజ్‌ను అరికట్టడం బాగానే ఉంది. సుమారు 8 కోట్ల రూ.లు గవర్నమెంట్ ఖజానాకు వస్తుందని అంచనా వేశారు. కొన్ని ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ పోతాయి. కాని దీని మీద అదనంగా వేయడం వల్ల ఆర్టీసిని ఎంగ్జంప్ట్ చేస్తారా? ఆర్టీసి అని గాని, ప్రయివేటు అని గాని ఇందులో లేదు. ఎక్స్‌ప్రెస్ అంటే ఏమిటి ఇది? (కం )
సా. 6.40

అధ్యక్షా, పేజ్. నెం. 7 ఒకసారి చూడండి. దానికి సంబంధించినది చెయ్యడం వల్ల ఉపయోగం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితులలో రోడ్ రోలర్స్‌కు లైఫ్ ట్యాక్స్ పెడుతున్నారు. నాకు అభ్యంతరం లేదు. ఈ హరిత పన్ను ఏమిటి సార్? హరిత పన్ను సమాజాన్ని హరితం వైపు తీసుకెళ్లడం లేదు. ఒక వైట్ చొక్కా వేసుకొని హైదరాబాదులో టు వీలర్ పై ఆ చివర నుండి ఈ చివరకు వెళ్తే ఆ చొక్కా మొత్తం నల్లగా మారిపోతుంది. సుప్రీంకోర్టు డెసిషన్‌ని బేస్ చేసుకొని కంట్రోల్ చెయ్యాలనుకుంటే ఏ విధంగా చేస్తారో

చెప్పమనండి. ఏడు సంవత్సరాల లోపు ఉన్నటువంటి వాహనాలు కాలుష్యాన్ని వెదజల్లడం లేదని గ్యారెంటీ ఉందా? గ్యారంటే ఉంటే ఒక్కసారి అసెంబ్లీ గేట్ దగ్గర నిలబడమనండి. రెండు సంవత్సరాల వెహికల్‌కు ఎంత వెలితి ఉందో మనకే అర్థం అవుతుంది. నీళ్లు తోడుకోడానికి చేంతాడు ఉంటుంది. బకెట్‌తో నీళ్లు తోడుకోవచ్చు. చేంతాడు బాగా లేదని బావిలో పడేస్తే ఎట్లా? చేంతాడు తయారుచేసుకుంటే అందం ఉంటుంది. అంతేకాని,ఈ గ్రీన్ ట్యాక్స్ వెయ్యడం వల్ల హెరాస్‌మెంట్ పెరుగుతుంది. హెరాస్‌మెంట్ పెరగడం వల్ల పేదవాడి బ్రతుకు బండలు అవుతుంది. ఈ విషయాన్ని ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. సుప్రీంకోర్టు చెప్పినదానికి నేను వ్యతిరేకం కాదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌కి సంబంధించి I am not aware of that. కాలుష్యానికి సంబంధించి చెప్పండి. ఈ రెండు విషయాలు క్లారిఫై చెయ్యాలని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇకపోతే, ఈ పెనాలటీస్ అన్ని అన్‌బేరబుల్‌గా ఉన్నాయి. ఈ క్యాటగిరీస్ తీసుకొని అన్‌బేరబుల్ పెనాల్టీస్ వేస్తే ఎట్లా? ఇప్పటికే అవినీతి ఆర్.టి.ఎ ఆఫీసులో బోలెడంత జరుగుతుంది. అది అందరికీ తెలుసు. ఈ రకంగా పెంచిన తరువాత దొడ్డిదారిన వస్తాడు, ఎంతోకొంత పెట్టి అవతలకి వెళ్తాడు. మనం ట్యాక్స్‌ని హెవీ చెయ్యడం వల్ల దానితో మనకి వచ్చే ఆదాయం కంటే ప్రజల మీద హెరాస్‌మెంట్ పెరుగుతుందనేది గమనించాలని కోరుతున్నాను. ఈ బిల్లులోని కొంత పార్ట్‌కి సంబంధించి మేము హర్షిస్తున్నాము. మిగతా పార్ట్‌కి సంబంధించి మళ్లీ ఒకసారి ఫ్లోర్ లీడర్స్‌ని అడగమనండి. అందుకని, ఈ బిల్లుకు సంబంధించి ఒకసారి ఆలోచించుకుంటే మంచిదని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ మోటార్ వాహనాల పన్ను విధింపు చట్టానికి సంబంధించి 2001, 2002 సంవత్సరాల తరువాత వచ్చిన జి.ఒల ఆధారంగా, న్యాయస్థానాల రిట్ పిటీషన్స్, తీర్పులు అన్ని క్రోడీకరించి ఈ చట్టాన్ని తీసుకొచ్చిన పరిస్థితి కనబడుతుంది. దీనికి సంబంధించి నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ప్రైవేట్ కాంట్రాక్ట్ గ్యారేజీలకు సంబంధించి ఇంతకు ముందు చర్చ జరిగింది. దాంట్లో డిఫరెన్స్ అఫ్ ఒపీనియన్ లేదు. అటువంటి వాటిని కంట్రోల్ చెయ్యడం సరైన చర్య అని మేము అభిప్రాయపడుతున్నాము. మిగతా వాటిలో కొన్ని అనుమానాలు కలుగుతున్నాయి. సహజంగా మనం కొత్త వెహికల్ తీసుకోగానే లైఫ్ ట్యాక్స్ కడుతున్నాము. అది ఫోర్ వీలర్ కాని, టు వీలర్ కాని. మంత్రి గారు ఇచ్చినది చూస్తే రవాణ వాహనాలు కానటువంటి ఇతర మోటార్ వాహనాలు, రిజిస్ట్రేషన్ అయిన తేదీ నుండి పదిహేను సంవత్సరాలు పూర్తయిన మోటర్ సైకిల్‌కి ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలు, మోటర్ సైకిల్ కానటువంటి వాటికి ప్రతి సంవత్సరానికి అయిదు వేల రూపాయలు. ఈ రకంగా చూస్తే లైఫ్ టాక్స్ ఏదైతే ఉందో దానిని తగ్గించినట్లా, దానిని తొలగించినట్లా? పదిహేను సంవత్సరాలకే లైఫ్ ట్యాక్స్‌ను కుదించినట్లా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే ఈ పొల్యూషన్ కంట్రోల్‌కు సంబంధించి జరిమానా విధించే పద్ధతిని మనం చూస్తున్నాము. పొల్యూషన్‌కి కంట్రోల్‌కి సంబంధించి కూడా మనం హైదరాబాద్‌లో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. దానిని అరికట్టడానికి సరైన పద్ధతిలో చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, I would like to know one thing from the Hon'ble Minister. In its Bill, the Government has stated that there are about 40,000 high end Motor Cabs registered in our State. The Government is stating that the transport vehicles should avail the benefit and the Government desires to regularise them by way of collecting taxes. In this connection, the State Government is need to be looked into the matter that what is the total Life Tax in other States like Delhi, Maharastra, Karnataka etc. The Motor Vehicles Life Tax in our State is higher than in other States in India. That is the reason why all these lacunae in the Law are being taken advantage of by the people. I will give you one example that in New Delhi the total Life Tax is 3% whereas in our State it is 9%. The maximum quarterly Tax in New Delhi

is Rs. 1500/- while in our State it is going to be increased from present Rs. 1800/- to Rs. 4500/-. When we are talking about Value Added Tax (VAT) which is similar in all the States, how can it be higher in our State than in other States. This is going to be a burden on common men and women. Therefore, Mr. Chairman, Sir, I request the State Government to look into this aspect and kindly reduce the burden which is going to be fallen on the shoulders of the poorest of the poor in our State. There are many other issues which have been mentioned in this Bill.

Further, Mr. Chairman, Sir, this Government is talking about Green Tax. I don't know what does it mean? I don't even understand as to how it would be used for the pollution control. I don't know as to how this green tax would be beneficial to the people. How would it be monitored by the Government, I don't know. More over, the RTA department for this year has already achieved its target of Rs. 1777 crores. They have already collected Rs. 1850 crores. Out of a target of Rs. 100 crores, already Rs. 50 crores has been collected from the old vehicles. My only question to this Government is that out of this total collection, how much of amount is being allotted for the purpose of maintenance of the roads. While all kinds of vehicle taxes are being collected by the RTA, the burden of maintenance of the roads is bearing by the Municipal Corporation of Hyderabad. The RTA department is not transferring any funds to the MCH towards maintenance of the roads in Hyderabad twin-cities. It is very much necessary to transfer the funds to MCH for maintenance of the roads. I request the State Government to kindly reduce 9% Life Tax on the motor vehicles on par with the other States, so that it would not be a burden on the poor people.

Lastly, Mr. Chairman, Sir, I would like to mention that the Supreme Court of India vide in its judgment stated that the City of Hyderabad is not equivalent to other Cities in India like Delhi, Mumbai, Chennai and Kolkatta in regard to pollution. I want to know from the Hon'ble Minister as to how the Green Tax would be utilised for pollution control. It is nothing but harassing the commuters. The entire House knows the pity of the helmet wearers in Hyderabad Cty. In stead of monitoring the traffic system, the RTA people are just concentrating on the collection of vehicle taxes. They are not bothering at all to monitor the implementation of the rules and reulgations of the RTA. I hope and trust that the Hon'ble Minisiter would reduce the Life Tax of 9% on motor vehicles on par with other States thus give relief to the vehicle owners in our State. Thank you very much for giving me this opportunity.

సా.6.50

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, గ్రీన్ ట్యాక్స్ వేయడంతోబాటే పొల్యూషన్ పోతుందా? పొల్యూషన్ కాకుండా ఉండాలి అంటే సంవత్సరానికి ఒకసారి పన్ను కట్టుకుంటూ వాహనాలు నడిపిస్తే పొల్యూషన్ పోతుందా? అదే విధంగా ఈ రోజు స్థానిక సంస్థలకు ముఖ్యంగా హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కు ఉన్న ప్రధాన సమస్య నిధుల సమస్య. ఈ కార్పోరేషన్ లోటు బడ్జెట్‌తో రోడ్లు వేయలేకపోతున్నది. హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కు రవాణాశాఖ నుంచి అనగా వాహనాల పన్ను నుంచి రావలసిన వాటా రావడంలేదు. ఆ విధంగా హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కు అన్యాయం జరుగుతోంది. అలాగే ప్రైవేట్ బస్సులు ఒకే నంబరు మీద ఐదు, ఆరు బస్సులు నడుస్తున్నట్లు మనకు వార్తలు వస్తున్నాయి. ఈ విధంగా ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ఒకవైపు అధికారులతో కుమ్ముక్కై ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయకుండా పన్ను మీద పన్ను అనగా వాహనాల పన్ను, హరిత పన్ను వేసినంత మాత్రాన లాభం ఉండదు. అదే విధంగా స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన డబ్బును కూడా చట్టంప్రకారం, రాజ్యాంగ సవరణ రవాణాశాఖ నుంచి ఎప్పటికప్పుడు బదలాయించే విధంగా చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI KOMIREDDI RAMULU : Sir, I welcome this Bill introduced by Sri Kanna Laxminarayana. As far as the life tax is concerned, in Delhi, it is 3%. In Andhra Pradesh, it is 9%. I would like to know as to whether it will be reduced to 3% by making necessary amendment. As far as the green tax is concerned, in Delhi there are CNG buses. Whether all the buses in our State would be converted into CNG buses ? There was a newspaer report which said that in order to have a thorough study of transport system, a delegation of leaders will be sent to other States. Long back, I have read this news item. I would like to know whether the Government would send a delegation to other States.

As far as vehicle checking and penalties are concerned, many people come from the rural areas to the air port every day because their relatives and children are going to Dubai and other places. Every day, penalties are being put and this has to be curbed. Corruption at that end should be eradicated. The other day, I was requesting Mr. Jana Reddy to take steps to curb corruption.

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డి (కొత్తపేట) : అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మోటార్ వెహికల్స్ ట్యాక్సేషన్ అమెండ్‌మెంట్ బిల్లు 2006ను నేను పూర్తిగా సమర్ధిస్తున్నాను. ఈనాడు చాలామంది సహచరులు మాట్లాడుతూ కేవలం ప్రభుత్వం ఈ బిల్లును ట్యాక్స్ వేయడం గురించే ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. ఇందులో ఉన్న విషయాలు ప్రజలకు ఉపయోగపడేవి అన్నది వారు గ్రహించాలి. కాంట్రాక్టు క్యారేజెస్ గురించి మంత్రిగారు చెప్పారు, దానిలో కేవలం ట్యాక్స్ కలెక్ట్ చేయడం, అదే విధంగా కోర్టు డైరక్షన్ ఫాలో కావడమే కాకుండా కొన్ని ముఖమైన విషయాలున్నాయి. ఈరోజు కాంట్రాక్టు క్యారేజెస్‌ను ఎవరైతే నడుపుతున్నారో వారు స్టేజ్ క్యారేజెస్ కూడా నడుపుతూ ఉన్నారని అందరూ గ్రహించాలి. అదే విధంగా రోడ్డు రోలర్స్ గురించి చాలామంది చెప్పడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ రోడ్డు రోలర్స్ వెళ్లడం జరుగుతుంది. ప్రతి మూడు నెలలకు డబ్బు కట్టే విధానం కాకుండా వాటికి కూడా లైఫ్ ట్యాక్స్ ఇంపోజ్ వేయడం జరిగింది. ఇది వారందరికీ మేలు చేసే కార్యక్రమమని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ రోడ్డు రోలర్స్ ఉన్న వారందరూ కూడా ఆలోచించవలసిన అవసరముంది. వీటిలో రెండు రకాలైన రోడ్డు రోలర్స్ ఉన్నాయి. ముఖ్యంగా మెదటివి సామాన్యమైనవైతే రెండవవి కంప్రెస్డ్ రోడ్డు రోలర్స్. ఈ రోడ్డు రోలర్స్‌కు 14 సంవత్సరాల క్రితమే ఉన్న ట్యాక్స్‌ను 100 శాతం నుండి 600 శాతానికి పెంచిన సంగతి మనందరికీ తెలుసు. అప్పటినుంచి ఈనాటివరకు ఈ సామాన్య రోడ్డు రోలర్స్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నారో వారందరూ కూడా పన్ను చెల్లించడంలేదనేది యదార్థమైనటువంటి విషయం . కాకపోతే ఈ రోడ్డు రోలర్స్ యజమానులనుంచి ట్యాక్స్ వసూలు చేస్తే సుమారు 40 కోట్ల రూపాయలు వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తున్నప్పటికీ వాస్తవంగా రావడంలేదని మనందరమూ గ్రహించాలి. కంప్రెస్డ్ రోలర్స్ వచ్చిన తరువాత రహదారులు, భవనాల శాఖ ఒక జీవో జారీచేసింది . ఆ జీవోలో రహదారులు, భవనాల రోడ్లు, ఇంకా పెద్ద రోడ్లు వేసేటప్పుడు కేవలం కంప్రెస్డ్ రోడ్ రోలర్స్‌ను మాత్రమే వినియోగించాలనే నిబంధనలు పెట్టడంవల్ల ఈ రోజు మొత్తం 1400 ఉన్నప్పటికీ, వాటిలో ఆర్ అండ్ బీలో 700 రోలర్స్ ఉన్నప్పటికీ కేవలం 700 రోలర్స్ మాత్రమే ట్యాక్స్ కట్టవలసి ఉన్నాయి. దానిగురించి మంత్రిగారు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. చివరగా కాలుష్య నియంత్రణ గురించి కూడా చెప్పడం జరిగింది. ఈ రోజు చాలామంది దీనిగురించి మాట్లాడుతూ దీనికి సమాధానం కూడా చెప్పారని మనవి చేస్తున్నాను. ఈరోజు హైదరాబాదు నగరంలో ఉదయం నుంచి సాయంత్రంవరకు తిరిగితే మన చొక్కాలు నల్లబడుతున్నాయని గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. ఈ రోజు ట్యాక్స్ వేయడం మాత్రమే ప్రభుత్వ ఉద్దేశం కాదు. ముఖ్యంగా పాత వాహనాలనుంచి ఎక్కువగా కాలుష్యం వస్తుందని మనందరికీ తెలుసు. ఈ రోజు కొత్తగా మనం ప్రవేశపెట్టిన బిల్లు వాహన కాలుష్యం తగ్గించడంకోసం, పాత వాహనాలను ఒక పద్ధతి

ప్రకారం తగ్గించడంకోసం మాత్రమేనని భావిస్తున్నాను. ఇతర దేశాలు కూడా వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఇటువంటి చర్యలు తీసుకుంటున్నాయి. దానిని బేస్ చేసుకొని చిన్న తరహా వారు ఎవరైతే ఉన్నారో, వారందరి వాహనాలు ఆపేసి వాటినన్నింటినీ ప్రక్కన పెడితే ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేస్తున్నది. పాత వాహనదారులనుంచి పన్ను వసూలు చేయడమే కాకుండా మనం అభివృద్ధిని కోరుతున్నాము కాబట్టి పర్యావరణాన్ని కాపాడాలనుకొంటున్నాము కాబట్టి ఆ కోణంలో మనం ఆలోచించినట్లయితే, సభ్యులందరూ గ్రహించినట్లయితే ఈ మొత్తం పెద్ద మొత్తం కాదని వారందరూ గమనించాలని మనవిచేస్తూ ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, చాలావరకు బిల్లులో ఉన్న అంశాలను సభ్యులు సమర్థిస్తూనే కొన్ని సందేహాలు అడిగారు. ఇప్పుడు కేశవ్‌గారు మాట్లాడుతూ మీరు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయాలని చెప్పారు. ఎన్‌ఫోర్సుమెంటును మా ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తుందనేదానికి ఒకటే నిదర్శనం . 2003-04 సంవత్సరంలో ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగానికి 75 కోట్ల రూపాయల ఆదాయం ఉంటే ఇప్పుడు 106 కోట్ల రూపాయల ఆదాయం ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ విషయంలో చిత్తశుద్ధితోనే చేస్తున్నాము. తరువాత ఈ ట్యాక్సులద్వారా వచ్చే ఆదాయం ఎలా ఖర్చుపెడతారని అడిగారు. దానిగురించి చెప్పాల్సిన అవసరం లేదు. These are all for the development of the Stateకే ఖర్చుపెడతారు. అదంతా కూడా ట్రెజరీకి వచ్చే మొత్తమే. ఇక గ్రీన్ ట్యాక్స్ విషయానికి వస్తే జనరల్‌గా పొల్యూషన్ కంట్రోల్ యాక్టివిటీస్‌కు ఖర్చు పెట్టాలి అధ్యక్షా. ఇక లైఫ్ ట్యాక్స్‌గురించి కొంతమంది సభ్యులు అడిగారు. 15 సంవత్సరాల తర్వాత తిరిగే ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు మాత్రమే ప్రతి సంవత్సరం కట్టాలి కాబట్టి 7 సంవత్సరాలు దాటిన తర్వాత నుంచి గ్రీన్‌ట్యాక్స్ వేయడం జరుగుతుంది. జనరల్‌గా పాత వాహనాలను డిస్కరేజ్ చేయలనే రాష్ట్రం మొత్తంమీద దాదాపు పొల్యూషన్ కంట్రోల్ సెంటర్ 472, స్మోకింగ్ మీటర్లు 314 పెట్టడం జరిగింది. గ్యాస్ ఎనలైజర్స్ 322వరకు ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద అన్ని జిల్లాల్లో పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్స్ ఇస్యూ చేయడానికిగాను, ఎన్‌ఫోర్స్‌మెంట్ చేయడానికి గాను రాష్ట్రం మొత్తం మీద ఉన్నాయి నోముల నర్సింహయ్య గారు చెప్పారు ఆర్టీసీకి కూడా దీనిని ఇంపోజ్ చేసారా అని. ఇది ఆర్టీసీకి వర్తించదు. ప్రైవేట్ బస్సులు కాంట్రాక్టు క్యారేజేస్‌గా పర్మిషన్ తీసుకొని స్టేజ్ క్యారేజెస్‌గా నడుపుతున్నారు కాబట్టి వారికి మాత్రమే అంతకు ముందున్న మాగ్జిమం లిమిట్ 1800 ఉండేది, దానిని నాలుగు వేల రూపాయలకు పెంచడం జరిగింది.

రా.7.00

ఆ సీలింగ్‌ని రు.4,000 వరకూ చేయడం జరిగింది. మాగ్జిమం సీలింగ్ రు.4,000 వరకూ మాత్రమే. పెనాల్టీ కాదు. యాక్ట్‌లో ఒక్కసారి ప్రొవిషన్ పెట్టుకుంటే, ప్రొవిషన్ తప్ప రు.4,000 వేస్తారనేది కాదు. ఆర్.టి.సి టర్నోవర్ బేసిస్ మీద మాత్రమే టాక్స్ కడుతుంది. ఇది ఆర్.టి.సికి ఇంప్లిమెంట్ అయ్యే పరిస్థితి కాదు. వెంకటరెడ్డిగారు అడిగారు. 15 సంవత్సరాలు దాటిన తరువాత తిరిగే వాహనాలు, ప్రతి 5 సంవత్సరాలకొకసారి ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు కానీ 5 సంవత్సరాల కొకసారి ఫిట్‌నెస్‌కి వస్తాయి. అప్పుడు మాత్రమే ఈ టాక్స్ ఇంపోజ్ చేయడం జరుగుతుంది. కర్ణాటకలో చేసింది తీసుకొని ఇక్కడ ఇంపోజ్ చేయడం జరుగుతోంది. ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్‌కి సంవత్సరానికి రు.200, నాన్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్, టూ వీలర్స్‌కి రు.50 చొప్పున సంవత్సరానికి కలెక్ట్ చేయడం జరుగుతుంది. నాలుగు చక్ర వాహనాలకు రు.100 చొప్పున ఇప్పుడు యాక్ట్‌లో పెట్టుకున్నామో అది ఒక ప్రొవిషన్ . ప్రస్తుతం కర్ణాటకలో ఉంది. ఆ ప్యాట్రన్‌ని తీసుకున్నాము. తమిళనాడు ప్యాట్రన్ చూసినట్లయితే ఇంకా ఎక్కువగా ఉంది. రెండు ప్యాట్రన్స్‌చూసినట్లయితే కర్ణాటక ప్యాట్రన్ తక్కువగా

ఉంది. కాబట్టి యాక్ట్‌లో ఆ ప్రొవిషన్ పెట్టుకున్నాము. ఈ అమెండ్‌మెంట్స్ పెట్టుకున్నాము. అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు ఢిల్లీలో మూడు శాతం ఉందనేది కరెక్ట్ కాదు. కర్ణాటకలో 7 శాతం, మహారాష్ట్రలో 9 శాతం, తమిళనాడులో 7 శాతం, ఢిల్లీలో 8 శాతం ఉంది. ఢిల్లీలో 3 శాతమని చెప్పింది కరెక్ట్ కాదు. ఆర్డినెన్స్ ఇచ్చిన తరువాత దగ్గరదగ్గర 187 రిట్ పిటీషన్స్ హైకోర్ట్‌లో ఫైల్ అయ్యాయి. ఆర్డినెన్స్ తరువాత అన్నీ డిస్‌పోజ్ చేయడం జరిగింది. ఉన్నటువంటి చట్టంలోని లూప్‌హోల్స్‌ని సరిదిద్దడానికి తీసుకువచ్చిన అమెండ్‌మెంట్స్ కాబట్టి గ్రీన్ టాక్స్ పొల్యూషన్‌ని దృష్టిలో పెట్టుకొని తమిళనాడు హైకోర్ట్‌లో చాలా కేసులు ఫైల్ అయ్యాయి. కోర్ట్ కొట్టివేసింది. The Supreme Court itself appointed a Committee. దీనిని సీరియస్‌గా తీసుకున్నారు. 15 సంవత్సరాల వాడిన వాహనాలు జంటనగరాల్లో రావడానికి వీలు లేదని సుప్రీం కోర్ట్ అబ్జర్వేషన్. To discourage, we started discouraging old vehicles. దాని గురించి తీసుకోవడం జరిగింది. దీనిని దృ ష్టిలో పెట్టుకొని అందరూ ఈ బిల్లుని పాస్ చేయాలని కోరుతున్నాను.

ఛైర్మన్‌: సుప్రీం కోర్ట్ జడ్జ్‌మెంట్ గురించి మెంబర్స్‌కి ఎన్‌లైటెన్ చేయండి. వారు అడుగుతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: రాములుగారు అడిగారు. ప్రభుత్వం తప్పకుండా సిస్టంకి సంబంధించి కొన్ని రాష్ట్రాలలో అంటే దాదాపు నాలుగైదు సెలెక్టివ్ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం ఎలా పని చేస్తుందనీ, మన రాష్ట్రంలో ఎలా ఫంక్షన్ చేస్తుందనేది స్టడీ చేయడానికి స్టడీ టూర్ పెడతారనేది పత్రికలలో చూశారు. ఆ ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా ఛైర్ నుండి ఆదేశాలు లభిస్తే మాకు అభ్యంతరం లేదు. అన్ని పార్టీల నుండి శాసనసభ్యులను టీమ్‌లో తీసుకొని సిస్టం స్టడీ చేయడానికి సదరు రాష్ట్రాలకు తీసుకువెళ్లడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. స్పీకర్‌గారు డిసైడ్ చేస్తే అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు కొందరిని తీసుకొనివెళ్లడానికిగాను ప్రభుత్వానికి అభ్య ంతరం లేదు.

శ్రీ పి. కేశవ్‌: చిత్తశుద్ధిలేదంటే, మంత్రిగారు దానిని పర్సనల్‌గా తీసుకున్నట్లున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సరిగ్గా లేదంటే మంత్రిగారు రెవెన్యూ మ్యాటర్ చెబుతున్నారు. వారిది బేసిక్‌గా రెగ్యులేటరీ డిపార్ట్‌మెంట్. ట్రాఫిక్ రెగ్యులేషన్ మార్చి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌గా మారింది. మంత్రిగారి సమాధానంలో రెగ్యులేషన్‌కి సంబంధించి సరిగ్గా లేదంటే ఎన్‌ఫోర్స్‌మెంట్ బాగా చేస్తాము, కలెక్షన్ పెంచామంటున్నారు. హైవేలో మొత్తం యాక్సిడెంట్స్ పెరుగుతున్నాయి. నగరంలో పెరుగుతున్నాయి. ఈ విషయానికి సంబంధించి బాగా డెప్త్‌గా పోదలచుకోలేదు. ఈ రోజు వీరి డిపార్ట్‌మెంట్ కేవలం రిజిస్ట్రేషన్స్ చూసుకుంటున్నారు. క్రింది స్థాయిలో పొల్యూషన్ కంట్రోల్ సెంటర్స్ రాష్ట్ర వ్యాప్తంగా 450 సెంటర్స్ పెట్టమన్నారు. ఇవి ఏ రకంగా సర్టిఫికేట్స్ ఇస్తున్నాయని చెప్పడం ఎంత బాగుంటుందో చెబుతున్నాను. రు.100 పెడితే 20 సంవత్సరాలయిన వాహనాలకు సర్టిఫికేట్ లభిస్తుంది. వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం ఏమి చేస్తోంది? అటువంటి ఆలోచన ఏమీ లేదు. గ్రీన్ టాక్స్ వేయడం వల్ల వచ్చింది ఏమి చేస్తారని మేము అడగడం లేదు. ఈ పచ్చదనం పేరుతో వసూళ్లు పచ్చ ధనంగా ఇతరులకు ఉపయోగపడకుండా పొల్యూషన్ కంట్రోల్‌కి ఏ విధంగా ఉపయోగపడుతుంది? ఈ వాహనాలకు 7 సంవత్సరాలకుగాను ఇంత అని దాదాపు రు.5,000, రు.6,000 టాక్స్ వేస్తున్నారు. ఆ రు.10,000 ఓనర్‌ని ఖర్చు పెట్టి వాహనం రీ కండీషన్ చేయమని చెప్పమంటున్నాము. ఆ విధంగా పొల్యూషన్‌ని తగ్గించమనండి. దాని వల్ల సమాజానికి మనకూ లాభం ఉంటుంది. ఆ పేరుతో అమౌంట్ కలెక్ట్ చేసి నువ్వు ఎంతైనా చేసుకో, సుంకం కడితే చాలుఅనే విధంగా ప్రభుత్వ విధానం కనబడుతోంది. సుప్రీం కోర్ట్ ఏమి చెప్పిందో మాకు ఇంత వరకూ క్లారిటి లేదు. సుప్రీం కోర్ట్ కూడా డబ్బులంతా

వసూలు చేసుకొని పొల్యూషన్‌ని అలా చేయమని చెప్పిందని నేను అనుకోను. పొల్యూషన్‌ని నియంత్రించండని చెప్పిందని అనుకుంటున్నాను. ఒక వాహనాన్ని తప్పు చేసినప్పుడు పట్టుకున్న అధికారికి రొటీన్‌గా ఒకటిన్నర, రెండున్నరు సార్లు పెనాల్టీ అన్నప్పుడు ఆ మ్యాటర్ డిస్‌క్రీషనరీ పవర్ మీద హెరాస్‌మెంట్‌కి స్కోప్ లేదు. ప్రొవిషన్ రు.5,000 పెడితే రు.1,000 నుండి పెనాల్టీ వేస్తాను, మిగిలినది ఏమవుతుంది? మనం చేసే చర్చలో ఇటువంటి డిస్‌క్రీషనరీ పవర్స్ లేకుండా ట్రాన్స్‌పరెంట్‌గా రొటీన్‌గా పెడితే బాగుంటుందని మా సూచన, సలహా . దయచేసి మంత్రిగారు ముఖ్యంగా, ఈ డిపార్ట్‌మెంట్ ఈ రోజు రిజిస్ట్రేషన్ ఛార్జెస్, లైఫ్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. మళ్లీ సరీస్ ఛార్జెస్, ఇప్పుడు గ్రీన్ టాక్స్ ఆపైన ఛాలాన్స్, పెనాల్టీ ఈ రోజు ఇవన్నీ ధనాన్ని నింపుకోవడానికి చేసిందే తప్ప ప్రజలకు ఏ విధంగా సురక్షిత ప్రయాణం ఇస్తున్నామా, లేదా అనేది చూడాలి. హైస్కూల్ బస్సుల గురించి చూస్తున్నాము. అవి ఏ విధంగా వెళుతున్నాయి, యాక్సిడెంట్స్ అయినప్పుడు ఏదో అలా అయినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం కదిలి బస్సులు చెక్ చేయండి, కండీషన్‌లో ఉన్నాయాఅని చెక్ చేయడంతప్ప ఎంత ఘోరమైన యాక్సిడెంట్స్ అయినా కూడా కండీషన్‌లో ఉండడం లేదు. వీటి మీద దృష్టి పెట్టమని మంత్రిగారిని కోరాము. ఎన్‌ఫోర్స్‌మెంట్ అంటే రెవెన్యూ పెంచుకోమని కాదు. గ్రీన్ టాక్స్ ఇష్యూలో మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ కొమిరెడ్డి రాములుః ఉదయం మాట్లాడేటప్పుడు రోశయ్యగారు ఛెయిర్ వైపు చూశారు. తమరు ఆదేశాలిస్తే స్టడీ చేయమంటే స్టడీ టూర్ ఉంటుంది.

CHAIRMAN : Hon'ble Speaker should take a decision. Definitely, I will convey it to him.

SRI AKBARUDDIN OWAISI : Only one clarification. I have mentioned about the life tax . In Delhi, it is 3%. I was reading a Telugu news paper. In that, it was written. I just want to know once again as to whether it is 3% or it is more.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారంగా ఢిల్లీలో 8 శాతం, కర్ణాటకలో 7 శాతం, మహారాష్ట్రలో 9 శాతం, తమిళనాడులో 7 శాతం ఉంది. ఢిల్లీలో 8 శాతం ఉంది.

రా.7.10

అధ్యక్షా, ఇప్పుడు కేశవ్‌గారు అన్నారు–ఎన్‌ఫోర్స్‌మెంట్ సక్రమంగా , చిత్తశుద్ధితో అమలు చేయమని. వారు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తాము. రాష్ట్రంలో జరుగుతున్న యాక్సిడెంట్లను నివారించడానికి, ప్రజల్లో అవగాహన కల్పించడానికి గాను యూజర్ ఛార్జీల నుండి వసూలు చేసిన మొత్తాన్ని రోడ్ సేఫ్టీ కోసం ఖర్చు పెడుతున్నాము. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో "సఫర్ " ప్రోగ్రామ్ తీసుకున్నది. ఈ కార్యక్రమ నిర్వహణ కొరకు గాను భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌కు పది కోట్ల రూ.లను యూజర్స్ ఛార్జీల నుండి బదిలీ చేశాము. యాక్సిడెంట్ల విషయాన్ని చూస్తే, గత మూడు సంవత్సరాలుగా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఈ సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకునే మన ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం సఫర్ అనే ప్రోగ్రామ్ స్టార్ట్ చేశారు. దాని కొరకు ఈ పది కోట్ల రూ.లను ఖర్చు పెడుతున్నాము.

గౌ.సభ్యులు వ్యక్తం చేసిన డౌట్స్ అన్నీ క్లియర్ చేశానని అనుకుంటున్నాను. కాబట్టి బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No. 6 of 2006) promulgated by the Governor on 25th May, 2006."

(PAUSE)

The motion was negatived and the Statutory Resolution was lost.

Now, the question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSE - 2**

CHAIRMAN: I shall now put the clauses to vote. There is no amendment to Clause 2.

The question is:

"That Clause 2 does stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

Non Officil Amendment for Clause - 3

CHAIRMAN: There is one non-official amendment to Clause 3.

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

"That as sub clause (3) of Clause 3 add "If any individual vehicle or group of vehicles run by either individual or by organization continue to misuse the vehicle for purposes other than intended and codified and received punishment for violation, such vehicles will be confiscated without any notice."

CHAIRMAN: Motion move. The question is:

"That as sub clause (3) of Clause 3 add "If any individual vehicle or group of vehicles run by either individual or by organization continue to misuse the vehicle for purposes other than intended and codified and received punishment for violation, such vehicles will be confiscated without any notice."

(PAUSE)

The Motion was negatived and the Amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

<u>Clauses 4 to 8, Clause 1 - Enacting Formula and Long Title</u>

CHAIRMAN: There are no amendments to Clauses 4 to 8, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 4 to 8, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 4 to 8, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill."

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR COOPERATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 7. 2006, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.21) (ఆమోదించడమైనది)

SRI KONERU RANGA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2006 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ బిల్లు అందరికీ ఆమోదయోగ్యమైనదే. 1975లో చేసినటువంటి చట్టం ప్రకారం ఈవేళ అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాలో మనం డెవలప్‌మెంట్ ట్యాక్సెస్ వసూలు చేస్తున్నాము. తమరికి తెలుసు, గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఈనాడు అర్బన్ ఏరియాల్లో వసతులు కల్పించవలసి ఉంది. అవసరాలు కూడా చాలా ఎక్కువుగా ఉన్నాయి. అందుచేత, ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో ఈ డెవలప్‌మెంట్ ట్యాక్సెస్ పది సంవత్సరాల నాటివి కాకుండా, ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితుల్లో మనం పెంచుకోవాలని, infrastructure అవసరం ఉందని భావిస్తున్నాము. ఈనాడు స్థలాల ధరలు విపరీతంగా పెరిగాయి, విలువలు పెరిగాయి, వాటికి అనుగుణంగా ఈవేళ ఈ డెవలప్‌మెంట్ ట్యాక్సెస్ పెంచుకోవలసిన అవసరం ఏర్పడింది కాబట్టి అర్బన్ ఏరియాల్లో చ.గజానికి ల్యాండ్ డెవలప్‌మెంట్‌గా రూ. 300, బిల్డింగ్ డెవలప్‌మెంట్‌గా రూ. 125 లు చొప్పున పెంచేందుకు ప్రొవిజన్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వమని కోరుతూ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. దానిని ఆమోదించవలసిందిగా గౌ.సభ్యులందర్నీ అభ్యర్థిస్తున్నాను. ఈ రోజు ఉన్న పరిస్థితులకనుగుణంగా అర్బన్ ఏరియాల్లో డెవలప్ చేయడానికి అవకాశం కల్పించవలసిందిగా తమరి ద్వారా గౌ.సభ్యుల్ని కోరుతున్నాను.

CHAIRMAN : It is a very small amendment.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, గౌ.పురపాలక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లు చాలా చిన్నది, సాధారణమైనదిగా కనపడుతోంది. కాని దీని ద్వారా ఉద్దేశించినటువంటి లక్ష్యం మాత్రం పట్టణ ప్రాంత ప్రజలపైన పెద్ద భారం మోపేదిగా కనపడుతోంది. ఆ విధంగా కనపడటమే కాకుండా వాస్తవంగా కూడా అనుభవంలో ప్రజలు బాధపడుతున్నారు. అర్బన్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలను మనం సృష్టించడంతోపాటు మనందరికీ తెలియంది కాదు, పురపాలక సంఘాలు కూడా ఉన్నాయి. చిన్న చిన్న గ్రామ పంచాయితీలు మొదలుపెడితే, పెద్ద పెద్ద పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు కూడా ఉన్నాయి. కార్పొరేషన్‌లాంటి సంస్థలు ఉన్న చోటనే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు కూడా వచ్చాయి. ఈ ద్వంద్వ పరిపాలన అనండి, ద్వంద్వ పన్ను విధానం అనండి, ఇవన్నీ కూడా ఆ పట్టణాభివృద్ధి కొరకు, పట్టణ వాసులు బాగా పెరిగిపోతున్న దృష్ట్యా, విస్తృతంగా, విశాలంగా పెరిగిపోతున్న దృష్ట్యా, వాటి అభివృద్ధిని లక్షించినవే, ఉద్దేశిరిచినవే. దీంట్లో ఎలాంటి సందేహం లేదు. కాని గత కొన్ని సంవత్సరాల అనుభవం చూస్తే, ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలపైన అధికారం గాని, దాని ఆదాయాన్ని కాని బాగా స్వీకరించి, సద్వినియోగం చేసి, విపరీతంగా పెరిగిపోతున్న పట్టణ ప్రాంతాల గురించి మీకు చెప్పనక్కర్లేదు. ప్రతి అయిదు సంవత్సరాలకు అంచనా కనుక వేస్తే, ఉదాహరణకు 1943-44లో హైదరాబాద్‌కు మొట్టమొదటిసారిగా ఒక విద్యార్థిగా నేను వచ్చినపుడు అప్పటి జనాభా నాలుగు, అయిదు లక్షలు ఉంది. ఈవేళ 75 లక్షలు. మరో అయిదు సంవత్సరాల్లో కోటి జనాభా దాటిపోయే పరిస్థితిలో ఉన్నాము. కాబట్టి చాలా త్వర త్వరగా పట్టణాలు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రజలు ఉపాధి కొరకు, ఉద్యోగాల కొరకు వాణిజ్య వ్యాపారం కొరకు పట్టణ ప్రాంతాలకు వలస వస్తున్నారు. ఈ విధంగా పెరిగిపోతున్న పట్టణ ప్రాంతాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వాటిని సక్రమంగా తీర్చి, ప్రపంచ వ్యాపిత పట్టణాల స్థాయిని దృష్టిలో పెట్టుకుని, పట్టణాల్లో వచ్చిన ప్రత్యేక సమస్యల్ని బాగా అర్థం చేసుకుని, తగిన విధంగా పట్టణ అభివృద్ధి చేయడం కొరకు ఉద్దేశించిబడినటువంటివి అర్బన్ డెవలప్‌మెంట్ సంస్థలు . పురపాలక సంఘాలకు, కార్పొరేషన్లకు స్వతహాగా ఉండే విధులతోపాటు, పట్టణాల్లో అదనపు అలంకారాలను,ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడం కోసం కాని, అదే విధంగా Fly overs గాని, రోడ్లు కాని, బ్రిడ్జిలు గాని, గ్రీన్‌బెల్టు గాని తయారుచేసి, పట్టణ ప్రాంతాలను

అందంగా తీర్చిదిద్దడం కోసం ఏర్పడినవి పట్టణాభివృద్ధి సంస్థలు. హైదరాబాద్ పట్టణానికి సంబంధించి అయిదు, పది సంవత్సరాల కిందట సైబరాబాద్ కూడా ఏర్పాటు చేసుకున్నాము. ఇదంతా హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మాత్రమే జరుగుతున్నది. అయితే పాత హైదరాబాద్ మాత్రం అలాగే ఉంది. 50 సంవత్సరాల కిందట పాత హైదరాబాద్ నగరం ఎలా ఉందో, దాదాపు 75 శాతం పాత హైదరాబాద్ పట్టణం , 30,40,50 ఏళ్ల కిందట ఉన్న దాని కంటే కొత్తగా అలంకారం గాని, అందం గాని, పరిశుభ్రత గాని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం గాని, ఉన్న దాని కంటే కొత్త అందం గాని, అలంకారం గాని ఎక్కడా ఏ మాత్రం కనపడటం లేదు.పరిశుభ్రత సరిగా లేదు. ఏ మాత్రం కనపడినా అది పురపాలక సంఘాలు చేసిన పరిశుభ్రత తప్ప, అది కూడా తగినంతగా లేదు. పరిశుభ్రత లేదు. ఇక ఇతర పట్టణాల గురించి తెలుసుకుంటే అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసుకున్నాము.

రా.7.20

తర్వాత పట్టణాభివృద్ధి సంస్థ నేర్పాటు చేసుకున్నాము. పట్టణాభివృద్ధి సంస్థల ద్వారా సాధించిన అభివృద్ధి ప్రత్యేకించి చెప్పుకోదగినదిగా లేదు. ప్రత్యేకంగా ప్రజలు, అందులోనూ మధ్యతరగతి, లోయర్ మిడిల్ క్లాసు వారు ఎక్కువగా పట్టణాలకు వస్తున్నారు. వచ్చి స్థలాలను ఉపయోగించుకుని ఇళ్లు కట్టుకుంటున్నారు. వాళ్లకు పర్మిషను రావాలంటే హుడా సంస్థలలో తీసుకోవాలి. పర్మిషన్సు కొరకు అప్లయి చేసుకుంటే ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో ఉన్న లంచగొండితనం ఈ సంస్థలలో కూడా బాగా చోటు చేసుకుంది. గూడు కట్టుకుని ఉంది. లెక్కలు రాయడంలో గాని, అంచనాలు వేయడంలో గాని, పెంచడంలో గాని, తగ్గించడంలో గాని మీరెన్ని సిద్ధాంతాలు ఇక్కడ చెప్పినా ఆచరణలో మాత్రం అక్కడ లంచగొండితనం రాజ్యం ఏలుతోంది తప్ప, వాస్తవంగా రావలసిన ఆదాయం, రాబడి రావడం లేదు. రాబట్టే ప్రయత్నాలు లేవు. పరిస్థితి నేను మనవి చేస్తున్నాను తప్ప సూత్రబద్ధంగా వ్యతిరేకించవలసిన అవసరం లేదు. కాని ఆచరణలో హుడా సంస్థల నిర్వాకం చూస్తే రాష్ట్ర, దేశ ప్రజలకు సంతృప్తిగా లేదు. ఇలాంటి పరిస్థితులలో మీరు అమాంతం రూ.125 నుంచి ఒక మీటరుకు రూ.300 వరకు పోవచ్చునని చెప్పారు. పోవాలని లేదని మంత్రి గారు చెప్పారు, బాగానే ఉంది. పోవడానికి అవకాశం ఉంది. అలాగే రూ.40 నుంచి బిల్డింగ్సుకు చదరపు గజానికి రూ.125కు పెంచే ఆస్కారం కల్పించారు. ఉన్న పరిస్థితులలో మీరు లెక్క చెప్పారా? బిల్లును సభ ముందు పెట్టేటప్పుడు కొంచెం హోం వర్కు చేయాలి డిపార్టుమెంటు వారు. హుడా సంస్థలలో ఎన్ని సంవత్సరాలకు ఎంత ఆదాయం వస్తోంది? ఏ రేటులో వస్తోంది? ఎంత పెంచుతూ వచ్చారు? ఇప్పుడు రూ.75 ఉన్నది, చట్టం మొదలు పెట్టినపుడు రూ.10 లేక 15 ఉండవచ్చు. క్రమక్రమంగా ఎన్ని సంవత్సరాలకు ఏ మేరకు పెంచుతూ వచ్చారు? వాటి వల్ల లాభాలు ఏమిటి? ఖర్చులు ఏమిటి? వాళ్ల రిపోర్టులో ఉండవచ్చును, అది వేరు. బిల్లును ప్రవేశపెట్టినపుడు శాసన సభ ఆమోదం పొందవలసిన పరిస్థితులలో తగిన సమాచారం, ప్రత్యేక వివరాలు ఇవ్వాలి. ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్సు చెప్పడం మాత్రమే కాదు. సవివరమైన పత్రాన్ని శాసన సభ ముందు పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఈవేళ పన్నులు పెంచడానికి ఆస్కారం ఇస్తున్నాము. దీని వల్ల రాష్ట్ర ప్రజలందరి మీద భారం పడుతోంది. వాళ్లకు సమాధానం చెప్పుకోవాలి. కన్విన్సు చేయాలి. విశ్వాసం లోకి తీసుకోవాలి. మీరు మంచి కార్యక్రమాలు అనుభవించడానికి, సౌఖ్యాలు అనుభవించడానికి అదనపు డబ్బు అవసరం కాబట్టి ఆ అవసరాలు ఏమిటో వివరించవలసిన అవసరం ఉంది. అది బిల్లులో లేదు. వేరే పత్రం కూడా ఏమీ ఇవ్వలేదు. నేను మనవి చేసేది, ప్రభుత్వాన్ని తొందరపడి, ఈ చట్టాన్ని ప్రజల యొక్క విశ్వాసాన్ని చూరగొనకుండా, మనం సాధించిన విజయాన్ని చెప్పకుండా చేయకూడదు. అందులోనూ, ఇది చట్ట సభ విషయం. లీగల్ డిపార్టుమెంటు ఎలా

సమర్థించిందో అర్థం కాదు. చట్టం చేసేటప్పుడు, పన్ను విధించేటప్పుడు, ఆ ఆస్కారాన్ని రూపొందించేటప్పుడు దానిని రూల్సు కింద గాని, ప్రభుత్వ నిర్ణయం కింద గాని, సబార్డినేట్ లెజిస్లేషన్ కింద గాని పెట్టి చేసుకోవడం ధర్మం కాదు. న్యాయశాస్త్రం ఒప్పుకునేది కాదు. చట్టం చేసేటప్పుడు, పన్ను విధించేటప్పుడు, తప్పకుండా ఎమెండుమెంటు తీసుకురండి. తెచ్చి జత పరచండి. ఆ విధంగా నిర్దుష్టమైన పన్ను విధించే పద్ధతిని ప్రవేశపెట్టాలే గాని ఇంత పెద్ద గ్యాప్‌తో రూ.300 వరకూ చేసుకోవచ్చునని అంటే, ఎవరు ఎంతైనా ఈ విధంగా చేసుకోవచ్చునని అంటే, సెక్రటరీ గారికి ఇష్టం ఉంటే ఒక లాగు, లేకుంటే ఒకలాగు వారి ఇష్టాయిష్టాలకు వదలిపెట్టే పద్ధతి చట్ట సమ్మతం కాదు. అందుకొరకు ఒక నిర్దుష్టమైన పద్ధతిలో ఆచరణలో సాధించడానికి ప్రయత్నించాలి. రూ.125 నుంచి రూ.150 చేద్దాము. ఒక 5 సంవత్సరాల తర్వాత దానిని రూ.200 చేయవచ్చు. ఆ తర్వాత 10 సంవత్సరాలు. క్రమక్రమంగా ప్రజల శక్తిసామర్థ్యాలను దృష్టిలో పెట్టుకుని, అవసరాన్ని గమనించి, విజయాన్ని చెప్పి, చట్టాన్ని సవరించాలే గాని రూ.300 పెంచుకునే అధికారం ఇస్తామంటే అది ఆమ్నీబస్ చట్టంగా రాజ్యాంగం ఒప్పుకునేది కాదు. కోర్టులు కూడా ఒప్పుకునేది కాదు.

సూత్రబద్ధంగా ఈనాటి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పెర్ఫార్మెన్సు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. పైగా మధ్య తరగతి, చిన్న తరగతి ప్రజల మీద వేకెంట్ ల్యాండ్ యాక్టు ద్వారా మునిసిపాలిటీలలో వసూలు చేస్తారు. మళ్లీ మీరు పర్మిషన్సు పేరుతో వసూలు చేస్తామంటే రెండు రకాల పన్నులు విధించే పద్ధతి వల్ల ప్రజల మీద మోయలేని భారం పడుతుంది. ఆ భారం జస్టిఫై చేసుకోడానికి, ఆచరణలో మీ వద్ద, ప్రభుత్వం సమాచారం ఇవ్వలేదు కాబట్టి, ప్రజల అభిప్రాయానికి ఇది వ్యతిరేకంగా కనిపిస్తోంది కాబట్టి, సూత్రబద్ధం కాదు కాబట్టి, ఇలాంటి రెండు గుత్త పద్ధతులలో చట్టాన్ని చేయడాన్ని వ్యతిరేకిస్తూ, దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రాజేశ్వర రావు గారు చాలా వివరంగా చెప్పారు. నేను అంత వివరంగా చెప్పను గానీ, రెండు మూడు క్లారిఫికేషన్సు మంత్రి గారిని అడగాల్సిన అవసరం ఉంది.

ఒకటి, హుడా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేస్తోందా లేక వ్యాపారం చేస్తోందా? వ్యాపారం చేసే పద్ధతులలో ఉంటే దానికి కోకొల్లలుగా రింగు రోడ్డు వంటి చోట్ల నోటీసులు ఇవ్వడం, వాటిని ఉపసంహరించుకోవడం, ప్లాట్సు ఆక్యుపై చేసుకోవడం దీనికి ఉదాహరణ. ఇది చట్టంలో ఎక్కడైనా పర్మిట్ చేశామా? పోనీ ఈ బిల్లులో అయినా దీనితో వ్యాపారం చేసుకునే మాట పెట్టేసి ఉంటే బాగుండేదేమో. హుడా అభివృద్ధి సంస్థా? లేక వ్యాపార సంస్థా? క్లారిఫై చేయండి. హుడాకు సంబంధించి వైజాగ్ చూసినా మరొక చోట చూసినా హైదరాబాదుతో సహా ఎంత డబ్బు వసూలు చేస్తున్నారు? ఎంత ప్రజలకు ఖర్చు చేస్తున్నారు? వృధాగా పోయే ఖర్చు ఎక్కువ ఉంది. ఎవరి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు? మీరు అనుకునే వెస్టరన్ కంట్రీస్‌లో కూడా ఖచ్చితంగా ఎమినిటీస్ ఇస్తారు. కాని దోమలకు సరిపోయే మందు కొట్టలేని పరిస్థితి హుడా ఏరియాలలోనే ఉంది. మరి డబ్బు లేకనా? మీ ఫైనాన్షియల్ స్టేటస్ ఏమిటి? సంవత్సరానికి వస్తున్న డబ్బు ఎంత? ఏ ఏ మురికివాడలకు ఎంత ఖర్చు చేస్తున్నారు? సంక్షేమ రాజ్యంగా చేయాలనుకుంటే, మరి హైదరాబాదుకు వస్తే కొద్దోగొప్పో సౌకర్యాలు వస్తాయని, పేదవాడు పట్టణానికి వస్తున్నాడు. వాడికి సంబంధించి మీరు ఇచ్చింది ఏమిటి? వారు శ్రమ ధార పోస్తున్నారు. వారికి మీ షెల్టర్సు ఉన్నాయా? ఇవన్నీ కూడా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ఫ్లైఓవర్సు, గ్రీన్‌బెల్ట్సు, ఉద్యానవనాలు విషయానికొస్తే, గతంలో చంద్రబాబు గారి టైములో ఫ్లైఓవర్సు వరల్డు బ్యాంకు అప్పు అనుకునేది, తీరా లోతులో కెళ్లి చూస్తే అది హుడా వాళ్ల డబ్బులే.

అప్పటి నుంచి కట్టుకు వస్తున్నారు కదా, మరి ఇప్పుడెందుకు? ఈ రేటు పెంచుకోవడం కోసమా? దీనిని లీగలైజ్ చేయడానికా?

ఇది చిన్న బిల్లు అన్నారు. పెద్దాయన అంటే గౌరవం. ఇంత పెద్ద రహస్యం ఉంది దీనిలో. మీరు వేస్తున్న ఛార్జీలకు సంబంధించిన వివరాలు చెప్పాలి.

ఒకటే మాట మనవి చేస్తాను. యాభై రూపాయల మేత తిని 25 రూపాయల పాలిస్తే ఆ పశువుని ఎవరూ ఉంచుకోరు. కోత కోసం కసాయి వాడికి అమ్మేస్తారు. మీ హుడాకు సంబంధించి, అభివృద్ధికి సంబంధించి పౌరుల నుంచి వసూలు చేసే దానికంటే వ్యాపారం చేసి, బెదిరించి కోట్లాది రూపాయలు పేదల కోసం ఖర్చు చేయకపోతే పాడిగేదెలా అయింది హుడా. దానిని అర్థం చేసుకుని ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపితే అక్కడ చర్చించి, వ్యాపారం చేస్తోందో, అభివృద్ధి చేస్తోందో తెలుస్తుందని, అది మంచిదని మా అభిప్రాయం.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చిన్న బిల్లు అన్నారు, ఒక పేజీ ఉంది. మూడు నాలుగు వాక్యాలున్నాయి. సమస్య ఏమిటంటే కనబడేది రూ.300 చదరపు మీటరుకు అనుకుంటున్నాము. అభివృద్ధికి సంబంధించి రూ.125 అంటున్నారు, కాని అది కోట్లాది రూపాయలు అవుతాయి. చూస్తే గజానికి రూ.300, రూ. 120. కాని కోట్లు అవుతాయి. ఏదైనా దీనికి సంబంధించిన యాక్టివిటీస్ ఈ హుడా ఆధ్వర్యంలో ఎంత? ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు కనీసం 3 సంవత్సరాల ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్, అసలు డెవలప్‌మెంట్ ఛార్జీల కింద ఎంత అవుతోంది మనకు తెలియవలసిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నాను.
రా . 7 .30

ఈ బిల్లు పెట్టినపుడు, ఈ డెవలప్‌మెంటు చార్జీల క్రింద భూమి అభివృద్ధి విషయంలో ప్రతి చదరపు మీటరుకు రు 300 లు, భవన అభివృద్ధి విషయంలో ప్రతి చదరపు మీటరుకు రు 160 లు అన్నారు . గతంలో రు 125లు భూమి అభివృద్ధికి, భవన అభివృద్ధికి రు 40 లు అన్నారు . ఇప్పటివరకు సంవత్సరానికి ఎంత కలక్షన్ అయింది ? ఫైనాన్స్ స్టేట్‌మెంట్ ఇస్తే బాగుండేదని నా యొక్క అభిప్రాయం .

ఛైర్మన్ ః స్టేట్‌మెంట్ తీసుకుందాం .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః దీనికి సంబంధించి కలక్ట్ చేస్తున్న ట్యాక్సెస్ ద్వారా సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చడం, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న పరిస్థితి మనం చూస్తున్నాము . హైదరాబాద్ సిటి మెయిన్ రోడ్స్ చూస్తే బ్రహ్మాండంగా క్లీన్ సిటీగా కనిపించినా, సుందరమైన నగరంగా మనకు కనిపించినా, చిన్న చిన్న బస్తీలకు వెళితే చాలా గందరగోళంగా కంపు కొడుతున్న పరిస్థితి ఉంది . ట్యాక్సెస్ కలక్షన్ చేయాల్సిన అవసరం ఉంది . కాని ఒకేసారి మూడు నాలుగు రెట్లు పెంచిన పరిస్థితి ఉంది . రు 40 నుండి రు . 120 లకు, రు . 120 నుండి రు . 300 లకు పెంచడం ఇది చాలా ఎక్కువగా ఉందని అభిప్రాయపడుతున్నాను . ఫైనాన్స్ స్టేట్‌మెంట్ ప్రస్తుతం లేదు కాబట్టి దీనిని మరింత అధ్యయనం చేస్తే మంచిదని అనుకుంటున్నాను,.. ఆదరా బాదరా తొందరపడి ఆమోదింప చేసుకోవడం సబబు కాదని సిపి ఐ పార్టీ తరఫున అభిప్రాయపడుతున్నాము . పట్టణ అభివృద్ధికి సంబంధించి ట్రాఫిక్

మెరుగుపరచడం, వసతులు, ఫ్లై ఓవర్లు, వంతెనలు, ఉద్యానవనాలు, దీని మొటో ప్రధానమైన లక్ష్యమే అది . ఇది నెరవేర్చడంలో దీనికి సంబంధించిన ఇప్పటివరకు ఏమిచేస్తున్నారు, కొంత స్టేట్‌మెంట్ వర్కవుట్ చేసి ఇస్తే బాగుండేదని , దీనిని సెలక్ట్ కమిటీకి పంపాలనీ, తరువాత ఆమోదానికి పెడితే బాగుంటుందని నేను ప్రభుత్వాని కోరుతున్నాను .

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ (విశాఖపట్టణం – 1 ) ః అధ్యక్షా, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కోనేరు రంగారావుగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు, నగరాభివృద్ధి సంస్థలకు అదనపు వనరులు చేకూర్చి, అభివృద్ధి పథకాలకు, మౌలిక సదుపాయాలు చేకూర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను . ఈ డెవలప్‌మెంట్ చార్జీలు ఎక్కువగా రియల్ ఎస్టేట్ డెవలపర్స్ చెల్లిస్తున్నారు కాబట్టి సామాన్యప్రజలకు ఏమాత్రం భారం కాదు . ముఖ్యంగా విశాఖ నగర అభివృద్ధి సంస్థలకు సంబంధించినంతవరకు అక్కడ అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నది . ముఖ్యంగా బలహీన వర్గాలకు, మధ్య తరగతి కుటుంబీకులకు పెద్దఎత్తున హౌసింగ్ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి . ఆ నిర్మాణ కార్యక్రమాలలో రోడ్స్‌గానీ, డ్రైనేజ్ గానీ మౌలిక సదుపాయాలు కల్పించే పరిస్థితి ఏర్పడింది . అలాగే విశాఖపట్టణం శరవేగంగా అభివృద్ధి చెందేనగరంగా, దానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకునే పరిస్థితిలో ఈ రోజు ఉంది . ముఖ్యంగా ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు బాధ్యతలు స్వీకరించిన తరువాత మాస్టర్‌ప్లాన్‌ను 2021 వరకు ఆమోదించి విశాఖపట్టణంలో జనాభా పెరుగుతున్నది, అవసరాలు పెరుగుతున్నాయి, వాళ్లకు కావలసిన మౌలిక సదుపాయాలు పెంచాల్సిన అవసరం ఉందని భావించి, ముఖ్యమంత్రిగారు దానిపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించినందున, గ్రేటర్ విశాఖ కార్పొరేషన్‌గా కూడా రూపాంతరం చెందింది . ఒకవైపు ఈ నగరాభివృద్ధి సంస్థలో అనకాపల్లి మునిసిపాలిటీ ఉంది . భీమునిపట్నం మునిసిపాలిటీ వుంది, విజయనగరం పురపాలక సంస్థ , అనేక పంచాయతీలు, మండలాలు ఉన్నాయి, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని నగరాభివృద్ధి సంస్థ పెద్దఎత్తున కొన్ని మెగా ప్రాజెక్టులు స్వీకరించింది . ముఖ్యంగా రోడ్ నిర్మాణం, అక్కడ బీచ్ రోడ్ ఉంది, పర్యాటక సంస్థ ఈ రోజు అభివృద్ధి చెందవలసి ఉంది . ఇతర ప్రాంతాల నుండి చాలామంది పర్యాటకులు అక్కడకు వస్తున్నారు . అందువలన వుడా, ఆర్ అండ్ బి కలిసి రు 60 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది . ఇవి కాక కైలాస గిరి హిల్స్, వుడా పార్కు, ఇతర పర్యాటక స్థలాలను కూడా అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని నేను హృదయ పూర్వకంగా చెబుతున్నాను . ఈ జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ నుండి 15 వేల ఇండ్లు కట్టాలనే నిర్ణయం, కేంద్రప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రిగారు విశాఖ నగరానికి ఇచ్చారు . దానికి కావలసిన కార్యక్రమం చేయడానికి ఈ 16 వేల ఇండ్లు కట్టే కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతుంటే, వాటికి మౌలిక సదుపాయాలు కల్పించాలంటే డెవలప్‌మెంట్ చార్జీలు తీసుకోవాలి . పేదవారికి ఇచ్చే ఇండ్లు కాబట్టి డెవలప్‌మెంట్ చార్జీలు ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయడానికి ఉపయోగపడుతుంది . ఏది ఏమైనా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఈ చార్జీలు పెంచింది తప్ప వేరే ఉద్దేశ్యంతో కాదని చెబుతూ, ఈ బిల్‌ను నేను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను .

ఛైర్మన్ ః గౌరవసభ్యులకు ద్రోణంరాజు శ్రీనివాస్‌గారి మేడిన్ స్పీచ్ ఇది . So, I request all of you to applaud him. Let us hope that he will become a great Parliamentarian.

( చప్పట్లు )

శ్రీ జి . కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఈ బిల్ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది . ఈ రోజు 50 శాతం పైన చార్జీలు పెంచారు . ఇప్పటికే ప్రజులు హైదరాబాద్ లాంటి నగరాలలో ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఉంది . మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగస్థులు గాని, కార్మికులు గానీ ఈరోజు స్వంత ఇల్లు అనే ఆలోచన కలలో కూడా వూహించలేని పరిస్థితి హైదరాబాద్‌లో ఉంది . ఇటువంటి హుడాకు ధరలు పెంచే అధికారం ఇప్పుడు చట్టం ద్వారా ఇస్తున్నాము . ఈ హుడా హైదరాబాద్ నగరంలో కృత్రిమంగా ధరలు పెంచి మధ్య తరగతి, పేదప్రజల నడ్డి విరుస్తున్నది . అటువంటి హుడాకు 50 శాతం పైన ల్యాండ్ చార్జీలు, బిల్డింగు చార్జీలు పెంచే అవకాశం మనం కల్పించడం అన్యాయం . ఇప్పటికే భూముల ధరలు పెరిగాయి . హుడా విపరీతంగా 2000 పర్సంట్ పైన భూముల ధరలు పెంచింది . సిమెంటు, స్టీలు, ఇటికలు, ఇసుక, కలప, రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయి, బెట్టర్‌మెంట్ చార్జీలు పెరిగాయి . విద్యుత్ కనెక్షన్, డ్రింకింగ్ వాటర్ కనెక్షన్ తీసుకోవాలంటే ఆ చార్జీలు కూడా విపరీతంగా పెరిగాయి . జిల్లా కలక్టరు దగ్గర ఎన్‌వోసీ తీసుకోవాలంటే దాని చార్జీలు పెరిగాయి . ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కూడా పెరిగి మధ్యతరగతి ప్రజలు , హుడా నిర్వాకం కారణంగా ఇండ్లు కట్టుకోలేని పరిస్థితి ఉంది . ఇంకా ఈ రకంగా ధరలు పెంచే అవకాశం ఈ చట్టం ద్వారా కల్పించిడం న్యాయసమ్మతం కాదు . ప్రభుత్వం ఈ విషయం ఆలోచన చేసి ఈ బిల్‌ను ఉపసంహరించుకోవాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఈరోజు ఈ భూముల ధరలు ఏదయితే పెరిగాయో, రేపు చర్చకు వస్తుంది, రేపు డీటెయిల్డ్‌గా మాట్లాడుతాము గానీ , హుడా ఈ రోజు హైదరాబాద్‌లో ఒక వ్యాపారసంస్థగా, ఒక అభివృద్ధి చెందిన సంస్థగా కాదు వ్యాపార సంస్థగా హుడా వ్యవహరిస్తున్నది . దీనిపైన మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది . ఇది న్యాయ సమ్మతం కాదు కాబట్టి దీనిని ఉపసంహరించుకోవాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను .

రా.7.40

SRI KOMIREDDI RAMULU: Sir, I welcome the Bill introduced by the Hon'ble Minister for Municipal Administration Sri Koneru Rangarao garu. I will fully support all the clauses in the Bill.

Sir, I have a small submission. Sri Khader Ali Khan is a Lawyer. He was the Standing Council for Municipal Corporations. Rs. 6.00 lakhs was due to him towards his legal fees. He met with an accident. The Chairman may please direct the Hon'ble Minister to pay him within the next three to four days because he is in dire need of money.

CHAIRMAN: You can make a personal representation to the Hon'ble Minister.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, పెద్దలు రాజేశ్వర రావు గారు, వెంకట రెడ్డి గారు, ద్రోణంరాజు శ్రీనివాస్ గారు, కొమిరెడ్డి రాములు గారు ఇంకా చాలా మంది పెద్దలు దీని మీద మాట్లాడారు. పెద్దలు రాజేశ్వర రావు గారు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా నేను చెప్పదలచుకున్నది, మేము డవలప్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేయడానికి బిల్లు పెడుతున్నామే కాని, టాక్సులు వేయడానికి కాదు. రెండోది, మేము ప్రొవిజన్ అడుగుతున్నామే తప్ప ఈ రోజునే రు.300, రు.125 చొప్పున రేట్లు ఫిక్స్ చేయడం లేదు.

పరిస్థితులను బట్టి, అవసరాలను బట్టి ఇందులో కొంత మేరకు సీలింగ్ పెట్టి ఆ మేరకు, ఆ పరిధి లోపునే పెంచుకోవచ్చుననే ఉద్దేశ్యంతో అడుగుతున్నాము.

అంతే తప్ప, ఈ రోజున ఈ బిల్లు పాస్ కాగానే ప్రజల దగ్గర నుంచి డబ్బు వసూలు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. రాజేశ్వర రావు గారు మాట్లాడుతూ అసలు ఈ అర్బన్ డవలప్‌మెంట్ వల్ల ఏమీ ప్రయోజనం జరగడం లేదు, ఎటువంటి కార్యక్రమాలనూ చేయడం లేదని అన్నారు, అది సరి కాదని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఏ డవలప్‌మెంట్ జరగాలన్నా, మాస్టర్ ప్లాన్ అవసరం, ఆ మాస్టర్ ప్లాన్ అప్రూవ్ చేయబడకపోతే ఏ పనులూ కావు, అందుచేత మాస్టర్ ప్లాన్‌ను అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఆమోదించిన మేరకే కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తమ ద్వారా సభకూ, గౌరవ సభ్యులకూ తెలియజేస్తున్నాను.

అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఫ్లై ఓవర్లు బ్రిడ్జెస్‌ను కాని, గ్రీన్ బెల్ట్‌లు కాని, పార్కులు కాని ఇంకా ఒక పట్టణానికి అవసరమైన అభివృద్ధిని మొత్తం చేయడం జరుగుతుంది. ఆ విషయాన్ని గౌరవ సభ్యులు విస్మరించకూడదని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకూ ఎంత వసూలు చేసారు, దాంతో ఏమి చేసారని అడిగారు. ఇప్పటి వరకూ హుడా వారు రు.100 కోట్లు వసూలు చేసి ఖర్చు పెట్టారు. 2002, 2003, 2004 సంవత్సరాలలో రు.21.40 కోట్లను వసూలు చేసి ఖర్చు పెట్టారు. 2004-05 లో హుడా వారు రు.23.69 కోట్లు వసూలు చేసి ఖర్చు పెట్టారు. అట్లాగే రు.2005-06 లో రు.31.73 కోట్లు వసూలు చేసి ఖర్చు పెట్టారు. ఇందులో భాగంగా కులీ కుతుబ్‌షా ప్రాజక్ట్ అభివృద్ధికి దాదాపు రు.20 కోట్లను అప్పుగా ఇవ్వడం కూడా జరిగింది, అక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.

విశాఖపట్నంలో ' వుడా ' 2003-04 లో రు.2.92 కోట్లను, 2004-05 లో రు.2.45 కోట్లను, 2005-06లో 2.80 కోట్లను వసూలు చేసి ఖర్చు పెట్టారు. విజయవాడలో రు.2.78 కోట్లను 2003-04లోనూ, 2004-05లో రు.2.91 కోట్లను, 2005-06లో రు. 5.17 కోట్లను వసూలు చేసి ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు పెట్టారు. తిరుపతిలో 2003-04లో రు.64 లక్షలు, 2004-05లో రు.1.56 కోట్లు, 2005-06లో 1.53 కోట్లు వసూలు చేసి ఖర్చు పెట్టడం జరిగింది. వరంగల్లులో 2003-04లో రు.1.53 కోట్లు, 2004-05లో రు.1.70 కోట్లు, 2005-06లో రు.2.93 కోట్లను వసూలు చేసి ఖర్చు పెట్టడం జరిగింది. డబ్బును వసూలు చేయడం వల్లనే ఆ విధంగా ఖర్చు పెట్టడం జరిగింది.

మన రాష్ట్రంలో వున్న ఈ అభివృద్ధి ఛార్జెస్‌ను పొరుగు రాష్ట్రాలతో పోల్చి చూసినట్లయితే చాలా తక్కువగా వున్నాయి. ల్యాండ్ డవలప్‌మెంట్ మరియు బిల్డింగ్ డవలప్‌మెంట్ ఛార్జెస్ హర్యానాలో రు.1200, రు.1800 గా వున్నాయి. కర్నాటక రాష్ట్రంలో రు.150, రు.300 గా వున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో రు.200, రు.500 గా వున్నాయి. అందువల్ల నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది పొరుగు రాష్ట్రాలలో కూడా పట్టణాభివృద్ధి సంస్థలు డబ్బును వసూలు చేసి అభివృద్ధి కోసం ఖర్చు పెట్టడం జరుగుతోంది.

సెలక్ట్ కమిటీకి ఈ బిల్‌ను పంపించి చర్చించాలని గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు సూచించారు కాని నేను అంత అవసరం వుంటుందని అనుకోవడం లేదు. ఎందుకంటే అన్నిటి రేట్లు విపరీతంగా పెరిగాయి. ఆఖరికి మోటార్ వెహికిల్ టాక్సెస్ కూడా పెరిగాయి. మరొకసారి నేను మనవి చేస్తున్నాను, పట్టణాభివృద్ధి

జరగడానికి కేవలం ఒక ప్రావిజన్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామే తప్ప, ఆ డబ్బును ఈనాడే ప్రజల నుండి బలవంతంగా వసూలు చేయడం లేదు. ఆ విధంగా మేము చేసినట్లయితే మన కమ్యూనిస్ట్ మిత్రులు ఎట్లాగూ ఊరుకోరు, ఆందోళన చేస్తారు.

ప్రభుత్వం ఏమి చేసినా ప్రజా సంక్షేమానికే చేస్తుంది తప్ప ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వ్యాపార ధోరణితో మాత్రం కాదు. నేను ఇంకా చాలా విషయాలను గౌరవ సభ్యులకు చెప్పాలనుకున్నాను, సమయం లేదు కాబట్టి వివరాలను వారికి పంపిస్తాను. నేను ఏదో వేగ్‌గా చెప్పడంలేదు, కన్‌స్ట్రక్టివ్‌గా, దూరదృష్టితో, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ఛార్జెస్‌ను వసూలు చేసే ప్రావిజన్‌ను ఇవ్వమని అడుగుతున్నామే తప్ప మరొకటి కాదని మనవి చేసుకుంటూ, ఈ బిల్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులను తమరి ద్వారా కోరుతున్నాను.

చైర్మన్ ః ఆ ఫిగర్స్ మీద డిటెయిల్డ్ నోట్‌ను గౌరవ సభ్యులకు తరువాత పంపించండి.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2006 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: Now, I shall put the clauses to vote. There are no amendments to clause 2 and clause 1 - Enacting Formula and Long Title.

The question is:

"That clause 2 and clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and clause 2 and clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONERU RANGA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2006 be passed."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2006 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

రా.7.50

(Interruptions)

CHAIRMAN: Keshav Garu, I have given you ample opportunity. You have other options. Please sit down.

శ్రీ కె. లక్ష్మణమూర్తి (నాగూరు) ః అధ్యక్షా, జూలై 12, 2006న గవర్నర్ ఆంధ్రప్రదేశ్‌వారు జారీ చేసిన శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ ఆర్డినెన్స్‌ను ఈ సభ నిరాకరిస్తోంది.

(Interruptions from Sri Nomula Narsimhaiah and Sri G.Kishan Reddy)

CHAIRMAN: I have given enough opportunity. The Bill is passed. Kishan Reddy Garu, please sit down. We have other agenda also. We have one more Bill.

SRI P.KESHAV: We want to register our protest.

( అంతరాయం )

ఛైర్మన్ః మీరు చెప్పారు. దీని గురించి ఇంకొకసారి దీర్ఘంగా చర్చిద్దామన్నారు. మంత్రిగారు వివరాలు ఇస్తామన్నారు. అందరూ కూర్చోండి. ది మోషన్ ఈజ్ ...........

( అంతరాయం )

నర్సింహయ్యగారూ ఇందాక చర్చించేటప్పుడు మీరు మీ సీట్లో లేరు. నేను అప్పుడు అందరికి అవకాశం ఇచ్చాను.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది సింపుల్ ప్రొటెస్ట్. రికార్డ్ కొరకు మాత్రమే.

CHAIRMAN: We have one more Bill.

శ్రీ నోముల నర్సింహయ్యః పట్టణాభివృద్ధికి సంబంధించి పెద్దలు రంగారావుగారు పెట్టింది చిన్నబిల్లు. ఇది కాగితంలో చిన్న బిల్లు. దాని మత్లబ్ కొన్ని అంతస్తులలో ఉంది ఈ బిల్లుకి సంబంధించి వారు చెప్పిన మాటలకు, చేతలకు చూస్తే చాలా తేడా ఉంది. క్షేత్ర స్థాయిలో అమలుజరపడానికి పూర్తిగా తేడా ఉంది. ఈ బిల్లు వ్యాపారస్తులకు మేలు చేయబడుతుంది. అనేక రకాల సేవా కార్యక్రమాలు తగ్గి వ్యాపారాలు పెరగడానికి లైసెన్స్ అవుతుంది. ఈ బిల్లు ఖచ్చితంగా పెద్ద మనస్సుతో సెలెక్ట్ కమిటికి పంపమంటే పంపకుండా ప్రభుత్వం మందబలం ఉందనిచెప్పి మొండిగా ఈ పట్టణ ప్రాంత వ్యతిరేక బిల్లును తేవడం అన్యాయం. ఈవిషయంలో సిపిఐ(యం)తరఫున ఈ బిల్లు పాస్ చేయడంలో భాగస్వామ్యంగా ఉండడానికి ఇష్టపడక ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( గౌరవ సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేశారు )

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః బిల్లు పాసయిన తరువాత ఇదేమిటి?

ఛైర్మన్‌: నేను వారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః తమ ద్వారా గౌరవనీయులైన పెద్దలను కోరేదేమంటే, బిల్లు పాసయిన తరువాత ప్రొటెస్ట్ చెప్పడానికి అవకాశం ఎక్కడుంది? ఇది కరెక్ట్ కాదు. ఇది సాంప్రదాయం కాదు. పద్ధతి కాదని తమ ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను. ప్రొటెస్ట్ అనేది బిల్లు పాస్ కాకముందు చెప్పాలి, పాసయిన తరువాత చేయడం కాదు.

CHAIRMAN: I have given him an opportunity.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః అసలు బిల్లు మీద చర్చ జరిగింది.

( అంతరాయం )

శ్రీ కోనేరు రంగారావుః పెద్దలు రాజేశ్వరరావుగారు నాకు రాజకీయాలలో గురువులాంటి వారు. శాసనసభలో కూడా. 1978 నుండి నేను ఉన్నాను. వారి నుండి నేర్చుకోవలసినది ఉంది, నేర్చుకున్నాము. బిల్లు పాసయిన తరువాత వారి అనుభవంలో మళ్లీ ఈ బిల్లు మీద మాట్లాడడానికి శాసనసభ నిబంధనల ప్రకారంగా అవకాశం ఉందా, అది చూసి చెప్పమనండి. సభ ఆమెదించింది. మళ్లీ దాని మీద చర్చ, వాకౌట్ అంటారా? ఒకరు నిరసన అంటారు. అనుభవజ్ఞులైన శాసనసభ్యులున్నారు. ఇది న్యాయం కాదు. రాజేశ్వరరావుగారిలాంటి పెద్దలు అసలే మాట్లాడరాదని తమ ద్వారా వారిని కోరుతున్నాను.

CHAIRMAN: We will leave it there. The Bill has been passed Rajeswara Rao Garu.

( అంతరాయం )

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః తమరు స్పీకర్‌గా సభ్యుడికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినప్పుడు గౌరవసభ్యులు మధ్యన అడ్డుకోవడం నిబంధనలకు వ్యతిరేకం.

( అంతరాయం )

SRI P.SASHIDHAR REDDY (Medak): Under what rule?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః అటువంటి వారితో చర్చించడం నాకు అవసరం లేదు.

( అంతరాయం )

గౌరవ మంత్రిగారు సెలవిచ్చినట్లు , ఈ బిల్లు ఆమెదించిన తరువాత మళ్లీ దాని గురించి మాట్లాడే ఆస్కారం ఎవరికీ లేదు. ఒక స్పీకర్ ఈ బిల్లు ఆమోదించబడిందని ప్రకటించిన తరువాత, మేము నిలబడడం ధర్మానికీ, సత్యానికి, నిబంధనలకు విరుద్ధం. కానీ వాస్తవం అది కాదు. తమ ఫస్ట్ రీడింగ్ తరువాత, సెకండ్ రీడింగ్ ఉంటుంది. తర్డ్ రీడింగ్ తరువాత మంత్రిగారు లేచి బిల్లుని ఆమోదించండని కోరిన తరువాత అప్పుడు మాకు ప్రొటెస్ట్ చేసే అధికారం ఉంటుంది. ప్రొటెస్ట్ చేశారు. అయితే ప్రొటెస్ట్‌తోబాటు అభ్యంతరం తెలపడంవల్ల బిల్లు ఆమోదానికి అది అడ్డురాదు. సాధారణంగా ఆమోదించతగిన సూత్రం అయినప్పటికీ, దీని వల్ల హుడావారు

అ విశాలమయిన పరిధి పెంచుకొన్నారు. రేట్లు పెంచుకునే ఆస్కారం ఉంది. చట్టబద్ధంగా న్యాయబద్ధంగా అటువంటి బిల్లు పెట్టరాదు. ఆమోదం పొందుతారు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని హుడా నడుపుతున్న తీరుతెన్నులను చూసి, అందులో హైదరాబాద్‌లో ఇటీవల నిర్వాహకుల వ్యాపారాన్ని చూస్తే తెలుస్తుంది. వ్యాపారులు ప్రజల సొమ్మును చౌకగా కొని చాలా ప్రియంగా అమ్ముకోవడం ఇవన్నీకూడా హైదరాబాద్ పట్టణంలో ఉన్నాయి. కాబట్టి మేము ఈ హుడా కార్యక్రమ పని తీరును పూర్తిగా విమర్శిస్తూ అటువంటి కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం పెరిగిపోతోంది కాబట్టి ఈ బిల్లును వ్యతిరేకిస్తూ, నిరసన తెలుపుతున్నాము.

## చట్టబద్ధ తీర్మానము

## 4. 2006, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయ ఆర్డినెన్సు (2006/ఆర్డినెన్సు నెం.8) (నిరాకరించడమైనది)

SRI PINNAMANENI VENKATESWARA RAO, MINISTER FOR HIGHER EDUCATION: Sir, I beg to move:

"That Sri Venkateswara Vedic University Bill, 2006 be taken into consideration."

## ప్రభుత్వ బిల్లు

## 8. 2006, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయ బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.20) (ఆమోదించడమైనది)

CHAIRMAN: Motion moved.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః గౌరవ సభ్యులు మాట్లాడే ముందుగా నేను మాట్లాడతాను. ఇది చాలా మంచి యూనివర్సిటి. రాజశేఖర రెడ్డిగారు మంచి నిర్ణయం తీసుకొని యూనివర్సిటీలను ప్రోత్సహిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 5వ యూనివర్సిటీని స్థాపిస్తున్నాము. ఇది పూర్తిగా స్టేట్ బడ్జట్‌కి సంబంధం లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానంయొక్క ఫండ్స్‌తో స్థాపించడం జరుగుతుంది. వేదాలకు పుట్టిలయిన భారతదేశంలో వాటిని భద్రపరచాలని, పరిశోధనలను ప్రోత్సహించాలని అన్నారు.

రా.8.00

పూర్వ కాలం నుండి వస్తున్న మేధో సంపత్తిని, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోడానికి, వివిధ దేశాలలో నడుస్తున్న వేద విద్యపై రిసెర్చ్‌ని ప్రోత్సహించడానికి కావాల్సిన విద్యావిధానం మన దగ్గర కనుమరుగౌతోంది. ఒకవేళ ఎవరైనా విద్యార్థులకు సరైన గుర్తింపు లేకుండా, సరైన సర్టిఫికెట్ లేకుండా అవకాశం కోల్పోవడం జరుగుతోంది. అందువల్ల దేశ ఉనికిని, సంస్కృతిని కాపాడడానికి ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం జరుగుతోంది. మంచి వేదిక్ యూనివర్శిటీగా దేశం యొక్క సంస్కృతిని కాపాడడానికి ఉపయోగపడే యూనివర్శిటిగా ఏర్పాటు చేయాలని అనుకొంటున్నాము. గౌరవ సభ్యులందరూ ఈ బిల్‌కి

ఆమోదం తెలియజేయాలని కోరుతున్నాను. దీనిపైన ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. సభ్యులంతా సహకరించి ఈ బిల్‌ని ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ పి.కేశవ్ :- అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు మేము తొలుత తక్కువ చర్చతోనే ఆమోదించాలని అనుకొన్నాము. మంత్రి గారు మాట్లాడిన తరువాత సుదీర్ఘంగా వెళ్లక తప్పడం లేదు. బడ్జెటులో ప్రభుత్వం కేటాయించేదేమి లేదని, తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతోనే వెంకటేశ్వరా వేదిక్ యూనివర్శిటీ పెడుతున్నామని చెప్పారు. సొమ్ము వెంకటేశ్వర స్వామి వారిది, సోకేమో ప్రభుత్వానిది ఔతోంది. నేడు ఉన్న నిబంధనల ప్రకారం యూనివర్శిటీ ఏర్పాటు చేయడం సులభతరమైన విషయం. సత్యసాయిబాబా డీమ్డ్ యూనివర్శిటీ, ఐ.సి.ఎఫ్.ఐ., సి.బి.ఐ.టి లాంటి యూనివర్శిటీలు , అటానమస్ యూనివర్శిటీలు పెట్టుకొంటుంటే తిరుమల తిరుపతి దేవస్థానం కూడా స్వయంగా పెట్టుకొనే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం మాత్రం ఓనర్‌షిప్ క్లయిమ్ చేసుకొనే పరిస్థితులో ప్రచారం చేసుకొంటోందని అనుకొంటున్నాను. ఇదంతా రాజకీయాలకు అతీతంగా మాట్లాడకూడదని అనుకొన్నా కూడా మంత్రి గారు చెప్పిన ందుకు మాట్లాడాల్సి వస్తోంది. ఈ బిల్‌ని మేము స్వాగతిస్తున్నాము.

భారతదేశానికి ప్రతి రూపముగా నిలిచిన వేదాలను, మనకు వారసత్వ సంపదగా నిలిచిన వేద సంస్కృతిని క్రోడీకరించి వాటిపైన రిసెర్చ్ చేసి భవిష్యత్ తరాలకు అందించాలన్న ఉద్దేశ్యంతో యునివర్శిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీన్ని మేము స్వాగతిస్తున్నాము. దీన్ని తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నారా? స్పష్టత ఇవ్వాలి. ఈ యూనివర్శిటీ ఏర్పాటు రొటీన్ యూనివర్శిటీలాగా కాకుండా అంతా అడ్మినిస్ట్రేటీవ్ మ్యాటర్స్‌తో ఎక్కువగా నింపారు. దీని అసలు ఉద్దేశ్యాలు ఏమిటి, ఎట్లా తీసుకువెళ్లాలి అన్న వాటిపై వివరాలు ఇస్తే బాగుంటుంది. వేదాల పవిత్రతను ఎట్లా ముందుకు తీసుకువెళుతున్నారో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. వేదాలు ఏదో కొన్ని కులాలకు, మతానికి సంబంధించినవి కావని చెప్పారు. వేదాలు truly secular spirit అధ్యక్షా. 'సర్వేజనా సుఖినోభవన్తు' అన్నది ఋగ్వేదంలో ఉన్న ప్ర ప్రథమ శ్లోకం. వేదాల్లో ఉన్న ఆ స్పిరిట్‌ని మనం ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలి. ఈ సెక్యులర్ ఐడియాలజీని ముందుకు తీసుకు వెళుతూ, వేదాల్లో ఉన్న మతానికి సంబంధించిన అంశాలు, కాలం చెల్లిన థియరీలు కొన్ని ఉంటాయి. వాటిని ప్రక్కకు పెట్టి వాటిలోని సారాంశాన్ని తీసుకొని, ప్రస్తుత ఎడ్యుకేషనల్ సిస్టంలో ఇన్‌కార్పోరేట్ చేసి, ఆ వేదాలు ఏవైతే చెప్పాయో వాటన్నిటినీ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ఒక మతానికి సంబంధించిందన్న హ్రస్వ దృష్టితో చూడాల్సిన అవసరం లేదు. వేదాలు అనేవి ఒక living legend లాగా భావిస్తున్నారు. శాస్త్రంగా పరిగణించే విధంగా ఉంది. It should be treated as a science. ఆ సైన్స్ ఎట్లా ఈ రోజు సమాజానికి అన్వయించుకొంటాం, దాని నుండి భవిష్యత్ తరాల వారికి ఏమి నేర్పిస్తున్నామన్న విషయాలు తెలుసుకోవాలి. వేదాల రిసర్చ్‌పై భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు కొంత విఫలమైనా, విదేశాల్లో పరిశోధనలు చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. జర్మనీలో 35 సంవత్సరాల క్రితమే ఒక వేదిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ని ఏర్పాటు చేశారు.

(అంతరాయం)

వ్యవసాయ శాఖ మంత్రి గారు ఆస్ట్రేలియా వెళ్లి వచ్చిన తరువాత వేదాలపై కూడా మంత్రి గార్కి గౌరవం పోయింది. వ్యవసాయ శాఖ మంత్రి గారు తన శాఖ తప్ప మిలిగిన అన్ని శాఖల సబ్జక్టులపై వారు పర్యవేక్షణ చేస్తున్నారు. మీరు అప్పుడప్పుడైనా మీ వ్యవసాయశాఖ గురించి పట్టించుకోండి. ఒకవేళ మీరు

ముఖ్యమంత్రి గార్కి కుడి, ఎడమ ఎదో తేల్చుకొంటే తేల్చుకోండి. మేము ఒక సీరియస్ సబ్జక్టులో మా సలహాలు చెపుతున్నాము.

వేదాలను ఒక సైన్స్‌గా ట్రీట్ చేయండి. ప్రభుత్వం ఒక రిపోర్టు పెట్టినా, బుక్ పబ్లిష్ చేసిన వందలాది తప్పులు దొర్లుతుంటాయి. వేల సంవత్సరాల క్రితం ఉన్న ఈ వేదాలను ఎక్కడా ప్రింట్ చేయకపోయినా, కేవలం వచనం ద్వారా వస్తున్న వేదాలు ఒక పొల్లు పోకుండా చెప్పే ఒక టెక్నిక్‌ని అప్లై చేశారు. Hundred percent memory technique ని గోవా ప్రభుత్వం వారు యింప్లిమెంట్ చేశారు. వేదాలను నేర్చుకొన్న వారు తప్పు చెప్పాలన్నా, చెప్పలేని విధంగా వారు ఏ రకంగా దాన్ని క్రోడీకరించారన్న విధంగా బార్క్ సైంటిస్టులు రిసెర్చ్ చేసిన తరువాత, రిషీ ప్రభాకర్‌గారు దాన్ని అడాప్ట్ చేశారు. దీని గోవా ప్రభుత్వం అమలు చేసింది. ఈ వేదిక్ కాన్‌సెప్ట్‌ని తీసుకువచ్చి మ్యాథమెటిక్స్ ట్రెయిన్ చేయడానికి చేస్తే విద్యార్థుల్లో డ్రమాటిక్ ఇంప్రూవ్‌మెంట్ ఉంది. వారి రిటెన్షన్ అనేది పెరిగింది. అటువంటి పద్ధతిలో ఈ యూనివర్శిటీని తయారు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈ బిల్‌లో విద్యార్థులకు సంబంధించిన ప్రస్తావన అసలు లేదు. ఉద్యోగులు ఛాన్సిలర్, వైస్ ఛాన్సిలర్ ఎవరు వారేమి చేస్తారో చెప్పారు కానీ, ఈ వేద విద్యని ఎట్లా విస్తృత పరచాలని అనుకొంటున్నారో చెప్పలేదు. లేకపోతే ఇంత మందికి ట్రెయినింగ్ ఇవ్వాలని అనుకొంటున్నాము. ఈ రకంగా చేయాలని అనుకొంటున్నామన్న విషయాలు చెప్పలేదు. దీని రొటీన్ యూనివర్శిటీగా తయారు చేయవద్దు. దీని నుండి సమాజానికి కులాలకు, మతాలకు అన్ని వర్గాలకు అతీతంగా మంచి జరిగేట్లు ఈ యూనివర్శిటీని తీర్చి దిద్దండి. రాజకీయాలకు అతీతంగా ఈ బిలుని బలపరుస్తున్నామని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ బిల్ ఉద్దేశ్యాలు, కారణాలు చూస్తే బాగానే ఉన్నాయి. అంతరిస్తున్న పెద్ద పులలు, నెమళ్ల జాతులను రక్షించుకవాలన్న విధంగానే ఈ వేదాలను, వేదాల సారాంశాలు కనుమరుగు కాకుండా ఉండాలన్న ఆలోచనతో, కాపాడాలన్న తపత్రయంలో ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలనుకొంటున్నారు సంతోషం. దీన్ని ఏర్పాటు చేయడమన్నది మంచి ఆలోచనే. కాకపోతే చిత్తం శివుడిపైనా భక్తి చెప్పులమీద అన్నట్లు ఉండరాదుకదా. నేను ఇంతపెద్ద మాట ఎందుకు చెపుతున్నానంటే, మీరు యూనివర్శిటీల సంఖ్యను పెంచుకొడానికి అయితే కష్టం. ఈయూనివర్శిటీకి సంబంధించిన ఫైనాన్స్ ఏమిటి, ఎస్టాబ్లిష్‌మెంట్ ఏమిటి? అసలు వేదాలంటే ఏదో పెద్ద పెద్ద వారికి ఉండేవిగానే మొదటి నుండి ఉంది. వేదాలు చదవడానికి వచ్చే విద్యార్థులు ఎవరు. ఎక్కడ నుండి వస్తారు. ప్రాథమిక స్థాయి నుండి వస్తారా? లేక వేదాలు నేర్చుకోవాలని ఇంటర్మీడియట్, డిగ్రీ అయిపోయిన తరువాత వస్తారా? ఏ వర్గాల నుండి వస్తారు. చెప్పాలి. ఈ సమాజాన్ని పట్టి పీడించినటువంటి మొత్తానికి మొత్తంగా మేము తల నుండి వచ్చామని చెప్పినటువంటి మను ధర్మ శాస్త్రం కిరాతకం సృష్టిస్తే, దానికి సంబంధించిన వర్ణ ఆచారానికి ముందుకు పోవాల్సిన అవసరం లేకుండా ఉందన్నది గమనించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ బిల్ యొక్క ఉద్దేశ్యం మంచిదే.. దీనికి సంబంచిన ఆలోచన కూడా మంచిదే. అన్ని ఉన్నా ఎట్లా చేస్తారో చెప్పాలి కదా. ఫలానా తీరుగా చేస్తామనైనా చెప్పాలి కదా. అలా చెప్పలేదు. ఇప్పుడున్న వాటిలో ఇది కూడా తోడౌతుంది.
రా.8.10

మీరు పోయి పోయి ... వ్యవసాయ మంత్రిగారూ మీరు వెళ్లండయ్యా ఆకలయితే, మీకు ఆకలైతే మీరు వెళ్లండి. దీనితో ఈ బిల్లుతో మీకు సంబంధం లేదు.

నేను అనేదేమంటే ఇప్పుడు ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితులలో మేము చెప్పేదేమంటే , ఇది ఈ బిల్లు తో పాఠశాలలకు సంబంధం ఉన్న విషయం ఉంది . దయచేసి దీనిని కనీసం నిబద్ధత, నీతి నియమాలతో కూడిన వారిని ఇక్కడ పెట్టాలి. నీతి నియమాలు, నిబద్ధత లేని వారిని పెట్టకండి. మంచి సత్ప్రవర్తన కలిగిన వారు ఉండాలి. ఇది గతంలో లేనిదని, మరోటని `ఎక్కిరించకండి. నేను మిమ్మల్ని కోరేదేమంటే ఏ ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు ప్రారంభించారో అవి బాగున్నాయి. కానీ ఇంప్లిమెంటేషన్‌లో ఇలా ఉంటుంది అనే రూపం మీ వద్ద లేదు. ఈ విధంగా లేకపోవడం అత్యంత బాధాకరం, అన్యాయం .

నేను ఒకటి చెబుతున్నాను, ఇది ఇప్పుడు నెంబర్ పెంచుకోవడానికి చేస్తున్నదిలా ఉంది. అంటే, యూనివర్శిటీల నెంబర్ పెద్దగా చేస్తున్నామని చెప్పడానికి చేస్తున్నట్లుగా ఉంది. నేను ఒక విషయం చెబుతాను. వెనుకటికి ఒకర్ని 'నీ భూమి ఎంతరా ' అని అడిగితే, ' మా దొరగారిది 100 ఎకరాలు నాది 1 ఎకరం 101 ఎకరాలు' అన్నాడట . అలా ఇప్పుడు ఈ విషయం మీరు యూనివర్శిటీల సంఖ్య పెరగడానికి పనికి వస్తుంది తప్ప మరొకటి కాదు. మీ వద్ద ఉన్నటువంటి దానిలో ఏ మాత్రం క్రెడిబిలిటీ లేదు. దీనికి సంబంధించిన ఎకనమిక్ స్టేటస్ లేదు. ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే, ఈ రోజు ఉస్మానియా యూనివర్శిటిలో ఒకసారి చూసినట్లయితే మెరిటోరియస్ బి.సి. విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేషన్‌లో అడ్మిషన్ పొందిన వారు, వారికి హాస్టల్స్‌లో అడ్మిషన్ రాలేదు. పోనీ వారు పే మెంట్ సీటు సంపాదించిన వారు కూడా కాదు. అంటే మీరు ఎటు వైపు పోతున్నారో తెలియడం లేదు.

మీరు చెబుతున్న పెడుతున్న, యూనివర్శిటీ నడిచేందుకు డబ్బులు ఎవరిస్తారు? టిటిడి వారు డబ్బులు ఇస్తారా? ప్రభుత్వం డబ్బులు ఇస్తుందా? ఆ విషయాలు ఏవీ ఇందులో లేవు. కాబట్టి మీరు యూనివర్శిటీలకు సంబంధించినంత వరకూ ఒక్క పైసా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. మెరిటోరియస్ బిసి విద్యార్థులకు అవకాశం లేక వర్కింగ్ హాస్టల్సులో ఉండలేక , ఆడపిల్లలూ, మగపిల్లలు అందరూ కూడా తమ చదువులు వదలి వెళ్లిపోతున్నారు. అది మరచిపోవద్దని నేను కోరుతున్నాను. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఇది బిల్లు కాబట్టి. ఇది యూనివర్శిటీలకు సంబంధించినది అన్నారు కాబట్టి చెప్పకతప్పదు.

ఒకటి సారి, ఒక విషయం చెప్పి నేను ముగిస్తాను. ఒకతన్ని , ' నీ పేరేమిటని ' అడిగారట. అతను ఆంజనేయులు కదా అన్నారట. అంటే వెంటనే అతను ' నా పేరు నీకేమి ఎరుక ' అన్నాడట. దానితో అయ్యా నీ చేష్టలను బట్టి ఆంజనేయులుగానే కనపడుతున్నదని అన్నాడట. నేను నిన్న మొన్న చెప్పాను. ఉత్తమ విద్యార్థులను తయారు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల లిస్టు తయారు చేశారు. అందులో ' కాటం నర్సింహ ' అనే పెద్ద మనిషి పేరు ఉంది. అతను తలకెక్కిన మతోన్మాది. ఏ రకంగా అతనికి ఉత్తమ ఉపాధ్యాయని అవార్డు వస్తుందండి? అతను పని చేసిన ప్రతి పోలీసు స్టేషన్‌లో అతనిపై బ్యాడ్ రికార్డు ఉంది. అయినా మేనేజ్ చేసి , డబ్బు ఖర్చు పెట్టి వాడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందాడు. ఈ రోజో రేపో ముఖ్య మంత్రి గారి నుండి అవార్డును అందుకోబోతున్నాడు.

ఇది ఉత్తమ విద్యార్థులకు సంబంధించినది. వెలాసిటీ నిజాయితీకి సంబంధించి మాట్లాడవలసిన అవసరం ఉంది.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, వారు చెబుతున్నది ఇప్పుడు ఉన్న బిల్లుకు సంబంధం లేని విషయం . వారు దీనిని ఇక్కడ ప్రస్తావించడం అన్నది సభను తప్పుదోవ పట్టించడమే అవుతుంది. అది సభ్యత కాదాని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు మీరు సీనియర్ మెంబర్. ఏదంటే అది, ఎప్పుడంటే అప్పుడు మాట్లాడితే ఎలా సార్? దేనికైనా మాట్లాడటానికి సందర్భం సమయం ఉంటుంది. ఇది సమయం కాదు. మంచి పని చేస్తున్నాము. ఒక యూనివర్శిటీని తెచ్చేటటువంటి సందర్భంలో వారు ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. He is a senior member. He should be a role model for all others.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సోదరుడు కిరణ్ కుమార్ రెడ్డి గారు చాలా చెబుతున్నారు. మంత్రి గారు అది లేదు అంటున్నారు. అది లేదంటే నేను ఒక సలహా ఇస్తాను సార్, అది లేదంటే నేను రేపటి నుంచి ఈ అసెంబ్లీకి రాను. దానికి మీరు సిద్ధమేనా? అతనికి క్రిమినల్ నేచర్ లేదంటే ......

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : నేను కాదు అని చెబుతున్నాను కదా? ఇది దీనికి సంబంధించిన సబ్జెక్టు కాదు. వేదిక్ యూనివర్శిటీల బిల్లు. వారు చెప్పే దానికీ దీనికీ సంబంధించింది కాదు. సబ్జెక్టులో లేని దాని గురించి మాట్లాడటం పద్ధతి కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారికి ఇస్తున్నారా లేదా అనేది తర్వాత నిర్ణయం జరుగుంతుంది. అదిసరైనదా, తప్పా కదా అనేది తర్వాంత నిర్ణయం జరుగుతుంది. ఇప్పుడు సందర్భం కాదని దానిని ఈ సందర్భంగా మాట్లాడ కూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయానకి సంబంధించిన బిల్లు ఇది బిల్లు అయితే బాగానే ఉంది. కానీ ముఖ్యంగా మేము గతంలో ఈ భాషా సంస్కృతులను పరిరక్షించడంలో ఇప్పటికే మన రాష్ట్రంలో తెలుగు విశ్వ విద్యాలయం ఒకటి, ఇంకొకటి ద్రవిడ యూనివర్శిటీ. ఈ విధంగా రెండు విశ్వ విద్యాలయాలున్నాయి. వాస్తవానికి దానితో బాటు ఈ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం, భాషా సంస్కృతులను, వేదాలను సంరక్షించడడానికి తీసుకు వస్తున్నారు. ఈ బిల్లు మంచిదే . సార్, ఈ రోజు విశ్వ విద్యాలయాలలో తెలుగును గానీ, సంస్కృతాన్ని గానీ బోధించే అధ్యాపకులు , లెక్చరర్సు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ సందర్భంలో ఈ రోజు మనం శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయాన్ని కొత్తగా తీసుకు రావడం సంతోషం . అయితే , ఇదేదో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని చెప్పుకోవడానికి కాకుండా అక్కడ చేరే విద్యార్థులకు సరైన అధ్యాపకులను , లెక్చరర్సును నియమించి, సక్రమమైన పద్ధతిలో ఈ యూనివర్శిటీని నడిపించడం ద్వారా ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకోవాలని చెబుతూ, ఈ సందర్భంలో ఈ విశ్వ విద్యాలయం ఎక్కడ పెడతారు? హైదరాబాదులోనా లేక తిరుపతిలోనా అన్నది తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే దానిని ఏ విధంగా, ఏర్పాటు చేస్తారు తెలియజే యాలని కోరుతున్నాను. మంత్రి గారు ఇప్పటికైతే ఈ విశ్వ విద్యాలయాన్ని టిటిడి సహాయంతో ఏర్పాటు చేస్తున్నామని బిల్లులో ప్రవేశ పెట్టారు. సరే ఏది ఏమైనా సక్రమమైన పద్ధతిలో వేదాలను సంరక్షించడం కోసం , మన భాషా సంస్కృతులను సంరక్షించడం కోసం , సంస్కృతిని కాపాడటం కోసం తీసుకు వచ్చిన బిల్లును మేము పూర్తిగా సమర్థిస్తూ, మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ వేద విశ్వ విద్యాలయానికి సంబంధించినటువంటి బిల్లును స్వాగతం పలుకుతున్నా. ఎందుకంటే, అందులో పూర్తిగా ప్రభుత్వం మీద ఏ రకమైనటువంటి ఆర్థిక భారం పడకుండా వెంకటేశ్వర స్వామికి సంబంధించి నటువంటి భక్తులు ఇచ్చేటువంటి నిధులతో ఈ విశ్వవిద్యాలయ స్థాపన చేయడం చాలా స్వాగతం పలకవలసిన విషయం . ఎందుకంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఒక వెటర్నరీ విశ్వ విద్యాలయాన్ని కుడా ఈ టిటిడి నిధులతో ప్రారంభించడం జరిగింది. ఆ రోజు దానిని మేము వ్యతిరేకించాము. ఎందుకంటే టిటిడి నిధుల యొక్క ఉద్దేశ్యం భుక్తులు హుండీలో ఏ ఉద్దేశ్యంతో వేస్తున్నారో వాటిని ఆ రకమైన కార్యక్రమాలు చేసేందుకు వినియోగించాలి తప్ప, వెటర్నరీ యూనివర్శిటీనో లేక ఇతరత్రా పనులనో చేయడానికి ఆ డబ్బు దుర్వినియోగం కాకుండా, భక్తులు ఏ లక్ష్యం కోసం డబ్బులు హుండీలో వేశారో దానికి ఉపయోగించకుండా ఖర్చు పెడుతున్నారని.

మీరు ఇప్పుడు ఈ విధమైన కార్యక్రమాలు చేయండని చెప్పి ఈ సందర్భంగా నేను ఒకసారి ప్రభుత్వం దృష్టిని ఆకర్షించ వలసి ఉంది. అక్కడ తిరుపతిలో ఉన్న నిధులను ఖర్చు పట్టే కార్యక్రమం ఏదైనా , ఏ కాలేజీ అయినా, యూనివర్శిటీ అయినా ఈ రోజు టిటిడికి సంబంధించిన ఎండోమెంట్స్ యాక్టుకు సంబంధించిన పరిధిలోకి రావలసిన అవసరం ఉంది.

కాని ఈ రోజు పద్మావతి విశ్వ విద్యాలయంలో ఏ విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయో ఒకసారి చూసినట్లయితే తెలుస్తుంది. ఆ యూనివర్శిటీ పూర్తిగా వెంకటేశ్వర స్వామి నిధులతో నిర్వహింపబడుతున్నది. అయితే అక్కడ ఆ స్వామిపై నమ్మకం లేని వ్యక్తులు ఈ రోజు వి.సి. గా ఉన్నారు. తిరుపతిలో ఆ యూనివర్శిటీలో గాని, ఎక్కడ గానీ మనం పోయి చూసినట్లైతే అక్కడ ఉన్న ప్రతి రూములో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు ఉంటాయి. అది హాస్పిటల్, హాస్టల్ లేదా , దానికి సంబంధించిన ఏ రూములో అయినా వెంకటేశ్వర స్వామి పటాలు ఉంటాయి. కాని ఈ రోజు కొత్తగా వచ్చిన వైస్ ఛాన్సలర్ గారు ఆ రూములో ఉన్న వెంకటేశ్వర స్వామి పటాన్ని తీసి వేశారు. ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది . టిటిడి విశ్వ విద్యాలయంలో ఎక్కడైనా బలవంతంగా వెంకటేశ్వర స్వామి పటాలను తీసి వేసే కార్యక్రమం చేసి , వేరే మతాలకు చెందిన ఫొటోలను పెడుతున్నారు. ఈ విధంగా చేయడం ఎంతవరకు సమంజసం? ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. దానిపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని నేను కోరుతున్నాను. అన్య మత ప్రచారం అక్కడ జరుగుతున్నది. టిటిడి కి సంబంధించిన రూములో ఎస్. వి. యూనివర్శిటీ, పద్మావతి యూనివర్శిటీలో కానీ ఈ రకమైన కార్యక్రమాలు జరగకుండా చూడాలి. ఏ మతానికో చెందిన కార్యక్రమాలు జరగకూడదు. ఏ మతానికి చెందిన కార్యక్రమాలు అక్కడ జరగాలి తప్ప, ఇతర మతాలకు సంబంధించి కార్యక్రమాలు జరగ కూడదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేయడం వల్ల, మన మత పరమైన విశ్వాసాలు దెబ్బ తిన కూడదని కోరుతున్నాను. ఇలా జరుగకుండా చేయాలని తెలియజేస్తున్నాను.

ఈ రోజు అక్కడ పద్మావతి యూనివర్శిటీలో వీణా నోబులు దాస్ అనే ఆమె వి.సి. గా ఉన్నారు. ఆమె వచ్చినప్పటి నుంచీ ఎంత సేపూ అక్కడ అన్య మత ప్రచారం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఈ రకమైన కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసమో మనం ఒకసారి ఆలోచన చేయాల్సి ఉంది. ఈ విధంగా చేయడం మత విశ్వాసాలను దెబ్బతీయడమూ, అవమానం చేయడం అవుతుందని గుర్తించి ఈ విషయాన్ని ప్రభుత్వం ఒకసారి ఆలోచించి ఈ రకమైన కార్యక్రమాలు జరగకుండా అక్కడ వెంటనే తొలగించే విధంగా చేయాలని కోరుతున్నాను.

ఈ యొక్క విశ్వవిద్యాలయంలో ఆ రకమైన సంఘటనలు పునరావృత్తం కాకుండా, నూతన విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించిన అన్ని రకాల నిర్ణయాలు ఈ యొక్క చట్టంలో పొందుపర్చాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری۔ یونیورسٹی کے مسئلہ پر میں یہ یاددلاناچاہتاہوں کہ مولانا آزادیونیورسٹی کو کوئی سہولتیں حاصل نہیں ہیں۔ یہاں پر کئی جائیدادیں خالی پڑی ہوئی ہیں۔ انھیں فوری پر کیا جاناچاہیئے ۔ اردو یونیورسٹی کے تعلق سے بھی حکومت کوئی توجہ نہیں لے رہی ہے۔ اردو کے ساتھ انصاف ہوناچاہیئے۔ جس طریقہ سے دیگر یونیورسٹیوں کو سہولتیں دی جارہی ہیں اسی طریقہ سے مولانا آزادیونیورسٹی کو بھی سہولتیں دی جانی چاہیئے۔ اردو کے ساتھ انصاف کریں۔ مولانا آزادیونیورسٹی میں جو خالی جائیدادیں ہیں انھیں فوری پر کریں اور حکومت یہ ثبوت دیں کہ اردو کے ساتھ انصاف کرناچاہتی ہے۔

---

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల) : అధ్యక్షా, శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు చెయ్యాలని ఈ బిల్లు తీసుకొని రావడం చాలా ఆనందదాయకం. వేదలు పుట్టింది ఈ దేశంలో, వేదాలు ప్రాచుర్యం పొందింది ఈ దేశంలో. కాని, పూర్వీకులు నానుడి ప్రకారం వేదాలు పుట్టినా వీటి సారాంశాన్ని, వేదాల యొక్క విషయజ్ఞానాన్ని విదేశీయులు అవగాహన చేసుకొని వారివారి దేశాలలో వారి యొక్క భాషా పరంగా అనువాదం చేసుకొని తద్వారా పరిజ్ఞాన సంపదను సముపార్జించుకున్నారని నానుడి. అయితే, భవిషత్ రంగానికి గాని వర్తమాన కాలానికి సామాజిక స్పృహతోపాటు వృత్తివికాసానికి వేదాల పఠనం ఎంతో దోహదపడుతుంది. భారతదేశం ప్రపంచ దేశాలకి సాంస్కృతిక రంగానికి, ఆధ్యాత్మిక రంగానికి శాంతి సౌభ్రాత్వత్వానికి గాని ఆదర్శప్రాయం. ఈ వేదాలకి పుట్టినిల్లుగా సింధు నాగరికతలో ఈ దేశ చరిత్ర సారాంశం త్రవ్వకాలలో బయటపడినా, లోకశాంతి కోసం ఆచారాలు, మన దేశ సంస్కృతి విధానాలు ఎప్పటినుండో అలవరుచుకొని, ఆదర్శప్రాయమైన పరివర్తన చెందిన దేశం భారతదేశంగా పేరు గాంచింది. కాని కాలక్రమేణ పాశ్చాత్య నాగరికతకు సభ్య సమాజం ఆకర్షితులవడం వల్ల వేద పఠనం కనుమరుగై ప్రమాదానికి వాటిల్లింది. ఈ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొని ఈ బిల్లును తీసుకురావడం భారతదేశ సంస్కృతిని కాపాడుకునే అవకాశం ఈ శాసనం ద్వారా పటిష్టం చేసుకోవచ్చని నా నమ్మకం.

అధ్యక్ష, ఈ వేదాలు విశ్వశాంతిని , సామరస్యాన్ని, సౌభ్రాతృత్వమును పెంపొందిస్తుందని అందరికి తెలిసిన వాస్తవం. వేదాలను వారసత్వ రీత్యా లభించిన విలువైన ప్రపంచ సంపదగా యునెస్కో గుర్తించినందున వాటికి పుట్టినిల్లు అయిన మన దేశం వేదాలను భద్రపరచుటలో, పఠించుటలో మనం ప్రోత్సహించడం సముచితం. వేద పాండిత్యం రాను రాను కనుమరుగవుతున్న ప్రమాదం వాటిల్లింది. అధ్యక్షా, ఈ ఆధునిక శాస్త్రాలకు పరిజ్ఞాన నేపథ్యంలో వేదాలను పరిశోధించుటకు తప్పనిసరిగా యూనివర్సిటీ అవసరం. యాక్చువల్‌గా వేదాలు అన్ని భాషలకు మాతృభాషగా ప్రసిద్ధి చెందిన సంస్కృతంలో ఉంటాయి. ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానం మధ్య సమాహారంగా పనిచేస్తూ సమగ్ర పరిజ్ఞానం సముపార్జించుటకు ఈ వేద విశ్వవిద్యాలయం ఉపయోగపడుతుంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు పూర్తి స్థాయిలో నిధులు అందించుటకు తీర్మానం చేసి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అను పేరుతో ఈ వేద విశ్వవిద్యాలయం స్థాపించుటకు నిర్ణయించడం ఈ ఆంధ్ర దేశానికి ఒక గౌరవం, పేరు, ప్రతిష్ట తెచ్చిపెడుతుంది అనడంలో అతిశయోక్తి కాదు.

అధ్యక్షా, మన రాష్ట్రంలో వేద పాఠశాలలు ఉన్నాయి. వీటిని రికగ్నైజ్ చెయ్యవలసిన అవసరం ఉంది. కొన్ని స్కూల్స్‌ను గుర్తించి వేద పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చెయ్యవలసిన అవసరం ఉంది. కొన్ని జిల్లాలను గుర్తించి యూనివర్సిటీ పెట్టాలని అందులో భాగంగా విశాఖపట్నంలో ఒక యూనివర్సిటీ పెట్టవలసిన అవసరం ఉంది. ఇక్కడున్న శాసనసభ్యులకు గాని మంత్రులకు గాని చాలా మందికి వేదాల పట్ల సంగీత సాహిత్యం పట్ల ఆశక్తి ఉన్నా, వాటిని ఆదరించాల్సిన సంకల్పం ఉన్నా గడచిన ప్రభుత్వాలు ఈ విషయంలో దృష్టి సారించకపోవడం వల్ల కళలు గాని, కళాత్మకత గాని, వేదపఠనంలో గాని దృష్టి సారించకపోవడం వల్ల ఎంతో మంది రసజ్ఞులు మదనపడుతున్నారనేది నగ్నసత్యం.

ఈ వేదాలు మన జాతికి గౌరవాన్ని ఇస్తుంది. మన దేశ సాంస్కృతిక రంగానికి, ఆధ్యాత్మిక రంగానికి, మన నాగరికతకు పునాది. ఈ విశ్వవిద్యాలయ స్థాపన వల్ల సమాజంలో వేదాలు సారాన్ని ప్రచారం చెయ్యాలి. అందుకు విశాఖపట్నంలో అనకాపల్లిని కేంద్రంగా తీసుకొని ఏర్పాటు చెయ్యాలని నా మనవి. సంగీత, సాహిత్య వేద విశ్వవిద్యాలయం ఏర్పాటుకి ఈ బిల్లు ద్వారా మరింత ఆధునిక సాంస్కృతిక వేద సమాజం ఏర్పాడగలదని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ బిల్లుని సమర్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని): అధ్యక్షా, 2 1/2సంవత్సరాల తరువాత మా మంచి మిత్రులు కేశవ్‌గారు మాట్లాడుతూ మేము ఈ బిల్లును పూర్తి స్థాయిలో సమర్దిస్తున్నామని ఇప్పటికైనా కళ్లుతెరిచినందుకు తెలుగుదేశం పార్టీ వారిని నిజంగానే అభినందిస్తున్నాను. 2 1/2సంవత్సరాల నుంచి ఎన్నో కార్యక్రమాలు చేసినా ప్రజలకు ఉపయోగపడే మంచి బిల్లులను ప్రవేశపెట్టినా ప్రతియొక్క దానిని ఇన్‌ప్రిన్సిపుల్ వారు ఎగెనెస్టుగా చెప్పారు. కాని ఈ రోజు మాత్రం వేదిక యూనవర్శిటి ఏర్పాటు చేస్తున్నాము అంటే చాలా ముందుకు వచ్చి ప్రత్యేకంగా దీనిని ఆహ్వానిస్తున్నాము అన్నందుకు తెలుగుదేశం పార్టీ మిత్రులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ రోజు పవిత్ర పుణ్యక్షేత్రంలో వెంకటేశ్వరస్వామి ఆశిస్సులతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి సాంప్రదాయన్ని ముందుకు తెచ్చి వేద విశ్వవిద్యాలయాన్ని ఎప్పుడు లేని విధంగా భారతదేశంలో ఎవ్వరు కూడా ఆలోచన చేయలేదు ఆ పరిస్థితులలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి ప్రతిఒక్కరు కూడా కుల, మత బేదాలు లేకుండా కార్యక్రమాన్ని హర్షిస్తున్న విషయం మనందరికి కూడా తెలుసు. ఇంతకు పూర్వం కూడా యునెస్కో వారు వేదాలను వారసత్వంగా లభించిన మనకు భారతీయ సంస్కృతికి అత్యంత విలువైన ప్రపంచ సంపదగా ఆ నాడు డిక్లేర్ చేసింది. చాలా విషయాల్లోకి పోకుండా ఇప్పటివరకు వేదాలు అంటే చాలా మంది కూడా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచరణ వ్యవహారాలవరకే పరిమితం చేశారు. ఈ విశ్వవిద్యాలయం ద్వారా మరి ఎన్నో విజ్ఞానశాస్త్రాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. ఇంతకుముందు మిత్రులు గణిత శాస్త్రం గురించి చెప్పారు. భౌతిక, రసాయిన, వృక్ష, జంతు, శిల్పి విజ్ఞాన, వ్యవసాయ, జ్యోతిష్యం, పర్యావరణం, భూగర్బ, మేఘాలకు సంబంధించిన అనేక శాస్త్రాలు ఈ వేదంలో ఇమిడి ఉన్నాయి . ఈవిశ్వవిద్యాలయం పరిరక్షణలో కూడా ఈ కార్యక్రమాలు అన్నీటిని కూడా ముందుకు తీసుకొని వెళ్లాలని ఆలోచన దృక్పధం ఈ గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టడం జరిగింది. మొన్న గవర్నరుగారు ఈ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ సమయంలో కీర్తిశేషులు పి.వి.నరసింహరావుగారి గురించి చెప్పడం జరిగింది. పి.వి.నరసింహరావుగారు తొలి తెలుగు ప్రధానిగా ఉన్న వారి ఆశయం ఒక వేదిక యూనివర్శిటి భారతదేశంలో ఏర్పాటు చేయాలని వారు సంకల్పించడం జరిగింది.

రా.8.30

దానిని ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుంటే పెద్దలు రామేశ్వర఼ ఠాకూర్‌గారూ మాట్లాడుతూ ఆనాడు పి.వి. నరసింహారావుగారు ప్రాచీన కాలంలో ఉండే నలందా విశ్వవిద్యాలయం, తక్షశిల విశ్వవిద్యాలయాల రీతిలో ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలనే ఆకాంక్ష ఉండేదనే మాట మననిచేస్తున్నాను. పి.వి. నరసింహారావుగారి పేరిట శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో ఒక శాశ్వత పీఠాన్ని ఏర్పాటుచేసి వేదపండిత ప్రముఖులను ప్రతి సంవత్సరం సత్కరిస్తూ ఆ సందర్భంగా పి.వి. స్మారక ఉపన్యాసాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. వేదవ్యాసుని జయంతినాడు విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ వేదవిద్యను పఠిస్తున్న విద్యార్థులకు, విద్యాసంస్థలకు, దేవాలయాలకు, వేద పండితులకు పురస్కారాలు ఇవ్వాలని, సామాన్యులకు వేద పరిచయం, వేదం అంటే ఏమిటో ఇంట్రడక్షన్ కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: ఈ బిల్లును పూర్తిగా స్వాగతిస్తున్నాను. దేశంయొక్క సంస్కృతి కాపాడేవిధంగా యూనివర్సిటీని స్థాపించటం సర్వత్రా హర్షణీయం. ముఖ్యంగా స్టూడెంట్స్‌యొక్క incumbency గురించి ఈ బిల్లులో పొందుపరచలేదు. ఈ యూనివర్సిటీలో విద్యార్థులు ఏ స్థాయినుండి ఏ స్థాయివరకు వస్తారు అనేది కూడా పొందుపరచలేదు. ఈ యూనివర్సిటి రాష్ట్రానికి సంబంధించినది కాబట్టి దీనియొక్క బ్రాంచ్ ఒకటి హైదరాబాద్‌లో స్థాపించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈనాడు యూనివర్సిటీలు వస్తున్నాయి. అయితే జూనియర్, డిగ్రీ కాలేజ్‌లలో లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉన్నది. దానిని కొంచెం దృష్టిలో పెట్టుకోవాలి. ఎన్ని యూనివర్సిటీలు స్థాపించినప్పటికీ బేసిక్ లెవెల్ అయిన ఇంటర్మీడియెట్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్స్ కొరత ఉంది కాబట్టి కొంచెం దానిని దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. చివరగా నేనే కోరేదేమంటే వేదాలను ప్రాంతీయ భాషల్లో ప్రచురించటంవలన దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు వేదపాండిత్యం అందుబాటులోకి వస్తుంది. ఆవిధంగా చేసేందుకై ఏర్పాటుచేసిన ఈ విశ్వవిద్యాలయ ఏర్పాటును స్వాగతిస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, దాదాపు 8 మంది సభ్యులు మాట్లాడారు. వారు బిల్లును స్వాగతిస్తున్నందుకు ముందుగా వారికి ప్రభుత్వం తరపున ధన్యవాదాలు. యూనివర్సిటి ఎక్కడ స్థాపిస్తున్నారని అడిగారు. తిరుపతిలో ఈ యూనివర్సిటి స్థాపించటం జరుగుతోంది. శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో ఈ యూనివర్సిటి ఫౌండేషన్ స్టోన్ లాస్ట్ మంత్‌లో గవర్నర్‌గారు, ముఖ్యమంత్రిగారి సమక్షంలో వేయటం జరిగింది. యూనివర్సిటీలో మొత్తం 13 అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులు, 20 పి.జి. కోర్సులు ఏర్పాటుచేయటం జరుగుతోంది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు ఈ సంవత్సరమే మొదలుపెడుతున్నారు. దాంట్లో ప్రధానంగా ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, సక, మైత్రేయ శాఖ, అలాగే యజుర్వేదంలోని కన్వశాఖ, కౌతుమశాఖ మొదలగు 5 కోర్సెస్‌ను ఈ సంవత్సరమే మొదలుపెడుతున్నాము. తరువాత ఆగమశాస్త్రం, అలాగే శ్రేత, స్మాత, వేదభాష , వేదిక్ స్టడీస్, వేదిక్ రిలేటెడ్ స్టడీస్ మొదలైనటువంటివన్నీ ఈ సిలబస్‌లో భాగాలుగా ఉంటాయి. వేదం చదవటానికి వేద పాఠశాలలు ఉన్నాయి. వేదపాఠశాలల్లో చేరేప్పుడు 5వ తరగతి చదివే విద్యార్థులు 7 సంవత్సరాలపాటు వేదపాఠశాలలో వేదం నేర్చుకుని వస్తే వారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సెస్‌లో చేర్చుకోవటానికి అవకాశం ఉంటుంది.

తిరుమల తిరుపతి దేవస్థానంవారు రెండు వేద పాఠశాలలు నడుపుతున్నారు. వివిధ మఠాలు దాదాపు 30 దాకా ఈ వేదపాఠశాలలను నడుపుతున్నాయి. వాటిల్లో ఈ వేదపాఠశాలలకు సంబంధించిన రిలేటెడ్ సిలబస్ బోధిస్తున్నారు. ఆ సిలబస్‌కు సంబంధించి విద్యార్థులందరికీ ఎంట్రన్స్ టెస్ట్‌పెట్టి దాని ద్వారా వారందరినీ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సెస్‌లో తీసుకోవటం జరుగుతోంది. ఈరకంగా దాదాపు ఒక సెక్షన్‌కు 30 నుండి 35 మంది వరకు చేరవచ్చు. ఇప్పుడు ప్రారంభించిన 5 కోర్సెస్‌లో 35 మంది విద్యార్థులు చేరటం జరిగింది. రిక్రూట్‌మెంట్ కోసం 42 మంది ఫాకల్టీ మెంబర్స్ కావాలని నిర్ణయించటం జరిగింది. ఈ సంవత్సరం 25 మంది అవసరం అవుతారు. నాన్‌టీచింగ్ స్టాఫ్ మొత్తం 65 మందిని తీసుకోవటం జరుగుతుంది. ఇవన్నీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారమే రిక్రూట్‌మెంట్, అపాయింట్‌మెంట్ జరుగుతుంది. ఈ సంవత్సరం దీనికొరకు రూ.1 కోటి రికరింగ్ ఎక్స్‌పెండిచర్ క్రింద, రూ.3.50 కోట్లు సివిల్ వర్క్స్‌క్రింద, ఫర్నిచర్ కోసము కేటాయింపులు జరిగాయి. రానున్న మూడు సంవత్సరాలలో రూ.25 కోట్లు యూనివర్సిటీకి అవసరం అవుతాయి. దాంట్లో రూ.20 కోట్లు సివిల్ వర్క్స్ కోసం, ఫర్నిచర్‌కు సంబంధించి రూ.5 కోట్లు అవసరం అవుతాయి. తిరుమల తిరుపతి దేవస్థానంనుండి నిధుల కేటాయింపు జరుగుతుందని మనవిచేస్తున్నాను. శ్రీధర్‌బాబుగారు చెప్పిన ఇతరత్రా విషయాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటాము. ఎమ్.ఐ.ఎమ్. సభ్యులు మాట్లాడుతూ వేదపాఠశాలలు పెడుతున్నారు, డబ్బు కేటాయిస్తున్నారు, బాగానే ఉన్నది, ఉర్దూను కూడా డెవలప్‌చేయాలని కోరుతున్నారు. అందుకొరకై మౌలానా అజాద్ యూనివర్సిటి ఉన్నది. అది సెంట్రల్ యూనివర్సిటీగా ఉండటంవలన దానిని ప్రభుత్వం డైరెక్ట్‌గా సహాయంచేసే అవకాశం లేదు. హెచ్.ఆర్.డి., గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడతాము. మన రాష్ట్రంలో ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్‌గా ఉన్నది కాబట్టి తప్పకుండా దానిని పరిశీలనలోకి తీసుకోవటం జరుగుతుంది. కాలేజెస్‌లో 1994 తరువాత లెక్చరర్స్ నియామకం జరగలేదు. ఈ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కళాశాలల్లో రిక్రూట్‌మెంట్ మొదలుపెట్టాము. లాస్ట్ ఇయర్ దాదాపు 350 మంది జూనియర్ లెక్చరర్స్‌ను రిక్రూట్‌చేయటం జరిగింది. 416 మందికి ఫైనాన్షియల్ అప్రూవల్ వచ్చినప్పటికీ కోర్టులో ఉన్న కారణంచేత వారి రిక్రూట్‌మెంట్ ఆగిపోయింది. కోర్టుల్లో క్లియరెన్స్ కోసం స్టే వెకేషన్ పిటిషన్ వేశాము. అనుమతి వచ్చిన తరువాత లెక్చరర్స్ నియామకాలు జరుగుతాయి. యూనివర్సిటీలలో గత 10 సంవత్సరాలుగా రిక్రూట్‌మెంట్ జరగటంలేదు. అక్కడ కూడా రిక్రూట్‌మెంట్ పర్మిషన్ ఇచ్చాము. వెంకటేశ్వర యూనివర్సిటి, ఆంధ్రా యూనివర్సిటి, జె.ఎన్.టి.యు., ఉస్మానియా యూనివర్సిటివంటి అన్ని చోట్లా రిక్రూట్‌మెంట్స్ మొదలుపెట్టాము. లెక్చరర్స్, ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ ఒన్ బై ఒన్ ఫిలప్ చేసుకుంటూపోతున్నాము. కేశవ్‌గారు చెప్పారు. టెక్నికల్‌గా, సైంటిఫిక్‌గా వేదానికి అన్నింటితో సంబంధం ఉండాలని అన్నారు. తప్పకుండా, వేదిక్ యూనివర్సిటీలో రీసెర్చ్ కొనసాగుతుంది. మేథమేటిక్స్ వచ్చినా, కెమిస్ట్రీ వచ్చినా, మెటలాజికల్ సైన్సెస్ వచ్చినా అవి వేదాలనుండి వచ్చిన సబ్జెక్ట్స్ కాబట్టి ఈరోజు ఈ జరుగుతున్న, ఆ రోజుల్లో జరిగిన విషయాల మధ్య సమన్వయం కుదిర్చి, తద్వారా వేదాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా భారతీయులకు అందివ్వాలనేదే యూనివర్సిటియొక్క లక్ష్యం. ధర్మశ్రీగారు చెప్పినట్లు వేదాలను తెలుగులో, అదేవిధంగా మెడ్రన్ ఇండియన్ లాంగ్వేజెస్‌లో అనువదిస్తూ డిజిటల్ ఫార్మాట్‌లో, వీడియో, ఆడియో కేసెట్స్ రూపంలో ప్రిజర్వ్ చేయటం జరుగుతుంది. వేద యూనివర్సిటీకి సంబంధించిన ఈ బిల్లుకు మీరందరూ ఆమోదం తెలిపినందుకు, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సమక్షంలో, వారి ఆధ్వర్యంలో ఈ యూనివర్సిటీని ప్రారంభించబోతున్నాము కాబట్టి తప్పకుండా రాబోయే కాలంలో మంచి అవకాశాలు వస్తాయని, సభ్యులయొక్క ప్రోత్సాహం, సహకారం అందించాలని కోరుతూ, మీరందరూ ఆమోదం తెలిపినందుకు మరొక్కసారి అభినందనలు తెలుపుతూ శెలవుతీసుకుంటున్నాను.

ర.8.40

**STATUTORY RESOLUTION:**

CHAIRMAN: The question is:

" That this House disapproves Sri Venkateswara Vedic University Ordinance, 2006 (A.P. Ordinance No.8 of 2006) promulgated by the Governor on 12th July, 2006. "

(PAUSE)

The Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

" That Sri Venkateswara Vedic University Bill, 2006 be taken into consideration "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses2-4:**

CHAIRMAN: The question is:

" That Clauses 2-4 do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 2-4 were added to the Bill.

**Clause - 5**
**(Non Official Amendment)**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

Add the following as sub clause (2)(ii) of Clause 5:

" The University will retain the power to initiate legal and criminal proceedings against any individual or group of individuals or organizations, which resort to campaign or propaganda directly or indirectly which hampers the pursuance of the objectives of the university or resort to spread of mis-information about Vedas within the university jurisdiction. Activities of any such organization, which do not believe in Vedas, will be prohibited from the university. "

CHAIRMAN: Amendment moved. The question is:

Add the following as sub clause (2)(ii) of Clause 5:

" The University will retain the power to initiate legal and criminal proceedings against any individual or group of individuals or organizations, which resort to campaign or propaganda directly or indirectly which hampers the pursuance of the objectives of the university or resort to spread of mis-information about Vedas within the university jurisdiction. Activities of any such organization, which do not believe in Vedas, will be prohibited from the university. "

(PAUSE)

The non-official amendment was lost.

CHAIRMAN: The question is:

" That Clause 5 do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 5 was added to the Bill.

**Clauses 6-54, Schedule, Clause 1, Enacting Formula and Long Title:**

CHAIRMAN: The question is:

" That Clauses 6-54, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 6-54, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. VENKATESWARA RAO: Sir, I beg to move:

" That Sri Venkateswara Vedic University Bill, 2006 be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That Sri Venkateswara Vedic University Bill, 2006 be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 8.42 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Wednesday, the 30th August, 2006)